Dr M Chenna Reddy —I think, you made it clear that it will be taken up next time

Sri Vavilala Gopalakrishnaih:—We will just leave it for next time. అధ్యక్షా, దీనిగురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసినవసిలేదు. విద్యార్థులకు గ్రామసీమలలోనూ బస్తీలలో ఆడుకునేదానికి స్థలంలేకుండాపోతుంది వాటిని గురించి ఉద్దేశించబడినది యీ బిల్లు. Housing Board Act లో యీ విషయం పెట్టాము అన్నారు. గాని యింతవరకు అది అమలు జరగడం లేదు. అందుచేత నేను దీనిని first reading కు తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ప్రభుత్వంయొక్క సమాధానం ఏమిటి ?

(శ్రీ ఎన్. వెంకట రామానాయుడు :—అధ్యక్షా, ప్రభుత్వానికి దీనికై ఒక బిల్లు చేయాలనే సంకల్పంవుంది ఇప్పుడు అది drafting stage లో వుంది. బహుశా next session లో June లో రావచ్చును. కాబట్టి ఉపసంహరించి withdraw చేసుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Next session కు postpone చేయవచ్చును. We will leave it Withdrawal ఎందుకు.

Mr Deputy Speaker :—Has the House got any objection ?

(Pause)

Then the Consideration of the Bill is postponed for next time.

RESOLUTION

re —Nationalisation of Private Scheduled Banks

Mr Deputy Speaker :—Next the discussion on the following non-official resolution moved on the 19th November, 1965

"This House recommends to the Government to request the Government of India to immediately nationalise all private scheduled banks"

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, క్రిందటి శుక్రవారంనాడు దీనిపై మాట్లాడినాము వాటిలోని ముఖ్యమైన విషయాలను మళ్లీ సభ్యులదృష్టికి తెస్తున్నాను. మన Banks లో 1951 దగ్గర నుంచి deposits లో అభివృద్ధి అగుపడినప్పటికి అంటె 554 కోట్ల రూపాయలనుంచి 2800 కోట్ల రూపాయలకు 1965లో పెరిగినప్పటికి అనగా డిపాజిట్లు సంఖ్య పెరిగినప్పటికీ, దేశంలో ఉన్న జాతీయ ఆదాయం అయిన 15,400 కోట్ల రూపాయలతో పోల్చి చూస్తె యీడిపాజిట్లు చాలా తక్కువగానే వున్నాయనేది స్పష్టము అవుతూ వుంది. అంతేగాకుండా Private Companies లో దాదాపు ఇంతే మొత్తం ఉండడం మనం చూస్తున్నాము. యీ Scheduled Banks అన్నీ కూడా ఒకరకంగా Reserve Bank control క్రింద ఉన్నప్పటికీ resources ను mobilise చేయడంలో పూర్తిగా విఫలం అయిపోయిందనే విషయం నేను House దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. యీరోజున national income లోని ఎక్కువభాగం దీని క్రిందకు తీసుకొని పోవాలన్నట్లయితే జాతీయం చేయడం ద్వారానే సాధ్యపడుతుంది. యింతవరకు మనము చూస్తున్నాము, దాదాపు 19 సంవత్సరాలనుంచి మనం చూస్తున్నాము. గ్రామసీమలలో యింత వరకు యీ Scheduled Banks పెట్టనేలేదు, గ్రామసీమలలో resources ను mobilise చేయడానికి ఏవిధమైన కృషి జరగలేదు. యీబ్యాంకుల ద్వారా మన దేశంలోని ఆర్థిక విధానం అనగా ముఖ్యంగా పరిశ్రమలు అభివృద్ధి జరిగితే జరగవచ్చును. గాని మన ప్లానుప్రకారం మన జాతీయ ప్రయోజనాలు అంటే nationlal aims and objects దృష్ట్యా పరిశీలన చేస్తె యిది ఏమాత్రం ఉపయోగపడడంలేదు అనేది స్పష్టంగా బోధపడుతున్నది. అందుచేత తప్పకుండ వాటిని జాతీయం చేయవలసిన అవసరం కలుగు తోంది, తర్వాత అధ్యక్షా యీ బ్యాంకులలో monopolies చాలా విపరీతంగా పెరిగి పోతుంది. మొత్తం 61 Scheduled Banks యొక్క లెక్కలు గాని పరిశీలిస్తే that they

have a total paid up capital of one crore and above ఇక పోతే 78 cro es above 92 crores 20 బ్యాంకులలో చేతులలో పెట్టుకున్నారు. అంతే కాకుండా deposits విషయం చూచుకున్నా గూడా అల్లాగే కనపడుతూంది. ఈ 61 బ్యాంకులలోని డిపాజిట్ల మొత్తం రూ. 2,225 కోట్ల కాగా యీ 20 బ్యాంకులలో వున్న డిపాజిట్ల విలువ రూ. 2,111 కోట్ల రూపాయలు వున్నాయి. అయితే ఒక గొ. సభ్యుడు అన్నారు.

అవి ప్రజలయొక్క విశ్వాసాన్ని చూరగొన్నాయి కనుక అది చక్కగా వ్యాపారం చేస్తున్నాయి అని అన్నారు గాని యీ రకంగా monopolies విపరీతంగా బలిసిపోయినట్లయినది ప్రభుత్వంకన్న ఎక్కువ పలుకుబడి వాటికేపోతుంది. ఆ విధంగా యీ Bankers ఎక్కువ పలుకుబడి సంపాదిస్తే ప్రభుత్వ ఆర్థిక విధానమే దెబ్బతింటుంది. తరువాత మనం ఏ ఆశయాలు అయితే నిర్ణయించుకున్నామో ఆ ఆశయాలు నెఱవేఱకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. ఏమైన యీ 20 మంది monopalists క్రిందకు కేంద్ర ప్రభుత్వంపోయే ప్రమాదంవుందని నేను మీ దృష్టికి తెస్తున్నాను అందుచేత వీటిని జాతీయంచేస్తేగాని యీ monopalists break చేయలేంఅని నేను మంత్రిగారి దృష్టికి, సభ్యుల దృష్టికి తెస్తున్నాను. అదేవిధముగా credit సంగతి చూడండి చాలా ప్రమాదకరమైన ధోరణిలో పడింది. 1964 లో industries and commerce వారికి యిచ్చిన Credit 487 + 1104 కోట్లు అనగా 1591 కోట్ల రూపాయలు యిచ్చారు అంటే 85 3 % of the credit యీ రెండింటి చేతులలోనికి పోతోంది. ఒక industries కే 1104 కోట్ల రూపాయలు పోతుంది అంటే 59.2 % పోతోంది అంటే నేను industrial development వద్దన లేదు. Develop చేయవలసిందే యీ డబ్బు అంతా ఎవరో కొద్దిమంది చేతులలో కేంద్రీకరించబడితే అది చాలా ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీస్తుంది గనుక యీ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరంవుంది, అధ్యక్షా what is the proportion of the credit and deposits they make అన్నది చూచినప్పుడు యీ బ్యాంకులలో వున్న industries యొక్క deposit ఎంత ఉన్నది చూచినప్పుడూ మనకు చాలా disproportionate గా కనిపిస్తుంది. యీ industries చేస్తున్న deposits 8 6 % కాగా whereas they are taking a credit of 59.2 % ఎక్కడ దీనికి చానికి సంబంధం వున్నదో చూడండి. మాలాంటివారు మీలాంటి వారు పెట్టుకొన్న డిపాజిట్ల డబ్బు యీ గుత్త వ్యాపారస్తులు తమ స్వార్థంకోసం ఉపయోగించుకుంటున్నారన్నదానికి నిదర్శనం వేరేఅక్కరలేదు. దీనిలో business కు యిచ్చిన credit 28 5 %. యింకో విషయం యిప్పుడు మనకు State Banks ఉన్నాయి. ముఖ్యంగా యీ 5 scheduleled Banks యీ State Bank ను కూడా eclipse చేసే పరిస్థితులలోవున్నాయి వాటి ప్రభావం State Bank పై చాలావుంది. ఇది మనకు యిచ్చిన అంకెలవల్ల బోధపడుతూవుంది. State Bank యొక్క capital resources 1956 లో 15 5 % వున్నది. 63 వచ్చేటప్పటికి అది 17 % కు పెరిగింది Whereas యీ పెద్ద 5 banks యొక్క capital resources 17 % నుంచి 35 % కు పెరిగింది, అంటే దాదాపు

double అయిందన్నమాట Whereas the State Bank of India could increase only by 2% and perhaps less than that i.e. 1.5% or so అంటే 5 Scheduled Banks State Bank of India ను outstrip చేస్తున్నామని మనకు అర్థం" అవుతుంది. అదేవిధంగా State Bank of India లో deposits యొక్క percentage కూడా తగ్గిందని మంత్రిగారిదృష్టికి తెస్తున్నాను. ఎందుకంటే 1950 లో 2.77% deposits వుంటే 1963 వచ్చేటప్పటికి it is being reduced to 2.7% అంటే యీ పెద్ద షెడ్యూల్డు బ్యాంకులయొక్క డిపాజిట్లు పెరిగిందన్నమాట. దీనితోపాటు ఫారిన్ బ్యాంకుల విషయంచూస్తే అదికూడా చాలా దారుణంగానే కనబడుతుంది 1951 లో వాటి డిపాజిట్లు 162 కోట్లువుంటే 1964-65 వచ్చేసరికి 300 కోట్లవరకూ పెరిగాయి లాభాలుచూస్తే 86 కోట్లనుంచి 98 కోట్లవరకూ పెరిగాయి ఆ లాభాలన్నీ వారు మనదేశంనుంచి తీసుకు పోతున్నారు.

ఇక ఆఫీసుల విషయం చూసుకుంటే, రూరల్ ఏరియాస్‌లో దాదాపుగా ఏమీ లేవనేచెప్పాలి మొత్తం దేశంలో 5,818 ఆఫీసులువుంటే, అందులో 895 ఆఫీసులు పెద్దనగరాలైన కలకత్తా, బొంబాయి, మద్రాసు, ఢిల్లీ, హైద్రాబాదులలోనే వున్నాయి ఒక లక్ష జనాభాగల పట్టణాలలో 251 ఆఫీసులు వున్నాయి కాని గ్రామసీమల్లో చాలా తక్కువగా ఆఫీసులువున్నాయి ముఖ్యంగా షెడ్యూల్డు బ్యాంకుల ఆఫీసులు ఆంధ్రదేశంలోని రూరల్ ఏరియాస్‌లో దాదాపు లేవని చెప్పినప్పటికీ ఆశ్చర్యంలేదు ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 397 ఆఫీసులు వుంటే, అందులో 152 ఆఫీసులు ఒకలక్ష జనాభాకు పైనగలచోట్ల వున్నాయి. ఒక హైద్రాబాదులోనే 40 ఆఫీసులువున్నాయి. మొత్తంమీద ఈ ఆఫీసులు రూరల్ ఏరియాస్‌కు అసలుపోవడంలేదు. మనకు రూరల్ ఏరియా ఎక్కువగా వున్నప్పటికీ, డబ్బుఅంతా ఎక్కువగా అక్కడేవున్నప్పటికీ, దాన్ని Mob-up చేసి, దాన్ని డిపాజిట్లుగా బ్యాంకుల్లోకి తీసుకువచ్చి తద్వారా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడానికి ప్రయత్నం ఏమీ జరగడంలేదు. రిజర్వు బ్యాంకుకూడా ఈ విషయంలో సరైన శ్రద్ధ తీసుకోవడంలేదని చెప్పాల్సివుంటుంది. అందుచేత గ్రామసీమల్లోకి ఈ బ్యాంకులన్నిటినీ తీసుకుపోయి, ఆ బ్యాంకింగ్ ఫెసిలిటీస్ అన్ని గ్రామసీమల్లోనూ అందుబాటులో వుండేట్లు చేయాలంటే, బ్యాంకులను జాతీయం చేయడంతప్ప మరొక మార్గం కనిపించడంలేదు.

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా directions యిచ్చినప్పటికీకూడాపిరుచేయడంలేదు. క్రొత్తగా ఆఫీసులు open చేయాలి అంటే రెండు ఆఫీసులు రూరల్ ఏరియాలో, బ్యాంకింగు సెంటర్స్ లేనిచోట open చేస్తే, ఒక ఆఫీసు మాత్రమే బ్యాంకింగు సెంటర్స్ వున్నచోట open చేయాలి. కాని ఏ ఒక్క షెడ్యూల్డు బ్యాంకు కూడా అది ఆచరణలో పెట్టడంలేదు. మన ఆంధ్ర ప్రదేశ్‌లో చూస్తే, State Bank of Hyderabad, State Bank of India ఆఫీసులు తప్ప, రూరల్ ఏరియాస్‌లో ఆఫీసులు చాలా తక్కువగా వున్నాయనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా industries విషయం కూడా మనం ఒకసారి

పరిశీలన చేయాల్సి వుంది. బ్యాంకులు పరిశ్రమలలో పెట్టుబడి పెట్టవలసిందే; కాని అది ప్రణాళిక ప్రకారం, ప్రణాళిక ధ్యేయం ప్రకారం, ప్రణాళికలో వేటిని ఏవిధంగా చేయాలి అని అనుకున్నామో ఆ directions లో వుండేట్లుగా ఈ Banking యొక్క పెట్టుబడిని వినియోగించాలిగాని వాటి యిష్టం వచ్చినట్లు ఉపయోగిస్తే ప్రయోజనం వుండదు. దీంట్లో కొన్ని అంకెలు House దృష్టికి తీసుకురాదలచుకున్నాను. అవి పరిశీలిస్తే Banking కీ, Commerce కీ Financial బాగా పెరిగిపోతున్నది; Agriculture కీ బాగా తగ్గిపోతున్నది అనే విషయం మనకు స్పష్టమౌతున్నది. ముఖ్యంగా వ్యవసాయదారునికి ఈ బ్యాంకులవల్ల ఉపయోగం ఏమీ కనబడ్డం లేదు. ఈ డిపాజిట్లు ఎంత పెరిగినా, ఈ బ్యాంకింగు ఎంత పెరిగినా అది రూరల్ ఏరియాస్‌లో వుండేవాళ్లకు మాత్రం సహాయపడ్డం లేదు. అదేవిధంగా పర్సనల్ డిపాజిట్లు చాలా ఎక్కువగా వున్నప్పటికీ పర్సనల్‌గా యిచ్చేవి మాత్రం చాలా తక్కువగానే యిస్తున్నారు. దీనికోసం కొన్ని అంకెలు మీ దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. 1964 అంకెలు మాత్రమే చదువుతాను.

Industry	—	1,104	crores;	percentage	59.2
Commeree	—	486.83	,,	,,	26 1
Financial	—	99.19	,,		5 3
Agriculture	—	8.69	,,	,,	0.4
Personal	—	101.77	,,	,,	5.5
Professional	—	12.22	,,	,,	0.28
All others	—	51.65	,,	,,	0.28

పర్సనల్ డిపాజిట్లు చూసినట్లయితే 49.2 పెర్సంటు వుంటే వాళ్లకు యిచ్చిందిమాత్రం 5 5 పెర్సంటే బిజినెస్ డిపాజిట్లు 8.5 % వుంటే వాళ్లకు వచ్చింది దానికంటె ఎక్కువగానే వుంది. అలాగే ఇండస్ట్రీము విషయం చూసినట్లయితే 83 % వుంటే 59.2% వరకూ ఇచ్చారు. ఇండస్ట్రీసుకు ప్రణాళిక ప్రకారం తగినంత యివ్వడానికి అభ్యంతరంలేదు కాని, దానివల్ల agriculture పూర్తిగా neglect చేయబడ్డది. అందువల్లనే ఈనాడు agriculture లో సమస్యలు చాలా అధ్వాన్నంగా వున్నాయి. Banking లో చూస్తే, రిజర్వు బ్యాంకు యొక్క policies లో regional imbalance అనేది ఒక item గా వుంది. వీటన్నిటినీ Reserve Bank of India అయినా ఈ regional imbalances ఎట్లా వున్నాయి, ఎక్కడెక్కడ వరకంగా, ఈ deposits అన్ని mob-up చేయాలి అనే దృక్పథంతో పరిశీలనచేసిన పాపాన పోలేదు. వీరో పైపైన Scheduled Banks కు directions యిస్తున్నట్లే కనబడుతోందిగాని, సర్వేచేయించి, గ్రామసీమలలో ఎంత mobilise చేయడానికి వీలుంటుంది; ఏవరకంగా చేయాలి అనే అవగాహనతో రిజర్వు బ్యాంకుకూడ చేయలేదు. అందుచేతనే disparities తోటరోజుకు పెరిగిపోతున్నాయి. మహారాష్ట్ర, గుజరాతు, పశ్చిమ బెంగాలు, మద్రాసు, ఢిల్లీ యివన్నీ కూడ 1950-51 కంటె వాటి shares బాగా

పెంచుకొన్నాయి. 1955 లో 68.7 % వుంటే 1964 వచ్చేసరికి 78 % కి పెరిగింది. అదేవిధంగా 69 % నుండి 73 % కు పెరిగినాయి. కాని, వెనుకబడివున్న ఆంధ్ర ప్రదేశ్ పూర్తిగా, శాశ్వతంగా వెనుకబడే వుంటున్నది. మొత్తం యిరువది బ్యాంకులు వున్నాయి వాటిల్లో 18 ప్రయివేటు బ్యాంకులు. స్టేటు బ్యాంకు ఆఫ్ హైదరాబాదు. స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ రెండు కూడ పబ్లిక్ సెక్టర్ లోనే వున్నాయి. ఆ 18 బ్యాంకులలో కూడ ఎ క్లాసు బ్యాంక్సు 15, బి. క్లాసు 2, సి. క్లాసు 1 వున్నాయి. వీటి branches విషయం చూసినట్లయితే, మొత్తం 107 offices లోను 91 ఆఫీసులు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు వీటివే రూరల్ ఏరియాస్ లో వున్నాయి, ఆంధ్ర బ్యాంకు గ్రామసీమలనుంచే రావడంవల్ల, బందరు లాంటి చిన్న పట్టణంలో ఉద్భవించటంవల్ల ఆఫీసులు మాత్రం చిన్న చిన్న పట్టణాలలో కూడా వున్నాయి. కాని మిగిలిన 17 పెద్ద బ్యాంకుల ఆఫీసులు గ్రామసీమలలోనికి వచ్చి పనిచేయడం లేదనే విషయం గుర్తించాలి. ఈ బ్యాంకింగ్ ఫెసిలిటీస్ వున్నచోట, బ్యాంకింగ్ క్రెడిట్ యిచ్చేచోట ఆంధ్రప్రదేశ్‌కు ఏ రకమయిన అన్యాయం జరుగుతున్నది కూడ House దృష్టికి తీసుకు రాదలచుకున్నాను.

	Agriculture crores	Industries crores	Clear Advances cro es
	Rs.	Rs.	Ra
ఆంధ్రప్రదేశ్ :	16.45	14 91	10.11
బీహారు :	12.08	12 88	2.10
గుజరాతు ·	2 44	15 52	13.12
కేరళ ·	1 15	13 05	6.63
మధ్యప్రదేశ్	5.01	23 18	6 39
మదరాసు :	8.99	55 89	30.82
మహారాష్ట్ర	13.60	263.72	113.28
మైసూరు ·	5.73	18 33	17 21
పంజాబు .	15 37	25 44	64 12
ఉత్తరప్రదేశ్ ·	47.33	32.10	7.42
పశ్చిమబెంగాలు	25 95	194.98	67.2
మొత్తం	168 51	756.69	301.76

వీటిని చూసినట్లయితే మనకు ఒక విషయం స్పష్టంగా బోధపడుతుంది. గుజరాతు, మహారాష్ట్ర, మదరాసు, పశ్చిమ బెంగాలు లకు industries కు ఇచ్చిన advances చాలా ఎక్కువగా వున్నాయి. ఆంధ్రప్రదేశ్ industrial గా ఇంత వెనుకబడి వున్నప్పటికి కూడ రూ. 14 91 కోట్లు మాత్రమే advance చేయడం జరిగింది.

దీన్నిబట్టి industrial growth ఎక్కడ అయితే అవసరమో అక్కడ చేసేటటు వంటి పద్ధతి కాకుండా ఎక్కడ అయితే యిదివరకు పరిశ్రమలు బాగా అభివృద్ధి చెంది వున్నాయో అక్కడే తీసుకువచ్చి యివ్వడానికి, యింకా అభివృద్ధి చేయడానికి పూనుకున్నారు అనే విషయం బోధ పడుతోంది. ఈ రోజున ఆంధ్రలో fertilizer fa tory స్థాపించాలంటే 4, 5 సంవత్సరాలనుంచి వాయిదా పడుతోంది అదేగనుక ఏ యితర రాష్ట్రాలలోగాని మద్రాసు, బెంగాల్ లాంటి యితర పెద్ద పట్టణాలలోను అయితే నిమిషంలో వాళ్ళు start చేయడానికి అవకాశం వుంటుంది అదే విధంగా clean advances వుండవలసింది కాదు. అది చాలా పొరపాటు. వాటి సంఖ్యను పెంచమని చెపుతున్నప్పటికి Reserve Bank దానికి వ్యతిరేకంగా వున్నారని చెపుతున్నప్పటికి 200 కోట్లకు పై చిలుకు clean advances పెరిగాయి పోనీ ఆ పాపంలోనైనా మనకు భాగం వుందా అంటే అది కూడా తక్కువగానే వుంది అది ఆంధ్రలో 10.11 వుంటే, పశ్చిమ బెంగాల్ 67 42 మహారాష్ట్ర 113 28, మద్రాసు 30 82 పంజాబు 64.12 వుంది. దీన్నిబట్టి మనకు చాలా తక్కువగా వుందని బోధ పడుతుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్.—"Clean Credit" Reserve Bank చెప్పిన తరువాత పెరిగిందా అంతకుముందే వుందా?

(శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.—చెప్పిన తరువాతనే పెరిగిందండి. Clean credit ను freeze చేస్తామని చెప్పిన తరువాతనే it has given up that policy. తరువాత total deposits కూడా చూడండి. ఆంధ్ర ప్రదేశ్‌లో total deposits రు. 103.79 crores, బిహార్ రు. 83.24 crores గుజరాత్ రు. 208 89 crores, కేరళ 80 46 crores, మద్రాసు 168.40 crores మహారాష్ట్ర 682.62 crores పంజాబ్ 642.06 crores పశ్చిమబెంగాల్ 421.07 crores దీనికి bank credit చూసినట్లయితే అదికూడా మనకు చాలా తక్కువగా వున్నది. ఆంధ్ర ప్రదేశ్ రు, 59.47 కోట్లు, బిహార్ 24,48 కోట్లు గుజరాత్ రు. 120.62 కోట్లు, కేరళ రు. 49.84 కోట్లు, మద్రాసు రు. 132.59 మహారాష్ట్ర రు. 597.77, పంజాబు రు. 57.21, పశ్చిమ బెంగాల్ రు. 430.13 Even to proportion to the per capita deposits పోల్చి చూచుకొన్నప్పటికి మనకు చాలా తక్కువగా వుంది. Per capita deposits ఆంధ్రా 27.6 వుంటే, per capita credit it is only 15 8 whereas per capita deposits in మహారాష్ట్ర 161 వుంటే per capita credit 141 వుంది. చాలా ఎక్కువగా percentage లో cent percent దాటి యిక్కడ percentage లో చూస్తున్నాం చాలా ఎక్కువగా యితర రాష్ట్రాలలో credit జరుగుతున్నది. Credit table చూసుకున్నప్పటికి ఆంధ్ర రాష్ట్రానికి పరిగ్గా యివ్వడం లేదనేది స్పష్టంగా బోధ పడుతుంది. Percentage of deposits, percentage of credits చూసుకున్నప్పటికి కూడా ఆ విషయం స్పష్టంగా బోధ పడుతుంది. అందువల్ల యివన్నీ చూసుకున్నప్పటికి regional imbalances తగ్గించడానికిపోయి, దీన్ని చాలాఎక్కువగా పెంచడం జరిగిందనేది బోధపడుతుంది. అందువల్ల వెనుక బడినటువంటి ఆంధ్ర

రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలని వాంఛించినట్లయితే తప్పకుండా Scheduled Banks ను సర్వ స్వతంత్రంగా అట్టేపెట్టి ప్రభుత్వ విధానాలనుకూడా మార్చడానికి అవకాశం కలిగించేటట్లుగా మనం Scheduled Banks ను అభివృద్ధి చెందనిచ్చేటట్లయితే దేశాన్ని ఈనాడు ఎదుర్కొంటున్న పరిస్థితులనుంచి బయట పడలేము అనేటటువంటి విషయాన్ని నేను House దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. అందువల్ల regional imbalances పోవడానికి ఐనాసరే Agricultural గా గాని industrial గా గాని ముందుకుపోవడానికి అయినాసరే దాదాపు 2800 కోట్ల రూపాయలు ఒక 20 Schedule Banks లో అట్టిపెట్టి మరి యిష్టంవచ్చినట్లు జరుపుకుపోతున్నట్లయితే మన ఆంధ్రరాష్ట్రంలో యింక ఎక్కడనుంచో capital వస్తుంది అనుకోవడం పొరపాటు అంతువల్ల ఆంధ్రదేశం అభివృద్ధి చెందాలంటే ఈ Banks జాతీయం చేసినతరువాతనే అవి ఎక్కువగా సాధ్యపడడానికి అవకాశం వుంటుంద నేటటువంటి విషయాన్ని మా దృష్టికి తీసుకువస్తున్నాను. మరో ముఖ్యమైనటువంటి విషయం. Agricultural indebtedness మనం ఈరోజున చూస్తున్నాం వ్యవసాయదారులకు ప్రభుత్వం ఎంత అప్పులు యిస్తారు. Scheduled Banks ఎంత ఆప్పు యిస్తున్నాయి ఎవరిదగ్గరనుంచి వీరు ఎక్కువపొందుతున్నారు అనేటటువంటి విషయంచూస్తేచాలావిచారకరంగావుంటుంది. ఈరోజునగ్రామంలో Agriculturist mony lenders బయలుదేరారు వ్యవసాయదార్లు తాము పొందేటటువంటి credit లో దాదాపు 61.1 percent పైబడి ఈ Agriculturlist money lenders దగ్గరనుంచే తీసుకుంటున్నారు. Rate of interest మనం చెప్పక్కర్లేదు. గ్రామాలలో వున్నటువంటి అందరికి తెలుసు ఎంతదారుణ మైనటువంటి వడ్డి చెల్లించవలసివుందో వాళ్లకు ఈ బ్యాంకులు ఏమైనా ఉపయోగపడుతున్నాయి. గ్రామాలలో వుండే Agriculturist money lenders వాళ్లంకా శ్రీ తిమ్మారెడ్డిగారికి సంబంధం వున్నటువంటివారే. కనీసం వారి భారంనుంచి cultivators రక్షించాలన్నట్లయితే వీటిలో వున్నటువంటి position తీసుకోవాలి. ఎలాగ రక్షించాలి అనేటటువంటిది కూడా తీవ్రంగా ఆలోచించాలి. వ్యవసాయదారులు ఎంత అధ్వాన్నమైన స్థితిలో వున్నారో మనం ఈ కరువు కాటకాలను దృష్టిలో పెట్టుకుంటే కనపడుతుంది అందువల్ల యివన్నీ పరిశీలన చేయమని వారి దృష్టికి తెస్తున్నాను. తరువాత cash loans as outstanding on June 1962 ఆంధ్రదేశం మొత్తంమీద 2287 కోట్ల అప్పువుంటే ఆంధ్రప్రదేశ్ report చేసినటువంటి family 903 రూపాయలు అప్పులో వున్నారు, అట్లాగే బిహార్ 605, గుజరాత్ 868, కేరళ 418, మధ్యప్రదేశ్ 657, మద్రాసు 1081, మహారాష్ట్ర 700, మైసూర్ 972, పంజాబు 1377. రాజస్థాన్ 1081, ఉత్తరప్రదేశ్ 478, పశ్చిమ బెంగాల్ 848. average per house hold ఆంధ్ర 702.3, బీహారు 393.5, గుజరాత్ 629 1, కేరళ 298.6 మధ్యప్రదేశ్ 407.8, మద్రాసు 855.2, మహారాష్ట్ర 441.2, మైసూరు 828.2, పంజాబు 968.2, రాజస్థాన్ 815.2, ఉత్తరప్రదేశ్ 295, పశ్చిమ బెంగాల్ 241, aggregate amount ఎంత మొత్తం బాకీవున్నారో చూసినట్లయితే All India figures చూసినట్లయితే మొత్తం 2379 కోట్లు రైతాంగం అప్పులో వుంది.

All India average 472 రూపాయలు Household చూసినట్లయితే All India 700 వుంది. ఆంధ్రప్రదేశ్‌లో 908 రూపాయలు వుంది. Average All India 472 వుంటే ఆంధ్రాలో 702 రూపాయలు వుంది దీన్నిబట్టి ఆంధ్రప్రదేశ్‌లో ఏ విధంగా బోధపడుతున్నారో బోధపడుతుంది. నేను ముఖ్యంగా మంత్రిగారి దృష్టికి తీసుకరావలసింది ఏమిటిఅంటే వ్యవసాయదారునికి అప్పు గవర్నమెంటు ఎంత యిస్తోంది, Co-operatives ఎంత యిస్తున్నాయి. Scheduled Banks ఎంత యిస్తున్నాయి, ఎవరిదగ్గరనుంచి ఎంత వస్తోంది అనేటటువంటి విషయం All India figures చూస్తే గవర్నమెంటు ఇచ్చేది per household 26.1 aggregate amount I3I 18 Crores, 0 5 percent Co-operatives 47 per house hold aggregate amount 236.7 Crores. Commercial Banks 1 8 and 8 497 crores Land Lords average per house hold 4, aggregate amount 20 288 crores, 9 percent మామూలుగా వడ్డీ వ్యాపారస్తులు 70.4, aggregate amount 354 35 crores. 14 9 percent Agriculturist money l nders 222 8 Aggregate amount 1121 84 c ores 47 1 percent, అంటే ఒక్క agriculturist money lenders ఎంత యిస్తున్నారు అంటే మొత్తం ఈ రైతులకు 2379కోట్ల రూపాయలు అప్పువుంటే అందులో 1121.84 కోట్ల రూపాయలు యిస్తున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ figures, గవర్నమెంటు sources నుంచిచూస్తే 5 8 crores గవర్నమెంటు అప్పుయిస్తోంది. అది 1.8 percent co-operatives 22.73 crores 7 9 percent. ఆధ్యక్షా! Co-operatives 22.73 కోట్లలో దాదాపు 60 percent of the loans అత్యధిక భాగ్య వంతులచేతికి పోతున్నది. అంటే co-operatives యిచ్చే loans కూడా మామూలు వాళ్లకు ముట్టడంలేదా అనేటువంటిది దీన్నిబట్టి స్పష్టం అవుతోంది. ఈ Scheduled Banks అన్నీ 2800 కోట్ల రూపాయలు వ్యాపారం చేస్తూ 1.66 కోట్ల రూపాయలు మాత్రమే మన ఆంధ్రదేశంలో అప్పుగా పెట్టుబడి పెడుతున్నవి. The percentage is only 0 6 percent 186.58 కోట్లు. అంటే 68% Agriculturist money lenders యిస్తున్నారని బోధపడుతుంది. Morey lenders 28. 48, Traders 29.76%, 10.4% దీనినిబట్టి నా conclusion యేమంటే— ఈ తరుణంగా వ్యవసాయదారుల అప్పులు పెరిగిపోతుంటే, ఈ బ్యాంకులు యెన్ని సంవత్సరములు కాంగ్రెసుపార్టీ అధికారంలోవున్నా, రిజర్వుబ్యాంకువచ్చిపోయిన తరువాత మెజార్టీలు బ్యాంకులపై control పెట్టుకోవచ్చామని చెబుతూ కమీషన్ వ్యవసాయ బ్యాంకులనుండి యేమాత్రం సహాయం చేయలేకపోయినా, రైతాంగాన్ని పీల్చి పిప్పిచేసేటటువంటి agricultural money lenders కొత్తవారు బయలుదేరినారు. ఎంతో తీవ్రమైన పరిస్థితి వుండికాబట్టి వాటినిగురించి చెప్పడం జరుగుతున్నది, సరిచేయవలసిన అవసరం వుంది. మెజార్టీలు బ్యాంకులను గ్రామసీమలలో పెట్టించి, agriculturist money lenders దగ్గరవున్న డబ్బు దాదాపు 162 కోట్ల రూపాయలు బ్యాంకులలో deposit లో వేసివుంటే చాలా భాగుండేది. రిజర్వు బ్యాంకుకు ఆ దృష్టిలేదు. ఇరకంగా వ్యవహారం చేయలేదు,

ఇవన్నీ చూస్తే, రిజర్వుబ్యాంకు తన కర్తవ్యాలను నెరవేర్చడంలో యేమాత్రం జయప్రదం కాలేదు దేశంలో వున్నటువంటి డబ్బును mobilise చేసి, సమగ్రంగా అన్ని రంగాలకు, అన్ని ప్రాంతాలకు వచ్చేట్లు చేయగలగలేకపోయినది Even the objectives of the planning are being torpedoed by these scheduled banks Planning objectives ను కూడా టార్‌పెడో చేసినట్లు కనపడుతున్నది. ఎంతసేపటికీ పెద్ద పెద్ద మనుషులను, సిటీలను గురించి ఆలోచించినదేగాని రూరల్ యేరియాస్‌లో యేమి చేయాలనే రిజర్వుబ్యాంకుకు ఒకపధకం లేదనేది నేను pointout చేస్తున్నాను Public sector లో fail అయిపోయింది. షెడ్యూల్డు బ్యాంకులపై control వున్నప్పటికీ, యేమిచేస్తూ కూర్చుందని ప్రశ్నవేస్తున్నారు. దానికి సమాధానం చెబుతున్నాను. విఫలమవడమే కాకుండా కొన్ని డైరెక్షన్సును అంగీకరించలేదు. షెడ్యూలు బ్యాంకులపై చర్యతీసుకొనడానికి directions ను యిచ్చింది. చర్య తీసుకొనడానికి రిజర్వుబ్యాంకుకు అధికారం వుందా? లేదా? The effective control to check this monopoly trend in the scheduled banks is only by nationalisation of Banks. పెట్టినప్పటికీ యేమీ లేదు. అందువల్ల రిజర్వు బ్యాంకు యేమీ చేయలేకపోయిందని బోధపడుతుంది ఇందాక according to the 1960 new regulations, opening of new banks ను గురించి చెప్పారు. ఎక్కడ న్యూ బ్యాంక్సు open చేయాలి? Banks వున్నచోట ఒకటి open చేస్తే, రెండు రూరల్ యేరియాస్‌లో లేని చోట్ల open చేయాలి. ఏమైనప్పటికీ రిజర్వు బ్యాంకు యీ విధమైన steps తీసుకొనడం జరగలేదు. ఈ మధ్య credits boost చేశామని చెప్పి, ఈ clean advances control చేస్తామని చెప్పింది. మావల్ల కాదని, చివరకు దానిని give up చేసినది. ఈరోజు 800 కోట్లకు పైగా యీ clean advances జరుగుతున్నాయి. దానివల్ల వారి యిష్టం వచ్చిన purpose కు యిచ్చి వుండాలి. దొంగ వ్యాపారం చేయడానికి కూడా యిది ఉపయోగపడుతున్నది. ముందు control చేస్తామని ప్రవేశపెట్టి exception యెక్కువ చేసి policy చివరికు విఫలమైనదని give up చేయడం జరిగింది. రిజర్వు బ్యాంకుకు చట్టం ద్వారా అధికారాలిచ్చి, షెడ్యూలు బ్యాంకులను control చేస్తుందా అనుకొంటె దానికి కూడా అవకాశం కానపడుట లేదు Import Bills 25% అట్టే పెట్టాలని restrictions పెట్టి, తరువాత ఉపసంహరించుకొనడం జరిగింది. దానికి కారణాలు తెలియవు ఈరోజు credits చూస్తే disproporation deposits, credits కు relation వుండాలి. దానిని కాకుండా nearly 80% of the deposits is being withdrawn, అంటే ఈ credit వల్ల inflationary trends పెరుగుతున్నాయి. దానిని control చేయవలెనంటే యీ propotion ఖచ్చితంగా అమలుపరచాలి. అమలుపరచడంలేదు. ప్రతి సంవత్సరం వున్నటువంటి deposits లో యెక్కువ భాగం credit గా తీసుకొనిపోవడం వల్ల పరిశ్రమలలో వచ్చిన లాభాలు కానీ, దానివల్లవచ్చే ఆదాయం కాని తిరిగి బ్యాంకులలోకి ప్రవేశించడంలేదు. ఇందువల్ల రెండువైపులా వ్యాపారం జరుగుటలేదు ఏ దృష్ట్యా చూసినప్పటికీ యిది చాలా దారుణమైన పరిస్థితిని తీసుకువస్తుంది. 1963-64 సంవత్సరంలో busy seasonలో

చూసినచో credit expanded by 876 crors whereas 1964-65 it went up to the record level of 407 crors deposits inspite of all attempts by Reserve Bank Deficit financing మనం బాధపడుతూ, planing తలక్రిందులయ్యే పరిస్థితికి యిది దారితీస్తుంది తప్ప మరేమీ లేదు. Reserve Bank యొక్క latest policy చూసుకొంటే busy season కు selective liberalisation అనే policy అమలుజరిపింది In the busy season on Reserve Bank offers to banks at Bank rate for financing the defence supplies, for food procurement and storage and distribution by Government agencies. వాటికోసం ప్రత్యేకంగా బ్యాంకు రేటుకు యిస్తున్నది మిగిలిన వాటికి above bank rate కు తీసుకువస్తామని చెప్పింది ఇది అమలుజరిపితే చాలా బాగుంటుంది. దానికి కావలసిన machinery లేదు. అందువల్ల దానిని పునరాలోచించుకొని exceptions, exemptions వీటి యిచ్చివేస్తే ఇదికూడా టూర్ పెడో అయ్యేటటువంటి ప్రమాదం వుంది. Net liquidity credit ratio ను కూడా 30% లోబడి వుండాలని redefine చేసినది అది అన్నిచోట్ల violate చేయబడుతున్నది రిజర్వు బ్యాంకుకు control వున్నప్పటికీ, దానిని సరిగా అమలుజరపాలంటే banks యొక్క nationalisation తప్ప వేరే మార్గం లేదు. మన plan ప్రకారము పరిశ్రమలను అభివృద్ధి చేయాలన్నా మన యొక్క ఈ distribution ఇదంతా కూడా అభివృద్ధి చేయాలన్నట్లయితేనేమి, వివిధరంగాలలో అభివృద్ధి సాధించాలన్నట్లయితేనేమి, బ్యాంకులను జాతీయం చేయాలి. Regional imbalance పోవాలి అన్నమాట. తిమ్మారెడ్డిగారు agriculture, agriculture అని అంటూ ఉంటారు, వారు మళ్లీ వచ్చారు కాబట్టి, మళ్లీ ఆ point repeat చేస్తున్నాను వారికి ఇచ్చేటటువంటిది 280 కోట్ల రూపాయలు Bank credit ఉంటే, ఈ agriculturists కు ఇచ్చేది సున్న. ఈ money lenders 65 per cent of the credit, దాదాపు 160 కోట్లు రూపాయలు అప్పు పెట్టి రైతాంగాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారు దీని నుంచి బయట పడాలన్నట్లయితే తప్పకుండా బ్యాంకులను జాతీయం చేయడం తప్ప గత్యంతరం లేదు. మంత్రిగారు చెప్పుతారు, అంతా బాగానే ఉన్నది ఇది సరి అయిన time కాదు, సరి అయిన time ఎప్పుడు అంటే ఇదే. కరువు కాటకాలకు గురి అయినాము. విదేశం నుంచి aggression కు గురి అయినాము. ఒక ప్రక్క చైనా, మరొక ప్రక్క పాకిస్తాన్ ఇవన్నీ కూడా అట్లాగే ఉన్నాయి: ఆర్థిక పరిస్థితి అంతా ఇరుకుల కులలో ఉన్నది. గందరగోళ పరిస్థితిలో ఉన్నది. ప్రజాస్వీకం చేతిలో ఏమైనా డబ్బు లేకుండా పోతున్నది. ఈ పన్ను ఏదో ఏ కోట్ల రూపాయలు పన్ను వేశారు కాని ఈ రోజు కరువు కాటకాలకు గురి అయి దాదాపు 15, 20 కోట్ల రూపాయలు ఆంధ్ర దేశము నష్టపోయి ఉంటుందనే దాంట్లో ఎవరికి అనుమానం కూడా లేదు. అట్లాంటప్పుడు ఇవన్నీ కూడా మనము వెరవేర్చుకోవాలంటే ఏమి చేయాలి? ఎక్కడ నుంచి డబ్బు వస్తుంది? అరకు అంటాడు plan cut short చేస్తానని, లేకపోతే social services తగ్గిస్తానని అంటాడు; ఏమి చేయమండి అని అంటాడు, నేను ఒకటే చెప్పుతున్నాను. ఒకటే మార్గము, మీరేమో

చేయలేరు. బ్యాంకులను జాతీయం చేయడం తప్ప ఈ రోజున మనలను ఎదుర్కొన్నటువంటి సమస్యను పరిష్కారం చేయాలంటే వేరే గత్యంతరం లేదు. విదేశాలకు పోయి ఎంత పర్యటన చేసినా కూడా మన resources అన్నీ కూడా mobilise చేసుకొనేటట్లయితే ఎవరిదగ్గరకు, ఎక్కడికీ బిక్షాటనం పోనక్కరలేదు మనము వీటితోటి మనదేశాన్ని, మన జాతిని అభివృద్ధి చేసుకోగలుగుతాము. వెనుకబడినటువంటి ఆంధ్ర దేశాన్ని కూడా మనము ముందుకు తీసుకుపోగలుగుతాము, అందువల్ల నేను మన ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు T T Krishnamachari గారు కూడా తప్పకుండా అంగీకరిస్తే అంగీకరించవచ్చు. అంగీకరించకపోయినా సరే, మన House ఈ తీర్మానాన్ని చేసి పంపించినట్లయితే తప్పకుండా కేంద్ర ప్రభుత్వము కూడా పునరాలోచించి దీనిని జాతీయం చేసేదానికి అవకాశాలు ఉంటాయి. పరిస్థితులు ఆధారంగా వస్తున్నాయి. ఇవి అంగీకరించకపోతే, దేశము అధ్వాన్నమైన పరిస్థితుల్లో పడుతుంది కాబట్టి తప్పకుండా ఈ తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పించుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ ఎం చెన్నారెడ్డి :— అధ్యక్షా, బ్యాంకులను nationalise చేసేటటువంటి సమస్యపైన గత అసెంబ్లీ సమావేశములోకూడా ఒక non-official resolution ద్వారా చర్చించడానికి ప్రయత్నం జరిగింది ఇప్పుడుకూడా చర్చ జరుగుతున్నది. ప్రతిసారి అందుకు ప్రయత్నం చేస్తూ ఉన్నా, ఇప్పటివరకు అది సాధ్యం కాలేదు. ఈరోజుకు ఇది పూర్తి అవుతున్నది. Legislative Council లో ఈ తీర్మానంమీద చాలా దీర్ఘంగా చర్చలు జరిగి, అక్కడకూడా అనేక వివరాలు చెప్పినాను గౌరవసభ్యులు చాలామంది ఈ చర్చలో పాల్గొని ఈ Banks కు సంబంధించినటువంటి సమస్యలు, loan గాని, credit గాని, deposits గాని, ఉండేటటువంటి సమస్యలన్నిటిపైన, అన్ని దృక్పథాలను దృష్టిలో పెట్టుకొని సమగ్రంగా సమాచారం House ముందు పెట్టడానికి ప్రయత్నం చేసినారు. నేను కూడా అదే సమాచారం చెప్పితే, repetition అవుతుంది కాబట్టి వీలైనంతవరకు క్లుప్తంగా ఆ సమాచారాన్ని తగ్గించి, నేను ఈ చర్చలన్నిటికీ సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను. మన దేశ ఆర్థిక అభివృద్ధిలో Banks కు ఉండేటటువంటి ప్రధానమైన పాత్ర, అది ఎంత ముఖ్యమైనది అనే సంగతి, రోజు రోజుకు, మన అనుభవము పెరిగినకొద్దీ, మన అభివృద్ధి కార్యక్రమాలు పెరుగుతున్నకొద్దీ గుర్తుకు వస్తున్నాయి. మన దేశంలో ఉండేటటువంటి Banks ఇంకా పెద్ద ఎత్తున పెరగాలి. బాగా శాఖోపశాఖలుగా పెరిగి అన్ని ప్రాంతాలలో వ్యాపింపజేస్తే తప్ప అది సాధ్యంకాదు. అట్లా చేయడానికి బ్యాంకు వారికి లాభముగా ఉంటుందా, అప్పుడే మేము పోతాము అని చెప్పేటటువంటి తత్వము ఉండడం సహజమే కాని అట్లా లాభము ఉండినా, లేకపోయినా, దేశానికి service చేస్తున్నాము అనేటటువంటి ధోరణిలో లేదు. కొంత లాభము తక్కువ వచ్చినాసరే పోతాము అనేటటువంటి ధోరణిలో పోవడం చాలా

అవసరంగా ఉన్నది. ప్రధానంగా State Bank of India వారు, మన రాష్ట్రములో State Bank of Hyderabad వారు కొన్ని రకాలుగా నిర్ణయాలు తీసుకొని ముందుకు పోతున్నారు. కాని, ఇంకా Scheduled Banks, Private Banks పెద్ద ఎత్తున లాభము ఉన్నా లేకపోయినా పోతాము అని చెప్పేటటువంటిది కాకుండా కేవలం లాభముపైననే ఎక్కువగా దృష్టి పెట్టుకొని చూస్తూఉండే విషయం కూడా మనము చూస్తున్నాము. ఏమైనా, దేశంలో బ్యాంకులు శాఖోప శాఖలుగా పెరిగితే, దేశములో ఉండేటటువంటి డబ్బును బాగా ఉపయోగించుకొని deposits రూపమున వస్తే, జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు అనేక రంగాలలో పని జరుగుతూ ఉంటే దానికి, ఇది ఆర్థికంగా సహాయపడడానికి తోడ్పడుతుంది అనే విషయం మనకు తెలుసు. అందుకని బ్యాంకులు పెరగాలి, వివిధంగా పెరగాలి. జనసామాన్యానికి అలవాటు కావాలి బ్యాంకులు ఉపయోగించుకొనేటటువంటి మామూలు ఖర్చులకు కావలసినటువంటిది బ్యాంకులలో పెట్టి బ్యాంకులనుంచి ఖర్చు పెట్టుకొనేటటువంటి అలవాటు, బాగా ముందుకుపోయినటువంటి, అభివృద్ధి చెందినటువంటి దేశాలలో మనము చూస్తున్నాము. ఇప్పుడు మన ప్రాంతాలలో అట్లా కాకుండా ఉన్నది. ఇదివరకు చెప్పినటువంటి అంకెల ప్రకారంగా చాలా చోట్ల బ్యాంకులు పెరగడంలేదు. ఇప్పుడు మన రాష్ట్రంలోని బ్యాంకుల సంఖ్య చూచినా లేక దేశంలోని ఇతర ఇతర రాష్ట్రాలలోని బ్యాంకుల సంఖ్య చూస్తే ఒకటిమాత్రం స్పష్టంగా కనపడుతుంది. మనకు మెనక బడిన ప్రాంతాలలో per capita deposit మన దేశములో చూచుకొంటే, ముందుకుపోయిన రాష్ట్రాలలో మహారాష్ట్రలోగాని West Bengal లో గాని, మహారాష్ట్రలో 148 per capita deposit ఉన్నది. Bengalలో 102 ఉన్నది. Andhra, Assam, Bihar మొదలగు రాష్ట్రాలలో కేవలం 20 మాత్రమే ఉన్నాయి, ఈ బ్యాంకులసంఖ్య పెరిగితే తప్ప ఇది సాధ్యం కాదు, ఒకటి శక్తి లేకపోవచ్చు, రెండవది, అలవాటు కూడలేదు. మూడవది వసతికూడా లేదు. ఈ Vicious circle break కావాలి. ఎక్కువ బ్యాంకులు పెట్టడంవలన ఇదిసాధ్యం అవుతుంది అని చెప్పేటటువంటిమాట మనము దృష్టిలో పెట్టుకుంటే, ఎక్కువ బ్యాంకుల శాఖలు ఉన్నప్పుడు చాలామంది బ్యాంకులను ఉపయోగించుకొనేటటువంటి అలవాటు రావడానికి వీలుంటుంది. మనదేశంలోని బ్యాంకుల వ్యవస్థ చూస్తే ఒకలక్ష జనాభా లేక అంతకంటె ఎక్కువగా ఉండేటటువంటి townలో ఉండేటటువంటివి నూరు ఉంటే, అక్కడ 1900 ఆఫీసులు కేవలం పట్టణాలలో ఉన్నాయి 55 వేలు. నుంచి లక్ష జనాభా ఉండేటటువంటి చోట రెండు ఉంటే, అక్కడ 1400 వందలు ఆఫీసులు ఉన్నాయి. మొత్తానికి చిన్న చిన్న పట్టణాలలో బ్యాంకుల సంఖ్య తక్కువగా ఉండడము, చిన్న చిన్న ప్రాంతాలలో, ఆర్థికంగా దెబ్బతీసినటువంటి రాష్ట్రాలలో ఈ capital deposit అంత పెద్దగా లేకపోవడం అనేది మనకు స్పష్టగా కన్పడుతుంది. అందుకని, ఈ బ్యాంకులను మనము పెద్ద ఎత్తున ఉపయోగించుకొని అభివృద్ధి చేయాలని చెప్పేటటువంటిమాట అందరూ అంగీకరించిందే. ఈ విధంగా చేయ

డానికి మనము దానిని ఎట్లా ఉపయోగించుకోడానికి వీలుంటుంది అది జాతీయం చేస్తే చే సాధ్యం అవుతుంది అనేటటువంటిమాట మనము ఒక సిద్ధాంతానికి ముడి పెట్టి ఇదిఒక ఆర్థిక విధానానికి సంబంధించిన political ideology, economic ideology అనే మాటలు చెప్పేటటువంటి వారుకూడా మన దేశంలో లేకపోలేదు నేను ఆ విధంగా చెప్పడం, ఇది ఒక economic ideology గానే పనికి వస్తుంది. political ideology గానే సాధ్యం అవుతుంది, అది సముద్రము అవుతుందిఅనేటటువంటిమాట ఇప్పుడు ఈ వేదికనుంచి నేను చెప్ప దలచుకోలేదు ఒకటిమాత్రం, బ్యాంకులలో వుండే పరిస్థితిచూస్తూ వుండే ఈ బ్యాంకులలో కొన్ని బ్యాంకులకు వచ్చినటువంటి అవకాశాలు, వారికి దొరుకుతూ ఉండేటటువంటి డబ్బు, వారి చేతిలో depositగా ఉండేటటువంటి లెక్క అంతా చూస్తూ ఉంటె, ఆ డబ్బును ఈ కొద్ది బ్యాంకులు మాత్రమే ఇంత పెద్ద ఎత్తున చేతిలో పెట్టుకోగలుగుతున్నాయికదా, ఈ విధంగా పెట్టుకోవడం ఎల్ల ఇది మన ఉద్దేశం ప్రకారం, రాజకీయంగా, సాంఘికంగా, ఆర్థికంగా ఈ దేశంలో వ్యవస్థ అనేది ఏదయితే నిర్మాణం చేయదలచుకొన్న మో దానికి అనుగుణంగా ఉన్నదా లేదా అనేటటువంటిమాట మనము తప్పకుండా ఆలోచించుకొని చూచుకోవలసియుంటుంది. ఈ దేశములో మనకు ఉండేటటువంటి బ్యాంకులలో అయిదు బ్యాంకుల గురించి మనము ఎప్పుడూ ఒక సుప్రసిద్ధమైనమాట వింటూ ఉంటాము. ఈ అయిదు బ్యాంకులు ప్రధానంగా ఈదేశంలో ఉండేటటువుంటి అధికఅంశాన్ని తమచేతిలో పెత్తనాన్ని అంతాపెట్టుకొని దేశ వ్యవహారాలపైన తమ control, తమ ముద్రను వేస్తున్నారు అనేటటువంటి మాట మనము సర్వసాధారణముగా గమనిస్తున్నాము. అది ఒక రంగములోనే కాదు, అన్ని రంగాలలోను కన్పడుతుంది ఈ అయిదు బ్యాంకులు- United Commercial Bank, Central Bank of India, Punjab National Bank, Bank of India and Bank of Baroda ఈ five Bank ను ఎప్పుడు Big five Banks అని చెప్పడం ఉన్నది. మన ప్రపంచములో కొందరు Big Three, Big fives అని రాజ్యాలు ఉన్నాయి. రాజ్యాలు అంతర్జాతీయ సంస్థలో ఏది కావాలంటె అది చేయించడం, ఏది వద్దనుకొంటె, అది చేయించకుండా అవడం అనేది జరుగుతున్నది ఇంచు మించుగా ఈ దేశంలో ఈ five Banks మొత్తము ఆర్థిక వ్యవహారాలలో తమ పెత్తనాలు చేస్తూ ఉన్నాము అనేటటువంటి మాట మనకు స్పష్టంగా కన్పడుతుంది, ఈ అన్ని బ్యాంకులకు లెక్క పెట్టుకొని చూస్తే, వారు మామూలుగా లెక్క తీసిన ప్రకారం చూస్తే ఈ five Banks లో ఉండేటటువంటి వారి పెట్టుబడి అంతా 1-1 percent ఉన్నది. కాని వారి control చేసేది ఈ దేశ ఆర్థిక వ్యవహారాలలో 55 percent నేను ప్రత్యేకంగా ఒక బ్యాంకును విమర్శచేసేది కాదు, అర్థం చేసుకోవడానికి మాత్రం, ఉదాహరణకు, ఒక చిన్న బ్యాంకు ఎట్లా పెరిగింది. అనేటటువంటిది మనము ఊహించుకోడానికి ఒక analysis తమ ముందు పెడుతున్నాను. 1951 నుంచి 62 వరకు, ఒక Central Bank దే మాట చెప్పాలంటె, paid up capital rose by 2 percent paid up capital పెరగడం మాత్రం 2 percent Reserve మాత్రం 28 percent పెరిగినాయి. Deposits 86.8

percent పెరిగినాయి Loans and advances by 191.5% పెరిగినాయి. while investment in gold security, గవర్నమెంటు సెక్యూరిటీలలో మాత్రం వారి investments మెల్లమెల్లగా తగ్గినాయి. అవి తగ్గిస్తే 9% మాత్రమే ఉండి dividends 4% మాత్రమే తగ్గుతున్నవి. Bills discounted have risen by 100%, and assets by 91.6% పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఈ విధంగా యించుమించుగా వుటోంది. నా ఉద్దేశం—వారి paid up capital పెరగకుండ ఏ విధంగా బ్యాంక్ స్థోమత బ్యాంక్సుకు వివిధరంగాలలో ఉండే ప్రభావం, పలుకుబడి ఎట్లా పెంచడానికి అవకాశం, పరిస్థితులు దొరుకుతున్నవో మనకు స్పష్టంగా కనబడుతోంది కేవలం బ్యాకింగు రంగంలోనే ఇదంతా జరిగి అవి ప్రైవేటువారి చేతుల్లో ఉంటే పర్వాలేదు, ఎవరూ బాధపడవలసిన అవసరం లేదు కానిCompany Law administration కు సంబంధించి Dr. R K Nigam ఒక study చేశారు ఆstudy లో వారుచెప్పారు. 20 leading banks వివరాలు చూస్తే—188మంది డైరెక్టర్సుఉన్నారు వారందరు కలిపి 1640 డైరెక్టర్ షిప్స్ ఆక్రమించుకున్నారు, లేక ఆ directorships వారిచేతుల్లో ఉన్నవి. ఈ విధంగా చూచినప్పుడు duplication of companies తీసేస్తే కొందరు రెండు రెండు, మూడు మూడింట్లో ఉన్నవి తీసేస్తే 1100 కంపెనీలలో వారికి పెత్తనాలు ఉన్నవి ఈ విధంగా యీ డిస్ట్రిబ్యూషన్ ఎట్లా జరిగిందని చూస్తే 1640 లో 154 Finance Corporations, 1225 manufacturing and other Companies, 45 Trading Corporations లో వీరికి directorships ఉన్నవి. ఈ విధంగా ఇది 20 ప్రధానమైన అగ్రస్థానానికి చెందిన ప్రైవేటు బ్యాంక్సు కథ ఇదివరకు మనకి చెప్పినట్లు 5 అగ్రస్థానపు బ్యాంక్సు వారి కథ చెబితే వారు 65 గురు 674 చోట్ల డైరెక్టర్సుగా ఉన్నారు. మొత్తం దేశంలో ఈ పైన ఉండే 1640 లో 40.5% directorshipsవారిచేతుల్లో పెట్టుకున్నారు. 33 Insurance Companies, 6 Finance Corporations: 25 Investment Trusts 581 Manufacturing and other Companies, 26 Trading Concerns. ఈ Manufacturing Concerns తమాషా ఏమంటే—వీరు పెట్టుకొన్న దానిలో 48% తమ స్వంత interest ఉండే సంస్థలు. ఈ Trading Concernes అన్నీ కలిపి ఈ 20 Banks క్రింద ఉంటే వీటి Manufacturing Concernes ద్వారా దేశంలో ఉండే మిగతా Trading Concerns పైన direct గానో, indirect గానో వారికి ప్రభావం, influence,ఉండటం జరుగుతోంది దీనినిబట్టి దేశంలో ఉండే ఆర్థికస్థోమత అంతా, డబ్బు అంతా కొందరి చేతులలో కేంద్రీకరించబడుతోంది అనేమాట మనకు స్పష్టంగా కనబడుతోంది. దీనిని ఎట్లా తీసుకోవాలి, ఏ వైఖరి ఉండాలి అనేది మనం చూడాలి. ఈ విధంగా loans by scheduled banks to Companies of their own directors—ఎంత ఇస్తున్నారో చూస్తే — 1955 లో 87 కోట్ల 43 లక్షలు ఇచ్చారు. 1962 లో 117 కోట్ల 43 లక్షలు ఇచ్చారు. ఈ విధంగా ఆ 5 బ్యాంక్సులో కంపెనీస్‌కు ఇచ్చిన లోన్సు 1961 లో వారి డైరెక్టర్సు కంపెనీలు పెట్టుకొన్న

దానికి 58 కోట్ల 26 లక్షలు అప్పులు ఇచ్చుకొన్నారు. ఈ 197 కోట్ల రూపాయల అప్పులు దొరకడం మాస్తే పెద్ద పెద్ద స్టేట్సులో సంవత్సరానికి వచ్చే బడ్జెటులో (ఆదాయం) మొత్తాలకంటె ఎక్కువ ఉన్నవని గుర్తు పెట్టుకోవాలి. ఈ advances కూడ 57.2% industries కు ఇస్తే 27 6% commerce కు ఇస్తున్నారు. మేము agriculture కు ఇచ్చేది కేవలం .8% ఉన్నది. మనది వ్యవసాయము నకు ప్రాధాన్యత ఇచ్చే దేశమే ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పునాదులు వేసు కొనుటకు సాధ్యం అవుతుంది. అమెరికా సంగతి చూచినప్పుడు వారి agricultural economy స్థోమత ఎంత బలీయముగా ఉన్నదంటే వారికేగాక ప్రపంచంలో ఉన్న దేశాలకు, ప్రత్యేకంగా మనదేశంవంటి పెద్దదేశానికికూడ వారు ఆహారధాన్యాలు ఇవ్వగలిగిన స్థోమతులో వారి agricultural economy పెంచుకున్నారు. దానిపైన మిగతా economy build up అయి ఉన్నది. కాబట్టి మనం agriculture కు ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ బాగా డబ్బు పెట్టు బడి పెట్టగలిగిన శక్తి, స్థోమత కలిగిన బ్యాంక్సు ఈనాటికికూడ agricultural economy మీద కేంద్రీకరించకపోవడం చాల విచారకరంగా ఉన్నదనేమాట స్పష్టంగా అర్థం అవుతోంది దానికి సాధకబాధకాలు ఉన్నవి. Agriculture లో spread అయితే వెంటనే లాభాలు అంత పెద్ద ఎత్తున, సులువుగా, సులభ సాధ్యంగా, నష్టంలేకుండా దొరకడం కష్టమనేమాట యథార్థం. కానీ ఎకానమీ పెంచినప్పుడు కేవలం లాభం, అదికూడ తొందరలో risk లేకుండ, ఇబ్బంది లేకుండ దొరకాలనే తత్త్వంతో ఉండటం శ్రేయకరమైనదికాదు. తరువాత వీరికి ప్రెస్‌మీద కంట్రోలు ఉన్నది ఎన్నో పత్రికలు ఈmanufacturing concerns చేతుల్లో ఉంటాయి. ఒక పెద్ద పత్రిక బాగుపడాలంటే advertisements ఉండాలి. Manufacturing Concerns యొక్క advertisements యిస్తే అది వారి incometax గొడవకు పనికిరావచ్చు, ప్రచారానికి పనికిరావచ్చు. మంచి modern technique కు పనికిరావచ్చు. అన్నిరకాలుగా పనికివచ్చి, పత్రిక స్థోమతు పెరుగుతుంది. ప్రచారవంతమైన పత్రికలు ఈరకంగా చేతుల్లో ఉండి, ఈ దేశంలో ఉండే public opinion ఎంత పెద్ద ఎత్తున నిర్మాణం చేయ డానికి వీలవుతుందో బాగా గుర్తు పెట్టుకోవాలి. కాబట్టి ఇది కేవలం ఒక చిన్న విషయంగా చూడటానికి వీలులేదు. ఈ పరిస్థితులు ఎట్లా మార్చుకోవాలనే ఆలోచనలు చేయడం, దానికి తగిన సలహాలు చెప్పడం మంచిదేకావచ్చును, అది మాత్రం కాదని చెప్పను. కాని దానికి ఇది ఒకటే మార్గంగా ఉంటుందనేమాట చెప్పడం న్యాయంకాదు Registrar of Newspapers report లో (1963లో) ఒకభాగం ఈవిధంగా ఉన్నది. Joint-stock Companies, public and private together owned 32%of the dailies and firms and partnerships 18 9% The portion of the circulation claimed by the joint stock companies rose from 20.4% in 1960 to 30% in 1961, to 38.8% in 1962. తరువాత ఈ పత్రికా ప్రతినిధులుకూడ, బాగా బలీయంగాఉండే పత్రికలలో ఉండాలా ఆర్థికంగా బలీయంగా స్థోమత గలిగియుండి వేరే వార పత్రికలలో ఏమైనా వ్రాసుకొని కాలము గడుపుకునే trend మనం చూస్తున్నాము. ఈ విధంగా బ్యాంక్సుకు

వివిధరంగాలలో ఏ రకమైన ప్రభావం కలుగుతోందో, అది గమనించి అర్థం చేసుకోవలసియున్నది అంతేకాదు. ఈ బ్యాంక్సులో invoicing వర్ధతిమూస్తే ప్రత్యేకంగా export and import చేసేదానిలో పోయిన సంవత్సరం అధికార పూర్వకంగా చెప్పిన అంకెలుచూస్తే due to under invoicing and over invoicing the country is losing about Rs 100 crores per year ఇటువంటి బ్యాంక్సు ఒక రకంగా తెలిసియో, తెలియకో, ఉద్దేశపూర్వకంగానో, ఉద్దేశం లేకనో, దానికి దోహదం ఇవ్వడమనేది జరుగుతోంది. మనం గమనించాలి. ఈ రకంగా జరుగుతున్నప్పుడు ఈ నాడు మన దేశ పరిస్థితులుచూస్తే ఒక పొలిటికల్ ఐడియాలజీ గురించి చెప్పే ఉద్దేశం కాదు వాది, మా constitution లో ఒక మాట స్పష్టంగా చెప్పుకున్నాము. Concentration of Wealth గురించి directive principles లో చెప్పాము. ఏమైనా, రాజకీయ సిద్ధాంతాలను గురించి సమర్థనీయంగా చెప్పగలిగిన స్థోమత వాకు లేదు నేను అంత విజ్ఞానాన్ని సంపాదించలేదు. పొలిటికల్ ఐడియాలజీస్‌గాని, లేక మిగతా రాజకీయ ధోరణిలు గురించిన విషయాలనుగాని నేను అంతగా చెప్పలేను. కాని, ఒక మాట మనవిచేస్తున్నాము. మన కాన్‌స్టిట్యూషన్ డైరక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో యీ పదాలు ఉపయోగించారు.

> Art. 39 (b) "That the ownership and control of the material resources of the community are so distributed as best to subserve the common good ;
>
> (c) that the operation of the economic system does not result in the concentration of wealth and means of production to the common detriment."

ఈ రెండు పదాలను మనం దృష్టిలో పెట్టుకొన్నప్పుడు మన కాన్‌స్టిట్యూషన్‌లో దీనికి సరైన పద్ధతిన మనం డైరక్టివ్ ప్రిన్సిపుల్స్‌లో పెట్టుకొన్నాము. ఏమైనా కాన్‌సంట్రేషన్ ఆఫ్ వెల్త్ రాకుండా మనం చూసుకోవాలి. కాన్‌సంట్రేషన్ ఆఫ్ వెల్త్ కొద్ది మంది చేతుల్లో ఉండకూడదు. దానివల్ల ప్రమాదం ఉంటుంది అనే మాట మనం బాగా గుర్తుపెట్టుకొని, ఆవాడు కాన్‌స్టిట్యూషన్ చేసుకొన్నప్పుడు మనం స్పష్టంగా చెప్పుకొన్నాము. ఈ కాన్‌సంట్రేషన్ ఆఫ్ వెల్త్ వల్ల పదో కొద్ది మంది తమ స్వప్రయోజనాలకోసం ఉపయోగిస్తారు, తమ అభిప్రాయాలు దేశమంతటా పబ్లిక్ ఒపీనియన్ నిర్మాణం జరగటానికి ఉపయోగిస్తారు అనే మాట కాదు. మనం ఆర్థికంగా అభివృద్ధి కావాలంటే అది అడ్డుగా వస్తుంది అనే మాట అమెరికాలోఉన్న సమర్థులైన ప్రెసిడెంట్ చెప్పినటువంటి ఒకటి రెండు మాటలు నేను మీ ఎదుట మనవిచేస్తున్నాను. నిజమైన విస్తృతమైన బాగా డెప్యూజ్డ్ ఎకనమిక్ ప్రాస్పరిటీ కావాలంటే, దేశానికి బాగా ఆర్థిక స్థోమత కావాలంటే, ఆర్థిక స్థోమతబాగా పెరగాలంటే దానికికూడ యీనాడు కొద్ది మంది చేతిలోకి డబ్బు రావటం అంత మంచిదికాదు అనే మాట చెప్పారు. అమెరికా అంటే ఎక్కువ ప్రయివేట్ ఎంటర్‌ప్రైసెస్ బాగా పరిపూర్ణంగా కలిసిపోయి, కేవలం ప్రయివేట్ ఎంటర్‌ప్రయిసెస్‌పైన అధార

పడుతుంది. అమెరికాలో ప్రయివేట్ ఫ్రీ ఎంటర్ ప్రైయిసెస్ కే అవకాశాలు ఉన్నాయి. ఇతర మార్గమే లేదు అని చెప్పే మాట సర్వసాధారణంగా అందరు అంటుంటారు ఆ దేశంలోని ప్రెసిడెంట్ రూజ్ వెల్ట్ ఏమన్నారో మనవిచేస్తున్నాను To quote his own words, he uttered before he appointed a Committee called the temporary National Economy Committee "The liberty of a democracy is not safe if the people to crate the growth of private power to a point where it become stronger than the democratic state itself. The concentration of economic power and the resulting unemployment of labour and capital are intescapable problems for a modern private enterprise democracy

కాబట్టి ప్రెసిడెంట్ రుక్ వెల్ట్ అమెరికాలో చెప్పినమాట—డెమాక్రసీ విస్తృతము కావాలనేటటువంటి మాట —విస్తృతముకాకుండా అడ్డంగా వచ్చేది—ఎన్నడైనా ప్రయివేట్ పవర్ స్టేటుకన్నా పెద్దగా, బలీయంగా పెరిగే పరిస్థితి వస్తే - అది ప్రమాదంగా పరిణమిస్తుంది అన్నమాట వారు స్పష్టంగా చెప్పారు. అంతేకాదు ఇంకోమాట వారికి చాలా సన్నిహితులుగా ఉండి, చాలా దగ్గరగా ఉన్న ఒక పెద్దమనిషి చెప్పినది—

The same sentiment had been echoed by one of his followers and when he dealt with the question, he has said that Mr X has justified further policy of big business

One Mr X who was a close follower of Roosevelt, a very good and close adviser on economic matters of State to President Roosevelt said like this

"Practically all of our greatest historical figures are famous because of their persistent and courageous fight to prevent and control over - concentration of wealth and power in a few hands. Thomas Jefferson, our first great leader in this fight, knew what it was to be cursed a Jacobian and a destroyer of the Constitution by the wealthy tycoons of his times Andrew Jackson, in his determination to curb the power of the Bank of the United States, fell to the fury of the Wall Street of his day he too was denounced as dictator, a wrecker of institutions, in language even more vitrolic than the common condemnations which are now being hurled by some of our financial earls at Franklin D. Roosevelt".

రూజ్ వెల్ట్ గారికివ్యతిరేకంగా అమెరికాలోకూడా యీవిషయముపైనస్పష్టంగా దృష్టిని కేంద్రీకరించి కఠినమైన చర్యలు, తగిన చర్యలు తీసుకొనటానికి ప్రయత్నం చేస్తున్నటువంటి సమయమున,-బ్యాంకులు, బ్యాంకుల యజమానులు, బ్యాంకుల ఇంటరెస్ట్ కు మూలంగా ఉండేవారు ఏ రకంగా వీరిని ఎదుర్కొన్నారు అనే మాట మనం స్పష్టంగా చూస్తున్నాము. ఇది కేవలము కమ్యూనిష్టు కంట్రీస్ కు సంబంధించినదో, లేకపోతే, కేపిటలిస్ట్ కంట్రీస్ కు సంబంధించినదో, లేక డెమాక్రటిక్ కంట్రీస్ కు సంబంధించినదో, కాదో—అనే మాట కాదు. మన దేశానికి సంబంధించి నంతవరకు, మనం డైరక్టివ్ ప్రిన్సిపుల్స్ లో యీ మాటను పెట్టుకున్నాము ఆ మాటను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు మనం యీ కాన్సంట్రేషన్ ఆఫ్ వెల్త్ కొంతమంది చేతుల్లో కాకుండా చూసుకోవాలి అనే మాట

మనం ప్రధానంగా ఆ నాడు నిర్ణయం చేసుకొన్నాము. ఆ నిర్ణయం చేసుకొంటే దానికి, రాజకీయ ధృక్పథములేకాదు, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు, జన సామాన్యానికి అభివృద్ధి, సమానత్వము, సమానమైన అవకాశాలు అందరికి కలగ టానికి, యీ కాన్‌సంట్రేషన్ ఆఫ్ వెల్త్‌ను మనం ఎదుర్కొవలసిఉన్నదనే మాట చెప్పారు ఇదంతా ఎప్పుడో జరిగిందనే మాట కాదు కాంగ్రెస్ సంస్థ అనేక సందర్భాలలో రాను రాను ప్రతి స్టేజిలో ముఖ్యమైన తీర్మానాలు చేస్తూ, రాజ కీయంగా, సాంఘికంగా, ఆర్థికంగా, దేశం ముందుకు ఒక ధృక్పథం పెడుతూ వచ్చింది. ఈ పెట్టటమేగాదు, మన జవహర్లాల్ నెహ్రూగారు డిస్కవరీ ఆఫ్ ఇండియా వ్రాస్తూఉండే రోజుల్లో (ఇది చాలా కాలపు మాట) ఆనాడు కూడ వారు చెప్పారు ఆయన చెప్పింది—డిస్కవరీ అఫ్ ఇండియా లోంచి ఒక భాగం మీ ముందు చదువుతాను.' If the spirit of the age demands equality, it must necessarily also demand an economic sy tem which fits in with it and encour ages it. Public monopolies are growing even in the Capitalist States and they will continue to grow. The conflict between the idea ur der lying them and private monopoly will continue till the latter is liquidated. A democatic collectivism need not mean an abolition of private property but it will mean public ownership of basic and major indus ries ఇండస్ట్రీస్‌ను ఏ ధోరణిలో ఆలోచన చేయాలి? పబ్లిక్ సంస్థలు ఏ రకంగా పెరగాలి? ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎట్లా ఉండాలి. అని చెప్పే టటువంటి మాట మన జవహర్లాల్ నెహ్రూగారు ఆ డిస్కవరీ ఆఫ్ ఇండియా వ్రాస్తూఉన్న రోజుల్లో చాలా దీర్ఘంగా దూరంగా ఆలోచించి చెప్పిన మాటలలో కూడా ఇదే శ్రద్ధ, ఇదే ధోరణి ప్రతిధ్వనిస్తున్నది; అనే మాట నేను మనవిచేయ టానికి డిస్కవరీ ఆఫ్ ఇండియాలోని ఆ భాగాలు నేను చదివి వినిపించాను. మొత్తంగా, ఇన్ని రకాలుగా చూసుకొంటున్నటువంటి యీ వ్యవహారములో మనము కేవలం బ్యాంకుల సమస్యను ఆలోచించినపుడు ఇది ఒక రాజకీయపార్టీ ధృక్పథముకు, సిద్ధాంతముకు సంబంధము—అని చెప్పే మాటలు మనం పెట్టుకో కుండా ఉండటము మంచిదేమోనని నాకు అనిపిస్తున్నది. ఫ్రాన్స్ వంటి డెమాక్ర టిక్ దేశంలో యీనాడు బ్యాంకులు నేషనలైజ్ అయినవి. అమెరికాలో బ్యాంక్స్ లేక కాన్‌సంట్రేషన్ ఆఫ్ వెల్త్ గురించి ప్రెసిడెంట్ కూడ్ వెల్డ్‌వంటి పెద్ద నాయకులు ఆ రోజుల్లో ఏవిధంగా అనుకొన్నారో, చెప్పినారో, వ్యత్యాసంగా కనబడుతున్నది. మనము యీ విషయాలను యీ ధృక్పథములో ఆలోచించటము చాలా మంచిది. ఈవిధంగా ఆలోచించి, దీనికి వివిధంగా పర్యవసానంగా ఉంటుంది అనే మాట మనమందరం చెప్పుకోవటం చాలా అవసరము.

కొంతమంది గౌరవసభ్యులు ప్రత్యేకించి, ప్రయివేట్ ఎంటర్‌ప్రెయిజ్ అండ్ పబ్లిక్ ఎంటర్‌ప్రెయిజ్ అనే మాటను చెప్పివారు. కేంద్రరాష్ట్రప్రభుత్వాలు యీ ప్రయివేట్ ఇండస్ట్రీస్‌ను దెబ్బకొడుతున్నారు, నష్టము కలిగిస్తున్నారు, వారిని ముందుకు రానివ్వడంలేదు అన్న మాటచెప్పారు. మన రాజగోపాలనాయుడుగారు యీ రాష్ట్రంలో సరైన సౌకర్యాలు కలిగించటంలేదు? అందువల్ల కొత్తగూడెం థర్టిఫైవర్ ఫ్యాక్టరీవారు యీ ప్రభుత్వం కేంద్రప్రభుత్వం సహకారం ఇవ్వటం

దుకు, అమెరికాకు పోయి ఫారెన్ ఎక్స్‌చేంజ్ తెచ్చుకొంటున్నారు, అనే మాట కూడ చెప్పినారు నేను అపుడే ఒక విషయం స్పష్టపరచాను, అది సరైనది కాదు. ఫారెన్ ఎక్స్‌చేంజ్ ఎవరు ఎక్కడనుండి తెచ్చుకొన్నా, అది కేంద్రప్రభుత్వము వారి లెక్కలలో ఉంటుంది అన్న మాట మనం గుర్తుపెట్టుకోవాలి అది మరచి పోకూడదు. ఫారెన్ వారు ఎవరైనా కొలాబరేషన్‌కు వస్తున్నారంటే—ఇపుడు వచ్చేటటువంటి కొలాబరేషన్ పద్ధతిలో రెండు రకాలుగా ఉన్నది. కేవలం ఆర్థికంగా మెషినరీ సప్లయిచేసి—ఫారెన్ ఎక్స్‌చేంజ్ మనం ప్రొవైడ్ చేయవలసిన అవసరము ఒకటి ఉంటుంది. డిఫర్డ్ పేమెంట్ కావచ్చును. మరొకరకమైన సౌకర్యం కలిగించవచ్చును అంతకన్నా మించి—కొందరు స్వంతంగా డబ్బు తీసుకువచ్చి పెట్టేది కూడా ఉన్నది. వారు స్వంతంగా డబ్బు తీసుకువచ్చి పెట్టినా, లేక డిఫర్డ్ పేమెంట్ సౌకర్యాలు కలుగజేసినా, టెక్నికల్ ఎసిస్టెన్స్ ఇచ్చినా, మెషినరీ ఎక్విప్‌మెంట్ ఇచ్చినా, వీటన్నింటికి కూడ ఒక రకమైన సంబంధము కేంద్రప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వములతో ఉంటుంది అనే మాట నేను మనవి చేస్తున్నాను. అయినా ఒక మాట యీ సందర్భంలో స్పష్టపర్చటము అవసరము. ప్రయివేట్ ఎంటర్‌ప్రైజెస్ అండ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌లో మనకు ఏ మాత్రమైనా ఐడిలాజికల్ కాన్‌ఫ్లిక్ట్ అనేది ఉండకూడదు అనేది నేను మనవి చేస్తున్నాను. ఐడిలాజికల్ కాన్‌ఫ్లిక్ట్‌తో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు యీ చిక్కులలోపడి యీ ప్రైవేట్ ఎంటర్‌ప్రైసెస్ ఇందుకు రాకూడదు, పబ్లిక్ ఎంటర్‌ప్రైసెస్ ఇందుకు రావాలి అనే మాట లేదు. కాని పబ్లిక్ ఎంటర్‌ప్రైస్ మన దేశంలో పెద్దఎత్తున పెరిగింది అన్నమాట మనం గుర్తు పెట్టుకోవాలి ఇది యీనాడు వచ్చినటువంటిది కాదు, మనకు స్వరాజ్యం రాక పూర్వముకూడా మన దేశంలో పబ్లిక్ ఎంటర్‌ప్రైస్ అన్నది ఒక రకంగా ఉండేది అనేది మనం మర్చిపోకూడదు. అవి రైల్వేస్ కావచ్చును. లేకపోతే మిగతా విషయాలలో కావచ్చును. 1946-47 ఆఖరుకు పబ్లిక్ ఎంటర్‌ప్రైసెస్‌లో 875 కోట్ల రు. ఫిక్సెడ్ ఎసెట్స్ ఉండేది అనే మాట మనం గుర్తు పెట్టుకోవాలి. 1950-51 కు రు. 1200 కోట్ల వరకు పెరిగింది. Productive capital assets in private sector under organized industry—mining, plantations, transport, electrical undertakings, etc ... ఇవన్నీ కలుపుకొంటే— అపుడు రు. 1500 కోట్లు మాత్రం ఉండేది. 1200 కోట్లు పబ్లిక్ సెక్టార్‌లో ఉంటే, 1500 కోట్లు ప్రయివేట్ సెక్టార్‌లో ఉన్నవి ఈ రెండుకూడ కలిపి యించుమించు సమానంగా నడుస్తూఉన్న మాట మనం మరచిపోకూడదు. పబ్లిక్ సెక్టార్‌లో 1951 లో గ్రాస్ ఫిక్సెడ్ ఎసెట్స్ కాకుండా కేవలం ఇండస్ట్రీయల్ అండ్ కమర్షియల్ కన్‌సర్న్స్‌యొక్క లెక్కలు మనవిచేస్తాను ఈ ఇండస్ట్రీయల్ అండ్ కమర్షియల్ కన్‌సర్న్స్‌లో డబ్బు కట్టింది 50-51 లో 44 కోట్ల రు. మొదటి ప్లాను పూర్తి అయ్యేవరకు రు. 57 కోట్లు అయివది. రెండప్లాను పూర్తి అయ్యేవరకు రు. 870 కోట్లకు పెరిగింది. ఇపుడు మూడవప్లాను పూర్తవుతున్నది. దాని యొక్క టార్గెట్ 1,520 కోట్ల రు. లు పెట్టుకొనేటటువంటిది. నాలుగవ ప్రణాళిక—

ముసాయిదా ప్రకారం—ఇరవై ఒకటిన్నర వేల కోట్లకు వేయబడినది. ఆ ముసాయిదా ప్రకారం చూస్తే అది 8,200 కోట్ల వరకు పెరిగింది. మొత్తం గనుక చూసినట్లయితే నాలుగవ ప్రణాళిక అంతానికి మనం 5,891 కోట్లు పబ్లిక్ సెక్టర్‌పై పెట్టినవారం అవుతాము. ప్రైవేటు సెక్టర్‌లో పెట్టినది 5,887 కోట్లు. అంటే అదీ, యిదీ యించుమించు సరిసమానం అన్నమాట. 1950-51 లో యీ రెంటిమధ్య 2.9 పర్సెంటు వరకు తేడా వుండేది. రాను రాను అది సోషల్ అండ్ ఎకానమికల్ ఫిలాసఫీ అనండి, దేశం యొక్క అవసరాలదృష్ట్యా కానివ్వండి మెల్లమెల్లగా పెరుగుతూ వచ్చినది, యిప్పుడు— As against 2.9 per cent in 1950-51, it will come to to 50 percent by the end of 4th Five-Year Plan. ఫస్టుప్లాన్ అబ్జెక్టివ్స్‌ను మనం ఒకసారి మననం చేసుకుంటే పరిస్థితి ఏ విధంగా అర్థమవుతుందో, యీ పబ్లిక్ సెక్టర్ ఎంటర్‌ప్రైజస్ మీద, ప్రైవేట్ సెక్టర్ ఎంటర్‌ప్రైసెస్ మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధంగా తెలియడానికిగాను తమకు యీ విషయాలను వివరంగా మనవిచేస్తున్నాను. తరువాత, రెండవ ప్రణాళిక తయారుచేసేటప్పుడు వారు ఉపన్యాసంలో— ఫస్టుప్లాన్ డాక్యుమెంటులోనుండి నేను యీ మాటలను మనవిచేస్తున్నాను—

"The scope and need for development are so great that it is best for the public sector to develop those industries in which private enterprise is unable or unwilling to put up resources required and run the risk involved."

ఇది ఫస్టు ప్లాన్‌లో అనుకున్నమాట. ఫస్టుప్లాన్‌లో యీ విధంగా అనుకున్న తరువాత, ఇది ఇంతటితో ఆగలేదు. రెండవ ప్రణాళికాకాలంలో దానిని సాధించుకుంటూ వెడుతూ, రెండవప్రణాళికలోకూడా ఒకమాట అనుకోవడం జరిగింది.

'The public sector has to expand rapidly. It has not only to initiate developments which the private sector is either unwilling or unable to undertake but it has to play a dominant role in shaping the entire pattern of investment in the economy– whether it makes investment directly or whether these are made by private sector....."

ఈ రకంగా రెండవ ప్రణాళికలో దీనిని యింకొంత ఎలాబొరేట్ చేశారు. ఎక్కువగా నష్టంతప్ప మరేమీలేదు, అనే మాటకాదు. ఎక్కువగా ఆదాయం రాకుండావుండి, ఎక్కువగా రిస్క్ వున్నప్పుడు దానితోబాటుగా యితరులుచేసే పనులనే మనం కూడా చేసుకోవాలనేమాటకూడా అనుకోబడింది. అంతేకాదు, కేంద్రప్రభుత్వం వారి ఇండస్ట్రియల్ పాలసీప్రకారం చేయబడిన 1956 రిజల్యూషన్ చాలా స్పష్టమైనది. దానిని ఒక మైల్‌స్టోన్‌గా మనం గుర్తిస్తున్నాం. దానిలోని ఒక భాగాన్ని తమకు మనవిచేస్తాను. The adoption of the "Socialistic patternof Society as a National objective as well as the need for planned and rapid development require that all industries of basic and strategic importance or in the nature of public utility services should be in the public sector. Other industries which are essential and require investments on a scale waich only the State in the psesent circumstance could provide have also to be in public sector. The State has therefore to assume direct responsibility of the future development of industries over a wide area." 1956లో చేయబడిన ఈ రిజల్యూషన్ చాలాస్పష్టమైనది.

అందులో చాలా స్పష్టంగా యీ విషయం చెప్పబడింది. అందుకనే సెకండ్ ప్లాన్ డాక్యుమెంటులో యింకొక భాగమునుకూడా ప్రత్యేకంగా హౌస్‌యొక్క దృష్టికి తీసుకురావడం అవసరంగా నేను భావిస్తున్నాను అందులో వారు "Public ownership, partial or complete, and public control or participation in management are specially required in those fields in which technological considerations tend towards concentration of economic power and wealth అన్నారు. టెక్నాలోజికల్ శక్తివుంది, విజ్ఞానం వుంది. దానిని, ఆవిజ్ఞానాన్ని కొద్దిమంది తమ చేతుల్లో పెట్టుకుని తద్వారా డబ్బు సంపాదించుకుంటూ, కాన్‌సెన్‌ట్రేట్ చేసుకుంటూవుంటే దానిని అరికట్టడానికి గాను తప్పకుండా పబ్లిక్ సెక్టర్ రంగంలోకి రావలసి వుంటుందనే మాట సెకెండ్ ప్లాన్ డాక్యుమెంటులో స్పష్టంగా చెప్పబడింది. మూడవప్రణాళికలో కూడా యీ ఆర్గ్యుమెంటు యింకా ముందుకు తీసుకురాబడింది. ఈ ఆర్గ్యుమెంటులో వారుఒక మాట స్పష్టంగా చెప్పారు. Thus it is stated in this document in the Third Plan 'As a decisive instrument which the State can play in preventing concentration of economic power and growth of monopolistic tendencies, the rapid expansion of public sector serves two-fold purposes It helps to remove certain basic deficiencies in the economic structure and at the same time it produces scope for accumulation of wealth and large incomes in private hands As the relative share of the public sector increases its role in economic growth will become ever more strategic and the State will be in a still stronger position to determine the character and functioning of the economy as a whole అన్నారు. ఈ రకమైన పాజిటివ్ దృక్పథం—పబ్లిక్ సెక్టరును పెంచే ఉద్దేశం—మూడవ ప్రణాళికలో ఒక టార్గెట్‌గా, ఏర్పాటు చేయబడినదని మనవిచేస్తున్నాను ఈ రకంగా వున్నప్పుడు, యీ సమయంలో యింకొక మాటకూడా తమకు మనవిచేయాలి. "There is behind it the social argument of preventing concentration of wealth and income in private hands and giving the State a a commanding position in determining the character and functioning of the economy as a whole, in order that we may march to the eventual establishment of a Socialist Society అలాగే, 1956 కు ముందు 1948 లో కూడా ఒక తీర్మానం చేయబడిన విషయాన్ని హౌస్ దృష్టికి తీసుకు వస్తున్నాను.

"The concrete operation of this policy was determined first by the Industrial Policy Resolution of 1948, and subsequently by the Industrial Policy Resolution of 1956 In terms of the first resolution, the principle of government ownership and control was accepted in regard to a segment of the economy ' అని చెప్పారు. అది రానురాను 1956 లో యిది ఈ విధంగా విస్తృతం చేయబడినది, అయితే యిది పబ్లిక్ సెక్టర్‌ము దూరంగా పారద్రోలాలనే వుద్దేశంతోగాని, దానిపై విద్వేషంతోగాని జరగలేదు. The public sector has to grow and rapidly, and the private sector has to conform to the requirements of the plan. There is necessarily to be a great deal of devetailing between the two sectors

and it is recognised that the private sector has to be given due opportunity and facilities to function effectively within the field allotted to it It is within the frame work of this new Industrial policy resolution that rapid industrialisation has to be carried through in the coming years పబ్లిక్ సెక్టర్‌కు ఆ విధమైన ప్రాముఖ్యం మెల్లమెల్లగా యిచ్చుకుంటూ వెళ్ళాలనే ఉద్దేశం తప్ప యిది కేవలం ప్రైవేట్ సెక్టరును విద్వేషంతో అణగద్రొక్కాలనే ఉద్దేశంతో చేస్తున్నారనే మాట కాదు. ఈ రెండు రంగాలు ఒకదానికొకటి సప్లిమెంట్‌గా, తోడుగా వుండాలనే ధోరణిలో ఆలోచిస్తూ తద్వారా దేశం అభివృద్ధి కావాలని అకాంక్షిస్తూ యీ విధంగా అనుకోవడం జరిగినదని నేను మనవిజేస్తున్నాను ఈ సందర్భంలో మరొక మాట నేను మనవిజేయదలచుకున్నాను. This expansion of industry will continue to be governed by the Industrial Policy Resolution In the second plan, the roles of public and private sectors are conceived of as supplementary and complementary to one another. ఆ విధంగా ఒకదానికి మరొకటి తోడుగావుండి, ఒకదానినొకటి బలపరచుకుంటూ వుండే విధంగా చేసుకోవాలి. అయితే, పబ్లిక్ సెక్టర్‌గూర్చి ఒకమాట చెప్పబడుతూ వుంటుంది. ఎప్పుడూ పబ్లిక్ సెక్టర్ సంస్థలలో నష్టమే వస్తూవుంటుంది. లాభాలలో అవి ఎప్పుడూ నడవవు. ఎఫిషియంట్‌గా నడవవు. ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లను, యితర ఆఫీసర్లను ఒకచోట వుండనివ్వరు. వారికి పబ్లిక్ ఎక్కౌంటబిలిటీ మొదలైన చిక్కులు, బాధలు వుంటాయి అని అనుకొనడం జరుగుతూవుంటుంది. ఆ ధోరణిలో ఆలోచిస్తే లాభంలేదు. ప్రైవేట్ సెక్టర్‌లోకూడా వారికి బంధువులైనవారు - వారు సమర్థులు కావచ్చు, కాకపోవచ్చు - టెక్నికల్‌గా వారు ఎఫిషియంట్ కావచ్చు, కాకపోవచ్చు - వారి బంధుప్రీతము, స్నేహితులను అందులో వుంచుతారనే హాండికాప్‌ను విలేట్ చేయలేము, ఇగ్నోర్ చేయలేము, ఆఫీసర్లను ట్రాన్స్‌ఫర్ చేస్తూవుంటారు అంతే - రావిడ్ ఎకానమీలో అది జరుగుతూవుంటుంది. అంతేగాని, అనుభవం వున్నవారితో ఇండస్ట్రియల్ మేనేజిమెంటు కాడర్‌ను ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలనే ప్రయత్నం కేంద్రంలోను, రాష్ట్రాలలోను జరుగుతున్నదని మనవిజేస్తున్నాను. అంతేగాని, చులకనగా పబ్లిక్ సెక్టర్‌లో నష్టమేతప్ప లాభంరాదని మాట అనడం న్యాయం కాదని మనవిజేస్తున్నాను.

ఉదాహరణకు లాభాల సంగతి చెప్పాలంటే ఒకటి మాత్రం మనవిచేస్తున్నాను. 1962-63 లో ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ అండర్ టేకింగ్సులో 1,872 కోట్ల రూపాయల ఇన్వెస్ట్‌మెంటు వుంది. ఆ డిస్ట్రిబ్యూషను యీ విధంగా వుంది. "Undertakings under construction 274.8 crores, Running concerns-Hindusthan Steel Ltd., 724.1 crores. Running concerns other than Hindusthan Steel Ltd., 818 7 crores and promotional and developmental undertakings 59.4 crores." మొత్తానికి 1,872 వున్నాయి. అండర్ కన్‌స్ట్రక్షను క్రింద రు. 274.80 క్రోర్స్ వున్నాయి. కన్‌స్ట్రక్షనులో వున్నాయి కాబట్టి సహజంగా యిస్తుండలేదు. దానివల్ల లాభం వుండదు. రన్నింగ్ కన్సెరన్స్‌లో 724.1 పర్సంట్ వుంది. అది 52.78 పర్సంటు అవుతుంది.

ఆపరేషన్స్ ఒక మిలియన్ టన్స్ ప్రొడ్యూస్ చేసేది. అది మిగతా కేటగిరీతో భేదం. క్యూములేటివ్ లాస్ 62-63 నాటికి 61,6 కోట్ల రూపాయలు, అందులో 17½ కోట్ల రూపాయలు ప్రభుత్వానికి యిచ్చేది కూడ కలిసివుంది. గ్రాస్ సర్ప్లస్ బిఫోర్ డిప్రిసియేషన్ అండ్ ఇంటరెస్ట్ ఎంత అంటే 61.62 లో 19½ కోట్లు, 62-63 లో 23.90 కోట్లు వుంది. The gross will meet both depreciation and interest and then even profits and dividends. అనాలసిస్ యీ విధంగా చూస్తే మనదేశంలో వుండే ప్రయివేట్ ఇండస్ట్రీస్‌కు గ్రాస్ ప్రాఫిట్ మెల్లమెల్లగా పెరుగుతోంది. 61-62 లో 19½ కోట్లువుంటే 62-63 లో 23.90 కోట్లకు పెరిగింది. మూడవ కాటగిరి ఒకటి వుంది. అందులో 69 కన్సెరన్స్ వున్నాయి. 313 కోట్ల 70 లక్షల రూపాయలు అందులో 22-63 వరకు అక్యుములేటెడ్ రిజర్వు 43 కోట్లు. రెగ్యులర్గి పేయింగు ఇంటరెస్ట్-టాక్స్‌ప్రావిజన్ 4½ కోట్ల రూపాయలు. డివిడెండ్ 7 6 పర్సంటు, నెట్ ప్రాఫిట్ 6.7 పర్సంట్, గ్రాస్ ప్రాఫిట్ 7.8 పర్సంట్. 62-63 లో గ్రాస్‌ప్రాఫిట్స్ 24.7 పర్సంట్ వుంటే 61-62 లో 14 పర్సంట్. నెట్ ప్రాఫిట్ 61-62 లో 4 5 పర్సంట్ వుంటే 62-63 లో 7.6 పర్సంటుకు పెరిగింది. నెట్ ప్రాఫిట్ యీ విధంగా ఒక్క సంవత్సరంలో ఎంత పెద్దెత్తున పెరిగించవేది చూస్తే అర్థమవుతుంది. అట్లాగే కంపేర్ చేసి రిజర్వుబ్యాంకువారు 1961 సంస్థలను సర్వేచేశారు. రిజర్వుబ్యాంకు సర్వే రిపోర్టుమీముందు పెడుతున్నాను. Total paid up capital 721.44, net worth 1,217 crores and gross capital 26,27 crores Gross profits—as percentage of total capital was 10 1 percent in 62-63, in 1961-62 it is only 10 percent, while net profit was 9 percent in 62-63 and 10 percent in 61-62. పబ్లిక్ సెక్టారులో 61-62 లో 5.2 పర్సంటు నుంచి 7.8 పర్సంటువరకు పెరిగితే ప్రయివేటు సెక్టారులో ఆ విధంగా పెరగలేదనేమాట మనవిచేస్తున్నాను. లాభాలనే దృష్టిలో పెట్టుకున్నప్పటికీకూడ పబ్లిక్ సెక్టారులో సంస్థలు ఏమాత్రం తీసిపోలేదు, బాగానే నడుస్తున్నాయని మనవిచేస్తున్నాను. ఇవన్నీ ఆలోచిస్తే నేషనలైజేషన్ ఆఫ్ బ్యాంక్స్ కేంద్రప్రభుత్వం ఎందుకు చేయలేదు, ఏ విధమైన పరిష్కారానికి అవకాశాలున్నాయి అనేది మనం తప్పకుండా ఆలోచించుకోవలసిన అవసరంవుంది. ఈ దేశంలో ఎన్ని కష్టాలువచ్చినా బ్యాంకులను నేషనలైజ్ చేసుకోవడంవల్ల మనకు తోడ్పడుతుందని ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారు. కరువు కాటకాలు వచ్చినప్పుడు అనేక రంగాలలో ఆర్థికంగా రావలసిన పన్నులు, లాండ్ రెవిన్యూ, సేల్స్‌టాక్సు తగ్గిపోవచ్చు. మనం పెట్టవలసిన ఖర్చులుకూడ వుంటాయి. దానికి బ్యాంకులను నేషనలైజ్ చేస్తే సరిపోతుంద నేమాట కనుపిస్తోంది. కాని నేషనలైజ్ చేసినంతమాత్రాన ఆడబ్బంతా రెవిన్యూ ఎక్స్‌పెండిచరుకు వాడుకోజాలతామనేమాట కష్టమైనట్టిది. మనచేతిలో డబ్బు వీంటుంది, దీనిని ప్రజల అవసరాలకోసం ఖర్చుచేసుకోడానికి యిబ్బందిలేకుండా సాధ్యమవుతుంది అనేమాట నిజమే. కాని యీ పరిస్థితులు ఇంతగా నేను చెప్పినప్పుడు—నేషనలైజేషన్ ఆఫ్ బ్యాంక్స్ గురించి దృక్పథం—యీనాడు

కాంగ్రెసు ఆలోచించినా, ప్రజాశిక్షణసంఘం ఆలోచనచేసినా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచనచేసినా యీ ఘోరణిలోనే ముందుకుపోతున్నామనేమాట నిస్సందేహంగా చెప్పవచ్చు కాని, ఒక నిర్ణయం ఎందుకు తీసుకోకూడదనే మాట ప్రతిపక్షంవారు, యీ తీర్మానం తెచ్చిన గౌరవసభ్యులు పట్టుదలగా చెప్పడం జరుగుతోంది. నిజమే. దీనిని ఎప్పుడు ఎట్లా తీసుకురావాలనేది జాగ్రత్తగా పరిశీలనచేసి అదను అయిన సమయంలో నిర్ణయం తీసుకోవడం బాగా వుంటుంది. చేసేది మంచిపని అయినా సరైన టైమింగు పెట్టుకోవాలి. ఆ టైమింగు ఇప్పుడు రాలేదనే అభిప్రాయం కేంద్రప్రభుత్వంలో—దీనికి లొంగిపోయి చేస్తున్నామనేమాట కాదు. రిజర్వుబ్యాంకువారు పెట్టే కర్ఫ్యూ వరిపోవడంలేదనేమాట చెప్పారు సరిపోకపోవచ్చు ఇంకా ముందుకు చేయడం చాల అవసరం. ప్రయివేటు బ్యాంకులకు లాభంకావాలంటారు. పబ్లిక్ ఇన్ వెస్ట్ మెంట్స్‌లో డబ్బు పెట్టరు, పబ్లిక్ సెక్యూరిటీస్‌కురారు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ముందుకురావాలి, రిజర్వు బ్యాంకుముందుకురావాలి ఈ సంవత్సరం ఒకవిధంగా మన స్టేటుకు కష్టం కలుగుతున్నా, కేంద్రప్రభుత్వంలోవుండే ఒకపాలసీవల్లమనకుబాధకలిగింది, ఇబ్బంది కలిగింది అనేమాట నిజమేకాని రిజర్వుబాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డబ్బు పెట్టకుండా స్టేట్స్ ప్రయివేట్ సెక్టారునుంచి, పబ్లిక్ నుంచి, పబ్లిక్ లోన్సులో ఎంత డబ్బు తేగలుగుతారనేదివుంది. రిజర్వు బ్యాంకు మంచి యీ సారి యీ స్టేటు గవర్నమెంటులో పబ్లిక్ లోనుకు డబ్బుపెట్టలేదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారు పెట్టలేదు. అది మాకు చాల ఇబ్బంది కలిగించింది. ఒక డైరెక్షనులో యింకొక విధంగా ఆలోచిస్తే స్టేటు గవర్నమెంటు, ప్రజలు, ప్రజానాయకులు, అసెంబ్లీలోవుండే పెద్దలు ఎట్లా పబ్లిక్ ఇనీనియన్ మోల్డ్‌చేసి డబ్బు మావ్ ఆవ్ చేయడానికి ఇన్‌ప్లుయన్స్ ఉపయోగిస్తారనేది చూడడానికి యీ అవకాశం కల్పించారేమో అనేమాట కూడ గుర్తుకు తెచ్చుకోవలసివుంటుంది. అది కొంత జరిగింది. తృప్తిగా జరగలేదంటే ఒప్పుకుంటాను. ఎంతో ఇబ్బందిగా ఉండి చాలా కష్టంపై డబ్బు పూర్తి చేసుకోగలిగాము. State Bank of India, State Bank of Hyderabad ఇది వరలో ఏ విధంగా public loans లో పెట్టారో ఇప్పుడు ఎందుకు అంతగా పెట్టలేదు, అంటే దానికి కారణం ఇదే అయి ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ విధంగా చూస్తే, [illegible] బ్యాంకుపైనే ఆధారపడి ఈ వ్యవహారాలు చేస్తూంటే nationalisation [illegible] ఒక complacency వస్తే, మన సొసైటీలోని different strata లు [illegible] ఆలవాట్లకు తోడుకావలసి మనం మరికొంత ప్రయత్నం చేసుకోవలసి ఉన్నప్పుడు ఈ stage లో nationalization జరిగితే వాకు ఒకటే భయం ఉన్నది—ప్రజలలో conplacency వస్తుందేమో, ప్రజలలో ఏదైతవ్యం రావాలని అనుకొంటున్నామో — After all, democracy means individual initative, individual response, and individual capacity వాటిని బాగా develop చేసుకోవలసిన అవసరం ఉన్నది. Dictatorial countries లోను regimentation ఉన్న countries లోను తత్వం మరొక రకంగా ఉంటే ఉండవచ్చును. వారు వేరే పొకర్యాలు కల్పుగజేసి ఉండవచ్చును. మనం పొకర్యాలు కలుగజేయడానికి ఇంకా economic

standards పెరగడానికి కొంత time పడుతుంది మన percapita income చాలా కొద్దిది అందులో కొంత save చేసుకోవాలనే తత్వం ఇంకా తయారు చేసుకోవలసి ఉంది. సమయం గురించి ఆలోచన చేసుకోవాలి. Concentration of wealth ఎట్లా break చేస్తున్నామో కొన్ని అంకెలు చెప్పినా ఉపన్యాసం ముగిస్తాను. 1951 లో ఎంతమంది ఈ దేశంలో బ్యాంకుల ద్వారా డబ్బు తీసుకున్నది లెక్క చూస్తే—banks advances చేసిన వారి సంఖ్య 8 లక్షల 80 వేలు, 1961 లో ఈ సంఖ్య 12 లక్షల 30 వేలు పెరిగింది ఎక్కువమందికి బ్యాంకులతో సంబంధం కలిపించుకునే తత్వం మెల్ల మెల్లగా పెరుగుతోంది. ఇది సరిపోదని చెప్పడానికి నేను అంగీకరిస్తున్నాను. ఈ మార్పు వస్తోందనే మాట మాత్రం ఎవరైనా అంగీకరించవలసి ఉంటుంది. 1961 లో Reserve Bank of India వారు Trend and Progress of Banking in India పై ఒక సర్వే చేసారు. అందులో ఒక విషయం కనబడింది. 40 బ్యాంకులను తీసుకొని వారు సర్వే చేసారు. మొత్తం 556 కోట్లలో 21 కోట్లు ఆ బ్యాంకులలో advance అయినవని 1953 కు సంబంధించిన ఆ బ్యాంకుల లెక్కల చూస్తే తెలుస్తున్నది. అంటే 38% అవుతుంది. 1961 లో ఆ బ్యాంకులు ఇచ్చిన అడ్వాన్సులనే మరల లెక్కలు చూస్తే ఆ బ్యాంకులు ఇచ్చిన అడ్వాన్సులు 31 కోట్ల రూపాయలు, మొత్తం దేశంలో జరిగిన advances 1346 కోట్లు, అంటే 2.3% అయినది Concentration of weal this slowly getting reduced from 3 8% to 2 3% Similarly the number of people taking advances is increasing from 3 8 lakhs to 12 3 lakhs. This is a trend.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— జాయింట్ ఫ్యామిలీ సిస్టమ్‌ను ఇందులో దృష్టిలో పెట్టుకున్నారా అని.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—Reserve Bank of India వారుచేసిన savings వల్ల concentatrion of wealth తగ్గుతోందనేది స్పష్టంగా కనబడుతోందని మనవిచేస్తున్నాను. H V. R. Ayyangar గారు Reserve Bank of India కు గవర్నరుగా ఉండేకాలంలో అగ్రికల్చర్ గురించి చెప్పిన మాటలు మనవిచేస్తున్నాను.

Mr. H. V. R. Aiyengar was commenting on the role of the Reserve Bank and he made the statement:

In the meanwhile, there is a tendency for pressures to develop against the Reserve Bank for increased accomodation for co-operative Banks Those pressures take the form of demanding that the Reserve Bank should, irrespective of the soundness of the particular banks and merit and merely because the need for credit on the part of the farmer is manifest, grant accommodation on the basis of repaying capacity In some quarters, the Reserve Bank has been characterised as conservative or old fashioned and lacking in dynamic urge. Fortunately in India, the Bank has been able to resist such pressures and in this it has the strong support of Government" నేను ఇదే మనవి చేస్తున్నాను. నేషనలైజేషన్ జరిగినప్పుడైనా ఈ pressures వుంటాయి. ఒక్క ఉదాహరణ చెబుతాను మన రాష్ట్రంలో గవర్నమెంటు సంవత్సరానికి

సుమారు 2½ కోట్ల రూపాయలు తక్కువీలుగా ఇస్తున్నారు. ఈ రెండున్నర కోట్లు రూపాయలను direct గా రైతులకు ఇచ్చే పద్ధతి జరుగుతోంది, Recoveries బాగా లేవు. పంచాయతి సమితులలోను జిల్లాపరిషత్తులలోను ఇవి నిర్ణయాలు జరుగుతాయన్న మాట నిజమే, Loans recover చేయడంలో district administration ఈవిదంగా పని చేస్తున్నది. దానికి బదులుగా డబ్బు అంతా land mortgage banks లో పెడతామంటే దేశం అంతా, ఈ House లోని సభ్యులు, నేషనలైజేషన్ కావాలని తీవ్రంగా వాదనలు చేసే పెద్దలు- banks నేషనలైజ్ చేయాలనే వారి ఉద్దేశానికి ఇది ఉపయోగ పడుతుందని గమనించారో లేదో తెలియదు కాని-ఒకసారి చర్చ జరిపి ఇది మంచిది కాదనే అభిప్రాయం చెప్పరు, అన్నింటికి ప్రభుత్వము పైనే ఆధార పడుతూ Bank credit supply చేసే social service గానే ఉంటే లాభం లేదు. రైతుకు రెండు వేల రూపాయల చొప్పున దానం ఇస్తామని వెనుకటి రోజులలో నీజామ్‌షాహి, పాపేన్‌షాహి ప్రభుత్వాలు, imperialist ప్రభుత్వాలు చెప్పే ధోరణిలో చెబితే సరిపోదు, ప్రజలకు సహకారము చేసి తమ కాళ్ళపై తాము నిలబడి బలపడే సంస్థలను బలపరచే విధంగా మనం ఈ development stage లో చేయవలసి వుంది, Reserve Bank of India గవర్నరు చెప్పినమాటే వాకు గుర్తుకు వస్తోంది, జిల్లాల్లో ఎక్కడకు వెళ్ళినా ఈ House లోకూడా resistance ఉంది, లోన్లు అట్లా ఇస్తే లాభంలేదు, గబా గబా పంచాలనే ఉద్దేశమే తప్ప comprehensive view లేకుండా పోతుందా అనిపిస్తోంది. Nationalisation of banks కావాలనే మాట సాధించుకొనే stage లో public thinking మార్పు కోవాలి, సర్వీస్ కొరకే వచ్చింది అంటే at one cost-ఎదో ఒక నాడు-at a very heavy cost-మనం దివాళా తీసుకోవలసి ఉంటుంది. Let us make ourselves more disciplined, let us make ourselves more strong, let us make ourselves more responsible and then capable enough to take up this responsibility ఇంకొకటి కూడా మనవి చేస్తున్నాను, H V.R Iyyengar చెప్పినమాటలు చెప్పేటప్పుడు సెంట్రల్ బ్యాంకులు సరిగా అప్పులు ఇవ్వడం లేదని చెబుతున్నారు, Last few years లోను co-operative movement బాగా బలపడుతోందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. More responsible outlook తీసుకున్నారు. ఈ banksద్వారా ఎక్కువగా credit distribution చేసేవని, Recoveries కూడా చేస్తున్నారు. Land mortgage banks in our State as along with the states Gujarat and Maharashtra మొత్తం దేశంలో 97-98% recovery చేసేటటువంటి ఒక ప్రధానమైన బాధ్యత నిర్వహిస్తున్నారు. బ్యాంకులకు కావలసిన ప్రధానమైన లక్షణంగా యిది ఉంటుంది దీనిని మనం encourage చేయాలి. ఇక్కడ ఉండే గౌరవ సభ్యులు ప్రత్యేకంగా దేశానికి నాయకులు దేశంలో ప్రజాభిప్రాయం నిర్మాణం చేసేటటువంటి వారు ఈ రకంగా వాతావరణం కలుగజేయటానికి పూనుకుంటే nationalization of మరీ తొందరగా దారి తీస్తారని మాత్ర

గుర్తుకు తెస్తున్నాను. ఈ రకంగా యివన్నీ చేసినంత మాత్రాన సరిపోతుంది. రిజర్వుబ్యాంకివారు ఏమిచేసినారంటే రిజర్వు బ్యాంకివారు కావలసినవన్ని curbs పెట్టడానికి ప్రయత్నం చేసినారు. తమ బంధువులకు లోన్సు యివ్వకూడదు ఏ బ్యాంకిలోనైతే మేనేజింగ్ చైర్మన్ ఉంటారో అతనికి సంబంధించిన కంపెనీకి unsecured loans యివ్వకూడదు అనేటటువంటిమాటతో ప్రత్యేకంగాచేసినారు. Voting rights of the share holder తగ్గించి వారు దానిని nobody in spite of his holding 40 per cent or 50% shares had more voting rights than 5% of the shares అనే టటువంటి మాటకూడా చేయబడినది. ఈ విధముగా రిజర్వుబ్యాంకికి సంబంధించిన బిల్లులో అనేకమైన వివరాలలో సవరించబడ్డాయి.

If the Chairman of a Bank is the Chairman or Managing Director of any public limited company, that company will not be able to get any unsecured loans from the Bank అంతేకాదు. The power of the bank to remit the debts of a Director or any bank in which the Director may be interested is being restricted to a considerable extent. And last but not least, the Reserve Bank has taken powers to remove any Chairman or Managing Director or employees, if the Reserve Bank thinks that their continuance is not conducive to the healthy growth of the Bank and is not sustaining the public interests of the Bank. ఇవన్నీ జరుగుతున్నాయి, అధ్యక్షా. ఇవి సరిపోవని ఎవరైనా వాదనచేస్తే నేను కాదనను. ఇది ఇంకా బాగుకావాలంటే ఆ మాటచెబితే మంచి సలహాగా భావిస్తున్నాను. ఈ రకంగా సలహా చెబితే కేంద్రప్రభుత్వం టి.టి కె. గారు కూడా స్పష్టంగా చెప్పినారు. ఈ సందర్భంలో ఈనాడు దానికి వారు వ్యతిరేకి అని చెప్పేమాట అనుకొనడానికి ఆస్కారం కనిపించలేదు. For the time being we are not in a position to accept suggestion వారు చెప్పినమాట quote చేస్తున్నాను. This implies, according to me, that for the time being we are not in a position to accept the suggestion' he has no objection to it but the time has not come. మనం Compensation యివ్వవలసి వస్తుందని భయపడుతున్నాము కాబట్టి నేషనలైజేషను చేయడం లేదని అన్నారు. కేంద్ర ఫైనాన్సు మినిస్టరుగారు ఆమాట స్పష్టంచేశారు. Compensation యివ్వడం అనేది cannot come in my way Compensation is not a thing that bars me from doing a thing which is right అనేమాటసరియైనది కాదని He does not think like that అనే మాటకూడా చెప్పినారు. మనం దృక్పథంలో యింకా దీనిని ఎట్లా మెరుగుచేస్తాము, పబ్లికులో Co sciousness కలిగిస్తాం అనేమాట చూడాలి. Interlocking ఉంది. Concentration of wealth యొక్క ప్రమాదం ఉంది. ఒక రూపాయితో ఎట్లా ఒక private individual తన influence ను పెంచడానికి అవకాశాలున్నాయని చెప్పాలంటే ఆధ్యక్షా, తమకు బాగా తెలుసును. ఒక కంపెనీలో 51% ఉంటేచాలు పెత్తనం అంతావస్తుంది. 51 రూపాయలు అందులోపెడితే యింకో 49రూపాలు వస్తాయి, ఆ కంపెనీకి యజమానులం అయిపోతాము, ఎన్నో కంపెనీల నుంచి

Financial institutions నుంచి, Industrial Development Banks నుంచి State Fmance Corpoations నుంచి All India Finance Corporation నుండి డబ్బు దొరుకుతుంది, ఈ డబ్బు అంతావస్తే మళ్ళీ 51 రూపాయలు తీసి మరొక కంపెనికి ఈ రకంగా పెడితే కోద్దిరోజులలో ఒక రూపాయతో రెండువేల రూపాయల కంట్రోలు ఉండే సోమతు పెంచుకోనడానికి అవకాశాలు ఈవాడు ఉన్న ఆర్థిక వ్యవస్థలో ఉన్నాయి. బొంబాయిలో, మదరాసులో, కలకత్తాలో కొన్ని కుటుంబాలు ఎన్నో ఫ్యాక్టరీలు పెట్టుకుని బ్రహ్మాండంగా నాగిస్తున్నారు. ఈ ప్రమాదం పోవాలంటే బ్యాంక్సు నేషనలైజేషను ఆవడం ఒకటే మార్గం పరిష్కారం కాజాలదు. ఈ సమయాన banking యొక్క principle cooperative banks ను Land mortgage Banks, Finance, Co-operation ను అదనంగా బలపరచేటట్లు ప్రజలుముందుకు వచ్చేటట్లు public loans, జనసామాన్యం ఉండే డబ్బు- వచ్చేటట్లు చూడాలి. డబ్బు ఎక్కడ ఉంది బీదరికం అంటే బీదరికమేకాదు, వచ్చే ఆదాయమేకాదు, అలవాటు కూడా ప్రభావం. ఎంత వచ్చినా, వేయి రూపాయలు వచ్చినా రెండువేలు వచ్చినా కష్టపడుతూ ఉంటూ ఒకటవ తేదీకొరకు ఎదురుచూస్తూ ఉండవచ్చు. కాని మారు రూపాయలువచ్చే వ్యక్తి ఒకరకంగా జీవిస్తూ రెండురూపాయలు అందులో మిగుల్చుకోవాలుతాడు. ఈ రకంగా healthy aspects డెవలప్ కావలసి వుంది, వాటికి improvement యివ్వకుండా నేషనలైజేషను మాత్రం చేస్తే అది తిరిగి పెద్ద భారం మోయలే నటువంటి పరిస్థితిలో బతుకును తీసుకున్నవారం అవుతాము. నేషనలైజేషను కావాలనేదానిలో భేదాభిప్రాయము ఎవరికీలేదు. సరియైన సమయంకాదు. Public opinion ను నిర్మాణం చేసే పెద్దలందరికీ appeal చేస్తున్నాము. Let us prepare, let us work in that direction, let us establish ourselves, let us establish public opinion in the country fairly well. Economic habits లో మార్పులు తేవాలి. Political habits లో ఎంతో పెద్ద ప్రభావం చేయగలిగాము, Economic habits లో ప్రభావం చేసి మహోద్యమము, బలియమైన ఉద్యమమును నిర్మాణం చేయాలి, చాల కష్టమైన ఆ ఉద్యమం చేయడానికి వారు ప్రయత్నంచేస్తే తొందరలోనే nationalization of banks రావడానికి దోహదం, తరువాత మనం అనుకొంటున్న మేరుగు ఫలితాలుతావడానికి వీలవుతుంది. అందుకని ప్రతిపక్ష నాయకులతో ఈ రిజల్యూషన్ మూవ్ చేసిన పెద్దలతో ఒకమాట మనవిచేస్తున్నాను. ఈ అభిప్రాయాలు మనం చెప్పుకుని voting కు పెడతామని పట్టుదల పట్టకుండా ఉపసంహరించుకుంటే బాగా ఉంటుంది. House యొక్క అభిప్రాయాలను ప్రజలముందు కేంద్ర ప్రభుత్వం పెట్టడానికి వీలవుతుంది. రాజకీయంగా మనకుండే పలుకుబడి ఈ దేశంలో ఆర్థిక స్థోమతుకలిగే వాతావరణం నిర్మాణం చేయడానికి ఉపయోగపడుతుంది నేటటువంటిమాట. దీనికి ఎవరూ వ్యతిరేకంకాదు. ఇది సమంజసంగా కాదనేమాట ఉంది. అందుకని ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకొనుటకు ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు —అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ నేషనలైజు చేయవలసిన అవసరముందని చాల గట్టిగా చెప్పారు. అయితే ఒకటి చెప్పారు. సమయం కాదని మాత్రం చెబుతున్నారు. వారు మాకంటె కూడా చాల విషయాలు చెప్పుకొనివచ్చారు. Private enterprise యొక్క ప్రధానాంశాలు అమెరికా ప్రెసిడెంటు రూజ్వెల్టు చెప్పినది, కాన్స్టిట్యూషన్‌లో ఏమి వ్రాసుకున్నమో ఉల్లేఖించి ప్రభుత్వము ప్రజలు అందరూ యిదికావాలని కోరుకొంటున్నారని అయితే యిది సమయం కాదని ఆఖరు మాటగా చెప్పారు. సమయం కాదనడం సబబుకాదు, ఇన్సూరెన్సు కంపెనీలను నేషనలైజు చేశాము ఆ రోజు ప్రభుత్వం ఉద్దేశ్యం ఏమిటి? దానికి ఉన్న స్థోమత ఏమిటి? ఈనాడు అభివృద్ధి చెందినవా లేదా అంటే అభివృద్ధి చెందినది యింకా అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వ యాజమాన్యం క్రింద అభివృద్ధి చెందదు అనే అభిప్రాయము సరియైనది కాదని ఇన్సూరెన్సు గురించి చెబుతున్నాను పూర్వం Imperial Bank of India ఉండేది. దానిని నేషనలైజు చేసిన తరువాత State Bank of India అయినది, ఇప్పుడు ఎంత మంచి స్థితిలో ఉన్నదోనని ఆలోచిస్తే నేషనల్ ఎకానమీకి అదిపట్టుగా ఉన్నది. మంత్రిగారికి అభ్యంతరంలేదు అంగీకరించారు. Banking sysem ను నేషనలైజు చేయాలని వారే అంగీకరించారు అనేక ఉపన్యాసములలో చెబుతూవచ్చారు. Private రంగంలో ఉండే banking సామాన్య ప్రజానీకానికి సహాయం చేయడం లేదని వారు లెక్కలు యిచ్చారు. పరిశ్రమలలో నాలుగైదు big banks మిగిలినవాటిని కంట్రోలు చేస్తూ దేశం ఆర్థిక విధానం వారి చేతిలో ఉంచుకొంటారు. దానితోపాటు పత్రికలలో చేసే ప్రచారం గురించి చెప్పారు. అంత శక్తి గలిగినవారి శక్తిని బద్దలు కొట్టకపోతే జాతీయ ఆర్థిక విధానం ఎలా పెంపొందిస్తారు? Concentration of wealth ను బద్దలు కొట్టడానికి చర్యలు తీసుకొనకపోతే ప్రణాళికకు కావలసిన డబ్బు ఎలా సంపాదించుకొగలము? 2,800 కోట్లు వారి చేతులతో ఉంది. ఆడబ్బు అంతా పరిశ్రమలకు వెళుతుందిగాని మన దేశం వ్యవసాయక దేశం. ఆహారి సమస్య చాలా తీవ్రంగా ఉంది దేనికైనా పెట్టుబడికావాలంటె డబ్బు లేదని అనేక సందర్భాలలో ప్రభుత్వం దగ్గర నుంచి సమాధానం వస్తుంది. డబ్బంతా commerce కి వెళుతున్నదని రైతాంగానికి ప్రోత్సాహం ఉండడం లేదని Bank Survey Report వల్ల తెలుస్తున్నది అటువంటప్పుడు అన్నింటికి మూలమైన banking system ను బద్దలు కొట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయకపోతే ఎలా సాధ్యం అవుతుంది Constitution యొక్క directive అమలుపరచడానికి ఎంతకాలం పడుతుంది? 18 సంవత్సరాలై స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ నెహ్రూగారు D scovery of India లో చెప్పినది యింతవరకు అమలు జరపలేకపోతే ఎప్పుడు వస్తుందని మంత్రిగారిని అడుగుతున్నాను. మంత్రిగారు కూడ ఇది సమయము కాదనే మాట తప్ప మిగిలిన వాటన్నింటితోపాటు nationalise చేయాలని అంగీకరించారు. ఎప్పుడు ఈ సమయము వస్తుందీ చెప్పలేదు. ఈ సందర్భములో ఇంకొక విషయము గుర్తు చేయకతప్పదు. విదేశ వ్యాపారమంతా ఈ banks ద్వారా జరుగుతోంది. అనేక సందర్భాలలో

మనకు రావలసిన foreign exchange under invoicing చేయడము వల్ల అనేక రకాలుగా మన దేశములో వున్న కోటీశ్వరులు, పెత్తవంచాదులు విదేశాలలో వారికి foreign exchange సంపాదించుకొంటున్నారు. విదేశాలలో డబ్బును కూడ పెట్టుకొంటున్నారు. ఈ మధ్య పత్రికలలో వచ్చిన విషయము మంత్రిగారి దృష్టికి తీసుకురావలసిన అవసరమువుంది. వ్యాపారము విషయము వచ్చినపుడు ఈ బ్యాంకులన్నీ తమ చేతుల్లో వుంచుకొని, ఆ వస్తువుల ధరలు పెంచి, మార్చిబ్రాసి foreign exchange సంపాదించుకొంటున్నారు. మనకు రావలసిన foreign exchange ఆ రూపములో నష్టపడుతోందనే విషయము మంత్రిగారు గమనించినట్లులేదు. ఆ figures లోకి వెళ్లను. మన దేశములోనే కాదు, మన తరువాత స్వరాజ్యము తెచ్చుకొన్న సిలోను, బర్మాలోను జాతీయము చేయడము జరిగింది. ఆ దేశాలు అభివృద్ధి చెందుతున్నవని మనకు తెలుసు. ఇది ఏదో ఒక రాజకీయ పార్టీ నినాదముకాదు. రాజ్యాంగములోని directive principle లో వున్న ప్రధాన సూత్రము. దానిని అమలుచేయడానికి ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ దృష్టికి మరొకసారి తీసుకొని వస్తున్నాను. మంత్రిగారు కూడ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడారుకాని సమయము కాదని అన్నారు. అందువల్ల ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకొంటూ శలవు తీసుకొంటున్నాను.

Mr. Deputy Speaker :—The question is

" That leave be granted to withdraw the resolution. "

The motion was adopted

The resolution was, by leave of the House, withdrawn.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—అధ్యక్షా, మంత్రిగారు బ్యాంకులను జాతీయము చేయడముమీద కళాప్రపూర్ణకంటే అద్భుతముగా, అమోఘముగా మాట్లాడిన తరువాత చివరకు తుస్సుమనిపించారు. మరొకసారి ఆలోచించి త్వరగా తీసుకొని వస్తే బాగుంటుంది.

re Quitting the Commonwealth and Confiscation of the Capital of all British People

Sri K. Ramachandra Reddy :—I beg to move :

"That this Assembly recommends to the Government to request the Government of India to quit from the Commonwealth and that capital of all British people should be confiscated forthwith."

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

Mr. Deputy Speaker:—There is a substitute resolution by Sri Vavilala Gopalakrishnayya.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇది alternative amendment. వారు మాట్లాడిన తరువాత మాట్లాడుతాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇది resolution కి అమెండుమెంటా, సబ్‌స్టిట్యూటా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—Alternative amendment దానిలో "Confiscation of British Properties" అని ఉంది. నా సవరణలో లేదు. జాతీయము చేయడానికి time రాలేదని ఇంతకుముందే మంత్రిగారు చెప్పారు. confiscate చేయడానికికూడ ఆ మాట అంటారేమో అని confiscation అని కాకుండా ఇది అయినా ఒప్పుకొంటే సరిపోతుందనేది నా అభిప్రాయం.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) .— అధ్యక్షా, ఈ శాసనసభ సమావేశములో బ్యాంకులను జాతీయము చేయడము, కామన్‌వెల్తునుంచి విడిపోవడము, ఇలాంటి సమస్యలమీద ప్రతిపక్షమునుంచి తీర్మానములు ప్రతిపాదించాము. ఇవి central subjects అనేది బహుశా ఒక అభిప్రాయము వుండవచ్చు. భారత దేశములో జరిగే అనేక విషయాలకు, రాజకీయముగా, ఆర్థికముగా, సాంఘిక ముగా అనేక సమస్యలకు పరిష్కారమార్గము దేశము మొత్తము ఒక చట్రములో వుండి కొన్ని విధానాలు అవలంబిస్తున్నప్పుడు వాటివల్ల కలిగే దుష్ఫలితాలను గమనించినట్లయితే వాటిని పరిష్కారము చేయకుండా ఆ చట్రము బిగింపులో వుండి మన దేశాన్ని అభివృద్ధి చేసుకోలేము అనే దృష్టితో ఈ తీర్మానాన్ని తీసుకొని రావడము జరిగింది. కామన్‌వెల్తునుంచి వైదొలగాలి. దేశములో బ్రిటిష్ వారి పరిక్రమలను జాతీయము చేయాలి అనే తీర్మానము పెట్టడానికి గత 18 సంవత్సరాల అనుభవమునుంచి పరిశీలించినట్లయితే మనము ఈ నిర్ణయానికి రాకతప్పదు. ఈ తీర్మానాన్ని మేముకాదు పెట్టినది. సెప్టెంబరు 24వ తేదీన పార్లమెంటులో కాంగ్రెసు సభ్యుడు భగవత్ ఝా ఆజాద్ ప్రధానమంత్రి ఆశీర్వచనాలతో ప్రతిపాదించారు. ఈ తీర్మానముపైన చాలమంది కాంగ్రెసు సభ్యులు, ఇతర పక్షాల సభ్యులు మాట్లాడారు. కోపముతో, ఆవేశముతో, ఆసక్తితో మాట్లాడారు. అక్కో జాతీయ మహాసభ ఇండియన్ నేషనల్ కాంగ్రెసు 1936లో జరిగినపుడు అధ్యక్ష ఉపన్యాసములో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇలా చెప్పారు "Between Indian nationalism, Indian freedom and British imperialism there can be no common ground and if we remain within the imperialist fold whatever our name and status, whatever outer symbols of political power we might have, we remain crippled and confined, and allied to and dominated by the reactionary forces and the great vested interests of the capitalist world." ఏ పేరు పెట్టుకొన్నా, ఏ ముద్ర వేసుకొన్నా, పైకి ఏ గౌను వేసుకొన్నప్పటికి మనము మాత్రము ఆర్థికముగా, రాజకీయముగా సామ్రాజ్యవాదుల అభివృద్ధి నిరోధక శక్తులయిన పెట్టుబడిదారుల పిడికిటిలో బిగించి వుండబడుతాము అనే విషయాన్ని 1936 లక్నో మహాసభలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చెప్పిన వాక్యమిది. 1949 మే 16వ తేదీన మన కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీలో ఈ విషయం గురించి మాట్లాడుతూ ఆయన అభిప్రాయాన్ని మార్చుకొంటూ ఒకటి చెప్పారు. "We joined the CommonWealth obviously because we think it is beneficial to us and to certain causes in the world that we wish to

advance" ఆయన మాటినప్పటికి 18 సంవత్సరాల అనుభవములో ఆయన మొదట చెప్పిన, మన జాతీయోద్యమములోను, పోరాట సమయములోను చెప్పిన అభిప్రాయాలు మాత్రము స్పష్టముగా బుజువు పడ్డవి. కాని మధ్యలో మనము కొన్ని వత్తిడులకు లొంగి ఈ నిర్ణయానికి వచ్చినదాని దుష్ఫలితాలు దేశము మొత్తము అనుభవించినది. వల్లభాయి పటేలు నైజాములో ఉధ్యమము జరుగుతున్న సందర్భములో బ్రిటిష్ అధినేతలు తీసుకొన్న వైఖరి చూసినపుడు చెప్పిన విషయమొకటి దృష్టిలో పెట్టుకోవాలి. 1948 జూన్ Constituent Assembly లో చెప్పిన విషయము ఇది. "We have been patient for too long with such unseemly prejudice and mischievous attacks by highly placed British Administrators and Leaders on our people..... we are aware of their intention to hand over as difficult a legacy to India as will blacken its name. Large-scale disturbances were manufactured. .It is Mr. Churchil and his henchmen who have to answer before the bar of History" సామ్రాజ్యవాదుల కుట్రలు-వారికి సంబంధించిన దురుద్దేశాలు గురించి ఇన్ని అభిప్రాయాలు వ్యక్తమై వున్నవి. మన మనస్సులో వున్నవి. కామన్ వెల్తులో చేరిన తరువాత జరిగిన ఘటనలు చూస్తే వాటి వగ్న స్వరూపము ఈ మధ్య 28 రోజులు జరిగిన పాకిస్తాను భారత దేశ యుద్ధ సందర్భములో స్పష్టముగా బయట పడినవి. ఆ పేరు హిమాచల పర్యంతము కోడై కూస్తున్నది. ఏమైన చెప్పండి. ఆన్ని పార్టీలవారు వివేకముతో, ఆవేశముతో మాట్లాడిన మాటలను గుర్తుకు తెచ్చుకోవాలి. 28 రోజుల యుద్ధము మూలముగా మనకు జరిగిన అవమానము గాని, జరిగిన నష్టాలు గాని Commonwealth కి అధినేతగా వున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్రలు, వారి ప్రమాదం ఏ రూపములో ప్రత్యక్షమైనది దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి. భారత దేశము మొత్తముగా ఒక నిర్ణయానికి రావడానికి మాత్రము మన తీర్మానము సహాయపడాలని మనవిచేస్తున్నాము. పాకిస్తాను మన దేశము మీద దాడిచేసిన డిసెంబర్ 1949 వ సంవత్సరములో చేసుకొన్న యుద్ధ విరమణ ఒడంబడికను ఉల్లంఘించింది. ఐక్యరాజ్యసమితి యొక్క చార్టర్‌ను ఉల్లంఘించి దాడిచేసింది. దాడి చేసినప్పటి బ్రిటిష్ పత్రికలు, వాటియొక్క వాదం, అవి చేసిన ప్రచారాలు స్పష్టముగా గుర్తు పెట్టుకోవాలి. అది ఈరోజువరకు మరచిపోని ఘటనలు. యు. థాంట్ సెక్రటరి జనరల్ రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు సెక్యూరిటీ కౌన్సిల్ స్టాండర్డ్ వుంది. ఆ రిపోర్టులో ఎవరిదితప్పో, సీజ్‌ఫైర్ లైన్ దాటి వచ్చింది ఎవరో ఆ విషయాలన్నీ బయటపడ్డాయి. అయినా బ్రిటిష్ ప్రభుత్వం కాశ్మీరీయులదే తప్పు అనే వాదం తీసుకువచ్చారు. సెప్టెంబరు 1వ తేది ఢాకా రంగంలో-అది సీజ్‌ఫైర్ లైన్ కాదు;-అంతర్జాతీయ సరిహద్దు-దానిని దాటి ఇమ్మని మీపానికి వచ్చినప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కించిత్తు మాట్లాడలేదు. తప్పనికాని, ఒప్పనికాని మాట్లాడకుండా శీతంగనీతులు చెబుతూవచ్చారు. దేశరక్షణ అనవసరమైనట్లు మరోమార్గంలేక పెద్ద ఎత్తున కేంద్రీకరింపబడి ఇమ్ముమీద పెద్ద ప్రమాదం వస్తున్నప్పుడు, భుజం అత్యవసరమని మరొక రంగంలో మోహం

యుద్ధం ప్రారంభిస్తే తప్ప జమ్ముమీద వత్తిడి తగ్గదని మన మిలటరి నిపుణులు చెప్పిన దానిని ప్రభుత్వం ఆమోదించటం జరిగింది. జమ్ము పడిపోతే life line cut అవుతుంది కాశ్మీర్ ఐసొలేట్ అవుతుంది కాశ్మీర్ ఇక మనకు దక్కదు. అటువంటి ప్రమాద సమయంలో మనం ఒక నిర్ణయం తీసికొని లాహోర్ సెక్టారులో వెస్ట్ పంజాబ్ బోర్డర్ దాటి మనం యుద్ధం కొనసాగించాల్సి వచ్చింది. ఇది డిఫెన్సివ్ మెజర్ అని పార్లమెంటులో ప్రకటించారు, ఈ వార్ లిమిటెడ్ వార్ అంటూ మన లక్ష్యాలుకూడా పార్లమెంటులో ప్రకటించడం జరిగింది. ఇది పాకిస్తాన్‌ను ఆక్రమించుకోటానికికాదు, ఆత్మరక్షణకోసం, మన దేశాన్ని ప్రమాదం నుండి తప్పించటానికికోసం సరిహద్దు దాటవలసి వచ్చింది అని చెప్పినప్పటికే ఈనాడు బ్రిటిష్ ప్రధానమంత్రి చేసిన ప్రకటన ఏమిటి? ఇండియా దురాక్రమణ చేసిందని ప్రకటన చేశాడు సరిహద్దుదాటి రావటం భారతదేశానిది తప్ప అని రెచ్చగొట్టిన బ్రిటిష్ ప్రభుత్వముయొక్క ప్రకటన దానియొక్క నీతి, నిజాయితి, వారి కుట్రలో ఇది భాగం అని గమనించటానికి సందేహం అక్కర లేదు. ప్రమాదకరమైన పోకడలు యుద్ధకాలంలో చూపారు అసలు భారత దేశం దురాక్రమణ చేసిందనే ఆరోపణకంటే పెద్ద నేరం ఆరోపించారు. ఐక్య రాజ్య సమితియొక్క తీర్మానాన్ని ఉల్లఘించిన దేశంగా ప్రకటించారు కచ్ సరిహద్దు తగాదావుంది. కచ్‌లోమిషపెట్టి, తగాదా పెట్టినప్పుడు మనం దేశ రక్షణకోసం కృషిచేస్తే పెద్దమనిషిగా, మధ్యవర్తిగా ముందుకువచ్చి కచ్ ఎగ్రిమెంటు అని ఒక ఎగ్రిమెంటును మన నెత్తిమీద రుద్దటానికి ప్రయత్నించారు. ఈ తగాదాలో లేని సరిహద్దులు తగాదాక్రింద స్పష్టించి మధ్యవర్తి తీర్పుకు పంపించి ఏ కారణంతోనూ ఎవరూ కాదనటానికి ఆస్కారంలేని షరతులను దానిలో పెట్టి అలాంటి ఎగ్రిమెంటును మనమీద రుద్దిన—కామన్‌వెల్త్ అధిపతిగా భారతదేశం మీద రుద్దిన ఒడంబడిక అని దృష్టిలో పెట్టుకోవాలి విష షరతులు దానిలో వున్నాయి. ముఖాముఖి చర్చలతో పరిష్కారం అయ్యేదానిని మధ్యవర్తి చేతుల్లో పెట్టుకొని ఏ కారణాలతోనూ కాదనటానికి వీలులేదని షరతులను పెట్టిన కుట్ర బ్రిటిష్ కామన్‌వెల్త్‌లో మన భాగంగావున్నా ఆ అధితులు చేసిన కుట్ర అని మనం గుర్తుపెట్టుకోవాలి. కనీసం దౌత్య మర్యాదలులేవు, సిద్ధాంతాలు, సూత్రాలులేవు. వారి చిత్తాయుత్తంగా లొంగదీసుకొని మనం అవలంభించే, మన దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన విదేశాంగ విధానాలలోవున్న ముఖ్యమైన ప్రాథమిక సూత్రాలనుకూడా రివర్స్ చేయించి తప్పుదారి పట్టించి సామ్రాజ్య వాదులకు అనుగుణ్యమైన విధానానికి వత్తిడిచేసే ప్రయత్నమని మనకు స్పష్టంగా తెలుస్తున్నది. మే నెలలో కచ్‌లో ప్రారంభమైంది జూన్‌లో ఎగ్రిమెంటు మన నెత్తిమీద రుద్దారు. ఆగష్టు ఇన్‌ఫిల్ట్రేటర్సును పంపించి సీజ్‌ఫైర్ లైన్ మార్చేప్రయత్నం చేశారు. సెప్టెంబరు ఒకటవ తేదీన దురాక్రమణ బాహాటంగా పాగించి జమ్ముపరకు రాగల్గారు. ఇదంతా ఎవరిమద్దతులో జరిగింది? మన సరిహద్దుదాటి రావటంతో మనం ఆత్మరక్షణకోసం మనం తిరిగి దాడి ప్రారంభించి దేశరక్షణకు ప్రయత్నిస్తే ఆదురాక్రమణను మనమీదనే రుద్దటం, ఐక్యరాజ్య

తీర్మానాన్ని ఉల్లంఘించిన దేశంగా మనమీద నెపంవేసే వర్ధతిలో కామన్ వెల్త్‌లో వున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు, నేసిన కుట్ర అని స్పష్టంగా ఈ దశలో బైటపడిందనేది దృష్టిలో పెట్టుకోవాలి. మనం చాలా ప్రమాదంలో వున్నాము. పాటన్ టాంక్స్, శాబర్ జెట్స్, F. 104 విమానం, సూపర్ జెట్ విమానాలు—1954 వ సంవత్సరం ఒడంబడికలో అమెరికా సప్లయి చేసిన ఆయుధాలతో మనమీద పడ్డారు. మనకు వున్న ఆయుధాలు బ్రిటిష్‌వారు పోతూ పోతూ విడిచిపెట్టిపోయిన తుప్పుపట్టిన తుక్కుసరుకు. మరమ్మత్తుకోసంకూడా బ్రిటిష్‌వారినుండే తెచ్చుకోవాలి వారి స్పెసిఫికేషన్‌లో వున్న ఆయుధాలు కాబట్టి. లేదా మన దేశంలో వున్న ఆయుధ పరిశ్రమలు చేయాలి. మన మిత్ర దేశాలు సహాయపడాలి అలాంటి బలమైన ఆయుధాలతో వారు దాడిచేసినప్పుడు మనం లోగడ order ఇచ్చి కొన్న ఆయుధాలుకూడా మనకు రాకుండా యాంబర్‌లో పెట్టినవారు సామ్రాజ్యవాదులని దృష్టిలో పెట్టుకోవాలి. కామన్ వెల్త్ మనకు వుపయోగంగా వుంటుందని మనం చేరినతరువాత మనకు జరిగిన అవమానం షిప్ మెంట్‌కు ఎంబర్గో పెట్టి మనకు ఆయుధాలు రాకుండా చేయటంలో సామ్రాజ్యవాదులు, బ్రిటిష్ కామన్ వెల్త్ అధిపతులు వున్నారనేది దృష్టిలో పెట్టుకొంటే ఎంత ప్రమాదకరంగా వారు వనిచేశారో తెలుస్తుంది. ప్రైవేటు కంపెనీలతో కాంట్రాక్టు చేసుకొన్నాము 2 స్ట్రాడ్రన్స్ విమానాలు తెచ్చుకోవాలని ఒడంబడిక చేసుకొన్నాము కాని వాటిని ఈ సంవత్సరం వంవ వద్దు అని ఆపిన ప్రభుత్వం బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ప్రభుత్వం అని దృష్టిలో పెట్టుకోవాలి. రేడియో స్పేర్ పార్ట్స్ దిగుమతి చేసుకొంటే ఆ ships రాకుండా చేసింది బ్రిటిష్ గవర్నమెంటు. పాకిస్తాన్‌ను సంతృప్తిపరచటానికి అన్నివిధాలా మనలను దిగ్బంధనం చేసి లొంగదీయటానికి, మన డిఫెన్స్‌ను నష్టపరచటానికి చివరకు "Garden of Karachi" అనే Ship లో 15,000 టన్నుల ఎక్స్‌ప్లోజివ్, మైన్ ఎక్విప్ మెంట్ అంతా ఇక్కడకు వస్తుంటే సూయజ్ కెనాల్ చిక్కింది కాబట్టి అదైనా మనకు దక్కింది ఈ రకమైన కుట్రలు నాటో సెంటో కూటమి చేస్తున్న విషయం స్పష్టంగా అర్థం అవుతోంది 1962 లో చైనా దాడిచేసినప్పుడు మీకిచ్చిన ఆయుధాలు తిరిగి పంపించండి, ఎక్కడ వున్నాయో, ఎట్లా వాడుతున్నారో తనిఖ చేయాలని చెప్పే విష పరతులు మన ప్రభుత్వంమీద పెట్టి భారత దేశంయొక్క స్వతంత్ర ప్రతిపత్తికి నష్టం కలిగించే చర్యలు తీసికొనే. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ఆధివత్యంక్రింద ఆ మహారాణీగారి కిరీటం క్రింద ఎంతవరకు మనం భానిసత్వంలో వుండాలనేది ఆలోచించాలి. 1929 లో లాహోర్ కాంగ్రెస్‌లో ఏ తీర్మానం చేశామో దానిని మీరు మర్చిపోయినా దేశం మర్చిపోదు. మన అనుభవాలే రుజువు చేశాయి. అందువల్ల బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వలలోనుండి బైట పడాలనే నేను మనవి చేస్తున్నాను. తరువాత పరిణామాల వల్ల వచ్చిన సహాయం ఏమిటి మనకు చాలా సార్లు తెలిసింది. పండిట్ నెహ్రూగారు 1962 June 12న పార్లమెంటులో యీ విధంగా చెప్పారు. "I shall again repeat that our system, our armies model is inevitable after the British system. It helps us as we want things from

England We have got a big Military Stores Department in London. We have to keep it because the same type of things have to come to us. We have some time to get them through the good offices of the British War Office. We have decided to keep many." ఇది ఒక భ్రమ. మరి 1952లో పండిట్ నెహ్రూగారు పెట్టుకున్న ఆ ఆశ యీవేళ ఆపదవచ్చి అవసరం వచ్చేటప్పటికి వాస్తవంగా ఉపయోగపడిందా? అంటే మనకు మోసము దగా జరిగిందే తప్ప యింకొకటి కాదు. మనదేశం అత్యంత ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పుడు దానికి భిన్నం అయిన వైఖరిని వారు కనబరచారు. అధికారంలోవున్న పార్టీకి, మీకు, ఉంటే కొన్ని భ్రమలుండవచ్చును. వారితో మర్యాదగా స్నేహపూర్వకంగా వుంటే బాగుంటుందనే భ్రమ మీకు వుండవచ్చును. గాని అనుభవంలో గత 18 సంవత్సరాల చరిత్రచూస్తే మనం 1952లో ఏదయితే ఆశించామో ఏ ఆయుధాల సరఫరా అయితే మనం ఆశించామో, దేశం ప్రమాదకర పరిస్థితుల్లో పడినప్పుడు ఆ ఆశ విఫలం అయిందన్న సంగతి గుర్తుంచుకుంటే దేశం యింకెంత ప్రమాదంలో పడేదో అర్థం అవుతుంది. అధ్యక్షా వారు ఒకరి దగ్గరనుంచి తెచ్చుకోనివ్వరు. వారు యివ్వనూ యివ్వరు. Equipment యివ్వమన్నా guarantee యిమ్మన్నా నిరాకరిస్తున్నారు. గాని మన దేశరక్షణ కోసం సోవియట్ యూనియన్‌తో సంప్రదింపులు ప్రారంభించేప్పటికే వారు కాకిగోల ప్రారంభించి రాజకీయ ఒత్తడులు తెచ్చి యిబ్బందులు కలిగించి యితర రకాలైన ఒత్తడిలు తెచ్చి మనలను లొంగించడానికి ప్రయత్నించారు. పోనీ మీరు submarines యివ్వమంటే యివ్వలేదు. గాని గత్యంతరంలేక సోవియట్ యూనియన్ దగ్గరకు రక్షణమంత్రి పోయి submarines కోసం అభ్యర్థించే సరికి కాకి గోల పెట్టడం మొదలుపెట్టారు. చివరకు యుద్ధం వచ్చేటప్పటికి మన పశ్చిమ సరిహద్దులో సముద్రతీరంలో మన బొంబాయికి ప్రమాదం వాటిల్లినప్పుడు (పాకిస్తాన్‌కు sub marines ఉన్నాయి, మనకు లేవు) మనం చాలా ఆందోళన చెందాం. వీరి ఒత్తడికి లొంగి యింకొకరిదగ్గర తెచ్చుకోలేదు. అందుచేత సోవియట్‌లో మనం agreement చేసుకొని submarines తెచ్చుకొనవలసిన పరిస్థితి ఏర్పడింది. యీవేళ మనం ఎంత ఎత్తున మనం నష్టానికి గురి అవుతున్నామో యీ Commonwealthలో సంబంధ బాంధవ్యాలు వుండడంచేత అన్నది అర్థం అవుతుంది వాటిని తొలగించుకొని ఆత్మవిశ్వాసంతో మన దేశంలో వున్న వనరులనే ఉపయోగించుకొని మన కాళ్లపై మనం నిలబడి మన రక్షణ విషయంలో స్వయం సమృద్ధిని సంపాదించుకోవడానికి ప్రయత్నించాలి. ఇప్పటికైనా యీ Commonwealth విషయమై అన్ని వర్గాలు రాజకీయ పార్టీలలో వున్న ఊహాలలో ఆలోచనలలో మార్పు రావాలని నామనవి. తరువాత అధ్యక్షా మొన్న యుద్ధకాలంలో చాలా దుర్మార్గమైన ప్రచారం జరిగింది. నేను వివరాలు చెప్పనక్కరలేదు అందరికి తెలిసిందే. వారి పత్రికలలో ఒక్కొక్క పాకిస్తాన్ సైనికుడితో ముగ్గురు భారత సైనికులుకూడా సరిపోరని భారతసైనికులను తుక్కుతుక్కుగా మిడతల్లాగ కొట్టివేస్తున్నారని వారి papersలో ప్రకటించారు. చాలా consistantగా మనకు వ్యతిరేకంగా రాజకీయంగా జరిగిన

ప్రచారం యింతా అంతా కాదు. ఇది Plebisite సమస్య అనో లేకపోతే మనం దురాక్రమణ చేశామనో, లేకుంటే మనం ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాలను ఉల్లంఘిస్తున్నా మనే ప్రచారం చేసి మనపై కుట్రలు చేసి భారత దేశానికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌తో లాలూచీపడి కుయుక్తులతో యీ గుత్త వ్యాపార సంస్థలు, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు చేస్తున్న దుష్ప్రచారం యింతా అంతాకాదు. చాలా అవమానకరమైన ఘటనలు జరిగినాయి మన పార్లమెంటరీ డెలిగేషన్ యుద్ధరంగానికి పోయి మన సైనికులతో మాట్లాడారు. వారు అక్కడ జరిగిన ఒక ఘటన చెప్పారు. మనం సప్లైచేసిన పశ్చిమదేశాల పత్రికలు, మేగజైన్లు, బొమ్మలు చూడండి, పిట్టకథలు చదువుకోండి, ఆనందించండి, అని మనం యిచ్చిన పత్రికలలో మన సైనికులను గురించి వ్రాసిన అవమానకరమైన వ్రాతలు చూచి అసహ్యించుకుని యీ పత్రికలు మేగజైన్లు తగులపెట్టి చించిపారేయండి అని అక్కడి మన సైనికులు సైనికాధికారులు అన్నారంటే యీ దుర్మార్గమైన ప్రచారం ఏరకంగా వుందో మనం అర్థం చేసుకోవచ్చును. యీ సమస్యను 1948 జనవరి ఒకటవ తేదీన ఐ. రా. సమితికి పంపించాం. ఎవరి ఒత్తిడివల్ల అప్పుడు మనకు వైస్‌రాయిగా వున్న లార్డ్ మౌంటు బాటన్ మనపై స్నేహ పూర్వకంగా మర్యాదగా కొంత ఒత్తిడి తెచ్చినందువల్ల యీ కాశ్మీరు సమస్య ఐ. రా. సమితికి పంపించడం జరిగింది. గత ఏప్రిలులో మన కేంద్ర మంత్రిణి ఇందిరాగాంధీ న్యూయార్కు పోయివచ్చిన తర్వాత మనం దీనిని ఐ. రా. సమితికి పంపటం చాలా తెలివితక్కువ పని అని యిన్ని సంవత్సరాలు గడిచాక చెప్పడం జరిగింది. మనం Commonwealth లో వుండడం చేత బ్రిటిష్ వారు తమ ఆధిపత్యాన్ని ఉపయోగించి తమ రాజకీయ పెత్తనం ఉపయోగించి అనేక సందర్భాలలో మెతకతానం ప్రదర్శించడం చేతనే మన జాతీయ వాక్కుకు భంగం వాటిల్లేటట్లుగా చేసింది అని మనకు అర్థం అవుతోంది. వారివల్ల మనకు ఎంతవరకు ఉపకారం జరిగిందో మనకు అర్థం అయిపోయింది. కాశ్మీరు సమస్య సెక్యూరిటీ కౌన్సిలులో వుంది అంటే సోవియట్ యూనియన్ యొక్క 'వీటో' ప్రయోగం వల్లనే అని తెలుస్తుంది. అంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదులు యొక్క కుట్రలను పన్నాగాలను వమ్ము చేసింది యీ వీటో ప్రయోగం ఒక్కటే. ఇక Security Council చేసిన తీర్మానం ఏమంటే Armed personnel ను తొలగించమంటె Armed Forces ను తొలగించమని చిన్న వివరణ మాత్రమే కోరామని Secretory General గారు దానికి నిర్వచనం యిచ్చారు. గాని అది మన కొంపముంచే వివరణతప్ప యింకొకటి కాదు. ఇటు అంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదులు యీ విధంగా డొంక తిరుగుడు ప్రయత్నాలు కుట్రలు చేసి మనకు చాలా నష్టం కలిగేటట్లు చేసింది. ముందంతా మనం Commonwealth లో వుండడం చేతనే జరిగిందన్న విషయం మనం గుర్తు ఉంచుకోవాలి. యీవాడు Commonwealth లో వున్న రాజ్యాలతో యీ బ్రిటిష్ వారి వైఖరి ఆఫ్రికన్ దేశాల వైపు ఏ విధంగా వుందో చూడండి. ఇక్కడ అక్కడా దాదాపు 20 లక్షల జనాభాగల దాదాపు 40 dependancies పై తమ పెత్తనంసాగిపోతూనేవుంది. యీ

వేళ రొడేషియాలో చూస్తున్నాము. అక్కడ చాలా అవమానకరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తమ సామ్రాజ్యవాదాన్ని యింకా అట్టే పెట్టుకోవాలని తమ ఆకాంక్షకు జాతి విచక్షత చూపించి తీర్చుకోవాలని చూస్తున్నారు. రొడేషియా వ్యవహారంలో మనం భారతదేశం యిప్పటికైనా చాలా చురుకైన వైఖరిని తీసుకుంది. చాలా సంతోషము యింతకాలంనుంచి మనం మెతకతనం ప్రదర్శించడంవల్లనే అటు మనపై దురాక్రమణ జరిగినా యీ వలసదేశాలపై దుష్టశక్తులు ప్రభావం ఎక్కువగా వున్నమనం గట్టి వైఖరిని తీసుకొనలేకపోయాం.

ఇక మన దేశంయొక్క ఆర్థిక స్థితిగతులపై Commonwealth యొక్క ప్రభావం ఎల్లా పడిందో మనం పరిశీలించాలి. యీ రోజున Comonwealth లో వున్న దేశాలలో తెల్లవారి దేశాలు నల్లవారి దేశాలని జాతి విచక్షత చూపించి ఆర్థికాభివృద్ధి పొందినవి, పొందనవిగా Haves and have nots గా clarify చేస్తే సగటు ఆదాయంలో మనం ఎక్కడ వుండాలో, ఎక్కడ వున్నామో తేలిపోతుంది. బ్రిటన్‌లో per capita income 560 రూపాయలు, కెనడాలో 7,442 రూపాయలు, ఆస్ట్రేలియాలో 6811 రూపాయలు, న్యూజిలెండులో 7,115 రూపాయలు వుండగా మనది 371 రూపాయలు మాత్రమే. ఈ పరిస్థితిలో ఉన్నాం. దాన్ని ఏవిధంగా వినియోగించుకుంటున్నాం? దాన్నుంచి బయటపడాలంటే, మనంకూడా మన independent economy ని అభివృద్ధిచేసుకుని, అభివృద్ధి చెందిన దేశాలలో ఒకదేశంగా మనం కూడా కావాలంటే, ఈ 'కామన్వెల్తు ఆటంకమూ, బ్రిటన్‌వాళ్ళ పరిశ్రమల పట్టు వదిలించుకుని బయటపడాలి. అది మన దేశంయొక్క అభివృద్ధికి చాలా అవసరం. అందుకనే ఈ తీర్మానాన్ని మన రాష్ట్ర శాసనసభలో కూడా తీసుకురావలసిన అవసరం కలిగింది. మనదేశంలో బ్రిటన్‌వాళ్ళ ప్రయివేటు పెట్టుబడి సంవత్సరానికి 258 కోట్ల రూపాయలు. నూనె, ఇన్సూరెన్సు, బ్యాంకులు మినహాయిస్తే మనదేశంలో యింగ్లీషువాళ్ళ పెట్టుబడి 2,948 కోట్లు. ఏటా దిగుబడి అయ్యేదిమాత్రం 268 కోట్లు, కాని వాస్తవంగా యిప్పుడు దేశంలోవున్న పెట్టుబడి 2,948 కోట్లు—నూనె, యిన్సూరెన్సు, బ్యాంకులు మినహాయిస్తే నూనె అంటే ఎట్లాంటిదో మనకందరకూ తెలుసు. 1958 లో యిరాన్‌లో ముసాదిక్ ప్రభుత్వాన్ని పడగొట్టటానికి మూలకారణం ఈ ఆయిల్ కింగ్సే. అసలు రాజులు వాళ్ళే. నూనె అంటే దేశానికి ఆయువుపట్టు మనదేశ రక్షణకు నూనె కావలసివస్తే ఎస్సో, కాల్‌టెక్సు, బర్మాషెల్—వాళ్ళదగ్గరనుండి తీసుకోవాలి మొన్నటి యుద్ధసమయంలో వాళ్ళదగ్గర నూనె తీసుకుంటే విమానాలు ఎగురలేదు. విమానాలు ఎందుకు ఎగురలేదని పరిశీలిస్తే, ఇంజన్‌లో లోపం ఏమీలేదు; కాని adulterated oil యిచ్చారని, అందులో గంధకం కలిపారని రిపోర్టు వచ్చింది. ఆ సంగతులన్నీ ప్రభుత్వానికి తెలుసు. ఆ నూనెమీద కొన్ని కోట్ల రూపాయలు వాళ్ళు మనదేశంనుంచి గుంజుకుపోతున్నారు. దాన్ని చేతుల్లో పెట్టుకుని మనలను ఆడిస్తున్నారు. ఇందటిసారి కిరసనాయిలు కరువు రావడానికి కారణం రాక

పోకలు సక్రమంగా లేక రవాణా లేక తగ్గిపోయిందని అభిప్రాయపడ్డారు. కాని దీనికి మూలకారణం ఏమిటో మాత్రం అర్థంకాదు నూనె చేతుల్లో పెట్టుకున్న తరువాత వాళ్ల చేతుల్లోవున్న నూనె పరిశ్రమల్లో వాళ్ళ పొత్తు ఎంతో మనం అర్థంచేసుకోవాలంటే ఒక విషయం చాలు. నూనె పరిశ్రమల విషయంలో మొత్తం నూటికి 80 పాళ్ళు వాళ్ళచేతుల్లో పెట్టుకొని, వాటిద్వారా ప్రతి సంవత్సరం కూడా లాభాలు కొట్టుకుపోవడం కాకుండా మనదేశంలో నూనె అంతర్జాతీయ నూనె రేట్లకంటే ఎక్కువరేటు వుంది. దాన్ని తగ్గించమంటే తగ్గించమన్నారు. అందువల్ల మనకు ఎక్కడ చౌకగా దొరికితే అక్కడ తెచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో సోవియట్ యూనియన్‌తో ఒక అగ్రిమెంటు చేసుకున్నాం. 10 లక్షల టన్నుల ఆయిలు తెచ్చుకుంటున్నాం. Refineries, distribution machanism, storage facilities వాళ్లచేతుల్లో వున్నాయి గనుక వాళ్లు (బ్రిటిష్‌వాళ్లు) మనకు యివ్వడానికి నిరాకరించారు. మనం వేరేచోటనుంచి తెచ్చుకున్నా ఆ నూనె పెట్టుకోవడానికి ఆస్కారంలేదు. Distribution mechanism లేదు, వాటిని distribute చేయకుండా circulars పంపించి, దిగ్బంధనం చేశారు. ఒక్క వారం రోజులలో 8 రూపాయలువుండే కిరసనాయిల్ డబ్బా 15 రూపాయలు అయింది. అది ఎవరికి affect అయింది? దేశంలోని ప్రతి పౌరుడికి affect కాలేదా? ఆ పరిశ్రమలను తమచేతుల్లో పెట్టుకుని, మనం వేరేచోటనుంచి చౌకగా తెచ్చుకున్న నూనెను మనం store చేసుకోవడానికి గాని, distribution mechanism గాని, ఆరకమైన విధానాలు విసులుబాట్లు మనకు లేనటువంటి పరిస్థితులలోకి మనల్ని వెట్టారు. మనం ఆపదలో వున్నప్పుడు మన రక్షణకుగాని, మన ఆర్థిక విధానాలకుగాని వాళ్లు ఎటువంటి నష్టం కలిగిస్తున్నారు అనేదానికి యిట్లాంటి ఉదాహరణలు చాలు. టీ తోటలు వున్నాయి. భూమి మనది, దానికి పెద్ద technical knowledge ఏమీ అవసరంలేదు. మొక్క వెయ్యడం, పెంచడం, ఆకు త్రుంచడం, దాన్ని డబ్బాలలోకి ఎత్తడం—యిటువంటి వాటికోసం పెద్ద technical experts అక్కరలేదు. అలాంటి పరిస్థితులలో మనదేశంలోవున్న అస్సాం టీ తోటలన్నీ వాళ్ళకు అప్పగిస్తే వాళ్ళు కోట్లు ఆర్జించడమే కాకుండా వాళ్లు మనకు చేసిన కీడు ఏమిటంటే, యిద్దరు టీ తోట యజమానులు మన సమాచారాన్ని రహస్యంగా మన శత్రువులకు చేరవేసినారు. వాళ్ళను పట్టుకుని జైళ్ళలో పెట్టడం కూడా జరిగింది పెట్రోలు చేతుల్లోవున్న వాడికి మొత్తం రక్షణశక్తి, పాటవం అంతా వాడిచేతుల్లోనే వుంటుంది. మనం ఎంత పెట్రోలు, ఎక్కడికి తీసుకు పోతున్నాం అనే సమాచారం అంతా వాడిముందు వున్నప్పుడు ఆ సమాచారాన్నంతా శత్రువులకు అందచేస్తాడు. మన రక్షణ రహస్యాలన్నీ మరొకరి చేతుల్లోకి వెళ్ళిపోయే ప్రమాదం వుంది. కాబట్టి అటువంటి కీలకమైన నూనె పరిశ్రమలు, తేయాకు పరిశ్రమలు వాళ్ళచేతుల్లో వుండడంమాత్రం మంచిదికాదని మనం ముఖ్యంగా గుర్తించాలి. అలాగే Engineering Industry, Coal Industry యింకా యితర పరిశ్రమలు, Baning యిలాంటి వాటిల్లో మొత్తం

ఆర్థిక పట్లు అన్నీ వాళ్ళ చేతుల్లో పెట్టుకుని మనకు కలిగిస్తున్న నష్టం ఎంత అంటే సంవత్సరానికి 100 కోట్లు అయినా కనీసం మనదేశంనుంచి వాళ్ళదేశానికి తీసుకు పోతున్నారు. ఇవిగాక ఫ్రైట్ చార్జెస్ క్రింద 1950-55 వరకూ సగటున సంవత్సరానికి 80 కోట్లు రూపాయలు తీసుకుపోయిన వివరాలు మనకు తెలుసు. అంచేత ఆ పరిశ్రమలన్నీ గనుక మాచేతుల్లోనే వుంటే, వచ్చే లాభాలు తిరిగి మన దేశంలోనే పెట్టుబడిని సమకూర్చుకోడానికి అవకాశం వుంటుంది అలాంటి అవకాశం లేకుండా విదేశీయులు మనదేశ ఆదాయాన్నంతా తీసుకుపోయినందు వల్ల మనకు చాలా నష్టం కలుగుతుంది. అలాగే మన స్టెర్లింగు బాలెన్సు అంతా కూడా ఎందుకూ పనికిరాని తుక్కు సరుకు యిచ్చి దానిక్రింద జమకట్టు కుంటున్నారు. 1945 సెప్టెంబరులో A. I. C C ఒక తీర్మానం చేసింది. 'మనదేశ పురోభివృద్ధికి ఉపయోగపరచుకుంటాం, దీనికి ఎవరూ అడ్డం రాలేరు' అని తీర్మానం చేస్తే ఆ తరువాత జరిగిందేమిటి? 184 కోట్ల రూపాయలు స్టోర్సు, ఇన్‌స్టలేషన్సు, తుప్పు పట్టినవి. మనకు అట్టి పెట్టి వాటిక్రింద జమ చేసుకొని, మొత్తం అంతా మన క్రింద ఖర్చు వ్రాసిపడేసిన ఘటన మాత్రం మనం దృష్టిలో పెట్టుకోవాలి. మన సొమ్మంతా దోచుకుని, మన దేశంలో వున్న పోస్టు ఆఫీసులు, రైల్వేలు, యితర ఆఫీసు బిల్డింగ్సు మనకు వదలిపెట్టి పోయినందుకుగాను 184 కోట్ల రూపాయిలు మన స్టెర్లింగు బాలెన్సెస్ నుంచి జమ కట్టమని 'కామన్వెల్తులో, మీరు మా మిత్రులు, సోదరులు' అని మనలను దువ్వి ప్రక్కన కూర్చుబెట్టుకొని మన నెత్తిన చెయ్యి పెట్టి పంపించిన ఘటనలు మనకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పెన్షను క్రిందా వాటి క్రిందా 298 కోట్లు, మిగతా ఏతుకోళ్ళు జమ వేసి, ఆ విధంగానూ, పెద్ద మొత్తంగా వున్న మన స్టెర్లిన్ బాలెన్సెస్ అన్ని చివరకు 70, 80 కోట్లకు తగ్గించి వేశారు. చివరకు మనం మాత్రం మిగిలాం. స్టెర్లింగ్ బాలెన్సెస్ విషయంలో ఏ తీర్మానం అయితే చేశామో ఆ తీర్మానాన్ని ఆచరణలో పెట్టడం మాత్రం మనకు సాధ్యం కాలేదు. వాళ్ల మీద లేనిపోని ఆశలు పెట్టుకున్న దాని ఫలితం యిది ఆ నాడు, వాళ్ల మీద ఆశలు పెట్టు కోవడం తప్పు అని చెప్పిన ప్రతిపక్ష పార్టీలు వున్నాయి. కమ్యూనిస్టు పార్టీ వుంది. కామన్వెల్తులో వుండ వద్దు, బ్రిటిష్ పెట్టుబడులు స్వాధీనం చేసుకోండి. కీలక పరిశ్రమలలో విదేశీయుల స్థానము తగ్గించాలి, వాటిని మన ఆధీనంలోకి తీసు కోవాలి, అది మన ఆర్థిక విధానానికి, దేశరక్షణకు ఎంతో అవసరం అని మేము చెబుతున్నా కూడా వినకుండా కొన్ని భ్రమలతో వాళ్లను నమ్మినారు. ఆ భ్రమ లన్ని ఈ నాటికి భ్రమలుగానే వుండిపోయాయి. మనం ఆశించిన ఆశలు నెరవేర లేదు. వాటిని దృష్టిలో పెట్టుకుంటే కామన్వెల్తు నుంచి వైదొలగడం ఎంత అవసరమో, బ్రిటిష్ పరిశ్రమలన్నిమనం స్వాధీనం చేసుకోవడం ఎంత అవసరమో, స్పష్టం అవుతుంది. సర్దార్ పణిక్కర్ చాలా స్పష్టంగా చెప్పాడు. పార్లమెంటులో ఆయిలు గనుక మన చేతుల్లో వుండక పోతే చాలా ప్రమాదం అని హెచ్చరిక చేశాడు. Those who control the oil, will control the country అని ఆయన హెచ్చరిక చేశాడు. కీలకమైన పరిశ్రమలు వాళ్ల చేతుల్లో వుంటే మన

మనదేశ స్వతంత్ర ప్రతిపత్తికి అది ఎంత నష్టమో ఆయన చెప్పిన మాటలు జ్ఞాపకం వుంచుకుంటే మనకు స్పష్టం అవుతుంది. అన్ని పరిశ్రమలలోనూ కూడా వాళ్ళు జల్లెడలాగా పెనవేసుకొని వున్నారు. వాటన్నిటినీ వారి నుంచి తప్పించి, మనం స్వాధీనం చేసుకొని మన దేశ అభివృద్ధి కోసం, మన ప్లానింగు కోసం వాటిని అమలు చేసుకునే పని మనం చేయాలి. మనం పెన్షను యిచ్చిందెవరికి ? జలియన్ వాలాబాగ్ దురాగతాలు చేసినటువంటి మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆత్మ బలిదానం చేసిన మన మృతవీరులు రక్తాన్ని బలిగొన్న రాడేర్ లాంటి వాళ్లకు పెన్షన్ యిచ్చుకునే ఖర్మ పట్టిందంటే అది మన జాతియొక్క అభిమానానికి, గౌరవానికి ఎంత కళంకమో ఆలోచించండి మన దేశ అభిమానాన్ని గౌరవాన్ని దృష్టిలో పెట్టుకున్నట్లయితే యిలాంటిది కొనసాగనివ్వడం మంచిది కాదని అర్థం అవుతుంది 18 ఏళ్ళు కొనసాగనిచ్చారు కొన్ని భ్రమలతో, కొన్ని బలహీనతలతో సక్రమమైన ఆలోచనా విధానం లోపించినందు వల్ల యిదంతా చేశారు. ఇకముందు మాత్రం యిటువంటిది జరగడానికి వీలు లేదు. దేశాన్ని రెండువందల సంవత్సరాలు పరిపాలించి, ఎంతో మంది ప్రాణాలను బలిగొని, కాలిక్రింద నలిపిన సామ్రాజ్యవాదులకు మనం పెన్షన్ రూపంలో లండన్‌కు పంపిన డబ్బు అంతా వృథా అయింది. ఇదంతాకూడా, కామన్వెల్తుతో భాగస్తులముగా వున్నందువల్లనే అన్న విషయం గుర్తుంచుకుని కామన్వెల్తు మంచి వైదొలగడానికి అన్ని పార్టీలవారుకూడా అంగీకరించి, ఈ తీర్మానాన్ని పాస్ చేసి, కేంద్రానికి సిఫార్సు చేయాలని కోరుతున్నాను. మన దేశ గౌరవానికి ఆర్థిక పురోభివృద్ధికి, దేశ రక్షణకు కూడా యిది చాల అవసరం. మన విదేశాంగ విధానంవల్ల, అలీన విధానంవల్ల, సామ్రాజ్యవాద వ్యతిరేక విధానం వల్ల, మిలిటరీ కూటముల నుంచి బయటవుండడంవల్ల మనం పొందిన గౌరవాన్ని నిలబెట్టుకోవాలంటే మన ప్రతిష్ఠను కాపాడు కోవాలంటే, ఈ అవమానకరమైన కామన్వెల్తు సభ్యత్వాన్ని రద్దు చేసుకుని, మనదేశం సర్వస్వతంత్ర ప్రతిపత్తిగల దేశంగా వుండాలనీ, ఆ ఉద్దేశంతోనే తీసుకు వచ్చిన ఈ తీర్మానాన్ని మీరందరూకూడా అంగీకరించాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా ! "This Assembly recommends to the Government to request the Government of India to quit from the Common wealth and that the capital of all British people should be confiscated forth-with" అని main resolution లో వుంది. యీవేళ చెన్నారెడ్డిగారు మాట్లాడుతూ యిప్పుడు ఎవరి capital banks ముట్టుకునేట్లు లేము అని చెప్పారు. National policy లో కమిక అమనూనం వున్నట్లయితే international policy కి సంబంధించినంతవరకున్నా మనకు Commonwealth కు సంబంధం వుండక్కర్లేదు అనేది agree కావడానికి ఏమి అభ్యంతరం వుండదు గనుక ఆ condition ఒకవేళ కాదని అంటారు, అదే అభిప్రాయంతో అది fix up చేయడానికి pin down చేయడానికి నేను Commonwealth నుంచి quit కావాలని గవర్నమెంటును కోరుతూ తీర్మానం తెచ్చాను. Commonwealth కు imperialisam కు తేడా ఏమిటి అనేది ఒక పెద్ద ప్రశ్నగా

వుంది. పేరు తప్పితే పెద్ద తేడా ఏమీలేదు నేను చదువుతున్న ఈ Commonwealth అనే పుస్తకం పేట్రిక్ కార్డన్ వాల్కర్ అనే ఆయన వ్రాసింది. He was the Secretary of State for Common wealth relations between 1950-51. ఆయన Commonwealth ను గురించి దాని నిర్వచనం చెప్పారు.

"One of the most striking differences between the old Imperi list strategy and the new emerging pattern of Commonwealth strategy was that the former was self-contained and self-sufficient while the latter could only exist at all as part of a major alliance which was dominated in its Eastern and Western ends by the United States" ఇంతవరకు బ్రిటిష్ సామ్రాజ్యం ఒక్కటే వుండగలిగితే అది స్వయం పోషకంగా వుండలేదనిన్ని, తూర్పు పడమరలలో వున్నటువంటి అమెరికను పెట్టుబడులు, అమెరికా వ్యవహారాలు కలిస్తే దాని మొత్తం కలుపుకుని బ్రతుకుతామని చెప్పేది దాని రూపం అంటే యిదివరకు బ్రిటిష్ సామ్రాజ్యం ఒక్కటే ప్రపంచాన్ని దోచుతూంటే అది గాకుండా దానికి alliances దానికి leadership వహించినటువంటి అమెరికన్ పెట్టుబడులుకూడా తీసుకుని East-west countries అన్నిటిసికూడా అతిక్రమించి తమ చేతిలో వుంచుకోవడం అనేది ఈ తేడా అని నేను చెపితే బహుశా ఎవడో చెప్పాడు అనవచ్చు అది Commonwealth create చేసి వున్నతస్థితిలోకి తీసుకుపోయామని సంతోషిస్తున్నటువంటి బ్రిటిష్ సామ్రాజ్యంలో వున్న కామనువెల్తు Secretary గారు చెప్పింది. ఇక్కడ మనం ఒకటి ఆలోచించాలి. భారతదేశంలో కామనువెల్తుయొక్క డబ్బు ఎంత వుందో ఆలోచించాలి. Reserve Bank of India 1948 వరకూ investments చేసినదానినిగురించి చెప్పింది. According to the study of the Reserve Bank the foreign and private investments which exclude investment by official agencies in the private sector of India amounted to Rs 566 crores. అంటే 1960 లో 566 కోట్లు వుంది. 1948 లో స్వరాజ్యం వచ్చి బయటకు వచ్చినప్పుడు 255 కోట్లు ఉంది. స్వరాజ్యం వచ్చినప్పుడు 1948లో 255 కోట్లు పెట్టుబడి బ్రిటీష్ సామ్రాజ్యానిది వుంటే యిక్కడ 1960 సంవత్సరంలో ఇండియాలో Reserve Bank లెక్క ప్రకారంగా 566 కోట్లు అంటే 300 కోట్లు అదనంగా వున్నది అన్నమాట. సామ్రాజ్యం పోయిందా వున్నదా అంటే వాళ్ళ hold ఎక్కువ అయింది. The U. K has claimed the largest share in the outstarding busiress investment followed by the U S A the share of the former, i e, U K in 1960 was 65 percent and that of the latter, i e, U S was 16% అంటే దీని అర్థం తరువాత వచ్చినటువంటి యితరదేశాల పెట్టుబడులు మొత్తం కలిపేట్లయితే 65 వాళ్ళది, 16 వీళ్ళది వుంటే ఎంత nationalisation మనం దేశంలో తీసుకున్నాం అని లెక్కకడితే మొత్తం 18 percent కన్నా లేదు కనుక basic point ఏమిటంటే దేశం స్వతంత్రం అయింది అనుకుంటున్నాము. రాజకీయంగా స్వతంత్రం నిర్ణయించుకున్నాం గాని ఆర్థికంగా, వ్యాపారికంగా స్వతంత్రం కాలేదు. మనం వాళ్ళ చేతిక్రింద వున్నామని తెలుస్తోంది. Sterling balances గురించి శ్రీ కృష్ణగారు చెప్పారు. స్టెర్లింగ్ balances ఎన్ని సంపాదించింది అంటే

"క్లైవు to కేయిన్స్" అని కుమారప్పగారు ఒక పుస్తకం వ్రాశారు. క్లైవు వచ్చినప్పటినుంచి కేయిన్స్ policy అయినటువంటి repatriation of sterling గనుక చదివినట్లయితే Lord Clive దగ్గరనుంచి అప్పటి Currency 10 రూ. బంగారపు ధరలో లెక్క వేసుకున్నట్లయితే 3000 కోట్ల రూపాయలు తెప్పు చేసి మన దేశం నుంచి ఎత్తుకుపోయిందని తెలుస్తుంది. దాని repatriation యుద్ధ సమయంలో చేశారు. యుద్ధ సమయంలో చేసినప్పుడు మన దేశంలో ఏమి జరిగింది అంటే స్వరాజము వచ్చినప్పుడు బెంగాల్ కరువులో 60 వేల మంది తిండి లేక చచ్చిపోతే ఆ శవాల మీద సంపాదించి జమకట్టినటువంటి డబ్బు మన దేశంలో ఇంగ్లీషు గవర్నమెంటు లెక్క కొచ్చి repatriation చేసినప్పుడు మిగిలింది 1500 కోట్లు అంటే 1500 కోట్లకు, 3000 కోట్లకు లెక్కవేస్తే 4500 కోట్లు అయింది అన్నమాట. యింత డబ్బు మన దగ్గరనుంచి పోయినప్పుడు ఆ డబ్బు మనకు రావలసింది వారు ఏమి చేశారంటే యిది మీకు యిచ్చేది కాదు స్వరాజ్యంతోటి ఒప్పుకోమన్నారు. యిక్కడ 1947 ఆగష్టు 15వ తేదీన స్వరాజ్యం ఉత్సవం ఇండియాలో జరుగుతుంటే యిది సంతకం చేయడానికి కోసం అని చెప్పి మన్మోహన్ పెట్టిగారు ఇంగ్లాండు వెళ్ళి అక్కడ దీన్ని సంతకం చేయడానికి కూర్చున్నాడు 1500 కోట్ల రూపాయలు ఇంగ్లాండుకు దాఖలు చేసి స్వాధీనం చేసి వచ్చినటువంటి సంగతి మీకు తెలుసు. అందువల్ల మనం 1500 కోట్ల రూపాయలు కోల్పోయాం. దానికి మొత్తం డబ్బు మీకు యివ్వడం consumer goods మీకు కావలసినవి యిస్తాము two accounts maintain చేస్తాం, ఒక account లోకి మీరు తీసుకోడానికి వీలులేదు, 2000 కోట్ల account మాత్రం మీకు ఖర్చు చేస్తాం. తరువాత మెల్లి మెల్లిగా యిస్తామన్నారు. తీరా చూస్తే 1600 కోట్ల రూపాయలు హారతి కర్పూరం క్రింద పోయి మనకు 66 కోట్ల రూపాయలు మిగిలింది మనకు స్టెర్లింగ్ balance లేదు. Foreign exchange దొరకడం లేదు అని దిగులు పడవలసిన పరిస్థితి ఎందుకంటే బిడ్డ పోయినప్పటికి యింకా పురిటి కంపు వదలనటువంటి బ్రిటిష్ సామ్రాజ్యంలో వున్నాము. మనకు స్వరాజ్యం వచ్చి 18 సంవత్సరాలు అయినప్పటికి మనకు రూపాయి మేరకు చేసుకునే అధికారం వుందా అని అడుగుతున్నాము. మనం ఏ దేశానికి పోయినప్పటికిని మనం వ్యాపారం చేసుకోవాలంటే పౌండ్లలో చేసుకోవలసిందే. స్వరాజ్యం వచ్చి 18 సంవత్సరాలు అయినప్పటికి యింత వరకూ కూడా ఇంగ్లీషు వాళ్ళ క్రింద జానిసలింగానే వున్నాం అందువల్ల India గనుక finance maintain చేసుకోవాలంటే కూడా విధిగా sterling balances నుండి తెగ తెంపులు చేసుకుని ఇండియా Foreign finance position స్వతంత్రంగా నిర్ణయించుకోడానికి ముందు బ్రిటిష్ Commonwealth నుంచి తెగ తెంపులు చేసుకుంటే తప్ప మనం బ్రతకలేము అని జ్ఞాపకం చేసుకోవాలి. తరువాత western Christian civilisation అని ఒక క్రొత్త పద్ధతి తీసుకు వచ్చారు West civilisation అక్కడ తీసుకువచ్చారు. ఇండియాలో వచ్చేటప్పటికి Hindu, Muslim తగాదాలు యిక్కడ తీసుకువచ్చారు. ఆఫ్రికాలోను

రొడీషియాలోను white-black తగాదాలు తీసుకువచ్చారు. అమెరికాలో నీగ్రో, తెలుపు వారని తీసుకువచ్చారు. యివన్నీ కూడా Western civilisation నిలపడానికి ప్రధానమని ఒక ఘన కార్యంగా చెపుతున్నారు Western civilisation అనే ఒక communal basis తోటి. ప్రజాస్వామ్యం కోరేవాళ్ళకు సోషలిజం కోరే వాళ్ళకు రాజకీయ, ఆర్థిక విధానపు మూతన సిద్ధాంతాల మీద పోనీయకుండా ఎప్పుడు కులమత తత్వాలతో కొట్టుకుని చావండి అని చెప్పడానికి యిది ఒక ఉదాహరణ యీ వేళ పాకిస్తాన్‌కు ఇండియాకు వచ్చిన యుద్ధం అంతా పాకిస్తాన్‌దే అనను. ఎందుకంటే పాకిస్తాన్ వెనుక వుండి భారత దేశాన్ని చీల్చి దానికోసం కావలసిన ఎత్తులు వేసి కాశ్మీర్‌లో వున్నటువంటి జిల్ జిత్‌ను తమ చేతిలో పట్టుకుని అటు సోవియట్ యూనియన్‌ను, ఇటు చైనాను, అటు పాకిస్తాన్‌ను, ఆఫ్ఘనిస్తానును మొత్తానిని విధ్వంసం చేసేందుకు central point పెట్టుకోవాలని ప్రయత్నం చేసినటువంటి planned scheme మనంజ్ఞాపకం వుంచుకున్నట్లయితే ఇంగ్లండు వేసినటువంటి plan ప్రధాన scheme అని అవిఈవేళ ఫలించిందని వాళ్ళు సంతోషిస్తున్నారు. నిజంగామనకు ఆప్తులుగా స్నేహంగావుండే మనం యిక్కడ అవస్థలు పడుతుంటే అవతలవాళ్ళను ఎందుకు ఉత్సాహపరచాలి. నిజంగా ఈవేళ భారతదేశం కామనువెల్తులో వుండాలా లేదా అనేది civilians ను కాదు అడగవలసింది మన దేశాన్ని రక్షించి ఆత్మగౌరవం దక్కించిన, ప్రపంచంలో ఖ్యాతి సంపాదించిన భారతదేశంకూడా ఒక nation గా వుంది అని చూపించినటువంటి మన జవాన్లను అడగాలి. జవానును అడిగితే అమెరికా వాడితోగాని, ఇంగ్లండు వాడితోగాని ఎన్నడూ రాజీపడడానికి వీలులేదని చెపుతాడు. నాప్రక్క చచ్చి పోయిన జవాను ఇంగ్లండువాడి తుపాకితో చచ్చిపోయాడు నా ప్రక్కన వున్న నాయకుడు అమెరికన్ మరఫిరంగితో చచ్చిపోయాడు సేబర్ జెట్లు, టాంకులు వాళ్ళవి. అందువల్ల అమెరికా వాడితోగాని, ఇంగ్లండువాడితో గాని ఎన్నడూ రాజీపడడానికి వీలులేదు. వాళ్ళతో కలసికూడా వుండడానికి వీలులేదని చెబుతాడు. అందువల్ల economic గా political గా సిద్ధాంతంగా, లేకపోతే కులమతతత్వ అహంకారాలతో చూసినా ఎట్లాచూచినప్పటికి కూడా వీటిఅన్నిటికి centre గా వుండి ప్రపంచాన్ని విధ్వంసంచేస్తున్నటువంటి బ్రిటీష్ సామ్రాజ్యం ఏదిఅయితే వుందో అది షేరుమార్చుకున్నది గాని అదిపమి మార లేదని కార్డన్ వాళ్ళకే చెప్పారు అందువల్ల ఈ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సామ్రాజ్య తత్వాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యంకోరే మనం ఒకరి క్రింద ఎన్నాళ్ళు బానిసత్వం వహిస్తామని అడుగుతున్నాను. ఈ పాకిస్తాన్, ఇండియా తగాదాలో ఇండియాకు సహించలేని అవమానం ఇంగ్లీషు వాళ్ళు చూపించారు గనుక వెంటనే ఈ సామ్రాజ్యానికి దూరంగా తొలక్కపోతే మన వస్తువులు అమ్ముకునే పరిస్థితిలేదు. అధ్యక్షా, మీకుతెలుసు నేను మొట్ట మొదట అసెంబ్లీకి elect కాగానే మన్మథం శెట్టిగారు నాకుఉత్తరం వ్రాశారు. ఏమనంటే నేను State Council కు నిలబడుతున్నాను నీ ఓటు నాకిమ్మని.

వ్రాశారు. దానికి నేను ఏమని వ్రాశానంటే అయ్యా! 1931 వ సంవత్సరము దేశములో వున్నటువంటి నాయకులు అంతాకూడా జైళ్ళలోపడి అలమటిస్తున్న time లో అట్టా వాళ్ళో imperial preference సంతకం చేసినటువంటి దేశద్రోహి గలవాడు నాకు ఓటు ఇచ్చినవాడు ఎవడూ నీకు ఓటు యిమ్మని చెప్పలేదు గనుక నీకు ఓటు యివ్వడానికి వీలులేదని చెప్పాను. ఆ imperial preference యొక్క గతి మనం ఈవేళకూడా అనుభవిస్తున్నాం. 1931 లో imperial సామ్రాజ్యం నుంచి వెళ్ళిపోతామని చెప్పి imperial preference ను oppose చేసినటువంటి మనం imperialism కు దూరంగా పోవాలనేటటువంటి మనం యిక్కడ భారత దేశములో జవాన్లను అవమాన పరచడం కాకుండా తుపాకులతో మర తుపాకులతో కాల్చి పారవేసి ప్రపంచంలో ఇండియా ఖ్యాతి పోయిందని చెప్పి ప్రచారంచేస్తున్నటువంటి ఇంగ్లీషు వాడితో మనం ఎట్లావుంటాం. అందువల్ల ఈ బ్రిటీష్ సామ్రాజ్యంతోటి, ఈ బ్రిటీష్ కామనువెల్తుతోటి ఈ తెల్లప్రభుత్వంతోటి తెగతెంపులుచేసుకొని మన భారతదేశం స్వతంత్రం అయింది మన ఆలీన విధానాన్ని మేము నిలుపుకుంటాం, మాసోషలిజాన్ని మేము నడుస్తాము. మా స్వయం శక్తితో మేమునడుస్తాము. చావో, బ్రతుకో, వీరస్వర్గమో అనే ధీమాతో తీర్మానంచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ నేను శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి —అధ్యక్షా! నేను ఈ తీర్మానాన్ని బలపరిస్తున్నాను. కాని నాముందు మాట్లాడిన సభ్యులలో కొన్నిభాషలతో పరిభవించలేము, వారు మనం యింకా బ్రిటీష్ పాలన క్రిందనే వున్నాం అన్నారు. నేను దానికి అంగీకరించను. ఎందుకంటే మనది ఆత్మగౌరవం గలదేశం మనం సర్వ స్వతంత్రులం. వాళ్లకు మనకు వున్న సంబంధం స్నేహసంబంధమే తప్ప యింక ఏ విధమైన సంబంధంలేదని నేను అంటున్నాను. We are equal partners in the Commonwealth, నేను కామనువెల్తు నుంచి ఎందుకు విడిపోవాలని అంటున్నాను అంటే మనకు ఎప్పుడు అయితే అవసరం వస్తుందో అప్పుడే వాళ్లు మనకు వ్యతిరేకంగా చేశారు గాని మనకు సహాయము చేయలేదు. న్యాయంగా, ధర్మంగా చట్టపరిశ్యా కాశ్మీర్ భారత దేశానిదేనని ఒక్క బ్రిటీష్ వాళ్ళకే తెలుసు, ఎందుకంటే బ్రిటీష్ పార్లమెంటులో pass అయిన Act ప్రకారంగానే పాకిస్తాన్ యేర్పడ్డది. ఆ పాకిస్తాన్ అవతరణము ఒక దురుద్దేశంతో చేశారు, అంతకు ముందుకూడా Muslim League ను పెట్టి స్వతంత్ర పోరాటాన్ని కుంటుపరచాలని ప్రయత్నం చేశారు. మళ్ళీ మన దేశంలో జరిగే అభివృద్ధిని కుంటుపరచాలనే దురుద్దేశంతో పాకిస్తాన్‌ను రెచ్చగొట్టి కాశ్మీర్ సమస్యను తెచ్చారు, ఎందుకంటే వీది అయితే కాశ్మీర్ accession జరిగిందో అది బ్రిటీష్ పార్లమెంటు Act ప్రకారం జరిగింది. ఇప్పుడు మనకు దాన్ని గనుక nullify చేస్తే యిప్పుడు ఏ Act ప్రకారంగా పాకిస్తాన్ అవతరణ జరిగిందో ఆ Act కూడా nullify అయి పోతుంది. బ్రిటనుకూడా యితర రాజ్యాలు చెప్పినట్టు కాశ్మీర్‌లో మిస్లిములు అధికంగా వున్నారు గనుక అక్కడ ప్లెబిసైటు

జరగాలని ఒక పెద్ద వాదోపవాదం లేపిందిగనుక మనం బ్రిటనును వ్యతిరేకిస్తున్నాం అందుకని మనం కామనువెల్తునుంచి విడిపోవాలని అనుకుంటున్నాం. మనం ఆ దేశంతో అడిగిన సంగతి చెప్పుదామంటే యింక ప్రయోజనం లేదు. Diplomatic relationsతో మనం చెప్పి, పాకిస్తాన్‌కు మనకుయుద్ధం జరుగుతున్నప్పుడు మన దౌత్య కార్యాలయం సంగతి, సిబ్బంది సంగతి అక్కడ సంగతులు చెప్పమంటే వాళ్ళు ఏమీ చెప్పలేదు, ఆకోస్లవేకియాను అడిగితే వారి ద్వారా మన దౌత్య కార్యాలయం సంగతి, అక్కడి సిబ్బంది సంగతి తెలుసుకోగలిగాం అందుచేత ఈ మాత్రంకూడా సహకరించని దేశంతో యింక బొత్తు వుంచుకుంటే బాగుండదని మనవి చేస్తున్నాను, ఎందుకంటే 18 సంవత్సరాలనుంచి కూడా ఎప్పుడు తగాదా వచ్చిన అది పాకిస్తానుకు support చేస్తున్నదిగాని మనకు ఎన్నడూ support చేయలేదు అక్కడ Conservative party ప్రభుత్వంలో వున్నా Labour party ప్రభుత్వంలో వున్నవాళ్ళు మన స్నేహత్వంమారదు ఎందుకంటే బ్రిటిష్ వాళ్ళకు ఒక గుణము వున్నది. వాళ్ళు ఏది అయితే నేర్చుకున్నారో అది మరచిపోరు. ఏదయినా క్రొత్తవిధానం వుంటే దాన్ని వారు నేర్చుకోరు. వారిదే ప్రజాస్వామ్యదేశం అని అంటారు. ఈ పృథివిలో ప్రజాస్వామ్య రాజ్యాల అన్నింటిలో పెద్ద ప్రజాస్వామ్య రాజ్యం భారతదేశం, వారు న్యాయంగా ధర్మంగా ఏదైనా సహాయం చేయాలంటే భారతదేశానికే చేయాలి. కాని వాళ్ళకు కావలసింది ప్రజాస్వామ్య రక్షణకాదు, స్వార్థం ఈ లోకంలో బ్రిటిషువాళ్లే వెళ్ళి పెద్దమనుష్యులని గుర్తించాలని ఉద్దేశం వారికి వున్నది వారి చెప్పుచేతలలో మొత్తం ప్రపంచం నడవాలని వారికి వుంది అందువల్ల అటువంటి వాళ్ళతో సంబంధం పెట్టుకుంటే వాళ్ళకు లోబడినవాళ్ళం అవుతాము. యిక ప్లెబిసైటు సంగతి చెపుతాను వారు ప్లెబిసైటు సంగతి చెపుతున్నారు అంటే అది మూర్ఖత్వంతో నిండిన దేశం మొత్తం పాకిస్తాన్ ఓటర్ల సంఖ్య 80 వేలు అక్కడ యిప్పటివరకు ఒక్కసారి కూడా ఓటింగు సాగలేదు. యే plebiscite ప్రకారంగా పాకిస్తాన్ యేర్పడిందని అడుగుతున్నాను యిప్పుడు అయినా పాకిస్తాన్‌లో ప్లెబిసైటుకోసం సిద్ధంగా వున్నారా అని అగుడుతున్నాను తూర్పు పాకిస్తాన్‌లో ప్లెబిసైటు కావాలని అడుగుతున్నారా, అక్కడ ప్లెబిసైటు ఎందుకు చేయించరని అడుగుతున్నాను అట్లాగే ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా ప్లెబిసైటు కావాలని అడుగుతున్నారు. యింక బ్రిటిష్ దేశం పూర్తిగా కుటిల నీతికి అలవాటు పడినదేశం, మనకు అన్యాయం జరిగినప్పటికి మనం దానితో అంటిపెట్టుకొని వుండడం మన జాతి గౌరవానికి శ్రేయస్కరం కాదు వారు చేసిన అన్యాయాలను ఒప్పుకున్న వాళ్ళం అవుతాం కనుక మొత్తం దేశంలో వున్న అసెంబ్లీలనుంచి అన్ని ప్రదేశాలనుంచి public నుంచి, ప్లాటు ఫారమునుంచి, పత్రికలద్వారా మనం ఈ కామనువెల్తునుంచి విడిపోవాలని అంటున్నారు అందుచేత మనంకూడా మన అసెంబ్లీనుంచి భారత ప్రభుత్వానికి మనం కామనువెల్తునుంచి ఎంత తొందరగా పీకై తే అంత తొందరగా విడిపోవాలని చెప్పాలి, రష్యాతో, యుగోస్లేవియాతో,

జకోస్లేవియాతో మనకు ఏమి సంబంధం ఉందని అడుగుతున్నాను. Jus we are fr ends. After all we are not doing any harm to th m Only we are separa ing our se'ves and living separately and we are hav ng the same type of connection which we are having with a l other nations in the world Japan తోను Germany తోను మనకు ఏవిధమైన సంబంధం వున్నదో అదేవిధమైన సంబంధం ఈ ఇంగ్లీషు వాళ్ళతో పెట్టుకుంటే బాగుంటుంది.

श्री वदेमातर रामचदर राव (मेडचल) अध्यक्ष महोदय। मै कोअी तकरीर करन के लिये नही ठहरा हु। यहा कुछ पाईन्ट्स पर जो प्रकाश डाला गया है मैं उन ही के सबन्ध मे कुछ कहना चहता हू। कामनवेल्थ मे रहने के सबन्ध मे जो वाद किया गया है और जो दृष्टिकोन रखा गया है मै सक्षिप्त मे उसका उत्तर देकर अपने कथन को समाप्त करूगा। सब से पहले उनका कहना यह है कि

By leaving Commonwealth, we will be pushing Britain and Pakistan even closer to our detriment

यह अैसे लोगो का कहना है जो मेरी दृष्टि में वास्तविकता से दूर हैं जानकारी नहीरखते हैं। आज ब्रिटेन और पाकिस्तान अत्यत निकट नही है क्या अैसा कहने के लिये कोअी गुजाइश ह। पाकिस्तान का निर्माण ही बरतानिया ने किया और पाकिस्तान बरतानिया ही के पुन्य प्रताप से जीवित है। आज की स्थिति मे हमारे कामनवेल्थ से अलग होजाने से ब्रिटन और पाकिस्तान और अधिक निकट होजायेंगे उनमे आत्मीयता बढेगे यह कहा तक न्याय सगत है इसका आप ही निर्णय कीजिये। यह बिलकुल युक्ति सगत नही यह एक उन्मत प्रलाप है यह कहने के लिये भी मै सकोच नही करता। दूसरी बात यह कही जाती है कि.

We will thereby be breaking the close ties with the other Nations of the Commonwealth.

यह भी उसी तरह से युक्ति सगत नही है असंगत है। कामनवेल्थ देशों की संख्या २१ है और अतर राष्ट्रीय सघ के सदस्य देशो की सख्या ११७ है। हम ११७ देशो के संघ में तो पहले से है ही। और फिर यह कामनवेल्थ के देश भी तो अतरराष्ट्रीय सघ के सदस्य हैं। वहां हम उनके साथ उठते है बैठते है हर समस्या पर विचार करते हैं। अैसी सूरत में उन २१ देशों के सघ से अलग होजाने से क्या बात होजायेगी। केवल कामनवेल्थ नाम से अलग होजायेगे उन देशो का साथ तो यू एन. ओ. म काफी रहेगा। क्योंकि यह देश भी उन ११७ देशों म समाविष्ट है। इस लिये यह कहना कि कामनवेल्थ से अलग होजाने से उसके सदस्य देशो से सबन्ध टूट जायेगा यह बिलकुल झूटी बात है जिसपर किसी प्रकार का ध्यान नही देना चाहिये तीसरी बात यह है कि.

We will be losing the eeonomie benefits and concessions that accrued to us.

यह कहन की आवश्यकता नही है कि कामनवेल्थ देश आर्थिक दृष्टि से या अन्य दृष्टि से अैसे कौनसे शक्तिशाली है जिनसे आप किसी उपकार या सहायता की आशा करसकते है। उनसे हमको किस प्रकारसे लाभ की आशा होसकती है। और अलग हो भी जाय तो क्या अब जो लाभ है वह बद होजायेगे। आज केनडा हमारे साथ जो सहकार कर रहा है क्या वह छोडदेगा। हमारे साथ जो दूसरे देश सहकार कर रहे है क्या वह छोडदेगे। यह अैसी बात है जिसमे कोअी तथ्य नही है। यह वाद इस लिये किया जाता है कि हमको वाद करना है। जिस बात मे कोअी जोर नही है समझते है कि उसको बार बार दोहराने से उसमे जोर पैदा होजायेगा। कामनवेल्थ का पक्ष करने मे यह एक निरर्थक बात है। इसपर किसी तरह का विचार नही किया जाना चाहिये।

Political conciliators say that the decision to remain in the Commonwealth is an act of high statesmanship, for it thwarted the danger of isolation in foreign affairs.

यह कहना एक मजहकाखेड बात है क्योकि फारन अफेर्ज मे वही देश हमारे बिलकुल निकट है जो कामनवेल्थ के सदस्य नही है। हम यू ए आर. के बिलकुल नजदीक है। युगोस्लेविया के बिलकुल नजदीक है। और अैसे देशो की सख्या अधिक है जो कामनवेल्थ के सदस्य नही है। तो यह कहना कि हम कामनवेल्थ मे न रहने से बिलकुल isolate होजायेगे कहा तक युक्त बात है। यह बिलकुल असगत है। एक रेडिकुलस बात मालूम होती है। एक मजाक की बात है।

Fitters or loosers—it is easy to run away from the situation It may not be to our liking It is more courteous and honourable to stay and try to influence the organisation.

यह बात अैसी है जैसे कि अकसर काग्रेसी भाई मेरे पास आकर बात करते है। उनका यह कथन होता है कि तुम्हारी दृष्टि मे काग्रेस के अदर कूडा करकट कचरा जो भरा हुआ है माफ करना मैं कोअी आक्षेप नही लगा रहा हू। वे मुझसे कहते है कि तुम्हारे आने से यह चीज दूर होजायेगी आजाइये। स्थिति सुधारने के लिये तुम जैसे लोगो को काग्रेस मे आने की जरूरत है इस तरहका वाद प्रस्तुत करते है कहते है कि स्थिति को सुधारने की क्षमता तुममे है। लैकिन जिस चीज मे सडन पैदा होचुकी है वह किस तरह से सुधर सकती है। जिसका मत उसकी सृष्टि ही मे हो उसको किसी तरह नही सुधार सकते। उसको सुधारने का प्रयत्न करना जैसा ही है जैसे गगन कुसुम को तोडलाने की बात है। कोअी सचाअी नही है। कोअी महत्व की बात नही है। एक बात कही जाती है ..

Mr. Deputy Speaker Can you enlighten us as to what is the benefit the United Kingdom is having?

Sri Vandematharam Ramachandra Rao That is what actually Pandit Nehru said and I will read out from Pandit Nehru's statement "The extraordinary success out of the currency between the sterling and dollar has been a joint Commonwealth enterprise".

ఠీక హై లేకిన ఇసమే హమారా క్యా లాభ హై। ఆపనే జో ప్రశ్న కియా హై కి ఇససే స్టర్లింగ్ కా ఫాయదా హై తో యహ బ్రిటేన హీ కా ఫాయదా హై। ఇససే హమకో క్యా లాభ హై। ససే హమారీ స్థితి కైసే సుధర సకతీ హై। అభీ జైసే కి శ్రీ బావిలాలాజీ హమ అపనా రూపయా ఎక్సచేంజ్ కే లియే ఇస్తేమాల నహీ కర సకతే। క్యోకి కామనవెల్థ్ సే సబన్ధ కే నాతే స్టర్లింగ్ సే బాహేర నహీ ఆసకతే। హమారీ ఐసీ బురీ దశా హో చుకీ హై। హమనే స్వతన్త్ర రూప సే అపనా అస్తిత్వ బనానే కా కోఈ ప్రయత్న హీ నహీ కియా హై। ఆజ స్వావలంబన కా నారా బలద కియాజాతా హై। లేకిన యహ నారా ఉసీ సమయ సఫల హో సకతా హై జబ కి హమ భీ స్వయ అపనే పైరో పర ఆప ఖడే హోనే కా ప్రయత్న కరేగే। జబతక హమ యహ సమఝతే రహేమే కి హమే తో దూసరో కా సహారా మిలతా రహేగా, దూసరో కీ సగత కా లాభ ప్రాప్త హోతా రహేగా తబ తక హమ స్వావలబన నహీ హోసకతే। స్వావలబన కే లియే ఆవశ్యకతా హై కి హమ అపనే పైరోం పర చలనే కీ కోశిశ కరే యా కమ సే కమ ఉస దిశా మేం కదమ బఢాయే।

The House then adjourned till Four of the Clock.

The House re assembled at Four of the Clock

(Sri B. Sriramamurthy in the Chair)

BUSINESS OF THE HOUSE

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్ష, లెవీగురించి, తమ చెరువులు నష్టపడటము గురించి, (శ్రీ)కాకుళం తాలుకా ఆయకట్టుదారులందరూ, శాలిగుండం 44, కొర్లా 86, మహిరావుపురం 26, అరగుండివేట 40, గార్ల 24 మొత్తం 170 అప్లికేషన్స్ సంతకాలు చేసి పిటీషన్ పంపించారు. అది తమకు అందజేస్తున్నాను.

మిస్టర్ చైర్మన్ :—మీరు రేపు క్వశ్చన్ అవర్ అయిన తర్వాత... ...

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— రేపు కాదండి, ఇవాళ ఇది డిస్కషన్ జరుగుతున్నది. రేపు ఇది డిస్కషన్ కాదు. ఇపుడు మనం డ్రాట్ అండ్ లెవీ కండిషన్ గురించి చర్చిస్తున్నాము.

మిస్టర్ చైర్మన్ :—రేపు మంత్రిగారు రిప్లయి ఇస్తారు. కాబట్టి మీరు క్వశ్చన్ అవర్ తర్వాత ఇవ్వండి.

Discussion on the Food S tuation and drought cond itions in the State

(శ్రీ) కె. గోవిందరావు —అధ్యక్ష, అనేకమంది మిత్రులు గత రెండు రోజులుగా యీ ఆహారసమస్య ఏ విధమైన క్లిష్టరూపం దాలుస్తున్నదో, ఆంధ్ర దేశం నలుమూలలా ఏరకంగా ప్రమాదకరితమైన పరిస్థితులు దీర్ఘడుతున్నాయో వివరంగా చెబుతూ ఉన్నారు విశాఖపట్నం ప్రాంతంలో ఏ రకమైన పరిస్థితులు ఉన్నవో చెప్పటానికి, అక్కడ ఉన్న మా పరిస్థితులయొక్క తీవ్రత తెలియచెప్ప టానికి రెండు మూడు విషయాలు మీ దృష్టికి తేదలచుకొన్నాను. ఇవాళ ఆంధ్రపత్రికలో స్థానీయ విశేషాలు క్రిందిభాగంలో ఒక వార్త చదివి వినిపిస్తాను. "విశాఖ

పట్నం జిల్లాలో ఏర్పడిన దుర్భర క్షామ పరిస్థితుల దృష్ట్యా గత పక్షం రోజుల నుండి వివిధ ప్రదేశాల్లో జరుగుతున్న సంతలలో గ్రామీణులు తమ బంగారు వస్తువులను, పశుసంపదను తెగనమ్ముకు పోతున్నారు, పక్క నేవున్న మిగులు జిల్లాలు గల ఒరిస్సా రాష్ట్రానికి ప్రజలు తరలి వెడుతున్నారు రోజురోజుకు ధరలు విపరీతంగా పెరిగిపోతున్న కారణంగా, ఏర్పడుతున్న తీవ్రస్థితికి తాళలేక యీ జిల్లాలోని ప్రాజెక్టులలో పనిచేయటానికి వచ్చిన పేద ప్రజలు గత్యంతరం లేక వెళ్ళిపోతున్నారు. పశువులకు వేసే గడ్డి ధర విపరీతంగా పెరిగిపోవటం చేత ఇంత వరకు తమకు సంపదగా భావించిన పశువులనే గ్రామీణులు వ్యథిత హృదయంతో కళ్లనీళ్లతో తెగనమ్ముకోని పోతున్నారు —ఈ విధంగా ఏజన్సీప్రాంతాలకు సంబంధించి ఇంకా అనేకమైన వివరాలు ఇచ్చారు. నిన్న మొన్న మా ప్రాంతంలో ధరలు ఏ విధంగా ఉన్నవో చూస్తే, ఏ పద్ధతిలో, ఏ రేటున యీ ధరలు పెరుగుతున్నవో అర్థమవుతుంది. పైసలు బస్తా సెప్టెంబరులో 83 నుండి 85 రు ల వరకు ఉంటే, అక్టోబరులో 90 రు. నవంబరులో 100 రు. అయినది మినుములు సెప్టెంబరులో 70 రు అక్టోబరులో రు. 78, నవంబరులో రు. 95 ఉన్నది. ఈ విధంగా ప్రతి ఒకదాని ధరలు నెలకు ఐదు, పది రూపాయల చొప్పున విపరీతంగా పెరిగిపోతున్నవి బియ్యం బస్తా 110 నుండి 115 వరకు యీ రోజున అమ్ముతున్నది. గోధుమ, మైదా, రవ్వ ధరలు మనం ఊహించటానికి వీల్లేనంత స్పీడ్‌తో పెరిగిపోతున్నవి నేను స్వయంగాపోయి కొన్ని ప్రాంతాలు చూశాను ఆహారమంత్రిగారు కూడ స్వయంగా వచ్చి చూశారు. నక్కపల్లి పాయకరావ్ పేట ఫిర్కాలలో పూర్తిగా సాగు అనేది లేక, వ్యవసాయ కూలీలకు పనిలేకుండాపోయి తీవ్రమైన నిరుద్యోగం ఏర్పడిన సంగతి మంత్రిగారి పర్యటనలో స్వయంగా తెలుసుకొన్నారు. విశాఖ శ్రీకాకుళం జిల్లాలో 40 50 ఎకరాలు ఉన్న రైతులు కూడ పెట్టుబడి ఎందుకు పెట్టామని విచారిస్తున్న రోజులు ఇవి. మనకు ప్రభుత్వం ఇచ్చిన క్రాప్ రిపోర్టులో సరైన లెక్కలు ఇవ్వక పోవటం వల్ల ఒక తకరంగా మిస్‌లీడింగ్ ఇంప్రషన్ ఏర్పడుతుందేమోనని అనుకొంటున్నాను. రిలీఫ్ మెజర్స్‌లో రావలసిన రెమిషన్ కూడ పూర్తిగా ప్రజలకు రాకుండాపోయే ప్రమాదం ఉన్నది. విశాఖ జిల్లా చాలా తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాలలో ఒకటని రెవిన్యూమంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పారు. కాని వారు ఇచ్చిన క్రాప్ రిపోర్టులో కొంచెం మార్చి, అది పార్టిలీ ఎఫెక్ట్‌డ్ ఏరియాలని చెప్పారు అది వాస్తవమో కాదో దయచేసి మీరు లెక్కలు చూస్తే స్పష్టంగా బోదపడుతుంది మొత్తం మాకు ఉన్న పల్లపుభూమి 3,47,470 ఎకరాలు. అందులో కాలవక్రింద ఉన్న భూమి 58 వేల ఎకరాలు. అందులో 30 వేల ఎకరాలలో మాత్రమే ఎనిమిది అణాలవరకు పంట పండది. మిగిలిన లక్ష 18 వేల ఎకరాలలో 4 అణాలనుండి 6 అణాల వరకు పంట పండింది సూమారు 2 లక్షల ఎకరాలకు 4 ఆణాల లోపు పంట మాత్రమే పండింది. అసలు ఒకటిన్నర లక్షల ఎకరాలవరకు పంటయే వేయలేదని ప్రభుత్వ రిపోర్టుబట్టి స్పష్టమవుతుంది. మొత్తం జిల్లాలో అక్కడక్కడ చిన్న చిన్న పాకెట్స్‌లో తప్ప 8 అణాల పంట గాని, 6 అణాల పంటగాని లేనటువంటి పరిస్థితులు ఉన్నవి. కలెక్టర్స్ ప్రభుత్వానికి

రిపోర్ట్ ఇచ్చేటప్పుడు కొంచెం జాగ్రత్తగా, వాస్తవపరిస్థితులకు అనుగుణ్యంగా సరైన లెక్కలు ఇవ్వకపోతే ఒక రకమైన కాంప్లికేన్సీ ఏర్పడుతుంది. అందు వల్ల వచ్చే నష్టం విపరీతంగా ఉంటుంది విశాఖజిల్లాకు అటు శ్రీ కాకుళం జిల్లా నుండి, ఇటు తూర్పుగోదావరి జిల్లా నుండి బియ్యం రాకుండా రెండు వైపులా రిస్ట్రిక్షన్ పెట్టారు ఆ రెండు వైపుల నుండి ధాన్యం తెచ్చుకోటానికి వీలులేదు అన్నారు. మాకు కావలసిన పంట సాలీనా 9 లక్షల టన్నులు కావాలి అందులో లక్షన్నరటన్నులు మా జిల్లాలోనే పండుతుంది. ఇక లోటు ఒకటిన్నరలక్షలు ఉంది నెలకు సుమారు 12 వేలటన్నుల బియ్యం మాకు కావలసిఉంటుంది కాని యీనాడు ప్రభుత్వం పర్మిట్స్‌ద్వారా ఇస్తున్నది 5 వేల టన్నులు మాత్రమే. పర్మిట్ ఇవ్వటం 5 వేల టన్నులకు ఇస్తున్నారు, ఆచరణలో శ్రీ కాకుళంజిల్లా నుండి రావలసినటువంటి 180 టన్నులు రావటంలేదు. మిగిలిన 8,200 టన్నులు తూర్పుగోదావరి జిల్లానుండి రావలసినటువంటి చాటిలో సగం మాత్రమే కంట్రోలు రేటులో దొరుకుతున్నది. మిగతాది బ్లాక్ మార్కెట్‌లో కొనుక్కోవటం, లేకపోతే అట్లాగే అక్కడ స్టాక్ మిగిలిపోవటం జరుగుతున్నది. ఇదంతా పంచపాండవుల మంచం కోళ్లవలె ఉంది. మనకు 12 వేల టన్నులు కావలసిఉంటే, రెండు, మూడు వేల టన్నులు మాత్రమే తీసుకువచ్చి, అక్కడి ప్రజలను బ్రతకమంటే ఎట్లా బ్రతుకుతారు? నవరంధ్రాలు బంధించి నీవు జీవించ మంటే ఎంత సబబుగా ఉంటుందో, ఇదీ అంత సబబుగానే ఉంటుంది. అక్కడ ప్రభుత్వం కనీసం నెలకు 10 వేల టన్నులైనా ఇవ్వకపోతే అచ్చట చూతా అల్లకల్లోల పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నాను. అది సాధ్యముకాకపోతే, కొంతకాకపోతే కొంతైనా అక్కడ హార్మల్ ట్రేడ్ ఛానల్స్‌లో తూర్పుగోదావరి నుండి తిండిపదార్థాలు, బియ్యం తెచ్చుకొనే పావకాశం ఇవ్వండి. ఈ రెండూ చేయకపోతే చాలా తీవ్ర పరిస్థితి ఏర్పడుతుందని చెబుతున్నాను. ఇవాళ అక్కడి ప్రజలు బ్రతుకుతున్నారంటే దానికి కారణం స్మగుల్ చేసుకొని, తూర్పుగోదావరిజిల్లా నుండి రైళ్లలో చిన్న చిన్న మూటల రూపంలో బియ్యం తెచ్చుకొంటున్నారు, మనరాష్ట్రంనుండి ఇతర చోట్లకు ధాన్యం పోతుంటే దానిని అడ్డలేని ప్రభుత్వము మన రాష్ట్రంలో జిల్లాల మధ్య బియ్యం రవాణాకు రిస్ట్రిక్షన్ కల్పించి, ఆ మొత్తం స్టాక్ రాకుండా చేసినందువల్ల యీ వరి రోజులలో యీ విధంగా విపరీతంగా ధరలు (5 రు; 10 రు; వొక్కసారి పెరిగిన ఘటనలు ఉన్నవి. చిన్న చిన్న వర్తకులు వీరో బ్లాక్‌మార్కెట్‌లో ఎక్కువ ధరకు కొనుక్కొనివచ్చి, ఇక్కడ కంట్రోలు రేటుకు అమ్మమనటంతో అమ్మలేక పోవటంవల్ల దానిని పట్టుకొని ఆరెస్ట్ చేసి కేసులు పెట్టటం జరుగుతున్నది. గత 18 సంవత్సరాలలో ఒక సంవత్సరం వర్షాభావమవుతే, వర్షం లేకపోతే మిగులు రాష్ట్రం యీ స్థితికి రావటమనే పరిస్థితి నిజంగా ఉన్నదా, అని అడుగుతున్నాను. ఈ 18 సంవత్సరాలలో మనం చేయవలసిన పనులన్నీ చేశామా? మనకు ఒక సంవత్సరం వర్షాభావమైతే, మనం తట్టుకోలేని దెబ్బకు పడితే, ఇంతకాలం ప్రభుత్వం చేసిన పనులు ఏమిటి? కాంపరేటివ్ మీదో తూర్పిపాయింట్ రిసోర్సెస్ ఏవిధంగా ఉన్నవో, వాటికి కావలసిన పరిశోధనలు ఈ 18 సంవత్సరాలలోనూ ప్రభుత్వం జరుపలేదు,

రాయలసీమలోవలెగాక, విశాఖ జిల్లాలో కావలసిన నదులు ఉన్నవి, గడ్డలు ఉన్నవి. వాటికి ఆనకట్టలు కట్టితే, ఈ ప్రమాదము చాలావరకు తగ్గేది. ప్రభుత్వం కరువుకు శాశ్వతమైన నివారణ చర్యలు ఎందుకు తీసుకోకూడదని అడుగుతున్నాను. 80 లక్షల రు. ఇస్తామని సుబ్బారెడ్డిగారు చెబుతారు. ఆ 80 లక్షలు పెట్టి ఉన్న టాంక్సును రెస్టోర్ చేస్తారు. మనది మిగులురాష్ట్రం. మన రాష్ట్రంమండి అవసరమైనపుడు — 20, 30 లక్షల టన్నులు ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నాము. అయినపుడు, కేంద్రాన్ని అడిగి మనరాష్ట్రంలో కరువుతో దెబ్బతిన్న జిల్లాలలో రెండు మూడు కోట్లు ఖర్చుపెట్టి, శాశ్వత కరువునివారణ చర్యలు చేయటానికి ఇరిగేషన్ మరమతులు చేయటానికి మన ప్రభుత్వం ఎందుకు సందేహించాలి? ఏదో 30 లక్షల రు లతో చిన్న చిన్న చెరువులు మరమ్మతుచేసి, దానితో సంతృప్తిపడితే యీ సమస్య పరిష్కారం అవుతుందా అని నేను అడుగుతున్నాను. శాశ్వతమైన కరువునివారణ చర్యలు చేయటానికి కేంద్రప్రభుత్వంతో పోట్లాడి 10, 20 కోట్లు కేంద్రాన్ని ఇవ్వమనండి మనరాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ధాన్యం ఇస్తున్నప్పుడు ఆమాత్రం కేంద్రప్రభుత్వాన్ని అడగటానికి మన ప్రభుత్వం ఎందుకు చేతగాని పరిస్థితిలో ఉండాలో నాకు అర్థంకావటంలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని పెచ్చు డబ్బు అడిగి, యీ ప్రమాద పరిస్థితులనుండి బయటపడటానికి ప్రభుత్వం కృషిచేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. సంజీవరెడ్డి (ఆత్మకూర్)—అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో మాన్‌సూన్, రెయిన్స్ లేకపోవడంవలన, ముఖ్యంగా మెట్ట తాలూకాల్లో, ప్రజలు దుర్భరమైన కష్టాలకు లోను అవుతున్నారు. పల్నాడు తప్ప తక్కిన తాలూకాలలో ఏ ఒకటి, రెండు చెరువులలోతప్ప మిగిలిన చెరువులన్నింటిలోనూ నీళ్లు లేకపోవడం రైతులు నేద్యం చేసుకోలేదు ప్రభుత్వం యిచ్చిన రిపోర్టులో పొదిలి, దర్శి, కనిగిరిలలో మాత్రమే యీ పరిస్థితులున్నవని చెప్పారు. పొదిలి, కనిగిరి, దర్శి యీ తాలూకాలలో యీ సంవత్సరమనేకాదు, ప్రతి సంవత్సరం అక్కడ క్షామపరిస్థితులు ఏర్పడుతూవుంటాయి ఇప్పుడు ఆ తాలూకాలలో మాత్రమేకాక మొత్తం జిల్లాలో కరువు వ్యాపించివున్నది. ఆ తాలూకాలకు మాత్రం నాగార్జున సాగర్ సెకండ్ ఫేజ్ వస్తేతప్ప మోక్షమేమీ వుండదని తమకుకూడా తెలుసు. ఈ సంవత్సరం నూళ్ళూరుపేట, వెంకటగిరి, ఆత్మకూరు, ఉదయగిరి మొదలైన ప్రాంతాలలో కూడా కరువు చాలా పెద్దఎత్తున వ్యాపించినది. వానలులేవు. ఆ విషయమై మేమంతా మెమోరాండం సబ్‌మిట్ చేసి వున్నాం. అయితే మొన్న కలెక్టర్సుతో కలిసిన పిదప ప్రభుత్వం యిచ్చిన రిపోర్టులో కూడా యీ మూడు తాలూకాలలో మాత్రమే కరువు వున్నట్లుగా అనుకుంటున్నట్లు చెప్పారు దీనివలన తక్కిన తాలూకాలలో రెమిషన్‌గాని, యితర సహాయంగాని ఏమీ దొరకదేమోనని ప్రతినిధులు భయపడుతున్నారు తక్కిన తాలూకాలలోకూడా పరిస్థితి అదేవిధంగా వున్నది. అందువలన అక్కడ కూడా క్షామనివారణ చర్యలను తీసుకోవలసినదిగా ప్రభుత్వానికి ఆ మెమోరాండములో తెలియచేస్తున్నాము. గత సమావేశంలో మేమంతా కూడా చెప్పడం [illegible] మెమోరాండంద్వారా. ఇప్పుడది కలెక్టరువద్దకు వచ్చినట్లుగా వున్నది;

దాదాపు మూడు నాలుగు మాసాల తర్వాత దానిని ఎంక్వయిరీ చేస్తున్నారు అప్పుడు ఎట్లావున్నదో యిప్పుడూ పరిస్థితి అట్లానేవున్నది. రిలీఫ్ మెజర్సుగా, చెరువులక్రింద పైర్లు దెబ్బతిన్నచోట శిస్తు రెమిషన్‌గా లక్షా నలభై వేలు యిచ్చారు, మైనర్ యిర్రిగేషన్ క్రింద. జిల్లాపరిషత్తుక్రింద కొన్ని వేల చెరువులు వున్నవని ప్రభుత్వానికి తెలుసు దాదాపు 200 ఎకరాలకు తక్కువవుంటే వాటిని జిల్లాపరిషత్తే మెయిన్‌టెయిన్ చేయవలసివుంటుంది. అటువంటప్పుడు లక్షా నలభై వేలు ఏవిధంగా వాటిని మెయిన్‌టెయిన్ చేయడానికి సరిపోతుందో ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుని మరింత ఎక్కువగా ఆర్థికసహాయం చేయవలసినదిగా కోరుతున్నాను. అలాగే పల్లెప్రాంతాలలో రిలీఫ్ కొరకు రోడ్డు పనులు షేకవ్ చేయాలి; ఫిర్కాకు అయిదారు చోట్ల ఫెయిర్ ప్రైస్ షాపు ఓపెన్‌చేసి, బి. డి. ఒ; సమితి అధ్యక్షుల సూపర్‌విషన్ వుండేట్లుగా ఏర్పాటుచేయాలి. ఆ విధంగా పంచాయితీ సమితి ఆధ్వర్యం క్రింద వాటిని వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. శిస్తు రెమిషన్ యిచ్చే విషయంలో, కలెక్టరుకు, తర్వాత బోర్డుకు వచ్చే ప్రొసీజర్‌లో చాలా డిలే జరుగుతుంది కాబట్టి, తరువాత బోర్డు అధికార్లు వచ్చి యిన్‌స్పెక్ట్ చేసినప్పుడు అక్కడి పరిస్థితిని చెప్పడానికి తహసిల్దార్లు జంకే పరిస్థితి వుంటుంది కాబట్టి ఆర్. డి ఒ, తహసిల్దారుగాక నానఫిషియల్స్ కూడా వారితో వుంటే ఈ పరిస్థితి చక్కబడుతుంది కనుక ఎక్కడ రెమిషన్ యివ్వవలసిన పరిస్థితి వుంటుందో అక్కడ నానఫిషియల్స్‌ను కూడా అక్కడ వారితో వుండేట్లు నియమించవలసినదిగా కోరుతూ యింతటితో ముగిస్తున్నాను.

(శ్రీ టి. సన్యాసినాయుడు:— అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాకు సంబంధించిన కొన్ని విషయాలు యీ సందర్భంలో మనవిజేస్తాను. విశాఖపట్నం జిల్లాలో గనుక పుష్కలంగా వంటపండితే అదంతా ఆ జిల్లాలోని మూడో వంతుకు మాత్రమే సరిపోతుంది. మంత్రిగారు అక్కడ పర్యటించిన సందర్భంలో, ఏర్పాటుచేసిన వ్యవసాయ ప్రదర్శనలను కూడా వారు స్వయంగా చూశారు. కాని, ఈ రిపోర్టులో మాత్రం అక్కడ ఎటువంటి డ్రాట్ కండిషనూ లేవట్లుగా వుంది. డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాగా దానిని డిక్లేర్ చేయలేదు. అక్కడ కరువు లేదనడం యదార్థం కాదు. ఇప్పటికైనా మంత్రిగారు అక్కడి పరిస్థితులకు సంబంధించి రిపోర్టు తెప్పించుకుని, ఎంత వంట పోయిందో, పరిశీలించవలసిందిగా మనవిజేస్తున్నాను. పూర్తిగా పండితేనే సంవత్సరమంతా రాని విశాఖపట్టణం జిల్లాలో యీ సంవత్సరం వంటలు పూర్తిగా పోయివని; ఇటువంటప్పుడు అక్కడి పరిస్థితి యింక ఏవిధంగా వుంటుందో నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఇవాళ్ళ పేపర్లో చూస్తే తెలుస్తుంది ఉన్న కాస్త బంగారాన్ని కూడా అమ్మికుని ఆహార ధాన్యాల కొరకు రైతులు అక్కడ క్యూ పడడం జరుగుతున్నది ఇంక, ప్రభుత్వం శాశ్వత కరువు నివారణకు ఏ చర్యలు తీసుకుంటున్నదో యీ సమయములో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మాకు మంచి బియ్యమే కావాలనిలేదు, కనీసం బ్రోకెన్ రైస్‌గాని, మిల్లెట్స్‌గాని, ఏదో ఒకటి, ఆహారధాన్యాలను ముందు ప్రజానీకానికి అందజేయ వలసిందిగా వినయపూర్వకంగా కోరుతున్నాను.

మాకు చిన్నచిన్న హిల్ స్ట్రీమ్స్ వున్నాయి. ఎలక్ట్రిసిటీ గనుక సప్లయ్ చేస్తే కొంత కార్యక్రమం నడవడానికి అవకాశముంటుంది. అలాగే సబ్సిడీ వెల్స్‌కూడా చాలా అవసరం. కనీసం మెట్ట పైర్లకు కూడా యిప్పుడు అవకాశం లేకుండా వుంది. చెరువుల్లో నీళ్లు లేవు. కనుక, ఈ దారుణమైన పరిస్థితులన్నింటినీ దృష్టిలో వుంచుకుని, 'రెమ్యూనరేటివ్ కాదు' అని అనకుండా ఎలక్ట్రిసిటీ సప్లయ్‌కి, యితర చిన్నచిన్న ప్రాజెక్టుల కేకవ్ చేయడానికి తగు చర్యలు వెను వెంటనే తీసుకోవలసినదిగా వినయపూర్వకంగా కోరుతున్నాను. ఆ విధంగా మెట్ట పైర్లకైనా కొంత అవకాశం కల్పించి అధికాహారోత్పత్తికి తోడ్పడవలసిందిగా కూడా మనవి చేస్తున్నాను. మంత్రిగారు అక్కడకు వచ్చినప్పుడు చాల సార్లు మనవిచేశాను. శాసన సభలో చెప్పాను. వారిదయవల్ల 14 లక్షల రూపాయల ఆనకట్ట స్కీము శాంక్షను చేశారు. ఇంకా ఒకటి రెండు స్కీములు రడీగా వున్నాయి. పెద్ద కాలవ ఆనకట్ట స్కీము 11 లక్షల రూపాయలతో తయారవుతుంది. అది ఇప్పుడు ప్రభుత్వం వద్దనే వుండని తెలిసింది సత్వరమే శాంక్షనుచేసి వారి చేతులతోనే పునాదిరాయి వేసి కొంత ప్రాంతాన్నయినా కరువునుంచి తప్పించి, సౌకర్యం కలుగజేయాలని వినయపూర్వకంగా మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ టి. పాపారావు (నాగరికటకం) —అధ్యక్షా, ఈ మూడు రోజులనుంచి కరువు ప్రాంతాల గురించి పదేపదే చెబుతూ వుండడంవల్ల ఊరికే విమర్శిస్తున్నట్లు కనుపిస్తుంది కాని, తప్పనిసరి అయిఉన్న విషయాలను బయటపెట్టవలసి వచ్చినందుకు క్షమించాలని కోరుతున్నాను. దేశం ఒక ప్రక్క యుద్ధం ఎదుర్కొంటుంటే రెండవ ప్రక్క దారిద్ర్యంకూడ వచ్చింది. ప్రకృతి వ్యతిరేకించింది. వర్షాలు సకాలంలో లేవు. ఒక్క మన రాష్ట్రంలోనే కాదు, దేశం మొత్తం మీద అన్ని రాష్ట్రాలలోకూడ యీ కరువు కాటకాల పరిస్థితి రావడం ఇదంతా చూస్తే దేశానికే ఏదో దుష్టగ్రహం పట్టినట్లు అనిపిస్తోంది. ఈ పరిస్థితి నుంచి తప్పించడానికి ప్రభుత్వ తోడ్పాటు అవసరం ఈ నాడు శ్రీకాకుళం జిల్లా పొర్షియల్ కరువు ప్రాంతముగా ప్రకటన చేయడంచూచి నేను చాల ఆశ్చర్యపోయాను. 20 రోజుల క్రిందట గౌ. ఆహార మంత్రిగారు, మేము కలిసి జిల్లా అంతా కూడ పర్యటించాము. వారు అన్ని తాలూకాలలోను పంటలు ఏ విధంగా వున్నాయో చూచారు. వారు చూచినదానికి విరుద్ధంగా కలెక్టరులు ప్రకటన చేశారు. శ్రీకాకుళం జిల్లాతో బొబ్బిలి, చీపురుపల్లి తాలూకాలుతప్ప మిగతావి చోట్ల కరువు లేదు. అంటే ప్రజలంతా ఆశ్చర్యపడ్డారు. పాతపట్నం తాలూకాలో కొంతభాగం పంటలో వరి నాట్లు కూడ ఎండిపోయి, పశువులకు కూడ మేత లేకుండాపోయింది. శర్మన్న చేత

తాలూకాలో రెండు మూడు ఫిర్కాలు, శ్రీకాకుళం తాలూకాలో సరిబుజ్జిలి సమితి ఏరియాలో రెండు మూడు పిర్కాలు సమూలంగా నాశనమైపోయాయి. పాలకొండ తాలూకాలలో, రాంజాం ప్రాంతంలో కూడ పంటలు పూర్తిగా పోయాయి. ఆహార మంత్రిగారు స్వయంగా చూచారు. ఈ ప్రజలు ఎట్లా బ్రతుకుతారు, వీరికి పెట్టుబడి ఎట్లా పెట్టాలి అనికూడ అన్నారు అక్కడి పరిస్థితులు వారు చూచిన తరువాత కూడ ఇటువంటి ప్రకటన వస్తే విచారించవలసివస్తున్నది. ఇంకా కోతలు పూర్తికాలేదు కాబట్టి, ఆహారమంత్రిగారు ముఖ్యమంత్రిగారు, ఇంకా తగిన అధికారులు వెళిచూచి సరైన రిపోర్టు తెచ్చుకొని ప్రచురణ చేయాలని కోరుతున్నాను. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో ఎప్పుడూ—శాశ్వతంగా కరువు వస్తున్నది. శాశ్వత కరువు నివారణ చేయాలంటే రెండు జిల్లాలకు కలిపి ఒక డెవలప్‌మెంటు బోర్డు వేయడం ఎంతైనా అవసరం. తెలంగాణాలో రీజినల్ కమిటీ వున్నట్లు, రాయల సీమలో డెవలప్‌మెంటు కమిటీ వున్నట్లు ఆ విధంగా వెనుకబడివుండి అన్ని సౌర్సెస్ వుండి నెగ్లిజెన్స్‌వల్ల బాధపడుతున్న యీ రెండు జిల్లాలకు అభివృద్ధిబోర్డు వేయవలసిందని ప్రభుత్వాన్ని మరి మరీ కోరుతున్నాను. కేవలం మాస్వార్థం కోసమే కాదు. రాష్ట్ర శ్రేయస్సుకే ఇది ముఖ్యమైనదని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో ఏ ప్రక్క ఏ ప్రాంతం వెనుకబడివున్నప్పటికీ ఘోరకలి వుంటుంది. అందువల్ల అటువంటి ప్రాంతాన్ని వెనుకబడకుండా ముందుకు తీసుకరావడానికి సర్వశక్తులా ప్రయత్నం చేయాలి. అప్పుడే దేశం సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతుంది. ప్రకృతి విరుద్దానికితోడు ప్రభుత్వం ఉపేక్షకూడ యీ కరువుకు కొంత కారణమని సవినయంగా మనవిచేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో వంశధార ఆనకట్ట గురించి పదే పదే మొరపెట్టుకుంటూవుంటున్నాము. ప్రజలు మెమొరాండములు యివ్వడం, ప్రజాప్రతినిధులు ప్రతిపంచవత్సరం—శాసన సభలో ప్రతిసారికూడా ప్రభుత్వానికి మనవిచేస్తునేవున్నాము. వంశధార ప్రాజెక్టుగాని, బారేజి గాని తయారైనట్లయితే యీనాడు శ్రీకాకుళం జిల్లాకు విశాఖపట్టణం జిల్లాకు కరువు రావడానికి అవకాశం లేదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ప్లానింగు కమిషను ఒప్పుకోలేదనికాని, సెంట్రలు గవర్నమెంటు ఒప్పుకోలేదనికాని, మా అభ్యంతరం ఎన్నడూ లేదని గాని చెప్పే సమాధానాలు కాకుండా వెంటనే కార్యాచరణ చేసి, వంశధార ప్రాజెక్టు నిర్మించి ఆ జిల్లాలకు కరువు లేకుండా చేస్తారని ఆశిస్తున్నాను. శిస్తు మాఫీ చేయాలి. కెమిషన్ యిచ్చినంతమాత్రాన రైతుకు నష్టం తీరినా, తీరకపోయినా, కొంతవరకు నిలదొక్కుకోడానికి అవకాశం వస్తుంది. వేగంగా తయారయే చిన్న చిన్న ప్రాజెక్టులు, చెరువుల మరమ్మతులు వంటివి చేసి మా జిల్లాలను కాపాడాలని మనవిచేస్తున్నాను. వారు యీ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ని. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :—అధ్యక్షా, మెదక్ జిల్లా సప్తకష్టాలలాగా వున్నట్లు ప్రభుత్వం ఒక స్టేటుమెంటులో ప్రకటించింది. ఆ స్టేటుమెంటు జిల్లా కలెక్టరు రిపోర్టుపై ఆధారపడి వచ్చినదనుకుంటాను. అది అవాస్తవం. ఈ సంవత్సరం మెదక్ జిల్లాలో తీరోజుల వర్షం పడింది. ఆ వర్షం వల్ల కొన్ని

చెరువులకు, కుంటలకు నీరురావడం జరిగింది. ప్రతి సంవత్సరం 8-10 రోజుల వర్షం పడితేనే చిన్న చిన్న చెరువులకు, కుంటలకు నీరువస్తుంది. 4-5 రోజుల వర్షం పడితేనే మెదక్ జిల్లా మిగులు జిల్లా అని ప్రకటించడం వాస్తవం కాదు. నారాయణఖేడ్, సిద్దిపేట మున్నగు గ్రామాలలో వర్షాలు లేవు. నీరు లేదు; చెరువులలో జోగిపేటప్రాంతంలోకూడ అదే పరిస్థితి వుంది జహీరాబాదు ప్రాంతం లోకూడా కొన్ని గ్రామాలలోనే నీరు వుంది 4-5 తాలూకాలలో కరువు వచ్చే పరిస్థితి వుంది దీనిని దృష్టిలో వుంచుకోవాలని మనవిచేస్తున్నాను. మెదక్ జిల్లాతో ప్రధాన పంటలు రెండు, వరి, రాబీ వరిపంట చిన్న చిన్న కుంటలక్రింద చెరువులక్రింద ఎండిపోవడం జరిగింది. రాబీపంట—జొన్న వర్షాలు లేనందువల్ల కంకివేయకుండా వుంది. ఈ పంట కూడ దెబ్బతినే పరిస్థితి కనుపిస్తోంది. మెదక్ జిల్లా మనకు సరిహద్దుజిల్లా, ప్రతిరోజు బియ్యం వేలటన్నులలో బ్లాక్‌మార్కెటులో బయటకు పోతోంది. అడిగేవారెవ్వరూ లేరు ఒంటెమీద మహారాష్ట్ర నుంచి వస్తే—8-4 రు. లు లంచం యిస్తే పోనిస్తారు, లంచం తీసుకొని గుర్రమును కూడ పోనిస్తారు, నెత్తిమీద రైతు తీసుకుపోతే 2 రు, లు ఇస్తారు. 500 రూ. లు. వేయి రూపాయలు లారీకి చెల్లించి సరిహద్దుదాది లారిలలో బియ్యం తీసుకు పోతున్నారు. ఈ బ్లాక్ మార్కెటింగు వల్ల కొంతమెరుగుజిల్లా అయినప్పటికీ, మెదక్ జిల్లాకు కరువువచ్చే పరిస్థితి వుంది. ఒక్క బ్లాక్‌మార్కెటింగ్ కేసునుకూడ పట్టుకొని ప్రాసిక్యూట్ చేసిన ఉదాహరణలు లేవు కలెక్టరు విత్‌డ్రా చేసుకున్న కేసులుకూడ వివరీతంగా వున్నాయి. రైతుకు లెవీ నోటీసులిచ్చారు. సబ్ గొదాములో చెల్లించాలో, డిపోలో చెల్లించాలో మెన్షన్ చేయలేదు. సబ్ గోడవున్ను పెట్టారు. రైతులు తమదగ్గరవున్న ధాన్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా కొనేవారెవరూలేరు, తీసుకునేవారులేరు, మార్కెటింగ్ సొసైటీ కొనడంలేదు. మీరు పబ్లెంట్లుగా ఎవరిని ఏర్పాటు చేసినప్పటికి అడిగేవారులేరు, వేరేవారికి ప్రభుత్వం fix చేసిన ధరకంటే కమ్మిగా అమ్ముకోవలసివస్తోంది. ప్రభుత్వం తక్కావి బకాయిలు వసూలు చేయాలని చెప్పడం, జబర్దస్తీగా వసూలు చేయడం జరుగుతోంది. తమదగ్గర కొంత మిగులుఉన్న ధాన్యాన్ని వేరే టోకు వ్యాపారస్థులకు అమ్ముతున్నారు, ఆ టోకు వ్యాపారస్థులు ప్రభుత్వం fix చేసిన ధరకంటె కమ్మిగా కొని బ్లాక్‌మార్కెట్ చేస్తున్నాతు.

(Mr. Speaker in the Chair)

బ్లాక్ మార్కెటు చేసేవారివిషయం ప్రభుత్వం ఆలోచించడంలేదు. levy చెల్లించవలసి వస్తున్నది, ఎక్కడనుంచి చెల్లిస్తారు? కొంచెం మిగులు ఉన్న రైతులు బ్లాక్ మార్కెటుకు అమ్ముతున్నారు. సబ్ గోడవున్ను ఉన్నప్పటికి ప్రభుత్వం ధాన్యం కొనడంలేదు, ఏది మిగులు జిల్లాలని ప్రకటించారో అది వాస్తవంకాదు. ఈనాడు కరువు వచ్చే పరిస్థితి మెదక్ జిల్లాలో ఉన్నది. మీరు చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. సరిహద్దు తాలూకాలున్నాయి. చాలా ధాన్యం బ్లాక్ మార్కెట్‌లో ఎగుమతి అవుతోంది. సరిహద్దు ప్రాంతాలలో జహీరాబాదువంటి చోట్ల ఇప్పటికే ఒకటిన్నర రూపాయికి కిలో చొప్పున బియ్యము దొరుకుతోంది. నారాయణఖేడ్ పరిస్థితిచాలాఅధ్వాన్నంగా ఉంది ఆ తాలూకానుంచి వివరీతంగా

బ్లాక్ మార్కెట్ జరుగుతోంది. ఈ ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోడం లేదు కరువుప్రాంతం కాదు, మిగులుప్రాంతం అని ప్రకటించిన సంగతి వాస్తవం కాదు ఆక్కడ కరువువచ్చే పరిస్థితి ఉన్నది కాబట్టి మీరు మిగులు జిల్లా అని ప్రకటించడం సరియైనది కాదని మనవిచేస్తున్నాను.

(శ్రీ) కె. వెంకటేశ్వర్లు (గురజాల) :— అధ్యక్షా, గుంటూరు జిల్లాను ఎక్కువగా కరువు ప్రాంతంగా పరిగణించడంలేదు గుంటూరు జిల్లాలోని తెనాలి, బాపట్ల, రేపల్లె తాలూకాలలో ఎక్కువగా కరువు లేకపోయినా మా పల్నాడు తాలూకా ఎక్కువ కరువుగా ఉన్నది నిరుడు సంవత్సరంవల్ల పంటలు, మనుష్యులు, పశువులు నష్టం కలగడంవల్ల పశుగ్రాసంకూడా కొట్టుకు పోయే పరిస్థితిలో ఉన్నది. ఈ సంవత్సరం ఇప్పటివరకు కొన్ని గ్రామాలలో మొదట వేసిన పైరులు కొంచెం పెరిగి ఎండిపోయాయి, కొన్నిచోట్ల పైరులు వేయలేదు. పల్నాడు కరువు ప్రాంతంగా ఉన్నది కనుక ప్రభుత్వంవారు భూమికిస్తు రిమిషన్ ఇప్పించవలసిందిగాను, చవుక డిపోలను పెట్టించవలసిందిగాను ప్రతి గ్రామాలలోను, famine work పెట్టేటట్లు, పశుగ్రాసము ఎక్కువగా సరఫరా చేసేటట్లు చూడవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

(శ్రీ) జె. నరసింగరావు (సిరిసిల్ల) —అధ్యక్షా, ఈమ పరిస్థితి మన రాష్ట్రం లోనేకాక మొత్తం దేశంలో వచ్చినసంగతి అందరికి తెలిసిన సంగతే. వర్షాలు రాకపోవడంవల్ల ఈమ పరిస్థితి ఏర్పడింది. మన రాష్ట్రం విషయం ప్రభుత్వం ఇచ్చిన లెక్కలలోనే ఉంది. Normal rainfall కంటే తక్కువగా పడింది. పడిన తక్కువ వర్షంకూడా సమయంలో పడలేదు. పంటలు చాలా దెబ్బతిన్న విషయం ప్రభుత్వానికి తెలిసినదే. మైనర్ ఇరిగేషన్‌ద్వారా ఈమ పరిస్థితి నివారణ చేస్తాం అంటున్నారు మైనర్ ఇరిగేషన్ ఎప్పటికైనా వర్షాలపై ఆధారపడి ఉంటుంది. వర్షాలు రాకపోతే కొన్ని కుంటలక్రింద పంటలే పండవు. అది ఒక remedy కాదని మనవిచేస్తున్నాను. రెండు సంవత్సరాలు పట్టినా, మూడు సంవత్సరాలు పట్టినా ఒక assured supply కి డబ్బు ఖర్చుచేస్తే బాగుంటుంది. మూడు సంవత్సరాలకు నీరు వచ్చినా ఫరవాలేదు. మైనర్ ఇరిగేషన్ క్రింద ఖర్చుచేసే బదులు పోచంపాడు ప్రాజెక్టువంటి వాటికి ఉపయోగిస్తే మంచిదని అనుకుంటున్నాను. చిన్న చెరువులలో పది ఎకరాలవరకు పారించే చెరువులు కూడా ఉన్నాయి. అటువంటిచోట్ల వర్షాలులేవు, అక్కడ బావులు తవ్వడానికి సాధ్యానికి రాకపోవచ్చును. Tankbeds ను ఉపయోగిస్తే ఈమ పరిస్థితులు ఏర్పడినపుడు ఉపయోగ పడవచ్చునని ప్రభుత్వం పరిశీలన చేయుంచాలని మనవి చేస్తున్నాను. కరీంనగర్ జిల్లాలో open mouth channels అనేవి పెద్ద sodree 400 వరకు అటువంటి sources ఉన్నాయి. 50 ఎకరాలనుంచి 200 ఎకరాల వరకు ఆ ఛానెల్సుద్వారా నీరు తెచ్చి పొలాలకు పారించుకుంటారు. ప్రభుత్వం వాటిని restore చేస్తే బాగుంటుంది. వాటిని బాగుచేస్తే assured water supply క్రింద లెక్క పెట్టవచ్చును. పట్టణాలకి నీరు కూడా వస్తుంది. వీటిని restore చేయడానికి కొద్ది డబ్బు ఖర్చుతో లాభం చేకూరుతుంది. అందుకోసరని మనవిచేస్తున్నాను. ఈమ

పరిస్థితి కొన్ని ప్రాంతాలలో ఎప్పుడూ వస్తూనే ఉంటుంది. అట్లా ఎందుకు జరుగుతుందో పరిశీలన చేయించి over all survey చేసి ఎక్కడెక్కడ నీటి వనరులను అభివృద్ధి చేయగలుగుతామో పథకం వేసుకుంటే ఒక అంచనా ఏర్పడుతుంది. ఏదో haphazardousగా వాగుణబడితేను ప్రణాళికబడితేను estimate చేయించుకుంటూ పోవడం మంచిపద్ధతి కాదని అనుకుంటాను. చాలాచోట్ల tanks breach అయివాయి, రెండుమూడు లక్షల ఖర్చుతో రెండుమూడువేల ఎకరాలు పారించవచ్చును. మచ్చుకు అనంతారం ప్రాజెక్టు సిరిసిల్ల తాలూకాలో ఉంది. పోమవరం ప్రాజెక్టు ఉన్నది, మూడునాలుగు లక్షలు ఖర్చుచేస్తే రెండు మూడు వేల ఎకరాలు సాగులోనికి తేవచ్చును. అవి లెక్కలలోనే లేవు. వాటిని రిపేరు చేయిస్తే భూమి సాగులోనికి వస్తుంది. దానివల్ల మనం పంటకూడా ఎక్కువ తీసినవాళ్ళం అవుతామని మనవిచేస్తున్నాను. ఋణాలుమాత్రం చాల మందికి త్వరగతి, సబ్సిడీ వెల్సు ఇవ్వాలని చాలమంది చెప్పారు. వెల్సుకొరకు డబ్బు ఇవ్వడం సమంజసమేకాని 750 రూపాయలు ఊరికే ఇస్తున్నామంటే అప్లికేషన్లు పెట్టి మంజూరు చేయించుకొంటున్నారు. దానివల్ల లాభం లేకుండా పోతున్నది. ఇచ్చేడబ్బు అప్పురూపంగా రెండు instalments లో ఇండ్లకు ఇచ్చే మాదిరిగా ఇస్తే అవసరం ఉన్నవాళ్ళు తీసుకుంటారు కేవలం 750 రూపాయిలు దొరుకుతుంది మాఫీ అవుతుందనే ఉద్దేశ్యంతో కాకుండా నిజంగా అవసరం ఉన్న వారు తీసుకుని లాభపడతారు. అప్పుగాయిస్తే రాష్ట్రానికి మంచిది Fodder కి సంబంధించి పంట పోయింది కాబట్టి, గడ్డికూడాలేదు కాబట్టి ఫారెస్టులో ఉచితంగా మేయనీయడానికి అనుమతి కల్పించాలి. ఎక్కడెక్కడైతే అనుకూలం ఉందో అక్కడ కల్పించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. అప్పలనాయుడు (రేవిడి) :— అధ్యక్షా! గత రెండురోజులుగా గౌరవ సభ్యులు చేస్తున్నటువంటి ప్రసంగాలు చూస్తే మొత్తం దేశంలో తీవ్రమైన పరిస్థితి ఏర్పడినట్లు భావించబడుతోంది.

మిస్టర్ స్పీకర్ :— మీ అభిప్రాయం ఏమిటో చెప్పండి.

శ్రీ కె. అప్పలనాయుడు :— అందుచేత ఈ పరిస్థితులలో మా విశాఖ గురించి కూడా కొన్ని విషయాలు మనవిచేయడం తప్పనిసరి అని భావించి మనవి చేస్తున్నాను. విశాఖజిల్లా పూర్తిగా పంటలు పండినప్పుడు కూడా సంవత్సరం మొత్తం ఒక నాలుగు మాసాలకంటే ఎక్కువ రానివిషయం మన ప్రభుత్వ రిపోర్టుల వల్లగాని అనేకతడవలుగా తెలిసిన విషయమే. అంతేకాకుండా మొత్తం రాష్ట్రంలో తక్కువ జిల్లా అయిన విశాఖపట్నం జిల్లాలో ఈసారి కూడా కొన్నివల్ల చాలాదుర్భరమైన పరిస్థితి ఏర్పడినది. ఆ జిల్లాలో ఉన్న ప్రజానీకం జీవించడానికి చాలా కష్టమైన పరిస్థితి జరుగుతూ ఉంటుంది. ఈ సంవత్సరం వరిధాన్యమేకాకుండా తొలకరి పంటలు కూడా ఆ జిల్లాలో పూర్తిగా నశించిపోవడం అక్కడవున్న ప్రజానీకం చాలా అత్యంత అంతర్మోళన చెందవలసిన పరిస్థితి ఎంతైనా ఏర్పడిందని తమ దృష్టికి తెస్తున్నాను. ఈ తరుణంలో ప్రభుత్వం తీసుకొన్నటువంటి చర్యలు ఏమో అక్కడవున్న ప్రజానీకానికి సుస్థిరమైన ఒక భరోసాను కల్పించే పరిస్థితి

ప్రభుత్వం తీసుకోవాలని మనవిచేస్తున్నాను. నా నియోజకవర్గం సంబంధించినంత వరకు భీమునిపట్నం తాలూకాలో కోరుకొండ, రేవిడి, ఆనందపురం, ఫిర్కాలు, ఇటు ఉత్తరాపిల్లి, కొత్తవలస, లకవరపుకోట, నేపాడీ ఫిర్కాలలోకూడా పంటలు పూర్తిగా పాడైపోయాయి. శృంగవరపుకోట తాలూకాలో పేరో పది పదిహేను గ్రామాలలో కొట్టిపాటి పంట పండడం జరిగింది ఆ తాలూకానుకూడా కరువు ప్రాంతంగా నిర్ణయించాలని నేను మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం స్థానికంగా ఉన్న రైతులు పడినశ్రమ, తాత్రింబవళ్ళు కష్టించి భుజబలంచేత ధనబలంచేత ఆడామగా పనిచేసి ఏ కొద్దిపంటనో పండించడం తప్పితే ఈ సంవత్సరం మాత్రం రైతులు అనేక కష్టనష్టాలకు గురియైన మాట వాస్తవమని మనవిచేస్తున్నాను. అందుచేత ఈ పరిస్థితులలో మొత్తం విశాఖజిల్లానే కరువు ప్రాంతంగా ప్రకటించి ఆ జిల్లాలో ఉన్న చిన్నచిన్న నీటి ఒనరులన్నీకూడా ఈ సంవత్సరం పని ప్రారంభించాలని మనవిచేస్తున్నాను. మనం ఈరోజున అక్కడ స్థానికంగా ఉన్న జనానికి ఆహారదినుసులు అందించాలి ఆర్థికంగా దుస్థితిని తట్టుకొనడానికి వనికల్పించే బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. కొండవాగులు మా జిల్లాలో ప్రవహిస్తున్నాయి. వాటికి చిన్నచిన్న ఆనకట్టకట్టి వర్షాకాలంలో పొలాలకు మళ్ళించితే యిటువంటి దుర్భర పరిస్థితులు ఏర్పడవేమోనని భావిస్తున్నాను ఈ జిల్లాలో non-taken over [illegible] గ్రామాలు 88 ఉన్నాయి. స్వతంత్రం వచ్చిన దగ్గరనుంచి ఆ గ్రామాలలో ఉన్న నీటి ఒనరులకు మరమ్మత్తు చేయడంగాని కళ్ళంకొడితే కప్పడంగాని లేని పరిస్థితి ఉంది. ఆ గ్రామంలో ఉన్న రైతులు చాలా కష్టానికి గురవుతున్నారని మనవి చేస్తున్నాను. గ్రామాలలో ఉన్నటువంటి వాగులు ప్రభుత్వం తక్షణం మరమ్మత్తులు చేయాలని కోరుతున్నాను. ఆహారం విషయంలో శ్రీకాకుళం, తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాలను ఒక zone గా ఏర్పాటుచేస్తే స్థానికంగావున్న ప్రజలయొక్క ఆహార సమస్య పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని భావిస్తూ ఈ మూడు జిల్లాలను ఒక zone గా ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. విశాఖపట్నం జిల్లాలో తెవీ పద్ధతిని విరమణ చేయించి అక్కడవున్న ఒక ప్రాంతంలో పండిందని భావిస్తే ప్రభుత్వం నిర్ణయించిన లేటుమీద పదిరూపాయలు సబ్సిడీ యిస్తామని ప్రకటించితే అక్కడున్న రైతు వరుకు నిలువచేయకుండా బజారునపడి అమ్మడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బాబూరావు (పోలవరం) :— అధ్యక్షా, నన్ను గోదావరి జిల్లాలో దాదాపు అయిదింట మూడుభాగాలు మెట్టప్రాంతం వంటిది లేక పూర్తిగా దెబ్బతిన్నది. అందులో ప్రధానంగా పోలవరం తాలూకా వేజెన్సీ ప్రాంతం, రైతాంగం బాగా వెనకబడి ఉండడంవల్లనేటి వరుకూ ప్రభుత్వం మీ శ్రద్ధ చూపించకుండా ఉన్నకారణంగా పాస్తుబడికి నీరు అందుబాటులేక చాలా దీనావస్థలో ఉన్న పరిస్థితి అక్కడ ప్రధానంగా కొత్తూరు చెరువు రంగా పురం చిరుతు బంగారుమెట్ట వెలగను యిటువంటి చెరువులన్నిటిలో నీరులేక పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ ప్రాంతంలో నేను దాదాపు 20 ఎకరాల చేను ఉన్నది. 20 బస్తాలు ఆయవ్వవలసినదిపోయి [illegible] చూసినట్టి ఎంతపంట దెబ్బతిన్నదో ప్రభుత్వానికి అర్థం అవుతుంది. అలాగే నిడదవోలు తాలూకాలోను తాడేపల్లి

గూడెం తాలూకాలో చాలభాగం అలాగే కొవ్వూరు తాలూకా వర్షాలులేక చాలా పంట దెబ్బతిన్నది ప్రభుత్వం రెండు నిర్ణయాలు చేసినట్లు తెలుస్తున్నది. ఆహార ధాన్యాలకేగాని వాణిజ్య పంటలకు chemical fertilizers యివ్వకూడదనే నిర్ణయం తీసుకున్నందువల్ల local గా ఉన్న సొసైటీ వాణిజ్యపంటలకు ఎరువులు అమ్మకుండా ఆపుచేయడం జరిగింది, ఆ నిర్ణయం సెప్టెంబరు నెలనుంచి యిచ్చిఉంటే బాగుండేది. పొగాకుగాని మిర్చి తోటలుగాని వేయకుండా ఉండేవారు. అక్టోబరు నవంబరు నెల్లో సబ్సిడీలరు రావడంవల్ల అంతకుముందే పొగాకు మిర్చి వేయడం దానికి కావలసిన యితర పెట్టుబడులు పెట్టడం జరిగింది. దానివల్ల అక్కడ రైతాంగం పొగాకు పంటలవల్ల ఆర్థికంగా బాగుపడడము ధాన్యం కొను గోలుకి కిలగడమే కాకుండా మట్టప్రాంతం వ్యవసాయకూలీలకు నాలుగునెలలు పని కల్పించి ప్రభుత్వం చేయకపోయినా పని కల్పిస్తూఉండేది. ఈ నిర్ణయం వల్ల

(Sri C. K Narayana Reddy in the Chair)

ఆ అవకాశం లేకుండాపోయింది అందుచేత ప్రభుత్వం వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతిన్న మెట్టప్రాంతాలలో పశ్చిమ గోదావరి జిల్లాలో chemical fertilizers ఎరువులు అందజేయవలసినదని కోరుతున్నాను. పశ్చిమ గోదావరి జిల్లాలోని మెట్టప్రాంతమంతా కరువు ప్రాంతముగా ప్రకటించి అక్కడ శిస్తు రెమిషన్ ఇప్పించాలని కోరుతున్నాను ఏజన్సీ ప్రాంతమైన పోలవరం తాలూకాలోని కొండవాగులకు ఆనకట్ట కట్టించి కోయప్రజలకు సాగుచేసుకోనే సౌకర్యము కల్గించవలసినదిగా కోరుతున్నాను Millers procure చేసేవిధానము ఒకటి వుంది. మిల్లర్సు ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు కొనక, రు. 1, 2 లతక్కువకుకొని, వారిష్టమువచ్చినట్లు పట్టురుపోతున్నారు. అందుచేత ప్రభుత్వమే ధాన్యముకొని మిల్లర్సుకు (milling purpose) కొరకు పంపడము న్యాయముగా వుంటుంది. దానివల్ల రైతులకు సరియైనరేటు దొరుకుతుంది ధాన్యాన్ని మిల్లర్సు mill చేసినపుడు నూటికి 62 బస్తాల బియ్యము వస్తుందని ప్రభుత్వమే నిర్ణయించినది. కాని నూటికి 72, 73 బస్తాల వరకు దిగుబడి వస్తుంది ఈ తేడా బ్లాక్ మార్కెటులో అమ్మడానికి వీలు కలుగుతోంది. అందువల్ల ప్రభుత్వమే mill చేయించి అమ్మే ఏర్పాటు చేయాలి మెట్ట ప్రాంతాలలో చౌక డిపోలు పెట్టి, ధాన్యాలను సప్లయి చేసే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అక్కడ రెమిషన్ కూడ యిప్పించవలసినదిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ పి. వి. కృష్ణారెడ్డి —అధ్యక్షా, కర్నూలు జిల్లాలోని మార్కాపూర్ ఆదోని తాలూకాలు మాత్రమే కరువు ప్రాంతాలు అని వారి రిపోర్టులో తెలిపారు. పత్తికొండ తాలూకా, బనిగానిపల్లె, నంద్యాల తాలూకాలలో కూడ పరిస్థితులున్నవి. వాటిని గురించి చెప్పకపోవడము శోచనీయము. అయినప్పటికి ఆహారోత్పత్తికిగాను, నీటి పారుదల ప్రాజెక్టులను నిర్మించే దానికి కేంద్ర ప్రభుత్వం ఎక్కువ అవకాశమిచ్చే దానికి ఆలస్యము చేసినట్లు మనము పత్రికా ప్రకటనలద్వారా తెలుసుకొన్నాము. మా తాలూకాలో శ్రీ శైలం

ప్రాజెక్టు క్రింద 66 గ్రామాలు మునిగిపోయే ప్రమాదము వుంది పాతకోట ఫిర్కా ధాన్యాగారమని తెలుసు రైతులు పంటలు అధికముగా పండించే దానికి కృషి చేస్తూన్న విషయము అందరికి తెలుసు. అయినప్పటికి అక్కడ సగము పంట పండినట్లయితేకూడ మాకు పంట పండినట్లు లెక్కకురాని విషయముగా వుంటుంది ఇన్ని సంవత్సరాలుగా, ఈ ప్రాజక్టు క్రింద మునిగిపోయే గ్రామాలవల్ల ఆహారోత్పత్తి లోటు అవుతుంది కాబట్టి అదే తాలూకాలో వరదరాజస్వామి ప్రాజక్టువుంది. దానికి 1962-63 లో శంకుస్థాపన చేయడం జరిగింది. ఆ సంవత్సరమే దానికి రూ. 100-00 token grant ఇవ్వబడినది 1963-64 లో 50 వేల రూపాయలు ఖర్చుచేసి, పరిశీలన చేయడము జరిగింది. 1965-66 లో 4 లక్షలు కేటాయించారు. మన ఇరిగేషన్ మినిస్టరుగారికి గత మార్చిలో మెమోరాండము ఇచ్చాను. నంద్యాలలో minor irrigation worksకి ఒక స్పెషల్ డివిజన్‌ను ఏర్పాటు చేశారు. ఆ డివిజను పని పూర్తి అయిపోయినట్లు తెలుస్తున్నది. ఈ ప్రాజక్టుకు కేటాయించిన 4 లక్షలు పనిని ఈ స్పెషల్ డివిజన్ వారికి అప్పచెప్పినట్లయితే ఈ 4 లక్షలు ఖర్చు పెట్టడానికి వీలు అవుతుంది. క్రిందటిసారి ఇరిగేషన్ మంత్రిగారికి చెప్పాము. తప్పక అత్మకూరులో సబ్ డివిజన్‌ను ఏర్పాటు చేస్తామని అన్నారు. అయితే C W. P C. approval అయినప్పటికీ చీఫ్ ఇంజనీరు ad ministrative clearance, technical clearance రాలేదని నాకు జవాబు తెలుపుటవల్ల కేంద్ర ఇరిగేషన్ మంత్రి డా॥ కె యల్. రావు గారికి వ్రాశాను. మన రాష్ట్రము ఈ ప్రాజక్టును 4వ ప్లానులో తీసుకొంటారని ఆశిస్తున్నాను.

(శ్రీ) ఎస్. జయరాజ్ (ఆర్లగడ్డ).—అధ్యక్షా, ఆర్లగడ్డ తాలూకా, కోయిలకుంట్ల తాలూకా, బనిగానిపల్లి తాలూకా గురించి నేను call attention motion ఇచ్చి, మనవి చేశాను. మొత్తము పైర్లు దెబ్బతిన్నవి ఏ పంట పండలేదు. స్పీకరు బి. వి. సుబ్బారెడ్డిగారు మా తాలూకాలో పర్యటించినప్పుడు ప్రజలు తండోప తండాలుగా వచ్చి వారికి ఎన్నో మహజర్లు ఇచ్చారు. వాటిని వారు ప్రభుత్వానికి పంపినందుకు వారికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. కాని కర్నూలు జిల్లాలోని ఆదోని, మార్కాపూర్ తాలూకాలలో పైర్లు దెబ్బతిన్నవని, అవికూడా partly అని ప్రభుత్వ మిచ్చిన రిపోర్టుచూస్తే ఎంతో నిరుత్సాహము, నిరాశ కలిగినది. 2 తాలూకాలలోని పైర్లు మాత్రమే దెబ్బతిన్నవి. మిగిలిన తాలూకాలలో పంటలు బాగానే వున్నవి అని చెబితే మేము ఇంకా ఎవరిని చూడాలి. ఏ రిపోర్టులను చూడాలి? స్పీకరుగారు అన్ని గ్రామాలు తిరిగారు, చూశారు ఎంతో బాధ పడ్డారు ఇక్కడ యిచ్చిన రిపోర్టులో ఆదోని, మార్కాపురం తాలూకాలు దెబ్బతిన్నవని చెప్పారు. అక్కడ నుంచి తహశీల్దార్లు, కలెక్టరు పంపిన రిపోర్టులపైన ఆధారపడి ప్రభుత్వము ఈ రిపోర్టును ఇక్కడ యిచ్చారు. బోర్డు మెంబర్సును ఎవరినైన పంపి, చూపినట్లయితే వారికి తెలినిపోతుంది. ఏ తాలూకాలో పంట పండలేదనేది తెలుస్తుంది. ఆర్లగడ్డ తాలూకాలోని ప్రజలు ఇతర రాష్ట్రాలకు పోతున్నారు. అక్కడ వుండడానికి తిండి గింజలు లేవు. పశువులకు మేత లేదు. ఆర్లగడ్డ,

కోయిలకుంట్ల, బనిగానిపల్లె తాలూకాలలో కరువు నివారణ పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతున్నారు. ఆర్లగడ్డ తాలూకాలోని రుద్రవరం ఫిర్కా, చాగలమర్రి ఫిర్కాలలో పైర్లు అసలు పండలేదు. ఒక fair price shop పెట్టాలని కోరుతున్నాను. మిగిలిన ఫిర్కాలుకూడా దెబ్బ తిన్నవి. అక్కడకూడ fair price shops పెట్టి ప్రజలకు తిండి గింజలు సప్లయి చేయకపోతే ఆ గ్రామాలను విడిచిపెట్టి పోతారనే భయముగా వుంది. కాబట్టి ప్రభుత్వంవారు తప్పకుండా ఈ పనులు మొదలుపెట్టటమే కాకుండా ఈ 8 తాలూకాలలో వెల్స్ శాంక్షన్ చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు వెల్స్ ఇస్తున్నారు కాని మూడు నాలుగు వెల్స్‌వున్న పెద్ద రైతులకే ఇస్తున్నారు కాని రెండు మూడు ఎకరాలున్న రైతులు పంచాయితీ సమితులకు ఎన్ని అప్లికేషనులు పెట్టుకొన్నా వాటికి శాంక్షన్ చేయలేదు. అది కూడా ప్రభుత్వం గమనించి రెండు మూడు ఎకరాలు వున్న చిన్న రైతులకు కూడ సబ్సిడీ వెల్స్ ఇవ్వాలని కోరుతున్నాను. అక్టోబరులో వర్షాలు పడతాయి ధనియాలు, శనిగలు వేయాలని కొందరు భూములను అట్లాగే వుంచారు. వర్షాలు పడకపోవటంవల్ల విత్తనాలు వేయటానికి కూడా ఆస్కారం లేకుండా పోయింది. అటువంటి భూములకు రెమిషన్ ఇవ్వాలని కోరుతున్నాను ఏ ఏ తాలూకాలలో పంటలు పండలేదో అక్కడ గవర్నమెంట్ ఇచ్చిన అప్పులు, లాండ్ టెక్స్, అన్ని టాక్సెస్ పోస్ట్‌పోన్ చేయాలని కోరుతున్నాను. నేను ఒక కాల్ ఎటెన్షన్‌లో కె.సి కెనాల్ నుండి ఆర్లగడ్డ తాలూకాలో రెండవ పంటకు నీరు ఇవ్వాలని కోరాను కాని దానికి మంత్రిగారు చెప్పిన జవాబు మాకు ఎంతో నిరుత్సాహాన్ని కల్గించింది. ఎందుకంటే మూడు సంవత్సరాల నుండి రెండోపంటకు కె.సి. కెనాల్ క్రింద 20 వేల ఎకరాలకు నీరు ఇచ్చారు. కాని ఈ సంవత్సరం ఇవ్వలేదంటే ప్రజలు నిరుత్సాహ పడ్డారు ఎంతోమంది ఇక్కడకు వచ్చారు. మేమంతా వచ్చి ప్రభుత్వానికి తెలుపుకొన్నాము. మూడు సంవత్సరముల నుండి ఇస్తూ ఈ సంవత్సరం ఇవ్వలేదంటే చాలా బాధగా వుంది మొదటి పంట అంతా అప్పులకు ఎరువులకు సరిపోతుంది రైతుకు ఏదైనా కాస్త మిగిలేది రెండో పంటతోనే. కనుక కె సి. కెనాల్ క్రింద ఆర్లగడ్డ తాలూకాలో పోయిన సంవత్సరాల మాదిరే 20 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలని కోరుతున్నాను. కోయిలకుంట్ల తాలూకాలో కొలిందగుళ్ల ఫిర్కా, సంధ్యామలక ఫిర్కా, కోయిలకుంట్ల ఫిర్కాలలో బొత్తిగా పైరులు పండలేదు. కనుక అక్కడ కూడా రెమిషన్ ఇవ్వటమేకాక రైతులకు లోన్స్ శాంక్షన్ చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. వెంకటేశ్వర్లు (జగ్గయ్యపేట) :— అధ్యక్షా, మాది పశ్చిమకృష్ణా జిల్లా, వందిగామ తాలూకా, అది మెట్ట ప్రాంతం. వందిగామ తాలూకాలో 2 లక్షల 47 వేల 221 ఎకరములు వున్నా ఈ సంవత్సరము వర్షములేక దానిలో 5 పర్సంటు కూడ పైరు లేకుండా వుందే. జొన్న, పత్తి, కంది వగైరా వంటలన్నీ దెబ్బతిన్నాయి. ప్రభుత్వంవారు ఏ విధంగా లెక్కలు వేశారించారో తెలియదు కాని అక్కడి రైతులకు మిస్సు రెమిషన్ ఇవ్వాలి.. మా ప్రాంతంలో

సబ్సిడీ బావులు ఎక్కువగా ఇచ్చి రైతాంగానికి తోడ్పడాలి. సబ్సిడీ బావులతో పాటు విద్యుచ్ఛక్తి కూడా ప్రతి గ్రామానికి అందచేయాలి. నా నియోజకవర్గం లోని వెంకటాపురం పంపింగ్ స్కీము వల్ల వేయి ఎకరాలు సాగు అవుతుంది. నేను ఎన్నో అప్లికేషనులు పెట్టాను. డిపార్టుమెంటువారు అక్కడకు రావటం, ఎస్టిమేషన్స్ వేయటం జరుగుతున్నది. దానిని తొందరగా జూన్ నెలాఖరు నాటికి పూర్తిచేసి మా రైతాంగానికి నీరు అందించాలి. కరికుక్క-బందం క్రింద 400 ఎకరాలు సాగు అవుతుంది. గత సంవత్సరం దాని క్రింద నీరు అందక పంటి పూర్తిగా పోయినందువల్ల ప్రభుత్వంవారు రిమిషన్ ఇచ్చారు. కాని ఆ పని ఇంతవరకు జరగలేదు. దానిని పి. డబ్ల్యు. డి వారు తీసుకొని ఈ సంవత్సరమే పని పూర్తిచేయించి రైతులకు నీరు అందజేస్తే 400 ఎకరాలతో 800 పుట్ల ధాన్యం పండటానికి అవకాశం వుంది కనుక వెంటనే ఆ పనిపూర్తి చేయించాలని కోరుతున్నాను. ప్రతి గ్రామంలోనూ చౌక డిపోలు పెట్టి ప్రజానీకానికి బియ్యం, జొన్న అందజేయాలి. ఈ రోజు జొన్న 57 నయా పైసలు. ఆక్కుళ్లు బియ్యం 88 నయా పైసలు అమ్ముతున్నారు మెట్ట ప్రాంతాల్లో ప్రజలు పంటలులేక దెబ్బతిన్నారు కనుక ప్రతి పంచాయితీ పరియాతో చౌక డిపో పెట్టించే ఏర్పాటు చేయాలి. తక్కావి రుణాలు, ఇతర రుణాలు మాఫీయు చేయాలి. ఈ సంవత్సరం వసూలు చేయకుండా చూడాలి కరువు పనులు ప్రారంభించాలి. రోడ్లు వేయించాలి నా నియోజకవర్గంలో అనాసాగరం పెనుగంచిప్రోలు రోడ్డు ప్రభుత్వ దృష్టిలో వుంది. అది పదిమైళ్ల దూరం, 5, 6 గ్రామాలకు రవాణారీ సౌకర్యం కల్గించేది కనుక అది తప్పకుండా పూర్తి చేయాలి. చాలా మంది పేదలు బంజరు భూములను సాగుచేసుకొంటున్నారు. ఈ సంవత్సరం వర్షాలు లేక పంటలు పండలేదు కాబట్టి రిమిషన్ ఇవ్వటం పెనాల్టీలు కూడ లేకుండా చేయాలని కోరుతున్నాను. షెడ్యూల్డ్ కాస్ట్ షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు రెండు ఎకరాలు వుంటేనే బావులు ఇచ్చే ఏర్పాటు వుందో అలాకాక ఎకరం, ఎకరంన్నరా వున్నా కూడా హరిజన గిరిజనులకు సబ్సిడీ బావులు ఇచ్చే సౌకర్యం కల్గించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్ నగర్):—అధ్యక్షా, చాలా విచారకరం. ఏ మూలనుండి విన్నా అశుభమైన వార్తలు వస్తున్నాయి. నిజంగా రాష్ట్రంలో ఈ ఏడు పంటలు చాలా దెబ్బతిన్నమాట వాస్తవమే. అంతకంటే నిరుత్సాహ పడవలసిన పరిస్థితులు లేవేమో. ఎందుకంటే రాష్ట్రానికి పరివడ ధాన్యం డెల్టా ప్రాంతాల్లో పండిందని వింటున్నాము. ముఖ్యంగా నల్గొండ జిల్లాకు సంబంధించినంతవరకు నిత్యంచచ్చిబోయేవాడికి ఏడ్చేవాడెవరు అన్నట్లుగా ఎప్పుడూ ఏదో ఒక ప్రాంతంలో కరువు రావటంవల్ల కరువుకు అలవాటు పడ్డారు. నల్గొండ జిల్లా ప్రజలు వారు ఎప్పుడూ ఈ బాధకు గురి అవుతూనే వున్నారు. 1961-62 వ సంవత్సరంలో 851 మిల్లిమీటర్ల వర్షం కురిసింది. 62-63 లో 771 మి. మి. 63-64 లో 709 మి మి. 64-65 లో 886 మి మి కురిస్తే ఈ సంవత్సరం 588 మిల్లీ మీటర్లే వర్షం కురిసింది. ఆ 588 మిల్లీ మీటర్లలో 218 మిల్లిమీటర్ల వర్షం జులై 12 నుండి 15 వరకూ కురిసింది అట్లా రెండురోజుల్లో

పెద్ద వర్షం కురియటం వల్ల చెరువులు నిండటం, తెగటం రెండూ ఒకేసారి తటస్థ పడ్డాయి. ముఖ్యమంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు, పి డబ్ల్యు డి మంత్రి గారు మా జిల్లా పరిస్థితిని స్వయంగా వచ్చిచూశారు, అందుకు వారు దానిని అండర్ ఎస్టిమేట్ చేయనందుకు కృతజ్ఞత తెలియజేస్తున్నాను కరువు నివారణకు కావలసిన అనేక చర్యలు సభవారు సూచించారు. సాధారణంగా మాకు కూడా అవే ఉపకరిస్తాయి ఒక్క విషయం మాత్రం మనవిచేయదలచుకున్నాను. నల్గొండ జిల్లాలో ప్రాజెక్టులు లేని మెరక ప్రాంతం చాలావుంది దానిని ప్రభుత్వం సర్వే చేయించి ప్రతి మూడు ఎకరాల మెరకు భూమికి తప్పని సరిగా ఒక బావి త్రవ్వించే కార్యక్రమం చేపట్టవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. సాధారణంగా మనం subsidy బావులు ఏటా ఇన్నియిస్తున్నప్పటికి అవి యేవిధంగా ఉపయోగపడుతున్నప్పటికినీ ప్రతి గ్రామంలో 3 ఎకరాల మెరకకు ఒక బావిని తీయించాలనీ, దానికోసం ప్రభుత్వం ఒక పథకాన్ని తయారు చేయించిన నాడే యీ కరువు నివారణకు శాశ్వతమైన పరిష్కారం కాగలదనీ, ప్రజల ఇబ్బందులు దూరము అవుతాయని నేను మనవి చేస్తున్నాను అధ్యక్షా మన ప్రజలకు ఆహార ధాన్యాలను అందించవలసిన బాధ్యత ప్రభుత్వంపై చాలవుంది. కలువు, కొరత ప్రాంతాలని ప్రకటించబడిన ప్రాంతాలతో ధాన్యం లెవీ కార్యక్రమాన్ని మాను కొనవలసిన అవసరంకూడా వుంది. సాధారణంగా కుటుంబాలలో సంతానం కలిగితే దుర్యోధనుడు, దుశ్శాసనుడు లేక కర్ణాణక అనే పేర్లు ఎవరూ పెట్టరు. అదేవిధంగా మా తెలంగాణా ప్రాంతానికి సంబంధించినంతవరకు ఎవరూ పెట్టు కోరు మాకు యీ levy కూడా చాలా ప్రమాదం అయిన అపశబ్దంగా కనిపి స్తున్నది. పూర్వంరజాకార్లు, నైజాంకాలంలోకూడా యిటువంటి levy విధానమే వస్తే నైజాంకు వ్యతిరేకంగా ఉద్యమము చాలా బలపడిందనే విషయం చాల మంది సభ్యులకు తెలుసును, ప్రభుత్వం పండినచోట ధాన్యం తీసుకొనవలసిన అవసరం ఎంతైన వుందని ముఖ్యంగా అంగీకరిస్తున్నాము. అయితే అది యే విధంగా సేకరించబడాలి అనేదే ఒక పెద్ద చిక్కుతో కూడుకున్న సమస్య. తాలూకాలలోనూ జిల్లాలలోనూ 2, 3 మాసా లకు సరిపడే ఈ ధాన్యం పండినప్పుడు ఆ గ్రామాలలోనే ఆ ధాన్యంవుంచి వేసీ ఎక్కువగా పండిన చోటనుండి ధాన్యాన్ని సేకరించి జిల్లా సెంటరుకు చేర్చ వలసిన అవసరంవుంది. మొత్తము గ్రామాలన్నింటికి సంవత్సరంపొడుగునా సరిపడే ధాన్యం వదిలివేసి మిగతా ధాన్యం మాత్రం గవర్నమెంటు సేక రించవలసివుంటుంది. ఏ గ్రామంలో పండిన పంట ఆ గ్రామములోనే సరిపడి నప్పుడు ఆ గ్రామంలో యీ levy ప్రశ్న ఎందుకు వస్తుందనే ప్రశ్న ఎదురవు తుంది. అందుచేత ప్రభుత్వం ధాన్యం పండని గ్రామాలలో ఈ levy ను వసూలు చేయకూడదని అప్పుడే మంచి పరిస్థితులు రాగలవని నేను మనవిచేస్తున్నాను (Bell) ఈ levy పద్ధతి ఎంత ఉచితమైనదని ప్రభుత్వము భావిస్తున్నప్పటికి గ్రామ కరణాలు మనుషులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, తహసీలుదార్లపై ఈ రైతాంగం ఆధారపడి వారి దయా దాక్షిణ్యాలకై ఎదురుచూసే ప్రమాదం వుంది. ఈ ప్రమాదంనుంచి రైతాంగాన్ని తప్పించవలసిన అవసరం వుందనీ, ప్రభుత్వం

తనకు కావలసిన ధాన్యం మార్కెటులోనే మిల్లర్ల వద్దనుంచి సేకరించవలసి వుందని మనవిచేస్తూ మీరు యీ అవకాశం నాకు యిచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతున్నాను.

శ్రీ జి సి. వెంకన్న (ఉరవకొండ):—అధ్యక్షా, నేను మూడు call attention notices యిచ్చాను అనంతపురం జిల్లాలో వుండె కరువు పరిస్థితులు, కూళీలకు పనులు దొరకకపోవడం, వారు వలసపోవడం అనేవి ఒకటి, రెండవది తిండి గింజలు దొరకను మూలంగా ఏర్పడిన దారుణ పరిస్థితులను గురించి; మూడవది పశువులకు మేత లేక ప్రజలకు త్రాగడానికి కూడ నీరు లేక, కళ్యాణ దుర్గము, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాలలో నీరు దొరకని పరిస్థితిని గురించి, notices యిచ్చాను. కాబట్టి నాకు 10 నిముషాలు time యివ్వాలని కోరుతున్నాను. యికపోతే నేను 4 సంవత్సరాలనుంచి కరువును గురించి చెప్పుతూనే ఉన్నాను 17 సంవత్సరములు స్వతంత్రం అనంతరం కూడా ప్రభుత్వం శాశ్వత కరువు నివారణ సమస్యను చేపట్టక 250 లేక 350 కోట్ల రూపాయలు ఖర్చుతో శాశ్వతంగా కరువు నివారణకు ప్రణాళికను తయారు చేయించమని చెప్పినా ప్రభుత్వం పట్టించుకోలేదని నేను మనవిచేస్తున్నాను. కాబట్టి దీనిని అమలు జరుపడానికి ఒక non-official committee ను వేసి 800 కోట్ల రూపాయల వ్యయంతో 20 సంవత్సరాల కార్యక్రమాన్ని ఒకదానిని చేపట్టాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పోతె ఇప్పుడు ప్రభుత్వం మనకు యిచ్చే note ను బట్టి చూస్తే మనం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొంటే ప్రభుత్వానికి చిలుకపలుకులు పలకడం అలవాటు అయింది. రాయలసీమలో యీ 19 సంవత్సరాలలో ఏ విధంగా కరువులు వచ్చాయో పరిశీలిస్తే మనకు కొన్ని విషయాలు అర్థం అవుతాయి. 19 సంవత్సరాల క్రిందట రాయలసీమలో కరువులు 8 సంవత్సరాలకొకసారి వచ్చేది ఆ తరువాత 5 ఏండ్ల కొకసారి ఆ తరువాత 3 ఏండ్లకు ఒకసారి వచ్చేది. యిప్పటి వరకు ప్రతిసంవత్సరం కరువు వస్తోంది. యిప్పుడు జరిగేదేమంటే 3 ఏండ్లకొకసారి పంట పండుతోంది వెనకటి 3 సంవత్సరాలలో వరుసగా వర్షంలేక అనంతపురం జిల్లాలో remission యిస్తూ వచ్చారు. కాబట్టి శాశ్వత కరువునివారణ పథకాలను అమలు పరచకపోతె యీ కరువు పరిస్థితులనుంచి బయటపడడానికి అవకాశం లేదని మనవిచేస్తున్నాను. పోతే 1870 నుంచి 1949 వరకు average rain fall జిల్లాల వారిగా ఏ విధంగా వుందో మనవిచేస్తున్నాను

శ్రీకాకుళం జిల్లా	...	43 79 అంగుళాలు
విశాఖపట్టణం	...	83.78 ,,
తూర్పుగోదావరి	...	47.24 ,,
పశ్చిమగోదావరి	...	39.85 ,,
కృష్ణజిల్లా	...	36.42 ,,
గుంటూరుజిల్లా	...	32 59 ,,
నెల్లూరుజిల్లా	...	37.56 ,,
కర్నూలు	...	25.51 ,,

అనంతపురంజిల్లా	...	22 86	,,
కడప	...	28.68	,,
చిత్తూరు	...	39 74	,,

ఈ పై వివరాలు చూస్తే అనంతపురం జిల్లాలో average rain fall 22.8 అంగుళాలు వుండేది 1870 1961 వరకు లెక్కవేస్తే యీ విధంగా వుంది. యీ జిల్లాలో 1942 నుండి యిప్పటివరకు యీ 22 సంవత్సరాలలో కరువు ఏవిధంగా వచ్చిందో చూడండి గుత్తి తాలూకాలో 10 సంవత్సరాలు, తాడిపత్రి తాలూకాలో 8 సంవత్సరాలు, కదిరి తాలూకాలో 8 సంవత్సరాలు, మడకశిర తాలూకాలో 8 సంవత్సరాలు, పెనుగొండ తాలూకాలో 9 సంవత్సరాలు, హిందుపురంలో 9 సంవత్సరాలు కరువు వచ్చింది. అదేవిధంగా రాయదుర్గం తాలూకాలో 9 సంవత్సరాలు, ధర్మవరం తాలూకాలో 9 సంవత్సరాలు, కళ్యాణదుర్గంలో 10 సంవత్సరాలు, ఉరవకొండలో 10 సంవత్సరాలు కరువు వచ్చింది ఈ 22 సంవత్సరాలలో వర్షాలు లేక ప్రభుత్వం remission యిచ్చిన పరిస్థితి యిలాగ వుంది. అందుకే నేను మనవిచేసేదేమంటే యీ సంవత్సరం అందరుకూడా కలువు వచ్చిందని అంటున్నారు. ప్రజలు భాదపడుతున్నారు అయితే అనంతపురం జిల్లాలో యిది ఏ మోతాదులో వుందో గమనించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 8 సంవత్సరాలనుంచి వర్షము లేక ప్రభుత్వం రిమెషన్ యిస్తు వుంది. 8 సంవత్సరాలు వర్షం కాకపోతె రైతులు పెట్టే ఖర్చుఖాపోను ఆ మూడు సంవత్సరాలలో బాకిలు చేసుకొని జీవించే పరిస్థితి వచ్చింది అందుచేత యీ విపరీత కలువునుండి రైతులు బయటపడాలంటె 10 సంవత్సరాల పంట పండితేనేగాని బయటపడడానికి వీలులేదు మా పెద్దలు చెప్పేవారు యిప్పుడు కూడా ఆ డొక్కల కలువే జ్ఞాపకానికి వస్తోంది. అప్పుడు చపాతి, కరి, ఆకు, అలం తిని జీవించే వాతము ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గంలో minor irrigation sources బొత్తిగా లేవు. Subsidy wells ప్రవ్వితె ఉప్పు నీరుగాని మంచినీరు పడదు. అనంతపురం food position చూస్తే చాలా deficiency వుందని తెలుస్తుంది అధ్యక్షా! మాకు తెలంగాణానుంచి, మహారాష్ట్ర నుండి, నెల్లూరు నుంచి కూడా grains మాకు వచ్చాయి కావలసివస్తే మీకు లెక్కలు యిస్తాను. ఇప్పుడు తిండిగింజలు దొరక్కుండా పోయినాయికాబట్టి, ప్రతి village లోనూ cheap foodgrain shops పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి రంగనాయకులు (అద్దంకి) — అధ్యక్షా, మాది గుంటూరు జిల్లా, ఒంగోలు తాలూకా, అద్దంకి నియోజక వర్గం. మా ప్రాంతం అంతాకూడా మెట్ట ప్రాంతం. ఈ మెట్ట ప్రాంతం అంతకూడా కరువు. పుసాసలో సజ్జ, కొఱ్ఱ లాంటి పంటలేమి పండలేదు. జొన్నకూడా పండలేదు ఇప్పుడు పైరున జొన్న వరిగ వెయ్యాలంటే, వర్షం లేమిడివల్ల ఆ ఎడ్లు కూడ పడక, కర్రుదించడానికి వీలులేక విత్తనాలు కూడా వేయలేదు. అసలు జిల్లా వ్యాప్తంగా కరువున్నది. అందులో ఒంగోలు తాలూకాలో పెచ్చుభాగం అంతా విపరీతమైన కరువుకు

గురైంది మాది అంతా మెట్ట ప్రాంతమే. ఒక్క తిమ్మ సముద్రం తప్ప తతిమ్మా ప్రాంతంలో మాగాణి అనేదిలేదు. మాకు బహునాళి అని వున్నది. దానిక్రింద 1200 ఎకరాలు వున్నది. అయితే బహునాళిలో కూడ నీరు లేనందు వల్ల మాగాణీ పంటలుకూడా ఎండిపోయాయి. అలవలపాడు, తక్కెళ్లపాడు, ధర్మవరం కొండమూరు లాంటి చెరువులు వున్నాయి ఆ చెరువుల్లో కూడా నీరు ఎండిపోయింది. అక్కడ పండే పంటా అంతా దెబ్బతిన్నది. రైతులంతా విపరీతమైన నష్టానికి గురైనారు. అదంతా పొగాకు పరియా. పొగాకు వేయాలంటే చెరువుల్లో నీరు లేదు. రైతులు పొలాలకు విపరీతమైన ఎరువులు పెట్టినారు. అసలు ఒంగోలు తాలూకాలో అదనపు పంటపండించటానికి భూములకు ఎరువులు వేయడానికి రైతులు అనాదినుంచి కూడా ముందుకు వచ్చారు. ఎంతో విపరీతంగా ఖర్చుపెట్టి ఎరువులు వేయడం జరిగింది. ఆ ఎరువులైనా కంట్రోలు రేటుకి సప్లైకాలేదు. కంట్రోలు రేటు ప్రకారం యిచ్చిన ఎరువులు నాలుగోవంతుకు కూడా రాలేదు. ముప్పాతిక భాగం బ్లాక్ మార్కెటునుంచి కొన్నారు. ఆ బ్లాకు మార్కెటులో చూద్దామా అంటే విపరీతమైన ధరలు వున్నాయి. 8రి రూపాయ సూపర్ బస్తా, 80' 90 రూపాయలకు కొనుక్కోవాలి. కంట్రోలు రేటు ప్రకారం 500 రూపాయల ఎరువు వేయవలసిన రైతు, 10, 12 వందల రూపాయలు పెట్టి ఎరువులు కొనవలసి వచ్చింది అంటే 700 రూపాయల నష్టం అనుభవించాడు ఆ నష్టానికితోడు, వర్షాలు లేనందువల్ల కరువు వచ్చి, విత్తనాలు పడనందువల్ల రైతు కుమిలిపోయే పరిస్థితిలో వున్నాడు. ఈ బ్లాకు మార్కెటుదారుల ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడంలేదు. విపరీతమైన రేట్లకు ఎరువులు అమ్ముతున్నారు. మన ప్రభుత్వం రైతులకు కంట్రోలు రేటుకి అందించలేక పోతుంది కాని ఈ బ్లాకు మార్కెటుదారులు మాత్రం లారీలకు లారీలు సరుకు తెస్తున్నారు ఈ బ్లాకు మార్కెటును కంట్రోలు చేయలేని దుస్థితి ప్రభుత్వానికి పట్టింది అనేక తావుల్లో ప్రభుత్వోద్యోగులున్నారు. అయితే ఈ బ్లాకు మార్కెటుదార్లు వాళ్లను ఏ విధంగా చేపడతారో తెలియదు. ఈ బ్లాకు మార్కెటుదార్లను డిస్మిస్ చేస్తే ఈ దుర్భిక్ష పరిస్థితిని, కరువు కాట కాలను కొంతవరకూ ఎదుర్కొవడానికి అవకాశం ఏర్పడుతుంది. ఆహారధాన్యాల విషయంలో కూడా విపరీతంగా ధరలు పెరిగివున్నాయి. దానిలో కూడ బ్లాకు చేయడానికి ఈ పెట్టుబడిదారులు చూస్తున్నారు. వారిమీద చర్యలు తీసుకుంటామని ప్రభుత్వంవారు అంటున్నారు కాని ఆచరణలో ఆదేమీ కనిపించడం లేదు. అసలు ఆటువంటి వారినందరిని ఏరి, విచారణకూడ లేకుండా డిస్మిస్ చేయాలి. మన దృష్టంతా కూడా నిండార వారిమీదనే వుండాలి. ఒంగోలు తాలూకాలోవున్న పశువులకు మనరాష్ట్రంలోనేకాదు, దేశంలోనేకాదు ప్రపంచంలోనే పెద్ద ప్రాముఖ్యత వున్నది. ఆటువంటి పశువులకు యీనాడు మేతలేకుండా పోతోంది. వునాసలోకాదు, పెర్లలోకూడాలేదు ఆలాంటప్పుడు, ఆ పశువులు ఏ విధమైన కిట్ట స్థితికి వస్తాయో చెప్పడానికి వీలులేదు. ఒంగోలు పశువులకు దేశవ్యాప్తంగా ఎంతో పేరుంది: ఆటువంటిపేరు ప్రతిష్టలు పోయే రోజులు వస్తున్నాయి. ఒంగోలు తాలూకాలోవున్న కరువది గ్రామంలో ఒక

ఆంబోతు ఎద్దు ప్రపంచంలో తిరిగి పేరుప్రఖ్యాత్తులు వహించింది. అటువంటప్పుడు ఆ తాలూకాకు విరివిగా వాగన్లద్వారా మేత సప్లైచేసి ఆ కరువు ప్రాంతాలకు సక్రంగా. సంవృద్ధిగా మేత వుండేట్లు చూడవలసిన బాధ్యత మనకు ఎంతైనా వున్నది అసలు ఆ ప్రాంతంలో త్రాగడానికే నీరులేదు. మా తాలూకాలోని కొన్ని గ్రామాలవారు అయిదారుమైళ్ళుపోయి నీరు తెచ్చుకోవాలి బండ్లమీద పీపాలుచేసుకుని అయిదారు మైళ్ళనుంచి తెచ్చుకోవాలి కొడిగి, భీమవరం, చందాలూరు, పరుశారు ప్రాంతాల్లో యింకా ఎక్కువ కష్టాలు పడవలసి వస్తుంది. పీపాలువున్న రైతులు ఏదోరకంగా తెచ్చుకోగలుగుతారు కాని లేబరు కడవలతో తెచ్చుకోవాలంటే ఎంత కష్టమో ఆలోచించండి. వేరే పనులు చేసుకోవడానికి వీలులేకుండా నీళ్ళు తెచ్చుకోడానికే కాలం అంతా సరిపోతుంది. వాళ్ల అవస్తలు చెప్పడానికే వీలులేదు కనుక కొన్ని లారీలద్వారా అయినాసరే, పీపాలువేసో టాంకులద్వారానో ఏదో ఒక రూపంలో ప్రభుత్వం ఆ ప్రాంతానికి నీరు సప్లై చేయకపోతే వాళ్లు బ్రతకడానికి అవకాశం వుండదు. కనుక ఈ అవకాశం కూడా వారికి కలిగించవలెనని నేను విజ్ఞప్తిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. వెంకటరెడ్డి (ఉదయగిరి) —అధ్యక్ష మహోళయా! ఈ సంవత్సరం మన రాష్ట్రం అంతా కరువు తాండవం చేస్తూ, భీభత్సం చేస్తున్నమాట అందరికీ తెలిసిందే. అందులో మెట్ట తాలూకాలకు సంబంధించి కొన్ని ప్రాంతాలు అధ్వాన్న పరిస్థితులలో వున్నవి. ఈ విషయం ప్రభుత్వంవారి నివేదికనుబట్టికూడా తెలుస్తూనే వున్నది. ముఖ్యంగా నెల్లూరుకు సంబంధించి మెట్టతాలూకాలో పొదిలి, దర్శి, కనిగిరి, ఉదయగిరిలాంటి తాలూకాలు కరువుకు ఆలవాలమై వున్న విషయం ప్రభుత్వం వారి దృష్టికి రావడం కొంతవరకూ తృప్తికరంగా వున్నప్పటికీ కూడా అక్కడ ఈ సంవత్సరం మొదట్లో వర్షాలు కొంచెం బాగా కురవడంతో ఈ సంవత్సరం పంటలు బాగా పండుతాయనే ఆశతో రైతులు అంతా పైర్లువేయడం జరిగింది. కాని తరువాత పైరు కోసుకోవడానికికూడా వీలులేని విధంగా అవి మాడిపోయాయి కోస్తే కూలికూడా దండగ అనే ఉద్దేశ్యంతో పశువులను మేపడం జరిగింది. ఆ ప్రాంతంలో మైనరు ఇరిగేషను టాంకులుకూడా అంతంత మాత్రంగానే వున్నాయి. అక్కడక్కడ కొన్ని చెరువులు ఉన్నప్పటికీకూడా నూటికి పది గ్రామాలలోకూడా అటువంటి చెరువులు బహుశః లేవేమో! ఆ చెరువుల్లో కొద్దిగా నీరుంటే, ఆ నీటితో నాట్లువేస్తే,, ఆ నాట్లన్నీకూడా ఎండిపోవడం జరిగింది అక్కడ మోటతో నీళ్ళుతోడి ఎంతో కష్టపడి పండించేది సజ్జ, రాగిపంట మాత్రమే. ఆ సజ్జ, రాగి పంటలుకూడా ఈ సంవత్సరం విపరీతంగా దెబ్బతిన్నాయి. సజ్జ పంటమీద వుండగా, కంకెవేసే సమయంలో వర్షాలు విపరీతంగా కురిసి పంటంతా నాశనం అయిపోయింది. కనీసం రాగి పంటైనా పండుతుందనుకుంటే, వర్షాలు లేకపోవడంవల్ల, బావుల్లో నీరులేక కనీసం మోటతోలుకొని పండించడానికికూడా వీలులేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పుడు సజ్జ, రాగి కిలోగ్రాము ఒకటికి 18 అణాలు, 14 అణాలు అంతకుమించికూడా వుంది. మామూలు ప్రజలుగాని, రైతాంగంగాని బ్రతికే

పరిస్థితులు అక్కడలేవు. ఆ ప్రాంతం ప్రజలంతా, ఈ కరువు విపరీతంగా తాండవిస్తూ వున్నందువల్ల. నాగార్జునసాగర్ కు, ఇంకా యితరచోట్లకు- ఎక్కడ పనులుంటే అక్కడకుపోయి బతుకుదాము అనుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. చాలామంది అప్పుడే వెళ్ళిపోయారు. త్రాగడానికి మంచినీళ్లుకూడా కరువై పోయాయి. కనిగిరి చెరువు ఏనాడూకూడా అది ఎండిపోయి ఎరుగదు. ఈ సంవత్సరం అదికూడా ఎండిపోయింది. ఆ ప్రాంతంలో నాట్లన్నీకూడా ఎండిపోయి, చూపరులకు విభ్రాంతి కలిగిస్తుంది. ఈ కరువు నివారణకోసం ప్రభుత్వం ఎన్నికోట్లు ఖర్చుచేసినాకూడా, పరిస్థితిని తట్టుకోవడం చాలాకష్టం. ప్రభుత్వం పూర్తిగా ఈ కరువును నివారించటం కష్టమే. అయినాకాని సాధ్యమైనంతవరకూ ప్రభుత్వం ఆదుకుంటేతప్ప ప్రజలు బతికే అవకాశం వుండదు. ఇప్పుడు ప్రభుత్వంవారు ఈ land revenue విషయంలో current arrears రెండూకూడా వసూలుచేయడానికి పూనుకున్నారు ఇంతకుముందు వసూలుచేసి వుంటే ఈ సంవత్సరం అంత బాధలేకుండాపోయేది. ఉదాహరణకు, కనిగిరి తాలూకాకు సంబంధించి కంకన్నపాడు అనే గ్రామంలో గ్రామాధికారులు అలక్ష్యంవల్లగాని, రెవిన్యూ అధికారుల అలక్ష్యంవల్లగాని చాలావరకూ arrears వుండిపోయాయి. అంతచిన్న గ్రామంలో 16 వేల రూపాయల arrears వున్నాయంటే చాలా ఆశ్చర్యకరమైన విషయమే. తప్పనిసరిగా అది ప్రభుత్వానికి వసూలు కావలసిందే. ఈ 16 వేల రూపాయలేకాకుండా జరుగుతున్న ఫసలీకి కూడా శిస్తుకట్టమనీ లేనిచో జప్తుచేస్తామని తయారవుతున్నారు. భూములు. పశువులను అమ్మినప్పటికీ కొనేవారులేరు. ఇలాంటి పరిస్థితులలో వాయిదా వేయడం ఉచితం. అలా చేస్తారని ఆశిస్తున్నాను. మాగాణి, మెట్ట అన్నీ దెబ్బతిన్నాయి. మెట్ట ప్రాంతాలలో రెమిషన్ లేదనిచెప్పడం న్యాయం కాదు. నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులు వచ్చినా యీలాంటి పరిస్థితులు కనిగిరి, ఉదయగిరి తాలూకాలలో శాశ్వతంగా నివారణకావు. ఈ ప్రదేశాలలో మైనర్ ఇరిగేషన్ స్కీములను వెంటనే అమలులోకి వచ్చేట్లుచేయాలి. ఇదిచేస్తే శాశ్వత నివారణకు అవకాశముంటుంది. ఆ ప్రాంతపు రైతులు బావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. Loan-cum subsidy యిస్తేతప్ప వారు బ్రతకడానికి అవకాశం లేదు. ఈ Subsidy యిస్తే రైతులు బావులపూడుక తీయించుకొని వ్యవసాయం చేసుకొనగలరు. అంతేగాక పంపుసెట్లకు పగం subsidy యివ్వాలి. Man power scheme క్రింద యింకా 100 pilot projects యివ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా వున్నదని మంత్రిగారు చెప్పారు. 100 యిచ్చినట్లయిన దాదాపు drought affected సమితులన్నిటికీ వస్తాయి. అపుడు వేద ప్రజలందరికీ పనికలుగడానికి అవకాశముంటుంది. బావులకు contribution ఇచ్చి తరువాత తీసివేసినది. Roadworks, buildings మొదలయినవి వాటికి contribution యిపుడు వుంది. అదీ తీసివేసి సమితులకు grant మంజూరు చేయాలని మనవిచేస్తున్నాను. free grazing అన్నారు; కొన్నిచోట్ల పన్నులు తీసుకొంటున్నారు. మా ప్రాంతం గొఱ్ఱెలపై ఆధారపడివుంది. 25, 30 % వ్యవసాయంపై ఆధారపడినారు. ప్రభుత్వం వీటిని పోషించలేదు కనుక

నాశనముయ్యే పరిస్థితివచ్చింది. Grasing revenue యెక్కువచేసినప్పటికీ గొఱ్ఱెలు బ్రతుకడానికి యెక్కువ అవకాశాలు కల్పించాలి ఈ పరిస్థితులలో రైతులకు యెక్కువ subsidy యిచ్చి, పేదలకు పనులుకల్పించే సౌకర్యాలు చేయాలి. Fair Price shops పెట్టి ధాన్యం సప్లయిచేయాలి 10% కంటే ఎక్కువ జనాభా బియ్యం తినరు కనుక రాగులు, జొన్నలు సప్లయిచేయాలి. కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాంతాలలోని ప్రజలకు పనులు కల్పించే ప్రజలను రక్షించాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ) కె. బి. నరసప్ప (పత్తికొండ) —అధ్యక్షా, ఈ కరువు కాటక పరిస్థితులను గురించి ముఖ్యంగా కర్నూలు, పత్తికొండ తాలూకాల గురించి చెప్పదలచుకున్నాను. ఆ తాలూకాలకు కొత్త కాదు. నేను పుట్టినప్పటినుండి యీ పరిస్థితులు యిలాగే వున్నాయి. వర్షాలు సరిగాలేనందువల్ల ప్రతి 5, 6 సంవత్సరాలకు పంటలు పోయి ప్రజలు వలసపోవుట కూడా తటస్థించినది. K C. Canal గాని, Tungabhadra High level Canal గాని low level canal గాని యీ తాలూకాలకు అందుబాటులో లేవు చెండాల మాయలిగా వుంది. ఈ విషమ పరిస్థితులను తలచుకుంటే 2, 3 నెలల తరువాత యెటువంటి పరిస్థితులకు దారి తీస్తుందో అనేటటువంటి భయం వేస్తున్నది. లూటీలు కూడా జరుగుతాయేమో అనిపిస్తున్నది. ఇదివరకున్నటువంటి Development Boards ను సరిగా అమలు పరచినట్లుగా లేదు ఇటువంటి boards కడప కోటిరెడ్డి కల్లూరు సుబ్బారావు, గోపాలస్వామి అయ్యంగారి అధ్యక్షతన వేయడం జరిగింది. అల్లూరు సత్యనారాయణగారు నాగులదిన్నె ప్రాజెక్టును మూడవ ప్రణాళిక మొదట్లోనే పరిశీలించి plan లో include చేయించి, శంఖు స్థాపన కూడా చేసి, grant చేయించారు. నాలుగవ సంవత్సరం దాటిపోతున్నది. ఫలానావారు శంఖు స్థాపన చేశారనో, మరోకారణం వల్లనో యీ ప్రాజెక్టు ఈ plan లో లేదు. ఊరు, పేరు లేకుండా పోతున్నది. పేదప్రజలకు సహాయం చేయాలన్నా, శాశ్వత కరువు నివారణోపాయం కలుగచేయాలన్నా యీ ప్రాజెక్టును impliment చేయాలని కోరుతున్నాను ప్రాగటానికి నీళ్లు లేక మురికి నీరు ప్రాగువలసి వస్తున్నది. మురికి నీరు ప్రాగుట వలన మద్దికెరలో బాలికలు చనిపోయారని తెలిసినది ఇదివరకు Protected Water Scheme sanction చేసినప్పటికీ, దానికి estimate కూడా వేయడం జరుగలేదు. ఈ నెలాఖరుకు మద్దికెర, పత్తికొండలో తాలుకాలలో నీరు లేకుండా పోతుంది. లారీలలో సప్లయి చేయవలసి వస్తుందేమో అనిపిస్తున్నది. బావులు, tanks deepen చేసినప్పటికి నీరు లేదు. Agricultural labour కు road works ఏర్పాటు చేసి పనులు కల్పించాలని కోరుతున్నాను. రెవిన్యూ మంత్రిగారిచ్చిన రిపోర్టులో మా తాలూకా లేనేలేదు. ముఖ్యమంత్రిగారు స్వయంగా కర్నూలు, అనంతపురం జిల్లాలు పర్యటించినపుడు మా జిల్లా పరిషత్తులో మాట్లాడుతూ యీ ప్రాంతాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు, ముఖ్యమంత్రిగారు ఎర్రగొండ తాలూకాను చూసి సూర్పణక తాలూకా అన్నారు. యెందుకని అడిగాను? బహుశా మీ తాలూకాలో రావణాసురిని సంతతేమైనా వున్నదేమో కాబట్టి

అలా అనడం జరిగింది. వాస్తవమే అనిపిస్తుంది. అన్న మో రామచంద్రా అని ఒక ప్రక్క అల్లాడుతుంటే వేరొక ప్రక్క పండినవారి వాములను కాల్చి వేస్తున్నారు అటువంటి పరిస్థితులను అరికట్టాలి మా తాలూకాలో రేగడి పొలాలు యెక్కువగా వున్నాయి ముంగారు పైర్లు పోయాయి. కొఱ్ఱ, రాగి, సజ్జ పంటలు పూర్తిగా పోయాయి. పడిన కొద్ది వర్షం వల్ల జొన్న అయినా పండుతుంది అనుకోవడం జరిగింది, ఆది కూడా పోవడం జరిగింది. Agricultural labour ను ఎలా maintain చేయాలనే సమస్యగా తయారైనది. ప్రతిగ్రామానికి fair price shops పెట్టించి తిండిగింజలు సప్లయి చేయాలని కోరుతూ నిరమిస్తున్నాను.

శ్రీ కె అప్పడుదొర (భోగాపురం) —అధ్యక్షా, కరువు పరిస్థితులను గురించి గౌరవ సభ్యులు రెండు రోజులుగా, జిల్లావారీగా మనవిచేయడం జరిగింది విశాఖపట్టణం జిల్లా గురించి కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలని మనవిచేస్తున్నాను పంట పండే రోజులలోకూడా, పండిన పంట మూడు మాసాల గ్రాసం. గత సంవత్సరం వర్షాలు లేనందువల్ల మెట్టపైరులు వేరుశనగ, చోడ, కొర్రవంటివి పూర్తిగా దెబ్బతిన్నాయి కొద్ది వర్షాభావంతో వరినాట్లు వేయడం జరిగింది అదికూడా పోయినది. ఉన్నటువంటిది కాస్తా రెండవసారి ఉభాలవలన కోల్పోవడం జరిగింది. భీమునిపట్నం తాలూకా పూర్తిగా దెబ్బతిన్నట్లు మిగిలిన ప్రాంతాలలో 4.5 అణాల పంట పండినట్లుగా రెవిన్యూ అధికారుల లెక్కలనుబట్టి ప్రభుత్వం చెప్పినట్లుగా విశదమవుతున్నది. ఇది చాలా దారుణమని చెప్పక తప్పదు. ఆహారశాఖా మంత్రిగారు ట్రంకు రోడ్డున పోతూ వున్నప్పుడు కొన్నిచోట్ల 2, 3 అణాల పంట వున్నట్లు కనిపించవచ్చు. మిగిలిన ప్రాంతాలలో పూర్తిగా పోయినట్లు వారి దృష్టికి వచ్చిందని మనవిచేస్తున్నాను. వారి పర్యటనలో రైతులు కూలంకషంగా రైతులు మనవిచేసుకోవడం జరిగింది. ఈ విషయం పురస్కరించి జిల్లా మొత్తం కరువు ప్రాంతంగా declare చేయవలెనని తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇలాంటి పరిస్థితులలో levy, cess పెట్టడం మంచిదికాదు. విశాఖపట్టణం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాలను ఒక జోన్‌గా యేర్పాటుచేసి రాకపోకలలో గేట్లకేలి తొలగించివేస్తే ఈ దుస్థితికి పాల్పడకుండా కాలక్షేపం చేయడానికి అవకాశముంటుంది. 1962వ సం. కు ముందు కంట్రోలు పెట్టేముందు వున్నటువంటి పరిస్థితులు ప్రభుత్వానికి తెలుసు. అలాంటి పరిస్థితులు తిరిగిరాకుండా చూస్తారని కోరుతూన్నాను. విశాఖపట్టణం జిల్లాకు ఈ దుస్థితి పోవాలంటే వున్న చిన్న కలుపులు విషయంలో ఖమీందారీ area అగుటవలన స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి శ్రద్ధ తీసుకొనుట లేదు. ఇప్పటికీ అదే దుస్థితిలో ఉన్నాయి. Development Board ఏర్పాటుచేసి శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలను అభివృద్ధి చేయాలి. 1961 సంవత్సరం నుండి యీ విషయం శాసనసభ్యులందరూ ఏకకంఠంతో మనవిచేస్తున్నాము. Minor irrigation విషయంలో చాలా అసంతృప్తిగా ఉన్నది. ఉన్నటువంటి 880 చెరువులు యీవాం గ్రామాలలో ఉన్నాయి. ప్రభుత్వ అజమాయిషీలో శిస్తులు వసూలు చేయడం జరుగుతున్నది. కాని వాటికి మరమ్మత్తులు చేయడం

లేదు. ఈ సంవత్సరమయినా ప్రభుత్వ చెరువులతోపాటుగా వాటికికూడా మరమ్మతులు చేయించగలరని ఆశిస్తున్నాను రేషన్ విషయంలో ప్రభుత్వం వారు గేట్లనే పద్ధతి పెట్టడం చాలా దురాచారాలకు దారితీస్తున్నాయి. ఆ మూడు జిల్లాలకు సంబంధించినంతవరకూ రద్దుచేయాలని కోరుతున్నాను. Loans కొరకు సమితులకు దరఖాస్తులు పెట్టుకొనడం, వారు పరిశీలన చేయడం, land mortgage bank కు పంపించడం జరుగుతున్నది. బ్యాంకు రెండు, మూడు సంవత్సరాలు తీసుకొనడం, కొంతమంది విసిగి విరమించుకొనడం కూడా అందరికీ తెలిసినదే. బ్యాంకులద్వారా కాకుండా సమితులద్వారా ఇప్పించాలి. ప్రతి గ్రామానికి యిచ్చే విషయంలో లెక్కలు తీసుకొనే ఏర్పాట్లు చేయించాలి. రెమిషన్, శిస్తులు విషయంలో మెట్ట పంటలకుకూడా యిప్పించాలి. పూర్వం యీ cess అనేది రూపాయకు మూడు కానులనుండి 5 కానులవరకు ఉండేది ఇప్పుడు ఎనిమిది అణాలకు పెరిగింది. వాటిలో పాలువున్న గెడ్డలను P.W D వారు work out చేస్తున్నారు. జగ్గమ్మగిడ్డ, చేలాడిగడ్డ, బుడిపాలెంగడ్డ, సముదాయలగడ్డ అనే ఒక్కొక్కదానిక్రింద 1,000, 1,500 ఎకరాల ఆయకట్టు కూడా వస్తున్నది. వాటి విషయం చేసిన సూచనలను యీ సంవత్సరం అమలు చేయించాలి. మైనర్ ఇరిగేషన్‌వల్ల, వాటివల్ల యీ ఆహార పరిస్థితులు పర్దుబాటు కాగలవని మనవిచేస్తూ యీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలర్పిస్తూ శెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ) పి. నారాయణరెడ్డి (వడమల్ పేట్) —ఆర్థికమంత్రిగారు నవంబరు 11, 12 తేదీలలో కడప జిల్లాలో ఋణ పరిస్థితులను పరిశీలించడానికి వచ్చారు. ప్రొద్దుటూరు, రాయచోటి, జమ్మలమడుగు తాలూకాలు పర్యటించారు. అక్కడ నుండి పోతూ దారిలో అక్కడక్కడ ఆగి పొలాలలోని వేరుశనగచెట్లు తీసి చూశామని కూడా చెప్పారు చెట్టుకు 1, 2 కాయలున్నాయని చెప్పారు. కరువు పరిస్థితి చాలా ఘోరంగా వుందన్నారు. దానిని బాగుచేయాలంటే రెండు, మూడు కోట్ల రూపాయలు కావాలని జిల్లా పరిషత్తు మీటింగులో చెప్పారు. కలెక్టరుగారి రిపోర్టుచూస్తే ఇదంతా affected area గా లేదు. కొన్ని తాలూకాలుమాత్రమే ఉన్నాయి అన్నారు. రిపోర్టు రాకపూర్వం 5, 6 మంది M. L. As. కలిసి మంత్రివారి దగ్గరకు పోయివుంటిమి. వారు బద్వేలు తాలూకా చాలా దెబ్బతిన్నదని చెప్పారు, ఆ విషయంకూడా రిపోర్టులో రాలేదు. అక్కడ చెరువులలో, బావులలో నీళ్లు చాలా తక్కువగా ఉన్నాయి. అది చేర్చకపోవడంవలన కలెక్టరు రిపోర్టు వాస్తవమైనదికాదు. మేము మాట్లాడేది వాస్తవంగా తీసుకొని, దానిపై పనులు కల్పించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ముఖ్యంగా మా జిల్లాలో శాశ్వత కరువునివారణ చేయాలంటే, రాయలసీమ జిల్లాలకు ఒక statutory body పెట్టి ప్రత్యేకమైన plan prepare చేసి, దానినుంచి ఖర్చుచేస్తే శాశ్వతంగా కరువు నివారించవచ్చు. అది statutory body గా ఉండాలి. దానికి separate plans పెట్టి కొన్ని కోట్లు ఖర్చుచేస్తేగాని రాయలసీమ జిల్లాలో

కరువు నివారించడం కష్టము, ప్రభుత్వము దీనిని శ్రద్ధతో పరిశీలించాలి. రెండవదిశ ప్రతి పంచాయితీ area లో చౌకడిపోలు ఏర్పాటుచేసి, ప్రజలకు తక్కువ ధరలకు ధాన్యం supply చేయాలని మనవి చేస్తున్నాను మూడవది, జిల్లాపరిషత్తులనుంచి, సమితులనుంచి కొన్ని రోడ్లు వేస్తున్నారు. ఆ రోడ్లకు, ప్రజలనుంచి 33⅓ per cent శ్రమదానం రావాలని, 66 2/3 per cent grant ఇస్తున్నారు. ఆ విధంగా కొన్ని రోడ్లు కొంతవరకు వేసినారు. తరువాత శ్రమదానంతో చేయలేక అవి నిలిపి వేసినారు. అవన్నీ అట్లాగే ఆగిపోయినాయి కనుక ఆ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వము పూర్తి grant ఇచ్చి, వాటిని పూర్తి చేయవలెనని మనవి చేస్తున్నాను. తరువాత, చెరువు గర్భాలలో పైరు వేసుకొనేదానికి ఉత్తరువులు ఇచ్చినామని రెవిన్యూ మినిస్టరుగారు చెప్పినారు. కాని ఒక సంవత్సరం ఇస్తే, వచ్చే సంవత్సరం వేరే రైతు చేసుకోవచ్చునేమో అనే ఉద్దేశంతో ఎవరూ శ్రద్ధగా చేసేదానికి వీలు పడదు కాబట్టి ఒకేసారి రైతుకు 10 సంవత్సరాలవరకు permission ఇస్తే శ్రద్ధగా చేసుకొంటారు దానివలన అధికోత్పత్తి చేసుకోవచ్చునని నేను మనవి చేస్తున్నాను తరువాత, ఇప్పుడు ఉన్న బావులు చాలా లోతుగా లేవు. చాలా పూడిపోయినాయి. వాటిని borings తో ఎక్కువ లోతు చేసేందుకు కొంత subsidy ఇచ్చి ఆ బావులను లోతుగా త్రవ్వించినట్లయితే ఎక్కువ నీళ్లు పడతాయి. మా తాలూకాలో ఒక్క బద్వేలు town తప్ప ఎక్కడకూడా electricity లేదు. పంచాయితీ సమితి headquarters లో electricity లేదు. బ్రహ్మానందరెడ్డిగారు, సంజీవరెడ్డిగారు వచ్చి చూసి మాకు చాలా సిగ్గుచేటుగా ఉన్నది ఈ తాలూకాలో ఒక గ్రామానికికూడా విద్యుచ్ఛక్తి లేదని చెప్పినారు. కాని ఇంతవరకు ఆ సమితి area లో ఎక్కడకూడా రాలేదు. అందువలన ఈ సంవత్సరమైనా అక్కడ ప్రతి గ్రామానికి electricity ఇచ్చి, బావులకుకూడా పెట్టించి రైతులకు తోడ్పడవలెనని నేను కోరుతున్నాను. ముఖ్యంగా minor irrigation schemes లో 1.5 return వస్తేగాని తీసుకోము అని చెప్పుతున్నారు. విన్న meeting లో A. C. నుబ్బారెడ్డి గారు కొన్ని schemes మా తాలూకానుంచి propose చేస్తే, వాటిలో return సరిగాలేదు, కాబట్టి unremunerative అని మేము cancel చేసినాము అన్నారు. ఆ మాదిరి schemes అన్నీ ఎగిరిపోతున్నాయి. రాయలసీమ జిల్లాలు కరువు ప్రాంతము కాబట్టి అక్కడ 1.5 return అనేది తీసివేసి, అక్కడ ఎంత remuneration వచ్చినాగాని రెవిన్యూగా లెక్క తీసుకోవద్దు. అది రెవిన్యూగా తీసుకోకుండా, కరువు ప్రాంతముగా లెక్క పెట్టి అక్కడ remuneration లేకుండా, ఎంతో నష్టము రానివ్వండి ప్రభుత్వానికి, అక్కడ minor irrigation schemes sanction చేయాలని కోరుతున్నాను. పాత చెరువులు చాలావరకు తెగిపోయివాయి. వాటిని ప్రభుత్వము ఇంతవరకు అనుకోలేదు వాటిని వెంటనే మరమ్మతు చేయాలని కోరుతూ ఈ పనులన్నీ తొందరగా వెరవేరుస్తారని ప్రభుత్వాన్ని ఆర్థిస్తూ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ వి. వి శివయ్య (వినుకొండ).—అధ్యక్షా, మిగులు జిల్లా గుంటూరులో వెనుకబడిన ప్రాంతముగా, వెనుకబడిన తాలూకాగా ఉంటూ వచ్చింది వినుకొండ. Bumper crop అయినప్పటికికూడా శి, ఫ్ వెలకు తిండి చాలదు ఇప్పుడు ప్రతి

ప్రతి సంవత్సరము 20 వేలు, 30 వేలమంది కనీసం సంవత్సరంలో 3, 4 నెలలు వలస పోతూ ఉంటారు ఇది మామూలుగా ఉండే పరిస్థితి. దానికితోడు, ఇటీవల ఈ కొత్తరకమైనటువంటి పరిస్థితులు వచ్చిన తరువాత అంటే వ్యాపారస్తులు, బాగా పండించేటటువంటి రైతులు వీళ్ళందరుకూడా దారితప్పి ప్రవర్తించడం మొదలుపెట్టిన తరువాత, పైన, క్రింద ఉన్న స్థానికంగా ఉండేటటువంటి ఉద్యోగస్థులు అంతా వాళ్లతో లాలూచీపడడం మొదలుపెట్టిన తరువాత ఈ గడచిన 2, 3 ఏళ్ళనుంచి విపరీతమైన ధరలకు తిండిగింజలు కొనుక్కోలేకుండా అవస్థపడుతున్నారు ఒక factory లేదు, ఒక industry లేదు, ఎన్నడు ఏ project పంగతి అనుకొన్నది లేదు అలాంటిచోట సంపాదించుకొనేదానికి వీలులేనటువంటి ప్రాంతములో ధరలు విపరీతంగా పెంచేస్తూఉంటే, అందులో ఉద్యోగస్థుల అండ తోటి ఈ ధరలు విపరీతంగా పెరిగిపోతూ ఉంటె, మా తాలూకాలో జనం ఈ రెండేళ్లనుంచి విపరీతంగా బాధపడుతున్నారు. దానికితోడు, ఇన్నాళ్లబట్టి కూడా ఈ సంవత్సరం ప్రత్యేకంగా పునర్వసు కార్తి దాటిన తరువాత వర్షము లేదు. మళ్లీ 2 నెలలు అయినతరువాత, నాలుగు చినుకులు పడినాయి. కాస్తో, కూస్తో, మోకాటి ఎత్తున, నడుము ఎత్తున పెరిగిన జొన్న, సజ్జ పైరులు ఎండిపోయి వడలిపోయినాయి. ఉత్తర కార్తి, చిట్టచివర చినుకులు పడినాయి. దానికి పైరు కోలుకోలేదు. పంట లేనేలేదు ఎకరానికి 4 బస్తాలు, 5 బస్తాలు కావలసినటువంటి మంచి పొలంలోనె సజ్జలు పది మానికలు, 20 మానికల కంటె ఎక్కువ రావడంలేదు. కొర్ర అసలే ఎండిపోయింది ఉత్తరకార్తి తరువాత చిమకులేదు. అందుకోసం, అక్కడ వరిపైరులు వేయలేదు. తరువాత పైరు, జొన్న వేయలేదు. చెరువులో నీళ్ళు complete గా ఎండిపోయినాయి. అందువల్ల ఈ మాగాటిలో ఉండేటటువంటి వరిపైరును కోసి గొడ్లకు వేసుకోవడం అప్పుడే మొదలుపెట్టారు. ఇదివరకు నెల, 2 నెలల నాటినుంచి మొదలు పెట్టారు అందువల్ల ఏమిటంటె, తాలూకాలో విపరీతమైన కరువు పరిస్థితి ఏర్పడిందనే పంగతి ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు ఆ విధంగా ఈ ప్రాంతములో కరువు, కరువు, మాకు పండలేదు అంటె, కొన్ని తాలూకాలలో, ఇప్పుడు ఒంగోలు ఉన్నదనుకోండి, అక్కడ అసలు bumper crop అయితే, తాలూకానుంచి గింజ బయటకి పోకపోతే, రెండేళ్లు బాగాతింటారు. పల్నాడు తాలూకాలో ఒక సంవత్సరం కరువు అయినప్పటికీ, ఒక సంవత్సరం bumper crop అయితే ఏడాది, 1½ ఏడాది ఏమీ కొదవలేకుండా తినడానికి అవకాశం ఉన్నది మా తాలూకాలో అటువంటి పరిస్థితి లేదు. అందువల్ల, అటువంటి కరువు పరిస్థితి ఈ సంవత్సరం ఏర్పడింది. ఇప్పటికిప్పుడే అనేక గ్రామాలనుంచి నీళ్లకు కూడా కరువు అయిపోతున్నదని వార్తలు వస్తున్నాయి. వినుకొండలో బహుశా ఇంకొక నెల రోజులలో ఆ బాధ పడవలసినటువంటి అవసరం ఉన్నది. 2, 3 ఏళ్ళనుంచి, నీళ్ళు కావాలని, ఊరిలో బావులనుంచో, మరి ఎక్కడనుంచో water supply scheme పెట్టమని అడుగుతూ ఉంటె ఆ కాగితాలు క్రిందికి పైకి తిరుగుతూ ఉన్నాయిగాని, ఇప్పటివరకు ఆ Superintending Engineer's office నుంచి బయటపడలేదు, ఇది నీళ్ళ position ఇక గడ్డి

మేత సంగతి అంటారా, మేత ఇప్పటికి లేదు. మేత లేకనే మాగాణితో మోకాలు ఎత్తు పెరిగిన పైరును కోసి పశువులకు ఇప్పటికే వేస్తూవచ్చారు. ఇంతవరకు కాస్తో కూస్తో అడవులలో పదో కోసుకొని వచ్చేటటువంటి పద్ధతి ఉండేది ఇటువంటి కరవు రోజులలో, ఈ సంవత్సరం అడవులలో కూడా చినుకులు లేక చిగిర్చలేదు అక్కడికూడా వేపాకుగాని మరొకటిగాని దొరికే టటువంటి అవకాశముకూడా లేదు ఈ సంవత్సరం కొండగడ్డికూడా దొరుకు తుందనే టటువంటి ఆశ లేదు. అందుకోసం general గా అందరూ కోరివుంటే మేముకూడా కోరుతున్నాము. ఇతర పండిన చోటనుంచి, అంటే, మా జిల్లా మిగులు జిల్లా అన్నప్పుడు, ఈ మిగులు జిల్లానుంచి ఇంకొక చోటికి ఎక్కడికి పంపించవద్దు. మా తరుగు తాలూకాలకు ముందు అవసరమైనంత పంపించి ఇంకా మిగిలితే ఆ మిగిలినది ఇతర తరుగు జిల్లాలకు పంపించవలసిందని కోరుతున్నాను. మరొక విషయం ఏమిటంటే, సజ్జలు, జొన్నలు తినేవాళ్ళు మా తాలూకాలలో ఎక్కువగానే ఉన్నారు అయినప్పటికీ, సజ్జలు, జొన్నలు, బస్తా 70 రూపాయలు, 80 రూపాయలు అమ్ముతూ ఉంటే కళ్ళాలలోనే మొత్తము గింజ అంతా కూడా అమ్మివేసుకొని సంవత్సరం పొడుగున బాధపడేటటువంటి అవకాశం వచ్చింది దానికితోడు ఈ సంవత్సరం అసలు పండలేదు. కాబట్టి అన్నం బియ్యమే కావాలని నేను కోరడంలేదు. పప్పులు, జొన్నలు ఎక్కడైనా పండితే తెప్పించుమని కోరుతున్నాను. అక్కడకూడ కొంతమట్టుకు పండి ఉంటాయి. పండినమట్టుకైనా తాలూకా ప్రాంతమునుంచి బయటికి పోకుండా అరికట్టాలని కోరుతున్నాను ఇంకొక విషయం ఉన్నది ఏమైనాసరే, మీరు గింజలు పంపిస్తారనుకోండి. అవి మాదాకా చేరుతాయని, మా జనము తింటారని, మాకు నమ్మకంలేదు. ఇప్పుడు మాకు ఉండే ఉద్యోగస్థుల దాడికి జనం బ్రతకటంలేదు. తాసిల్దారు ఏవూరు అయినా పోతే—ఆయన వస్తున్నాడని తెలిస్తే—జనం ఊరు వదిలిపెట్టి పారిపోతున్నారు. దేశరక్షణ నిధి ప్రజలు కాస్తో కూస్తో వత్తిడిచేసినా అర్థంచేసుకోగలరు కాని ఇది ఎక్కడిపాపమోగాని బ్రహ్మానందరెడ్డి స్టేడియం అని—ఈ కరువు రోజుల్లో, అందులో ఈ ఎమర్జెన్సీ రోజుల్లో వసూలుచేస్తున్నారు. ఇప్పుడు ఆ స్టేడియం ఆగిపోతే ఏమీ కొంప మునిగి పోయిందితేదు ఆ పేరుపెట్టి రేపు వేలటిక్కెట్లు మా తాలూకాకు పంపి వసూలుచేస్తున్నారు. అవి కుగ్రామాలు, చదువుసంధ్యలు లేనివారు; ఎప్పుడూ బస్సీముఖం చూసివారు కాదు అలాంటిచోట్ల 600, 700 టిక్కెట్లు తీసుకు పోయి—పదిసెంట్లు ఆక్రమించుకున్నాడని, కబేళా యివ్వించండంటే దానికి 10 టిక్కెట్లు, చిల్లరదుకాణం పెట్టితే 20 టిక్కెట్లు, ఇంకొకరైనా బియ్యం ఆమ్మేవాడుంటే 50 పుస్తకాలు, ఇంకొకడు కోటానకు అమ్మేవాడికి 100 పుస్తకాలు, కోటా వచ్చినపుడు 5, 10, 20 పుస్తకాలు అంటగట్టడం, చివరకు కిలో బియ్యం కొన్నట్లయితే కిలో బియ్యానికి అదా వెత్తివేస్తున్నారు; సీపా కిరసనాయిల్‌కు అదా ఎక్కువ వేస్తున్నారు. టిక్కెట్టు తీసుకొన్నవాడికి యివ్వడం, లేకపోతేలేదు. అయితే ఈ డబ్బు అంతా అడంగులకు చేరుతోందా, స్వాహా అవుతోందా అంటే ఎవరు చెప్పగలరు? కలెక్టరుకు

మొర పెట్టుకుంటే ఇదంతా జి. ఓ. ప్రకారం చేశారని అయిదు సార్లు చెప్పారు. అయితే ఆయన డబ్బు తిన్నాడేమో చెప్పమంటారు. నేను పోలీసు వని చేస్తుంటే చెప్పేవాడినే అలాంటి దుర్మార్గం ఆలోచన చేసే ఉద్యోగస్థులు అక్కడ ఉంటే మీరు గింజలు పంపినా అవి మా జనానికి అందుతాయనే ఆశ లేదు. ఆ విధంగా పంపి ప్రతి ఊరికి ఒక చౌక డిపో ఏర్పాటు చేయడం, పూర్వం రోజుల్లో మాదిరి గంజి కేంద్రాలు పెట్టినా ఆ గంజి త్రాగి ప్రాణాలు నిలబెట్టుకుంటారు పశు గ్రాసానికి కూడ వరి గడ్డి తెచ్చి పాలుగయిదు ఊళ్లకు ఒక డిపో పెట్టి సరఫరా చేయమనికోరుతున్నాను. మరొక విషయం ప్రతి సంవత్సరం జరుగుతోంది. లంబాడీలు మా తాలుకాలో ప్రతి సంవత్సరం కోతలకుపోయి జొన్న గింజలు కూలి క్రింద తెచ్చుకుంటుంటారు వారు లారీలలో వస్తున్నప్పుడు ఆపి నానాయాతనలు పెట్టి డబ్బులు కాజేయడం జరుగుతోంది వారిని బాధలు పెట్టకుండ, వారివారి మూటలు ఇండ్లకు తెచ్చుకునేందుకు వాళ్లను ఉద్యోగస్థులు అడ్డం పెట్టకుండ చేయమని కోరుతున్నాను

1966లో నాగార్జున సాగర్ నీరు యివ్వడానికి నరసరావుపేట తాలూకా హద్దున అనుకొనియున్నచోట పనులు జరుగుచున్నవి. 66 పూర్తిచేసానికి ఆ హద్దు దాటి ఇవతలికి వచ్చేదిలేదు. ఏమైనా మూడేళ్లలో మీ తాలూకాకూ వస్తాయని సుబ్బారెడ్డిగారన్నారు మూడేళ్లలో పూర్తి అయ్యే స్కీము ప్రకారం నాగార్జున సాగర్ డిస్ట్రిబ్యూటరీ కాలవ ఉంటే వినుకొండ ప్రక్కనుంచి పోతుందని అన్నారు ఆ పనులు ఇప్పుడే తీసుకుంటే ముందుకు ఉపయోగపడతాయి; ఇప్పటి కరువు తట్టుకొనుటకు జనానికి అవకాశం దొరుకుతూంది. ఇరిగేషన్ కాన్ఫరెన్సులో చర్చకు వచ్చిన అయిదారు పనులుకూడ త్వరగా తీసుకోవలెనని కోరుతున్నాను. ఇంకా అవసరమైనవి కొన్ని ఉన్నాయి 30, 40 ఏళ్లనుంచి agitation జరుగుతున్న పిల్లివాగు ప్రాజెక్టు నాగులేరుమీద కట్టితే కొండవైపు ప్రాంతం సాగు అవడానికి అవకాశం ఉన్నది. కాని అది మానుకున్నారు అది సాగర్ ప్రాజెక్టు క్రిందకు వచ్చే ప్రాజెక్టు కాదు కనుక ఆ ప్రాజెక్టు తీసుకుంటే బాగుంటుంది. తిమ్మాయపాలెం చెరువు ఉన్నది. దానికి రెండు సార్లు నీరు రావలసి యుంటుంది. పసుపులేరు నుంచి ఫీడర్ చానెల్ కావాలని సమితి వారు agitate చేస్తున్నారు. సమితి తీర్మానాలు చేశారు కాని సంవత్సరం అయిన తరువాత అది రైల్వే లైనుకు effect అయ్యే tank అని టెక్నికల్ అబ్జెక్షన్ పెట్టారు. అంతా కలిపితే ఆ చెరువు క్రింద 100 ఎకరాలు సాగులేదు. ఆ రైలు కట్ట క్రింద వంతెన ఉన్నది. ఆ చెరువు తెగినా ఆ వంతెన మునగే నీరు రాదు. కాని ఫీడర్ చానల్ పెట్టమంటే టెక్నికల్ అబ్జెక్షన్ పెట్టి అడ్డేశారు కొంచెం వర్షం ఆలస్యం అయితే 100 ఎకరాల పైరు ఎండిపోతుంది. అటువంటి పనులు take up చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ డి సీతారామయ్య — అధ్యక్షా, రాష్ట్రం మొత్తంపైన కరువు పరిస్థితులు ఏర్పడినవని ప్రభుత్వం యిచ్చిన నోటులోను, ఇంసన సభ్యులు చెప్పిన దానివల్లను కూడ వెల్లడి అవుతోంది, 18 సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రభుత్వం

ప్రజలు ఆందోళనచేస్తూ వచ్చిన అధికారోత్పత్తి కార్యక్రమాలు, నిరాకరించిన ఫలితంగా ఈ దినం యిటువంటి కరువు పరిస్థితులు రాష్ట్రం అంతా గురికావలసి వస్తోంది ఆ నోటులో చిత్తూరు జిల్లాలో తీవ్ర పరిస్థితి వచ్చిందని అంగీకరించారు. కాని ఏమి చేయబోతున్నారో అది అగమ్యగోచరంగా ఉన్నది. ఒక్కొక్క జిల్లాను యింత మొత్తం కేటాయించామని తెలియజేశారా, లేదు. చిత్తూరు జిల్లాలో ఘోర పరిస్థితులు, మదన పల్లి తాలూకా గురించి తెలియజేస్తే ఆ జిల్లా అంతటి పరిస్థితి తెలుస్తుంది. ఆ తాలూకాలో 2 లక్షల 2 వేల ఎకరాలు తరిగాని, మెట్టగాని సేద్యం అవుతోంది అందులో 2 లక్షల 1 వెయ్యి ఎకరాల తరి, మెట్ట పంటలు ఎండిపోయాయి గ్రామానికి 10 ఎకరాల ప్రకారం బావుల క్రింద వేసిన తరి అట్లా కనబడుతోంది. బావులలో నీరు యింకిపోవడం వల్ల అందులో సగంకూడ వచ్చే పరిస్థితి కనబడుట లేదు, చేయడానికి పనులు లేవు, తినడానికి తిండిలేదు. గత సంవత్సరం మెట్ట పంటలు ఎండిపోవడంవల్ల కొనుగోలు శక్తిలేక బాధలు పడుతున్నారు. ఆ తాలూకాలో 2 లక్షల 10 వేలు జనం ఉంటే, అందులో 1 లక్ష 70 వేలు వ్యవసాయ కూలీలు, బీద రైతులు, కూలిచేసుకునే వారు వున్నారు. ఎండిపోయిన చెరువులు త్రవ్వి గొల్లె గడ్డలకి ఒక ఇంచ్ పొడుగు ఉంటుంది. అది తెచ్చి ఉడికించి కొంత మంది తింటున్నారు. అడవులు దగ్గర వున్నవారు, మేకలు తప్ప ఏమీ తినని ఆకులు బలుసాకూ అవి తెచ్చుకొని తింటున్నారంటే ఎంత బాధకు గురి అవుతున్నారో తెలుసుకోవలెనని కోరుతున్నాను.

అంతే కాకుండా అన్నము వండుకొని ఇంటిలో పెట్టుకొంటే, ప్రక్క ఇంటివారు వచ్చి, అన్నపు ముండలు కూడ దొంగతనము చేస్తున్నారు; అని ఇటీవల నాకు వార్తలు వస్తున్నవి. నవంబరు మొదటివారములో భారతస్త్రీలకు చాలా పవిత్రమైన తాళిబొట్టు తీసుకువచ్చి బజారులో అమ్ముతున్నారంటే, ఎంత ఘోరమైన విషయమో ఆలోచించండి. అటువంటి పరిస్థితులు మా మాదనపల్లి తాలూకాలో ఏర్పడ్డాయి. అందువల్ల ప్రభుత్వం కరువు నివారణకు శాశ్వతమైన కార్యక్రమాలు చేపట్టాలి. బహుదా ప్రాజెక్టు వెంటనే తీసుకోవాలని 1948 నుండి ప్రజలు ఆందోళన చేస్తుంటే, యీ ప్రభుత్వం దానిని తీసుకోకుండా ఉంది. 49 వ సంవత్సరంలో కాంపొజిట్ మద్రాసు స్టేటులో ఆ పథకాన్ని యోచన చేసి కొంతవరకు ఎక్వయిరీ చేయించి, ఎస్టిమేట్స్ తయారుచేయించింది. మన రాష్ట్రప్రభుత్వం ఆ పని కూడ చేయలేదు. నిన్న జరిగిన ఇరిగేషన్ కాన్ఫరెన్స్‌లో సి. డబ్ల్యు. సి. వారు దీనిని అంగీకరించలేదని మంత్రిగారు చెప్పారు. మీడియమ్ ప్రాజెక్టులు చేయటానికి వీలులేదు. అని సి. డబ్ల్యు. పి సి. వారు మాకు రూల్సు పంపించారని మంత్రిగారు తెలియజేస్తున్నారు. పోనీ—ప్రభుత్వం మైనర్ ఇరిగేషన్ స్కీములు అయినా పూర్తిగా చేస్తారా అంటే వాటిని పూర్తిచేయటానికి డబ్బు లేదని చెబుతున్నారు. ఏవో నామకహా కొన్ని తీసుకొంటున్నారు. మదనపల్లెలో కట్టెలమ్మే వారు అడవినుండి కట్టెలు తీసుకువచ్చి, మదనపల్లి కోఆప్‌లో అమ్ముకొని జీవిద్దామంటే—అలా అమ్మేవారిపైన వారానికి వంద కేసులైనా పెట్టాలని అక్కడ ఉన్న ఫారెస్ట్ రేంజర్‌కు ఆదేశాలు ఇచ్చారు. రాళ్లుకొట్టి జీవించేవారు కొంటలు

కొట్టి రాళ్లు తీసుకువచ్చి, ఇండ్లు కట్టేదానికి ఉపయోగిస్తుంటే, మీరు లైసెన్సు తీసుకోవాలనిచెప్పి. వారిపైన కేసులుపెట్టి ఎక్కువగా పెనాల్టీలు వేస్తున్నారు. గవర్నమెంట్ బంజరుభూములను ఎవరైనా నేద్యం చేస్తుంటే, వారిపైన ఎక్కువగా పెనాల్టీలు వేసి, పేదప్రజానీకం నాలుగుగింజలు పండించి బ్రతకటానికి వీల్లేకుండా చేస్తున్నది. ఈ పరిస్థితులలో, గ్రెయిన్ సెంటర్స్‌ను, గంజి కేంద్రాలను స్థాపించటం అవసరమని నేను అభిప్రాయపడుతున్నాను

శ్రీ వి. సన్యాసినాయుడు .— అధ్యక్షా, విశాఖజిల్లాలో వర్షాభావ పరిస్థితులను గురించి పోదరసభ్యులు మనవిచేస్తున్నారు ఇంత వర్షాభావం 70 సంవత్సరాలయినా లోపున ఎవరూ చూడలేదని పెద్దలు చెబుతున్నారు. మొత్తం పూర్తిగా ఎండాకాలంవలె ప్రతిరోజు ఎండ ఉంటున్నదికాని, వర్షాలు ఇంతవరకు ఎక్కడా లేవు మిగతజిల్లాలలోవలె, విశాఖ జిల్లాలోకూడ అత్యధిక పంట దెబ్బతిన్నది. మొట్టమొదట మెట్టపంటలు పోయాయి. తర్వాత,—వరినార్లు పోసే సమయానికి చివ్వ వర్షం పండటంచేత ఒకసారి వరినార్లు పోయటం, తర్వాత అవి పూర్తిగా నాశనం కావటం, మరొకసారి తిండిగింజలు పోయటం అవి కూడ నాశనం అవటం, మరొకసారి కొద్దిగా తిండి గింజలు ఉంటే, అవిపోసి వరిసాగు చేయటం జరిగింది. కాని, తర్వాత వర్షాలు లేకపోవటం వల్ల పూర్తిగా నాశనము అయినది గా. ఆహారశాఖామాత్యులు యీ జిల్లా పర్యాటన చేసి, పరిస్థితులు అవగాహన చేసుకొని తగు చర్యలు తీసుకొంటున్నామని సెలవిచ్చారు. విశాఖ జిల్లా వరదకు, కరువుకు కూడ గురౌతున్నది. దాంతోబాటు యీ సంవత్సరం అధికంగా యీ వర్షాభావం ఏర్పడటంవల్ల రైతాంగం వివరీతమైన నష్టానికి గురౌతున్నారు. ప్రభుత్వ సత్వరం అక్కడ చర్యలు తీసుకోవాలి మొట్టమొదట —భూగర్భజనితమైన జలాన్ని తీసుకువచ్చి పైరులకు ఇవ్వటానికి అవకాశం కల్పించే లాగా ఫిల్టర్ పాయింట్ ఏర్పాటుచేస్తేనే పరిస్థితి కొంత మెరుగు అవుతుంది గోదావరికి పోలవరందగ్గర బారేజ్ కట్టాలనే సూచన ఉన్నది. అందుకు మంత్రిగారు కృషిసల్పి పోలవరం దగ్గర బారేజ్ కట్టించి, ఉభయ గోదావరిజిల్లాలకు నష్టంలేకుండా సముద్రంలోకి పోయే జలాన్ని విశాఖ జిల్లాకు మళ్లిస్తే, అక్కడ ఇరిగేషన్ సౌకర్యాలు ఏర్పడి, ఆ జిల్లా సస్యశ్యామలంగా ఉంటుంది. ఆహారం విషయంలో విశాఖజిల్లా కొరతజిల్లా, అక్కడకు ఆహారం తూర్పుగోదావరి జిల్లానుండి, శ్రీకాకుళం జిల్లానుండి ప్రభుత్వం పరఫరా చేస్తున్నారు కాని పరిగా సరాఫరా జరగకపోవడం వల్ల అక్కడి ప్రజలకు తిండిగింజలు అందక వారు తూర్పు గోదావరిజిల్లా పోయి చాటుగా తెచ్చుకునే పరిస్థితులు ఉన్నవి అక్కడ ప్రభుత్వం నిర్బంధమైన చర్యలు తీసుకొంటే అక్కడి ప్రజలు కటకటలాడిపోతారు. అని మేము మంత్రిగారికి మనవిచేసుకొన్నాము. ప్రభుత్వం సరైనటువంటి సరఫరా చేసేవరకు మేము కఠినమైన చర్యలు తీసుకోమనే భావం వెల్లడిచేసినప్పటికీ, తూర్పుగోదావరిజిల్లా అధికారులు రైళ్లలో విశాఖజిల్లాలోని కూలీజనం తూర్పు గోదావరిజిల్లానుండి తెచ్చుకొనే బియ్యపుమూటలు పట్టుకొని వారిని చాలా ఇబ్బందులు పెడుతున్నారు ప్రభుత్వం సరైన సరఫరా చేసేవరకు నిర్బంధ చర్యలు తీసుకోకుండా ఉండేటట్లు ప్రభుత్వం అక్కడి ప్రభుత్వాధికారులకు ఉత్తర్వులు

ఇచ్చి, ఆ అధికారులు చేసే చర్యలను నిలుపుదల చేయవలసినదిగా ప్రభుత్వానికి మనవిచేసుకొంటున్నాను లెవీ పద్ధతి విశాఖజిల్లాలో అమలుచేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. లెవీ వసూలు చేయవద్దని నేను చెప్పటంలేదు. వంట పండినవారి నుండి కొంత ధాన్యం తీసుకోవటం అవసరమే వాలుగుఅణాల పంటకు మించి పంట పండనటువంటివారినుండి లెవీ వసూలు చేయకుండునట్లు ప్రభుత్వం ఉత్తరువు ఇచ్చినట్లు తెలుస్తున్నది. నాలుగుఅణాల పంట అన్నది—అది కేవలం అధికారులయొక్క అంచనాలమీద ఆధారపడి ఉంటుంది. అధికారులు ప్రాక్టికల్ అనుభవం ఉన్నవారు కాదు. కేవలం అధికారులు థియరిటికల్‌గా అంచనా వేస్తారు నాలుగుఅణాలపంట కంటే హెచ్చుగా పండినదని అంచనా వేసిన వెంటనే వారిని లెవీ ఇవ్వవలసిందిగా నిర్బంధం చేస్తే మంచిదికాదు నాలుగు అణాలు కాకుండా, ఎనిమిదిఅణాలు పంట మడింపు ఉన్నవారిదగ్గర మాత్రమే లెవీ తీసుకోవాలని నేను మనవిచేస్తున్నాను. మెట్ట పల్లపు భూములకు శిస్తుల విషయంలో స్పెషల్ రెమిషన్ ఇప్పించాలి చెరకు యీ సంవత్సరం పూర్తిగా నష్టపడింది. కేవలం నూతుల ఆధారంమీదనే యీ చెరుకు పంట చేస్తారు. వర్షాభావంవల్ల బావులలో నీరు ఇంకిపోవటంవల్ల చెరుకు పంట నష్టమయింది. ఈ సంవత్సరం పంచదార ఫ్యాక్టరీ ఒక వెలకూడ నడుస్తుందనే ధైర్యం, నమ్మకం లేదు. అందుచేత చెరుకు భూములమీదకూడ స్పెషల్‌గా శిస్తు రెమిషన్ ఇప్పిస్తూ, యీ అసనపు శిస్తు నిలుపుదల చేయాలని కోరుతున్నాను నిర్బంధ శిస్తు వసూళ్లను ఆపుదల చేసి, సన్నకారు రైతులకు ఇబ్బంది పెట్టకుండా శిస్తు వసూలు చేయాలి. ఖప్తులు చేసి ప్రజలను బాధించవద్దని, అటువంటి ఉత్తరువులు ప్రభుత్వాన్ని ఇవ్వ మని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

* శ్రీ కె రాజమల్లు (చిన్నూరు) —అధ్యక్షా, అదిలాబాద్ జిల్లా అన్ని జిల్లాల కంటే చాలా వెనుకబడిన జిల్లా. అక్కడ పెద్దపెద్ద చెరువులుగాని, కుంటలుగాని లేవు అయితే అక్కడ బొత్తిగా ఏ పంట లేదనటానికి వీలులేదు. ఒక మాదిరిగా బొన్నపంట అక్కడక్కడ పండే మాట నిజమే. కాని వరి పంట మాత్రం అక్కడి అన్ని తాలూకాలలో, అన్ని ప్రాంతాలలో బొత్తిగా లేకుండాపోయింది. కాబట్టి, ఇపుడు ఏదైతే బొన్నపంట అక్కడ పండిందో, ఆ పంటను వెంటనే పోగుచేసి మాక్సిమమ్, మినిమమ్ ప్రైస్ ఫిక్స్ చేసి, దానిని అమలులో పెట్టటానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదిలాబాద్ జిల్లాలో కొన్ని ఇండస్ట్రీస్ ఎక్కువగా ఉండటంవల్ల అక్కడ ఇండస్ట్రియల్ ఏరియా చెల్లగా ఉంది. అతకంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణాలలో స్టాట్యుటరీ రేషనింగ్ వెడుతున్నారు. ఇండస్ట్రియల్ ఏరియాలలో చాలా యీ లేబర్ అన్‌రెస్ట్ పెరుగుతున్నది. లేని పోయిన ఇబ్బందులు వస్తాయి. అందుచేత లేబర్ ఏరియాస్‌లో ఇన్‌ఫార్మల్ రేషనింగ్ వెడితే బాగుంటుందని, ప్రభుత్వం వెంటనే అందుకు ఏర్పాట్లు చేయాలని నేను మనవిచేస్తున్నాను. మనకు ఒక వైపున కరువు ఏర్పడినపుడు—మొక్కజొన్నలు వేరే ప్రాంతానికి ఎక్స్‌పోర్ట్ చేయటానికి పర్మిట్స్ ఇవ్వబడినవి. అయితే ప్రైవేటు పార్టీలకు ఇవ్వటం మానివేశారు. చాలా మంచివని చేశారు. అయితే, యీ కోఆపరేటివ్ సొసైటీలు ఎక్స్‌పోర్ట్ చేయవచ్చు

నని చెప్పినారట. అదికూడ మానిపించాము, ఇవ్వటంలేదని, వారు ఇపుడే చెప్పి నారు. 10 వేల టన్నులలో ఇప్పటికి 5 వేల టన్నులు—పోయినా మిగిలిన ఐదు వేల టన్నులు అయినా నిలిపి వేయబడినందుకు నేను చాలా సంతోపిస్తున్నాను.

మైనరు ఇరిగేషను సోర్సెస్ అన్నిటిని నిర్మించుకుంటే యీనాడు ఇబ్బంది రాకుండా వుండేది. గత రెండు సంవత్సరాలనుంచి మైనరు ఇరిగేషనుగురించి మంత్రిగారు ప్రాముఖ్యత యిస్తున్నారు. చిన్న చిన్న చెరువులు, కుంటలు అనేకం వున్నాయి, వాటిని వెంటనే రిస్టోర్ చేయడానికి ప్రభుత్వం డబ్బు ఖర్చు చేస్తే,వచ్చే రోజులలోనైనా యిబ్బంది వుండదు పెద్ద ప్రాజెక్టువల్ల మీడియం ప్రాజెక్టులవల్ల, ఫలితం వెంటనే రాదు. మొదటి రెండు ప్రణాళికలలో మైనరు ఇరిగేషనుకు ఇంపార్టెన్స్ యిచ్చినట్లయితే యిబ్బంది వుండేదికాదు. కరువు వుండేది కాదు ఆదిలాబాదు జిల్లాలో పాతకాలపు చెరువులు వున్నాయి. వాటికి ఇన్వెస్టిగేషను చేయించి వెంటనే రెస్టోర్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇండస్ట్రియల్ ఏరియా అయిన బెల్లంపల్లి, కాగజ్‌నగర్ కోల్ ఏరియాలలో పీలయినంత త్వరగా ఇన్‌ఫార్మల్ రేషనింగు పెట్టాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను

(శ్రీ కె. లక్ష్మీనరసింహారెడ్డి (వర్ధన్నపేట) —అధ్యక్షా, అనావృష్టి కారణంగా మన దేశంలో ఎంతో క్లిష్టమైన క్షామం ఏర్పడింది శరీరంలో ఏ అవయవానికి నొప్పి కలిగినా శరీరమంతకూ బాధ కలిగేటట్లే, రాష్ట్రంలో క్షామ పరిస్థితివస్తే అది దేశానికింతకూ కూడ వచ్చినట్లే ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొడానికి ప్రభుత్వము, రైతులు కూడ కలిసి సమిష్టిగా ఎంతో చేయవలసి వుంది. ప్రభుత్వం చేయవలసిన పనులగురించి నేమ కొన్ని సూచనలు యిస్తున్నాను. రైతులకు శిస్తు రెమిషను యివ్వాలి, తక్కావిల వసూలు ఆపుదల చేయాలి, ఇక ముందు తక్కావిలప్పులిచ్చే ప్రొసీజరు సులువు చేసి,యివ్వడం సబ్సిడీ వెల్స్ ఇండివిడ్యువల్‌గా యివ్వడంకంటె అవకాశం వున్నచోట ప్రభుత్వమే బావులు త్రవ్వి ఎలక్ట్రిక్ మోటార్స్ పెట్టి, లిఫ్టు ఇరిగేషను చేయించి—ఒక్కొక్క బావి ద్వారా 30-50 ఎకరాలు కాస్ట్ చేయించడానికి పంచాయతీలకో, కో ఆపరేవ్స్‌కో అప్పజెప్పి రైతులకు సౌకర్యాలు కలుగజేస్తే బాగుంటుంది రైతుల దగ్గరనుంచి ధాన్యం నిర్భంధంగా వసూలు చేయడంకంటె వారికి కొంత డబ్బు ఎక్కువ యిచ్చి సంతోషపూర్వకంగా వుండేటట్లు చేస్తే బాగుంటుంది బియ్యం యిచ్చినా తీసుకొనే ఏర్పాటు చేయాలి చెరుకు మిల్లులు, పొగాకు ఫ్యాక్టరీలు రైతులకు అడ్వాన్సు చేసినట్లుగా ప్రభుత్వం అడ్వాన్సు యిచ్చి ధాన్యం తీసుకుంటే బాగుంటుంది రైతులే సంతోషంగా ధాన్యం తెచ్చి అప్పచెప్పేటట్లు చేసేటట్లయితే ఫుడ్ కార్పొరేషనుకుకూడా ఖర్చులు తగ్గుతాయి. అడ్వాన్స్ యిస్తే మూడు నాలుగు నెలలస్వల్పవధి వడ్డీమాత్రం పోతుంది, అంతకంటె నష్టం ఏమీలేదు. ఇట్లా వీలు కాకపోతే రైతులకు ఎరువులు యివ్వడానికి-ఆ మేరకైనా వారిదగ్గరనుంచి ధాన్యం తీసుకుంటే బాగుంటుంది ఈపని పంచాయితి సమితుల ద్వారానైనా, కో-అపరేటివ్ సొసైటీల ద్వారానైనా, గ్రామ పంచాయతీలద్వారా నైనా,

తహశీలుదారు ద్వారానైనా చేయించవచ్చు. ప్రజలకు ఇచ్చేబియ్యంలో కొత్త, పాత తారతమ్యంలేకుండా చేస్తున్నారు రెండింటికి ఒకేధరవుంది. పాతవాటికి కొత్తవాటికి ధరలలోను, రుచిలోనుకూడ తేడా వుంటుంది. ఇప్పుడు మధ్య దళారీలు బ్లాక్‌మార్కెట్ చేయడానికి అవకాశం కలుగుతోంది. ఈ విషయమై వరంగల్ జిల్లాలో జిల్లాపరిషత్తు, కలెక్టరుగారు, ఎమ్మె ఎల్. ఏలు ఎం. ఎల్. సి లు, సమితి ప్రసిడెంట్లు అందరూ కలిసి రిజల్యూషను చేసి ప్రభుత్వానికి పంపించారు. దానిని తు చ. తప్పకుండా సత్వరచర్యలు తీసుకొని అమలు చేయిస్తే ప్రభుత్వానికి, ప్రజలకుకూడ సౌకర్యంగా వుంటుందని మనవిచేస్తున్నాను. వ్యవసాయ కూలీలకు పనులులేకపోతే అనర్థాలకు అవకాశం వుంటుంది. వారికి కరువు పనులు ఇరిగేషనులోను, రోడ్డు వేయడంలో కల్పించి తిండి దొరికే అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి ఉన్నచోట బావులపై కావాలని ఎంతమందిఅడిగితే అంతమందికీ, అవసరమైతే అదనంగా ఒకటిరెండు పోల్స్ వేసి అయినా కరెంట్ సప్లయిచేస్తే బాగుంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

(శ్రీ) డి. వి. రమణారెడ్డి (దర్శి):—అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో దర్శి తాలూకా చాలా దుర్భిక్షానికి గురిఅయింది. చాయలసీమ కరువుఅని చెబుతూ వుంటారు. దర్శికూడ మార్కాపుర్ సమీపంలో వుండేటటువంటిది. ఈ సంవత్సరమే కాకుండా అక్కడ రెండుమూడు సంవత్సరాలకొకసారి కరువునచ్చే పరిస్థితి వుంటోంది అక్కడి భూములు బీదభూములు పుష్కలంగా పంట పండినప్పుడుకూడ 6 మాసాల గ్రాసానికి సరిపడకుండ పండదు. దర్శి తాలూకాయేకాకుండా, రాష్ట్రం మొత్తంమీద కరువుపరిస్థితులు వున్నట్లు అందరూ చెబుతుంటే ఇది ఒక ఘోషగా వుంది. ఇంతకుముంది వాసుదేవరావుగారు దేశంలో నక్కలు కూస్తున్నాయి, అందువల్ల అరిష్టంఏర్పడింది అన్నారు, రైతులు వర్షంపడటం లేదేమిటని అడిగితే పండితులు వరుణదేవుని భార్య అలిగి వెళ్లిపోయినట్లు, ఆమెను వెతుక్కుంటూ వరుణదేవుడు వెళ్లినందువల్ల వర్షం కురిపించడం మరచిపోయాడు అదేవిధంగా అంటున్నారు. ప్రజలు ప్రభుత్వం యిచ్చినా లేక ఏ అప్పోసప్పో చేసి బ్రతకడానికి చూస్తున్నారుకాని పశువుల ఘోష వైప్పడానికే అవకాశంలేదు. పశువులకు నీరులేదు. మేతలేదు. పెద్ద వాళ్లు 50-60 సంవత్సరాలుగా యిలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని చెబుతున్నారు. కొన్ని పంటలుపండి. కొన్ని పంటలు పండకపోవచ్చు కొన్ని సంవత్సరాలలో, అప్పుడుకూడ కరువువచ్చింది అనుకుంటాము. ఇప్పుడు ఒక్క పంటకూడ పడలేదంటే ఇటువంటి దుర్భిక్షం ఎప్పుడూ ఏర్పడలేదు అంటున్నారు. మా తాలూకా, పొదిలి, కనిగిరి తాలూకాలలో ఎప్పుడూ కరువే. జిల్లా కలెక్టరు వచ్చి పర్యటన చేశారు వారు వాస్తవస్థితి గమనించారు. వారు రాకుండా క్రింది ఆఫీసరులు వచ్చి వుంటే ఫామిన్‌కోడ్‌లో వున్న ప్రకారం చూచి కరువులేదని, పంటలు పండాయని వ్రాయడం జరిగివుండెది. కాని వారే స్వయంగా చూడడం వల్ల న్యాయంగా రిపోర్టుఇచ్చి డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్ క్రింద యీ మూడు తాలూకాలు చేర్చడం కీడులో మేలు అని సంతోష

పడుతున్నాము. ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే కొంత మంది డెల్టా ప్రాంతాలలో కూలినాలి చేసుకోడానికి పోతున్నారు. రైతులు విచారం అనుకోకుండా కూలికి పోతారు ఈ పరిస్థితులలో కాని పశువులు వుంటాయి, యీ జంజాటం వదిలించుకు వెళ్లడానికి వీలులేక పస్తులతో వుంటున్నాడు. ప్రభుత్వం వెంటనే అహారధాన్యాలు, పశుగ్రాసం కూడ సప్లయిచేయించి అదుకోవాలి. ప్రభుత్వం ఇప్పుడు అన్ని విధములైన పన్నుల వసూలుకూడ ఆపు చేయాలి. మెట్ట మాగాణి భూములకు కూడ రెమిషను యిప్పించాలి. లేని పద్దతి ఒకటి పెట్టారు. పండని చోటకూడ ఆఫీసరులు వెళ్లి కష్టపెట్టడానికి అవకాశం వుంది. అట్లా లేకుండా, లెవి పద్దతి లేకుండా చేయాలని ప్రార్థిస్తు విరమిస్తున్నాను.

శ్రీ కె నాగయ్య (గుంటూరు-1) —అధ్యక్షా, గుంటూరు జిల్లాలోని ఆహారపరిస్థితి గురించి నేను మాట్లాడతాను కంట్రోలు వచ్చినప్పటినుంచి యీనాటి వరకుకూడ అక్కడ కంట్రోలు రేటుకు బియ్యం దొరకడంలేదు. బ్లాకు మార్కెటు విచ్చలవిడిగా జరుగుతుంది గుంటూరు జిల్లా హెడ్ క్వార్టర్స్ సీటు ఆఫ్ ది గవర్నమెంట్. అయినప్పటికి అక్కడ పట్టుకొనేవారు లేరు. ప్రభుత్వం ట్రక్స్ వున్నాయి వారుకూడ బియ్యం సప్లయి చేస్తున్నారు. రైస్ డిపోలకు సప్లయిచేసే బియ్యం తినడానికి పనికిరావు. హైదరాబాదులో సప్లయి చేస్తున్న బియ్యం విశ్వనాథంగారు, పిల్లలమర్రి వెంకటేశ్వరులుగారు మచ్చుకు చూపించారు అలాంటి బియ్యం అక్కడకూడ వున్నాయి. ఈనాడు వెళ్లి చూచినా ఆ బియ్యంలో మట్టిగడ్డలు, నూకలు, రాళ్లు రాళ్లబొడి, పురుగులు, తుట్టలు వుంటాయి. ఆ బియ్యం కొనేవారు లేరు. రెండు కిలోలు మాత్రమే యిస్తానన్నవి యీ మధ్యన 5 కిలోలు చేశారు. 5 కిలోలు అన్నా మంచి బియ్యం యివ్వరు. ఈనాడు గుంటూరులో ధరలు చూస్తే దొళవా బియ్యం కంట్రోలు రేటు 45 రు.లు అయితే 50 రు లకు అమ్ముతున్నారు. అమ్మక్కల్లు కంట్రోలు రేటు 45 రు.లు అయితే 55-56 రు.లకు అమ్ముతున్నారు. మూక సన్నాలు కంట్రోలు రేటు 57 రు లు అయితే 80 రు. లకు అమ్ముతున్నారు. కిచిడిలు 60 రు.లు అయితే 80 రు లకు అమ్ముతున్నారు. బ్లాకు మార్కెట్టు రేటు 74 కె. జి ల బస్తాకు 8-9 రు ల నుంచి 14-20 రు. ల వరకు ఎక్కువగా వుంది మినుములు 70 రు లు, కందులు, పెసలు 90 రు. లు సెనగపప్పు 125 రు లు వుంది మిర్చి 300 రు. లు వుంది. పది కిలోల వేరు సెనగ నూనె అక్టోబరు నెలలో 26 రు లు వుంటే, నవంబరులో 33.25 రు. లకు పెరిగింది. నవ్వుల నూనె పదికిలోలు అక్టోబరులో 80 రు. లు వుంటే నవంబరులో 38 రు లు కు పెరిగింది. ఆముదం అక్టోబరులో 18 రు. లు వుండేది 23 రు లకు పెరిగింది. కొబ్బరినూనె 15 కిలోలు అక్టోబరులో 84 రు. లు వుంటే నవంబరులో వంద రూపాయలకు పెరిగింది. ఈ విధంగా ప్రతి వస్తువు ధరకూడ పెరిగింది మిర్చి వంద కిలోలు అక్టోబరులో 250 వుండేది 350 రు. లకు పెరిగింది ధనియాల ధర సంగతి చెప్పనే అక్కరలేదు. గుంటూరులో ఆహార పరిస్థితి చాల తీవ్రంగా వుంది. రైస్ డిపోల

వారిని, మిల్లర్సును కూడ పాక్ దురాక్రమణవుంది, మీరు యీ విధంగా ఎక్కువ ధరలకు అమ్మితే ఎట్లా అని మేము అడిగితే వారు మేము దేశసేవ చేయడానికి ఇక్కడ లేము. మేము అమ్ముకోడానికి వున్నాము. ప్రభుత్వం మాకు ఏమీ యివ్వడం లేదు ప్రభుత్వము నెలకు ఒక సారి నాలుగైదు బస్తాలు యిస్తే అది ఎవరూ కొనడం లేదు. మేము కూడ బ్లాకు మార్కెటులో తెచ్చి అమ్ముకోవలసి వస్తోంది అంటున్నారు వారు. భీమవరం, ఏలూరు, విజయవాడలనుంచి ప్రభుత్వోద్యోగులందరికీ లంచాలుయిచ్చుకుంటూ తెచ్చి ఇక్కడ అమ్మాలి కాబట్టి వారు కంట్రోలు ధరకు అదనంగా పది, ఇరవై రూపాయలు వేసికొని అమ్ముతున్నారు. మిల్లరులు రోజుకు 800 బస్తాలు కొంటారు అయితే, వంద బస్తాలే ఆడించి నట్లుగా వ్రాస్తారు. బ్లాకు మార్కెటులో అది అమ్ముతారు, బిల్లులు యివ్వరు. సేల్సు టాక్సుకూడ ఎగగొడతారు. ఇది జిల్లా కలెక్టరుతో సహా అందరికీ తెలుసు. కాని యాక్షను తీసుకోరు ఆలనాపాలనావుండే పరిస్థితి లేదు. అన్ని టిలో కూడ దోపిడీ చేసే పరిస్థితే వుంది. తెల్లచొక్కా వేసుకున్నవారు వెడితే బియ్యం లేవంటారు రూల్సు తెలుసునని, ఏదో చేస్తారని భయంతో ఆ పురుగు పట్టిన బియ్యం చూపిస్తారు మీ యిష్టం వచ్చిన రేటు వేసుకోండి, యిస్తాము అంటే యిస్తారు తప్ప లేకపోతే బియ్యం దొరకడం లేదు. మొన్న ఒకరిని అరెస్ట్ చేశారు. ఒకటిరెండు బస్తాలు బ్లాకు మార్కెటులో అమ్ముకునేవారిని అరెస్టు చేశారు. దాని మీద ఆ ఊరిలోని వారంతా సమ్మె చేశారు ఊరులో రెండు రోజులు బియ్యం లేకుండా పోయింది నేను పుట్టినప్పటినుంచి యీనాటి వరకుకూడ రాయలసీమలో కరువుఅని వింటూ నేవున్నాము. వినుకొండలో కరువు. ఉదయగిరిలో కరువు కనిగిరిలో కరువు అని వింటున్నాము. అధికారంలోకి రాబోయేముందు ప్రత్యేకమైన పథకాలు వేసుకొని కరువు నివారణ చర్యలు తీసుకుంటామని చెప్పాము. అప్పటినుంచి ఇప్పటివరకు ఒకే ప్రభుత్వంవుంది. కాని కరువుకూడ అట్లాగేవుంది.

శ్రీ కె. శాంతయ్య (పాలేరు):—అధ్యక్షా, ఈనాటి మనరాష్ట్రంలోని కరువుపరిస్థితి మన ప్రభుత్వం పరిశీలిస్తూనేవుంది. ఖమ్మంజిల్లాతో బాగాకరువు పర్వ డింది. ఖమ్మంజిల్లాకు ఏకైక నాయకులైన వెంగళరావుగారు ఆన్ని గ్రామాలు కూడ మా జిల్లాలో పర్యటించారు. వారు ఏ గ్రామాలలో ఎంత పంట దెబ్బ తిన్నది, ఏ గ్రామాలలోని రైతులకు ఏ సహాయంచేస్తే యీ పరిస్థితిని ఎదు ర్కొగలుగుతామని ఒకరిపోర్టు ప్రభుత్వానికి అందించిన వెంటనే ఆంధ్ర ప్రభుత్వం వెంటనే రెవిన్యూశాఖా మంత్రిగారిని అక్కడకు పర్యటనకు పంపించారు. వారి పర్యటనలో నిరహస్తముతోకాకుండా లక్ష రూపాయల కాజ్యాలిక సహాయం చేశారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. కాని యీ ఒక్క లక్ష రూపా యలతో ఏ ఒక్కరోజుకూడ పనిజరగదు. ప్రతి బ్లాకులోకూడ కరువు పనులు ప్రారంభించాలి. మైనరు ఇరిగేషను, విద్యుచ్ఛక్తి, వ్యవసాయానికి సంబంధించిన పనులు ప్రారంభిస్తే యీ గడ్డు పరిస్థితిని ఎదుర్కుంటాము. రోడ్డులు, బిల్డింగుల పనులు కరువు పనులుగా చేస్తే ప్రజలకు ఎక్కువ ఉపయోగం వుండదు. ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవాలంటే వ్యవసాయాన్ని అభివృద్ధిచేయాలి. వ్యవ

సాయాభివృద్ధి కావాలంటే కుంటలు బాగుచేయాలి, చెరువులు బాగుచేయాలి, Lift irrigation schemes అమలు చేయాలి. మా జిల్లాలో 18 lift irrigation schemes వస్తాయని ప్రజలు ఆశించారు 6 technical objections పెట్టారో కాని ఇప్పుడు మూడు మాత్రమే వస్తాయని అంటున్నారు, పది lift irrigation schemes శాంక్షన్ అయితే మా జిల్లాలో ఎటువంటి కరువువచ్చినా ఎదుర్కొడానికి సిద్ధంగా ఉంటారు. లక్ష ఎకరాలకుపైగా సాగుచేసుకోడానికి ముందుకు వస్తున్నారు. మా జిల్లాలోని రైతులు చదువు సంధ్యలు ఎక్కువలేకుండా వ్యవసాయమే నిత్యకృత్యంగా పెట్టుకని జీవించేవారు. ఇటువంటి స్కీములు ఆలస్యం లేకుండా జరిపితే ముందుకువస్తాయి. ఈ స్కీములకు కొన్ని అభ్యంతరాలు పెట్టారు ఎలక్ట్రిసిటీ దూరంలో ఉంది అంటున్నారు. ఎలక్ట్రిసిటీ దగ్గరలో ఉన్న కొన్ని గ్రామాలకుకూడా ఇవ్వలేదు, నా నియోజకవర్గంలో హైదర్ సాయిపేట గ్రామంలో ఎలక్ట్రిసిటీఉంది. అక్కడ lift irrigation scheme ఉందని ఆశించారు అక్కడ కూడా ఈ సారి ఇవ్వడంలేదని తెలిసినది. ఇంకా కొన్ని గ్రామాలలో మునేరుమీద lift irrigation scheme అమలుచేస్తే నీరు వృధాకాకుండా వ్యవసాయం ఎంతో అభివృద్ధి అవుతుంది రైతులకు ఇచ్చే కరెంటుకు తక్కువ charge కావాలి. నెలనెలకు బిల్లుచెల్లించే విధానం ఆపుచేస్తే బాగుంటుంది. రైతులకు పంటవచ్చినపుడు కరెంటు బిల్లు చెల్లించేటట్లు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. అడంబరాలకు పంకాలు పెట్టుకోడానికి వెలుతురుకు ఎలక్ట్రిసిటీ వాడడంకంటే వ్యవసాయానికి వాడడం చాలా అవసరం. రైతులకు ఉపకరించేది కాబట్టి current charge తక్కువరేటుకు రైతులకు సరఫరాచేసి కనీసం సంవత్సరానికి ఒకసారో రెండుసార్లో బిల్లు కట్టించే అవకాశం కలిగిస్తే వ్యవసాయాభివృద్ధి ఎక్కువ చేసుకోడానికి వీలుంటుంది. చవుక డిపోల విషయం మనవి చేస్తున్నాను. 6 towns లోనో చవుక డిపోలు పెట్టడంవల్ల ప్రజలందరికి అందుబాటులో ఉండవు, వాటిని ప్రతి గ్రామంలోను గ్రామపంచాయతీ ద్వారా కాని సొసైటీద్వారాకాని అంతగా వీలుపడకపోతే V L W. Headquarters లో కాని పెట్టించి ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చేయాలి. కాయకష్టంచేసి రూపాయి సంపాదించుకున్నవాడు town కు చవుకడిపోకు వెళ్లాలంటే ఒకరోజు waste అయిపోతుంది, ఎక్కడ పనిచేస్తున్నారో అక్కడే కూలి గిట్టేటట్లు ధాన్యం వారికి సరఫరా అయ్యేట్లు చేస్తే పేదప్రజానీకానికి ఉపకరిస్తుంది, కరువు పనులు ద్వారా లేబర్ కు పని దొరుకుతుంది. పనిపాటలు లేక వ్యవసాయం దెబ్బతిన్న రైతులు ఎంతోమంది ఉన్నారు. పేరుగా రైతులుగా ఉంటున్నారేకాని వారి కుటుంబాలతో ఎన్నో చిక్కులున్నవారున్నారు. వారికి ప్రభుత్వంవారు తక్కువ వడ్డీతో అప్పుల సహాయంచేసి తిండి ధాన్యం, పశుగ్రాసం కలిగిస్తారని మనవిచేస్తున్నాను. మాదారం గ్రామంలో ఎప్పుడూ చెరువు ఎండిపోయేదికాదు దానికిందపొలాలు తక్కువగా ఉన్నాయి దానికి ఒక కాలువకావాలని 1956 నుంచి రైతులు ఎన్నో మెమొరాండాలు పెట్టుకున్నారు. ఆకాలువ శాంక్షన్ కావడానికి చిన్నచిన్న తిరిగేవుళ్లపెట్టి రైతులకు ఆ కాలువ సక్తై చేయలేక పోతున్నారు. అది ఇప్పిస్తే అయిదారువందలు ఎకరాలు సాగులోనికి వస్తుంది ఎక్కువ ధాన్యం

వండించడానికి వీలుంటుంది. ఈ చిన్న మనవిని అంగీకరించి రైతులకు త్వరగా సహాయం అందజేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

(శ్రీ) కె. సైదయ్య :—అధ్యక్షా, అధికవర్షము కురిసినది. విడవకుండా చాలా వర్షముకురిసినది. కురిసినదేకాని కుంటలు తెగిపోవడం, చెరువులు పోవడం—దానితో 10, 12 గ్రామాలు దెబ్బతిన్నాయి. కొడగండ్ల, రాయవరం, కాచారం—అన్ని చోట్ల గండ్లు పడ్డాయి. పంటలులేక బాధలుపడుతున్నారు. నిమ్మనపోలు, పిడిచేడు, ఏపేడు గ్రామాలు చాలా దెబ్బతినిపోయాయి. ఆనకట్టలు గురించి చెప్పడం చాలా ముఖ్యమైన విషయం. ఎలక్ట్రిసిటీ ముఖ్యమైనది. వర్షాకాలువలు వచ్చినట్లయితే బీదహరిజనులు, గిరిజనులు మెట్టపంటలు పండేభూములలో తరిచేసుకుని బ్రతుకుదామని చూస్తున్నారు. పోయిననెల 15 వాడు P. W. మొదీన్‌సాబ్, సూపర్‌వైజర్ అప్పాజీసాబ్ వచ్చారు. ఆనకట్టకు పోయాం. రాచకట్టకు నేనుకూడా పోయాను. గండ్లు మరమ్మత్తుకు పనియిస్తే అక్కడ బ్రతుకుతారని కోరుతున్నాను. ప్రభుత్వానికి ఉపయోగంగా ఉంటుంది; పేద ప్రజలు బ్రతకడానికి సౌలభ్యంగా ఉంటుంది. చిన్న గండ్లుమ మందోబస్తు చేయించాలి నేను రివెన్యూ మంత్రిగారిని పేదలు సాగుచేస్తున్న భూమికి పట్టాలు ఇప్పించాలని కోరుతున్నాను. ఇంతటితో నేను సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) వై. పెద్దయ్య (దేవరకొండ) :—అధ్యక్షమహాశయా, ఈ సంవత్సరం మా దేవరకొండ పరియాలో ప్రథమ దశలో ఒకటి రెండు వర్షాలు తప్ప పెద్ద వర్షాలు లేనందున తాలూకా మొత్తంలో జొన్న, సజ్జ అంతా పూర్తిగా దెబ్బ తిన్నది. అక్కడ ఆముదాలవంట రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో వందకాడి భూమ్లు పండే పరియాలో విత్తనాలకి వెళ్లకుండా పోయింది. ఈ మధ్య రివెన్యూ మంత్రిగారు మా తాలుకాలో తిరిగినారని విన్నాము. వారు పేకరించారని అనుకుంటాను. వరిపంట తెలంగాణాలో వర్షాలు లేనందున అనేక తెగుళ్లువచ్చి రూపాయకు పదణాల పంట వండినది. ఒకటే ఒక దండి ప్రాజెక్టు ఉంది. 18 వేల ఎకరాలు పండేది. ఆ ప్రాజెక్టు క్రింద ఈ సంవత్సరం పదణాల పంట మాత్రమే పండినది. ఎరువుల నష్టమేలేనందున గతసంవత్సరం పంటకంటె చాల తక్కువ పంట పండినది. అటువంటినందర్భంలో లెవీ పద్ధతి రైతాంగానికి చాలా నిర్భంధంగా ఉంది. లెవీ విధానాలు చాల తప్పు. రైతాంగం కార్పొరేషను పద్ధతి పెట్టాలని కోరుతున్నారు. దండి ప్రాజెక్టును అదమపు కిస్తు నందర్భంలో రెండవరకంలో పెట్టినారు. లెవీకి ఈ మొదటిరకంలో పెట్టినారు. అది చాలతప్పు. లెవీకికూడా రెండవరకంలోనే చేర్చాలని రైతాంగం కోరుతున్నారు. ఈ మధ్య పలుగు రైదుగురు నలభై యాభై ఎకరాలున్న పెద్ద రైతులను కలిశాము లెవీ విధానం ఎందుకు యిట్లా పెట్టారు, నాకు 20 ఏండ్లుల్ల పెట్టినారు వేను జీవ పుట్లు అమ్ముకుంటాను నాదగ్గర ఎక్కువ తీసుకోకుండా చిన్న రైతులను బాధించడం ఎందుకు, వారిని మినహాయించాలని అన్నారు. లెవీ వద్దతికాకుండా కార్పొరేషన్ పద్ధతిపెట్టి ప్రతిగ్రామంలో సెంటర్ పెట్టి పెద్ద ఎజెన్సీ ద్వారా ధాన్యం సేకరిస్తే పంటలకొద్ది ప్రభుత్వానికి వచ్చే అవకాశమున్నది. అది ప్రభుత్వానికి తెలియదుగా వసూల్ పట్వారీలు తహసీల్దారు లెక్కలు వ్రాయడం పని వేస్తు

అవుతుంది. ప్రభుత్వం కార్పొరేషను వద్దతిపెట్టి ఏజెంట్లద్వారా ధాన్యంసేకరిస్తే మంచిగా ఉంటుందని పెద్ద రైతులు సలహాయిచ్చినారు. ఆ సలహాబాగుంది. చిన్న రైతులను మినహాయించాలని కోరుతున్నాను అధికాహారోత్పత్తి సందర్భంలో ఎరువులను సప్లైచేయడంలో ప్రభుత్వం విఫలమైనదని చెప్పకతప్పదు చెట్టుపుట్టలేని మసూరు భూములను దున్నడానికి పేదలకు అవకాశం కల్పించాలి. అదేవిధముగా మెట్టభూములను మాగాణి భూములుగా మార్చడానికి అవకాశాలున్నాయి. నదులకు ఆనకట్టలువేస్తే అధికాహారోత్పత్తి సాగించడానికి అనేక అవకాశాలున్నాయి. పెద్దభూస్వాముల కంచెలు క్రిందఉన్న భూములను భూసంస్కరణ పద్ధతిలో కొంత సేకరించి దున్నుకొనడానికి పేదలకు యివ్వడానికీ ప్రభుత్వం తలపెట్టాలి ఒక చిన్న విషయం మాత్రం చెప్పిచాలిస్తాను. మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి బోర్డరులో క్రాగడానికి మంచినీళ్లు లేవు. దానిని అభివృద్ధి చెందిన తాలూకాగా చేర్చారు. అక్కడ ఘోర పరిస్థితి ఉంది. అక్కడ పంటలు పండినట్లు లెక్కలు వ్రాశారు. కల్వకుర్తి తాలూకా అచ్చంపేట బార్డరు గ్రామాలలో మంచి నీళ్లులేవు. మేడలమ్మ చెరువు గత సంవత్సరం ప్రభుత్వ దృష్టికి తెస్తే మంజూరుచేశారు. ఎస్టిమేటయినది దీనిపని మొదలుపెట్టించాలి. అక్కడవున్న జనానికి పనికల్పించాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎ. రంగారెడ్డి (నగరం) — అధ్యక్షా, ఆంధ్ర జిల్లాలలో రాయలసీమ ఎలా అయితే కరువుకాటకాలకు గురిఅవుతుందో తెలంగాణా జిల్లాలో నల్లగొండ జిల్లా ఆమాదిరిగా అప్పుడప్పుడు కరువుకాటకాలకు గురిఅవుతుంది. మనకు తెలుసును. నల్లగొండ జిల్లా ఎందు కొరకు ప్రాముఖ్యత చెందినదంటే గుట్టలు రాళ్లు రప్పలు వీటికిమాత్రం ప్రఖ్యాతిచెందినది. ఆ రాళ్లు రప్పలు ఉండి నాగార్జున సాగర్ నిర్మాణం జరుగుచున్నది. నల్లగొండ అంటే ప్రపంచంలో పేరుతెలియని వారు లేరు. ఎందుకంటే నల్లగొండ జిల్లాలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాగార్జున సాగర్ నిర్మాణం అవుతోంది కాబట్టి నల్లగొండ జిల్లా అందరికీ తెలుసును. కాని నల్లగొండ జిల్లా మాత్రం అప్పుడప్పుడు తరచుగా కరువు కాటకాలను గురిఅవుతున్నది. అక్కడ పెద్ద ఏర్లు లేకున్నా కృష్ణానది పారడంవల్ల అక్కడనే ప్రాజెక్టు కట్టడము మేము ప్రభుత్వం దగ్గరకు వచ్చి ఏదయినా అభివృద్ధి కార్యక్రమాలు అనకట్టలు ప్రాజెక్టుల విషయం చెబితే అయ్యా నల్లగొండకు ఏమితక్కువ నాగార్జున సాగర్ లాంటి పెద్ద మహా ప్రాజెక్టు నల్లగొండ జిల్లాలో కడుతున్నాం అంటారు. కొద్ది ప్రాంతానికి మాత్రం ఆనీరు వస్తుంది సంతోషం. ప్రపంచం అంతా సంతోషపడిన తరువాత మేము కూడా సంతోష పడతాము. కాని యిప్పుడు కరువుగురించి ఆందోళన ఉన్నది ప్రభుత్వం చేయవలసిన కర్తవ్యం ఏమిటి? కరువువచ్చింది. రమ్మంటే వచ్చిందికాదు. ప్రభుత్వం రమ్మనలేదు కరువుని వరుణదేవునికి యిష్టంలేకపోయింది. వర్షాలు లేకపోయాయి, కరువువచ్చింది. కరువు నివారణ కొరకు మన ప్రభుత్వం చేయవలసిన కర్తవ్యం ఏమిటంటే ఏ జిల్లా వెనుకపడినదో ఏ జిల్లాలో నదులు ఎక్కువగా జరుగలేదో ఆంధ్రప్రదేశ్ map ముందర పెట్టుకొని మంత్రివర్గం కూర్చుని ఏప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని ఒక ఎర్ర సిరామార్కు పెట్టి ఆప్రాంతంలో కనీసమైన అభివృద్ధి

కార్యక్రమాలు జరపాలి అట్లా జరగపోతే బాధపడతాం శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి గారికి నల్లగొండ జిల్లాపైన పరిపూర్ణమైన ప్రేమఉంటే తప్ప మేము బ్రతకడంకష్టం. అక్కడ పవూరు ఆనకట్టకు లక్ష యిరవై అయిదు రూపాయలు ఎస్టిమేటయినది. శాంక్షను కావాలంటే ఎర్రమంజిల్ లో ఉంది శాంక్షను కాలేదు కనీసం ఆనకట్ట పని నడుస్తూంటే చుట్టుప్రక్కలు అయిదారు గ్రామాలలో కూలీలు బ్రతకడానికి అవకాశంఉంది. రావులపెల్లి చెరువునుండి అనవసరంగా వ్యర్థంగా నీరు పటిలో పడుతోంది. పూర్వకాలంలో కాలువ తీసినారు పూడిపోయింది. ఆ కాలువ తీస్తే కుక్కడం చెరువు సంపూర్ణంగా జలమయమై పడి గ్రామాలు సస్యశ్యామల మవుతాయి. దయచేసి ఇరిగేషనుశాఖ మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే రావులపల్లి చానేల్ కుక్కడం చెరువువరకు తీసుకొనిపోతే 20 గ్రామాల జనాభా సంతోషిస్తారు మాబాధలు నివారణ అవుతాయి. ఆ feeding channel గురించి ఆలోచించాలని కోరుతున్నాను గొట్టిపర్తి దగ్గర ఆనకట్ట ఉంది. మంజూరైనది. కాని ఆర్డరు యివ్వడంలో జాప్యంజరుగుతున్నది. లేపు నల్లగొండ జిల్లా వ్యవహారాలు ఆలోచిస్తారని మంత్రిగారు చెప్పియిచ్చారు ఈ సందర్భంలో చీఫ్ ఇంజనీరు గారు immediate గా శ్రద్ధ తీసుకోవాలని ఆర్డరు యివ్వాలని కోరుతున్నాము, కరువువచ్చింది, శిస్తులు రెమిషను యిస్తాంఅంటున్నారు. కలెక్టరు రిపోర్టులో నల్లగొండ జిల్లాలో సూర్యాపేట హుజూరునగర్ కాస్త మెరుగు ప్రాంతం అన్నట్లు వినికిడిఉంది. సూర్యాపేటలోకాని, హుజూరునగర్ లోకాని అన్ని తాలూకాలలోను ఒకే మాదిరి వర్షాలు కురిసినవి కాబట్టి కరువు అన్ని ప్రాంతాలలోను వున్నది. నల్గొండజిల్లాలో వర్షాలు లేవు కాబట్టి కరువు ప్రాంతముగా ప్రకటించాలని రెవెన్యూ మినిష్టరుగారిని కోరుతున్నాను. Electricity తహశీల్దారు వచ్చి 5 గ్రామాలవారు రు. 5000 లు loan ఇస్తే వారికి కరెంటు ఇస్తామని చెప్పారు. అప్పుడు 20 గ్రామాలవారు 5 వేల చొప్పున loan ఇచ్చారు. తహశీల్దారు 2, 3 రోజులలో లక్ష రూపాయలు వసూలు చేసుకుని సూర్యాపేట చేరుకొన్నారు. ఇంతవరకు ఆ 20 గ్రామాలపైపు ప్రభుత్వముగాని, Electricity Department వారుగాని తలకాయ ఎత్తిచూడలేదు. 5 వేల రూపాయలు ఒక్కొక్క గ్రామం నుంచి తీసుకొని వెళ్ళకపోతే మేముకూడ ఇతర గ్రామాలవారివలెనే ఎప్పుడో వస్తుందని అనుకొంటూ వుండేవారము లక్ష రూపాయలు తీసుకొని ఇంతవరకు సర్వే చేయకుండా స్కీము మంజూరు చేయకుండా వున్నారు. ఇది ఆలోచించాలని కోరుతున్నాను. ఈ సంవత్సరము ఆ 10 గ్రామాలలో కరువు పనులు జరపకపోతే అక్కడ పేదవారు బ్రతకడానికి వీలుండదు. ఆ ప్రాంతములో electricity ఇస్తే బావుల ద్వారా ఎక్కువ సేద్యముచేసి ఎక్కువ వంట పండించే అవకాశము వుంటుంది. కాబట్టి దయచేసి ప్రభుత్వము ఈ విజ్ఞప్తిని మన్నించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి (కనిగిరి):—అధ్యక్షా, ఈనాడు కరువు పరిస్థితుల గురించి మాట్లాడాలంటే గతములో ఎప్పుడూ కూడ రాయలసీమలో, నెల్లూరు మెట్ట ప్రాంతాలలో. గుంటూరు మెట్ట ప్రాంతాలలో కరువు వుండేది. అక్కడ

కరువు పనులు కావాలని ఉపన్యాసాలలో చెప్పేవారము. ఈనాడు రాష్ట్రము మొత్తముగా కూడ కరువు వుందని, కరువు నివారణ పనులు కావాలని ఉపన్యాసాలు సాగుతున్నవి రాయలసీమ, నెల్లూరు జిల్లాలోని కనిగిరి, పొదిరి తాలూకాలవారు కరువుతో బాధపడడమువల్ల సర్కారు జిల్లాలకుగాని, తెలంగాణాకు గాని వెళ్ళి పనులు చేసుకొంటూ జీవించే పరిస్థితి వుండేది. ఇప్పుడు ఈ ప్రాంతాలలోకూడ కరువుతో బాధపడుతున్నారు. కాబట్టి అక్కడ కూడ పనులు దొరకక ఈ గ్రామాలకు వచ్చిన వ్యవసాయ కార్మికులంతా మరల వెనకకు తిరిగిరావడం, భిలాయ్‌కో, మద్రాసుకో వలస పోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. కాంగ్రెసు ప్రభుత్వము 18 సంవత్సరాలనుంచి పరిపాలన చేస్తున్నప్పటికి, ప్రతి సంవత్సరము కూడ ఎక్కువ భాగము కరువుతో బాధపడుతున్నామని ఉపన్యాసాలలో చెప్పడము మంత్రులు పర్యటించడము జరుగుతోంది. కాని కరువు శాశ్వత నివారణకు పథకాలను ప్రభుత్వము ఇంతవరకు చేపట్టలేదు ఏవో కొన్ని పైలట్ స్కీమ్సు అంటున్నారు. కాని శాశ్వత నివారణకు కొన్ని పద్ధతులు అయినా అవలంబించకపోవడము శోచనీయము. ఇప్పుడైన శాశ్వత నివారణకు కొన్ని పద్ధతులు ప్రభుత్వము తీసుకోవాలనీ, ఖచ్చితముగా అమలుజరపడానికి పూను కోవాలని మనవి చేస్తున్నాను. అనేక ఉపన్యాసాలు చేయడము, ఆందోళన సాగించడము జరుగుతోందికాని ఆచరణలో మాత్రము కార్యక్రమాలను ప్రభుత్వము తీసుకొనడము లేదు. ప్రధానముగా కనిగిరి, పొదిరి తాలూకాలలో కరువు నివారణకు కొన్ని పద్ధతులు అవలంబించాలంటే నాగార్జునసాగర్ ప్రాజక్టు లాభము ఆ తాలూకాలకు వచ్చే విధముగా ప్రభుత్వము పూనుకోవాలి. Electricity ని కూడ అక్కడ ఇవ్వవలసిన అవసరము వుంది. శాశ్వత పరిష్కారముజరి గేలోపల కొన్ని తాత్కాలికమైన కరువు నివారణ పథకాలను తీసుకోవాలని కోరుతున్నాను. అది ఎక్కువభాగము జమీందారీ ప్రాంతము. జమీందారు త్రవ్వించిన కుంటలు, చెరువులున్నవి. అవన్నీ తెగిపోయివున్నవి 30, 40 వేల రూపాయలు ఖర్చుతో repair చేయించినట్లయితే ఈనాడు వ్యవసాయ కార్మికులకు పనులు దొరకడము అక్కడ 20 ఎకరాలు, 30 ఎకరాలు సాగు కావడానికి అవకాశము ఏర్పడుతుంది అలాంటి మైనరు ఇరిగేషన్ వర్కును చేపట్టాలని కోరుతున్నాను. Blacktop ఏర్పడినా కూడ అక్కడ రోడ్సు కార్యక్రమము పూర్తిగా లేదు. 20, 30 మైళ్లు పోయి బస్సులు ఎక్కవలసిన అవసరము ఏర్పడుతున్నది కరువు నివారణ క్రింద ఈ రోడ్ల కార్యక్రమము వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను

మంచినీటి బావులు, వ్యవసాయానికి ఉపయోగపడే బావులు ఇవ్వాలని కోరుతున్నాను. ఆప్రాంతము గా ఎక్కువగా శిస్తురెమిషన్ ఇవ్వవలసిన అవసరము వుంది. Credit Society నుంచి అప్పులు తీసుకొన్న రైతులున్నారు. ఆ సొసైటీలు ఆ డబ్బును వసూలు చేయాలంటే ఒక్కొక్కరు రు 200— లు రు. 300— లు కట్టవలసిన పరిస్థితులు ఏర్పడుతాయి. రైతులు కరువులో బాధపడుతున్న ఈ సమయములో ఇలాంటి అప్పులను చెల్లించడము చాల కష్టము కనుక ఈ సంవత్సరము వాయిదా వేయాలని కోరుతున్నాము. ప్రతి గ్రామములో

చొక డెపోలు పెట్టాలని కోరుతున్నాను. బియ్యమే కాకపోయినా, రాగులు, సజ్జలు అయినా తెప్పించి చౌకడిపోలద్వారా అమ్మించాలని గంజికేంద్రాలు పెట్ట వలసిన అవసరము వుందని మనవి జేస్తున్నాను. వ్యవసాయ కార్మికులు జీవించ డానికి ఆవకాశము లేని ఈ పరిస్థితులలో వెంటనే ఈ కార్యక్రమాలను తీసుకోవా లని కోరుతున్నాను

(శ్రీ బి. లక్ష్మీకాంతరావు:— అధ్యక్షా, మన రాష్ట్రములో ఏమమువచ్చి నదని వేరే చెప్పవలసినపనిలేదు ప్రత్యేకముగా కరీంనగర్ గురించి 1,2 మాటలు చెప్పడానికి ప్రయత్నము చేస్తాను, కరీంనగర్ జల్లాలోని సుల్తానాబాద్ జగ్ త్యాల. మంతెనలు కరువు ప్రాంతాలని ప్రభుత్వముచేత ఇతర ప్రాంతాలు బాగా వున్న వని అనుకోడానికి వీలులేదు అక్కడ మెట్టపైర్లు దెబ్బతిన్నవి. 2, 8 వర్షాలు పడ్డము వల్ల కొన్ని ప్రాంతాలతో తరి సాగుచేసే అవకాశము కలిగినది. కాని మెట్టపైరు చెడిపోయినది. తెలంగాణాలో ఒకగ్రామానికి పోయిచూస్తే 4 విధాలుగా వుంటుంది. పెద్ద చెరువు నిండితే ఒకప్రక్కన పంటలు పండుతాయి అక్కడ పరిస్థితి వేరుగా వుంటుంది. అదేగ్రామములో 2, 8 పార్లు చిన్నకుంటలు నిండితే అక్కడ పంటలు దెబ్బతిన్నవి. కరువు నివారణకు రెండు విషయాలను దృష్టిలో పెట్టుకోవాలి. 1. Long range programme 2. Short range Programme- Long Range లో అనకట్టలు కట్టడము. short range లో మరల వర్షాకాలము వచ్చేవరకు కొంత పదుపాయము జరగడానికి. ఎక్కడెక్కడ చెరు వులలో. కుంటలలో నీరు వుందో ఆ చెరువుల క్రింద మనము తెలుసుకొని చేస్తామని అనుకొంటున్నామో, అటువంటి చెరువుల క్రింది cultivable dry ని ప్రోత్సాహం చేసి సాగుచేసే ఏర్పాటు చేయాలి ఎందుకంటె తక్కువ నీటితో ఎక్కువభూమి సాగులోకి వస్తుంది. ఎక్కువ పంటపండే అస్కారము వుంది. ప్రత్యేకముగా బావులలో పూటికిటీసే ఏర్పాటు జరగాలి Oil engines ఇచ్చే ఏర్పాటు జరగాలి, కొన్ని గ్రామాలలో electricity వున్నా, ఆక్కడ బావులకు, pump sets యివ్వ లేదు. వాటన్నింటికి పంపుసట్సు ఇచ్చే ఏర్పాటు జరగాలి. తక్కువ లోన్సు ఏదైతే వుందో అవి కో—ఆపరేటివ్ సొసైటీల పఱ్ఱాన ఇవ్వడములో చాల ఆలస్యం జరుగుతున్నది. సులభమైన పద్ధతులప్రకారం ఇచ్చే ఏర్పాటు జరగాలి కరువుతో బాధపడుతున్న ఈసమయములో బకాయిల వసూలును ఆపుదలచేస్తే బాగుపాయ ముగా వుంటుందని మనవి చేస్తున్నాను.

తెవి గురించి మనవి చేస్తాను. తెలంగాణాలో well established markets వున్నవి. రైతులు వారి ధాన్యాన్ని పాచూమ్యముగా మార్కెటుకు తీసుకువచ్చి అమ్ముకోంటారు. ఆటువంటి పద్ధతి వున్నపుడు ప్రభుత్వము ఈ మార్కెటులోనే కనుక ధాన్యము సేకరిస్తే చాలా ధాన్యము దొరుకుతుంది. తెవిగురించి చెడ్డ పేరు ముందుమంచి ఏదైతేవుందో దానిపోషణ మనము బాధపడవలసిన అవ సరము వుండదు ఫుడ్ కార్పొరేషన్ వారిని ఈ ధాన్య సేకరణకు ఏర్పాటు చేస్తున్నారు. ఇంతవరకు గ్రామాలలో వారి పజంట్లు ఏర్పాటు కాలేదు. Short duration పంటలు చిన్న వడ్లు, పాలవన్నాలు, కోతకొస్తది. ఇప్పుడే

రైతులు అవసరాల గురించి అమ్ముకొంటున్నారు. ఇంకా మనము సేకరణ ఇంత వరకు మొదలు పెట్టలేదు అంటువల్ల లెవీ ఎంత అవసరమవుందో అంతవరకు మార్కెటులోనే తీసుకొనే పద్ధతి చేస్తే బాగుంటుంది ఇప్పుడు ఒక చట్టం అమలులోనే ఉంది. ప్రతి స్టాకిస్ట్ తనదగ్గర నిల్వవున్న ధాన్యాన్ని డిక్లేర్ చేయాలని చెప్పవచ్చు. కాకపోతే ఇంకా నిర్బంధం తీసుకు రావచ్చు. ఉన్న స్టాకును రెండుమూడు నెలల్లో డిస్పోజ్‌చేసే పద్ధతి ఏర్పాటు చేస్తే ఎక్కువ లోడ్ చేయటానికి అవకాశం ఉండదు. ఎంత ధాన్యం ఉందో అంతా సేకరించటానికి వీలువుంటుంది లెవీ పద్ధతిలో ఎన్ని అవకతవకలొస్తాయో ముందు ముందు ఆలోచించటం చాలా అవసరం ఇక, పంపిణి విషయం ఉంది. పెద్దపెద్ద పట్టణాలలో స్టాట్యుటరి రేషనింగ్ పెడుతున్నారు అంతవరకు బాగానే ఉంది పల్లెటూర్లలో రేషనింగ్ ఇన్‌ఫార్మల్‌గా కూడా అయ్యే పని కాదు. పెద్దపెద్ద సెంటర్స్‌లో ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెట్టి లోకల్ మర్చెంట్స్‌పై బాధ్యతపెట్టి సప్లయిచేసే బాధ్యత వారికి అప్పగిస్తే సక్రమంగా పని జరుగుతుందని నేను అభిప్రాయపడుతున్నాను ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెడితే ధరలు అదుపులో పెట్టటానికి, మిత్రులు చెప్పినట్లు కూలినాలి నేసుకొనే వారి అవసరాలు తీర్చటానికి, అక్కడ్నుంచి ధాన్యం తీసుకోటానికి అవకాశం ఉంటుంది. ఇక నా కాన్‌స్టిట్యుయన్సిగురించి రెండు మాటలుచెప్పి ముగిస్తాను. ఇందుర్తిలో ఎల్లమ్మవాగు ఒకటి ఉంది నవాబుపేట, తోటపల్లిఅనే ప్రదేశాలలో రెండు ఆనకట్టలు కడితే వాటిద్వారా 5, 6 గ్రామాలలోని చెరువులకు నీరు సప్లయి అవుతుంది. దానివల్ల ఎంతో ఆయకట్టు తరిలోకి మార్చటానికి అవకాశం ఉంటుందికనుక వాటిగురించి ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భోనగిర్).—అధ్యక్షా, ఆంధ్రప్రదేశం ధాన్యాగారమని పేరుపొందిన రాష్ట్రం. అలాంటి రాష్ట్రంలో ఈనాడు కరువు కాటకాలు ఏర్పడ్డాయి అని ప్రతిపక్ష సభ్యులేకాకుండా ట్రెజరి బెంచెస్‌లోని సభ్యులుకూడా తమతమ కాన్‌స్టిట్యుయన్సీలలోని పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు చెప్పారు. మంత్రిగారుకాని, ఇంకెవరుకాని నా జిల్లాలో ఇటువంటి పరిస్థితులు లేవు అని చెప్పే పరిస్థితిలోలేరు. నల్గొండ, ఖమ్మం, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయని, మిగిలిన 14 జిల్లాలలో అక్కడక్కడ రెండుమూడు భాగాలు అధ్వాన్నంగా ఉన్నాయని చెప్పారు కాని ఎక్కడా పరిస్థితి బాగా ఉందని ఏ సభ్యుడుకూడా ఈ మూడు రోజుల్లో చెప్పిన ఉదాహరణ లేదు. ఇటువంటి గడ్డు పరిస్థితిని ఎదుర్కోటానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు చాలా ఉన్నాయి. కాబినెట్ నిన్నమొన్న ఏమో నిర్ణయాలు తీసుకొన్నట్లు లేదు రెవెన్యూ మినిష్టరుగారు సమాధానంలో చెప్పనున్నట్లు తెలిసింది. ఫైనాన్స్ మినిష్టరుగారు కౌన్సిల్‌లో చెబుతూ ఈ సంవత్సరం 50 లక్షల టన్నుల ధాన్యం పండిందని, గత సంవత్సరం, అంతకుపూర్వం 70 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయిందని, ఈ సంవత్సరం 20 లక్షల టన్నుల ధాన్యం తరుగు ఉందని చెప్పారు. 20 లక్షల బంపర్ క్రాప్ మన రాష్ట్రంలో పండినప్పుడు కేంద్ర

ప్రభుత్వ ఆదేశ ప్రకారం మైసూరు రాష్ట్రానికి, కేరళ రాష్ట్రానికి 8.7 లక్షల టన్నులు పంపేవారము. మొత్తం 70 లక్షల టన్నులు వండినప్పుడు 8.7 లక్షల టన్నులు ఇతర రాష్ట్రాలకు పంపినా మిగిలిన 61 లక్షల టన్నులు ఇక్కడ కన్‌స్యూమ్ చేసుకొనేవారం. ఈ సంవత్సరం 50 లక్షల టన్నులే వండిరది కాబట్టి మనమే ఇతర రాష్ట్రాలనుండి 14 లక్షల టన్నులు తెప్పించుకోవాల్సి ఉంది. అయితే ఇతర రాష్ట్రాల పరిస్థితి ఇంతకంటే అధ్వాన్నంగా ఉందని వేరే చెప్పవలసిన అవసరంలేదు. పి. ఎల్. 480 అమెరికానుండి బియ్యం అడిగి తెచ్చుకొందామన్నా వారు కండిషన్స్ పెట్టి ప్రతిమాసం మీరు ఓడరేవుకి చేసుకొంటేనే పంపుతామని బెదిరిస్తున్నారు. కనుక ఇతర దేశాలనుండి కూడా వచ్చే అవకాశం లేదు. మన ప్రక్క రాష్ట్రాలనుండి వచ్చే అవకాశంలేదు. బియ్యం అడగ్గా అమెరికానుండి ఎందుకూ పనికిరాని, పుచ్చిపోయిన జొన్నలు, గోధుమలు సప్లయి చేసుకొనే పరిస్థితి ఉండవచ్చు. మన రాష్ట్రంలో పంట రావటానికి 6 మాసాలు పడుతుంది. ఈ 6 మాసాలుకూడా కేంద్ర ప్రభుత్వంతో మేము ఎవరికీ ఇచ్చే పరిస్థితిలో లేము అని చెప్పినప్పటికికూడా మనకు తక్కువైన 18 లక్షల టన్నుల ధాన్యాన్ని ఏ విధంగా సప్లయి చేయగలమని ప్రతిరోజూ ఎ. సి. సుబ్బారెడ్డిగారు ప్రతి జిల్లానుండి ఎమ్. ఎల్. ఎ.లు మాపై అదనమైన స్కీములు తీసుకోవటానికి మాపద్ద డబ్బులేదని పుర్రచేయి చూపుతున్నారు. రాష్ట్రంలోవున్న కరువు పరిస్థితిని గురించే మనం నాలుగు రోజులనుండి చర్చించుకొంటున్నాము. మన మంత్రులు కేంద్రప్రభుత్వంతో కొట్లాడి అయినా తెస్తాం అని చెప్పకుండా, చిన్నచిన్న చెరువులు కావాలన్నా, విద్యుచ్ఛక్తి కావాలన్నా మాపద్ద డబ్బులేదని చెబుతున్నారని నేను అక్కడక్కడా విని చెబుతున్నాను. ఈవాడు తన కావాలోశక్తికి ఎంత ప్రాముఖ్యత వున్నదో నేను చెప్పవలసిపనిలేదు. ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రిగారే జై కిసాన్, జై జవాన్ అని అంటున్నారు. కిసాన్‌కు అంత ప్రాముఖ్యత వున్నప్పుడు వ్యవసాయక దేశంలో, వ్యవసాయకంగా ముందుకు పోయిన మన రాష్ట్రంలో 18 లక్షల టన్నుల ధాన్యం కొరత పడుతున్నప్పుడు ధాన్యాన్ని అధికంగా పండించటానికి ప్రభుత్వం ఏమైనా ప్లానులు వేసిందా అంటే వేయలేదని నేను ఘంటాపథంగా చెప్పగలను దాని గురించి రేపు రెవెన్యూమంత్రిగారు ఏమి చెబుతారో కాని ఈ పరిస్థితిని ఎదుర్కోటానికి 2 కోట్లు అదనంగా ఇవ్వాల్సిందిగా మన్ను కాబినెట్‌లో నిర్ణయం అయినట్లు పత్రికల వార్త బట్టి తెలిస్తోంది. మన రాష్ట్రంలో మూడు కోట్ల జనాభా వుంది. అంటే మనిషికి నగటున రూపాయి కూడా ఇవ్వకపోతే ఆ డబ్బు ఎలా సరిపోతుంది, కరువు కాటకాల నుండి వారిని ఏవిధంగా రక్షించగలుగుతారో అర్థంకాకుండావుంది. అనంతపురం, చిత్తూరు, నల్గొండ, కమ్మళ్ళ జిల్లాల్లో పరిస్థితులు అధ్వాన్నంగా వున్నట్లు, మిగిలిన ప్రాంతాలలో అంత అధ్వాన్నంగా లేకపోయినా మొత్తం మీద పరిస్థితులు బాగా లేనట్లుగానే సభ్యులు చెప్పారు. ఆటువంటి ప్రాంతాలను కూడా లెవి నుండి మినహాయిస్తున్నామని నేను చెప్పలేదు. అటువంటి వాటిని మినహాయించకపోతే అంధ్రమండలి చిత్తూరు మంత్రులకు తెలంగాణా విషయం తెలియకపోవచ్చు కాని

ఇక్కడి పరిస్థితి రామచంద్రారెడ్డిగారికి, చెన్నారెడ్డిగారికి, తెలంగాణా మంత్రులందరకూ తెలుసు. సైజాం ప్రభుత్వం వున్న రజాకార్ల రోజుల్లో నిర్బంధ లెవి పెట్టారు. ఎకరానికి 40 శేర్లు అని పెట్టారు. 40 శేర్లు పెట్టినప్పటికీ తెలంగాణాలోని రైతాంగం తిరుగుబాటు చేసి—పవిధంగా రజాకార్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి కూలగొట్టారో ఆ దుష్పలితాలను దృష్టిలో వుంచుకోనైనా ఈ లెవి పద్ధతిని ఈ రూపంలో మానాలి. లేకపోతే ప్రభుత్వం చాలా చిక్కులు ఎదుర్కోవలసివస్తుంది కాంగ్రెసు శాసనసభ్యులు నోరు మూసుకోవలసివస్తుంది. లెవి పద్ధతి ప్రవేశ పెడితే చాలా ప్రమాద పరిస్థితులు ఏర్పడతాయని మనవిచేస్తున్నాను హైదరాబాదు పట్టణానికి, ఇతర పెద్ద పెద్ద పట్టణాలకు తిండిగింజలు సప్లయి చేసే బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఇంకా పంట రావటానికి మూడు మాసాలు పడుతుంది, కనుక అంతవరకు ఎన్నో చిక్కులు ఎదుర్కోవలసివుంటుంది. ఒకప్రక్క చైనా, మరోప్రక్క పాకిస్తాను దురాక్రమణ చేస్తున్న ఈ రోజుల్లో లెవి పద్ధతికే వ్యతిరేకత కాని రైతుల అవసరాలకు పైన వున్న ధాన్యాన్ని స్వాధీనపరచుకోవాల్సిందే. ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించి అదనమైన ధాన్యాన్నే తీసుకోవాలి కాని లెవి పద్ధతి పనికి రాదని చెబుతూ అదనంగా వున్న ప్రాంతాలలో స్వాధీన పరచుకొన్న ధాన్యాన్ని తరుగు ప్రాంతాలకు పంపించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి కె. ఆర్. శర్మ :—అధ్యక్షా, ఆఖరులో మాట్లాడటానికి అయిదు నిమిషాలైనా నాకు ఆ అవకాశం ఇచ్చినందుకు నా కృతజ్ఞత తెలుపుకొంటున్నాను. ఇంతవరకూ ఉపన్యాసాలు వింటూ వుంటే అందరూ కూడా అన్ని ప్రాంతాలలోను కరువు వున్నట్లు చెబుతూ వచ్చారు. మంత్రిగారు ఇచ్చిన రిపోర్టు చూస్తే అంకెలు తప్పుగా వున్నట్లు కన్పిస్తోంది. ఒక లక్ష చిల్లర వెట్ వుంటే Left fallow క్రింద 2 లక్షల 98 వేలు కన్పిస్తోంది. ఇలాంటి తప్పులతో కూడిన రిపోర్టును ఆధారం చేసుకొని, విలువైన రిపోర్టుగా భావించి వ్యవహారం సాగిస్తే దాని పర్యవసానం ఎట్లా వుంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. దానిలో ఒకటి మాత్రం జాగ్రత్తగా గుర్తు పెట్టుకోవలసివుంది. ఇదంతా దేశ వ్యాపితంగా, రాష్ట్ర వ్యాపితంగా ఎక్కడా వర్షాలు లేకపోవటం వల్ల ఏర్పడిన పరిస్థితి. ఎస్సెన్షియల్ సోర్సెస్ కొన్ని మన రాష్ట్రంలో వున్నాయి. ఆ స్థలాలలో అంతో ఇంతో పండాయని దీనిలో చెప్పటం జరిగింది. మిగిలిన స్థలాలలో కాటకం వుందని ప్రభుత్వం గుర్తించింది. దైవకృతికంగా, ప్రకృతి సిద్ధంగా వచ్చిన కరువు పరిస్థితి కాకుండా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల. విద్యుత్ వల్ల ఏర్పడిన పరిస్థితి అని చెప్పటానికి కూడ ఉదాహరణలు వున్నాయి. తుంగభద్ర లోలెవెల్ ఛానల్ వుంది. దాని క్రింద 7 సంవత్సరాల నుండి నీరు ఇస్తున్నాము. ఈ సంవత్సరం అన్‌ఎక్స్‌పెక్టెడ్ అని చెప్పటానికి వీలులేనిది, ఇంతవరకు ఎప్పుడు జరగనటువంటిది ఈ సంవత్సరం జరిగిన నెంబర్ ఆఫ్ బ్రీచెస్ ఏ సంవత్సరమూ జరగలేదు. టాప్‌లో బ్రీచెస్, మైన్ కాలువలో బ్రీచెస్, ఛానల్స్‌లో బ్రీచెస్, మొదటినుంచి చివరి వరకూ బ్రీచెస్ ఇలా వుంటే వీటిని మైన్‌టెయిన్

చేస్తున్నారా, చేస్తుంటే నీరు అందించే బాధ్యత ప్రభుత్వానికి లేదా? మొట్ట మొదట టాప్‌లో మనం నీరు తీసుకొనే స్థలంలో అడ్డంగా రైల్వేవాగన్స్ పడ్డం వల్ల అక్కడ్నుంచి క్రిందకు నీరు. రాలేదు అంటే ఒక్క నెల రోజుల వరకు క్రిందకు నీరు రాలేని పరిస్థితి ఏర్పడిందంటే ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా ఎందుకు వుంది? పై ఛానల్ నుండి క్రింది ఛానల్ వరకూ ఎక్కడ చూసినా లీకేజెస్ వున్నాయి. దాని క్రింద ఆయకట్టులో పావలా వంతు పంట కూడా పండలేదు. కర్నూలు జిల్లాలో ఒక ఎకరం కూడా పండలేదు. మంత్రిగారు ఒకసారి వచ్చి చూశారు. దైవకృతికంగా వచ్చిన పరిస్థితి కాక మనకు నీరు రాగల్గిన సోర్సెస్ నుండి నీరు అందించలేని పరిస్థితుల్లో ఛానల్స్‌ను వుంచటంలో, ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ ఏమిటని అడుగుతున్నాను. ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇంతకంటె ఉదాహరణ లేదని మనవిచేస్తున్నాను. అధికాహారోత్పత్తికి కొన్ని కొన్ని కార్యక్రమాలు చెప్పారు. వీటివల్ల ఆహార సమస్య యొక్క తీవ్రత ఎంత అసహాస్యానికి దారితీస్తుందో ఆలోచించండి. అధికాహారోత్పత్తికి ముఖ్యంగా ముఖ్యమంత్రిగారి నుండి క్రింది వరకూ చెప్పించి గ్రో మోర్ వెజిటబుల్స్ అని, అది ప్రచారానికి బాగావేవుంది. అందరికోసం హైదరాబాదుపట్టణాల్లో కాంపౌండ్ వున్న ఇండ్లుఅయితే—కాంపౌండువున్న ఇండ్లు ఎన్ని వుంటాయో చూడండి—అటువంటి ఇండ్లు కలవారు అప్లికేషన్ పెట్టుకొంటే మెన్యూర్ కు రూపాయి, సీడ్సుకు రూపాయి, పెస్టిసైడ్సుకు రెండు రూపాయలు మొత్తం నాలుగు రూపాయలు ఇచ్చే స్కీము తయారుచేశారు. కాంపౌండ్ వున్న పెద్దమనిషి కూరగాయలు పండించటానికి అప్లికేషన్ ఫిలప్ చేసుకొని ఇచ్చి నాలుగు రూపాయలు తెచ్చుకోటానికి పోతాడా? Why we have gone into such ridiculous position, people will laugh at us to hear that we are going to give Rs. 4/-subsidy; నాలుగురూపాయలుమేము సబ్సిడి ఇస్తాము, కూరగాయలుపండించండి అని అంటున్నారు. ఇంతకంటేవేరే సోర్సెస్ గురించి తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాము. ఆహారసమస్యను పరిష్కరించే మార్గాలలో వారుయిచ్చిన మరో స్లోగన్ మిస్ ఎ మీల్ ఎ డే అని, రాత్రిపూట పాలో, బ్రెడ్డో, ఫ్రూట్సో, తీసుకొనేవారు దెకెన్ ఎఫర్డ్ టు మిస్ ఎ మీల్ ఆఫ్ ఎ డజన్ మైల్స్, సాధారణంగా ఎక్కువ కష్టపడేవారు, కార్మికులు, పొలాల్లో పనిచేసేవారు మిస్ ఎ మీల్ అంటే ఎలావుండగలరు? ప్రభుత్వం ఈ సమస్యను ఈ విధంగా పరిష్కరించటానికి పూనుకొంటే మిస్ ఎ మీల్ ఎ డే కాకుండా మిస్ ఎ మీల్ ఫర్ మన్త్స్ టుగెదర్ అనే దుర్గతి పడుతుంది కమక ఇందుకు భిన్నంగా ఆలోచించాలి. అంతేగాని ఆదే ధోరణిలో ఆలోచిస్తే మాత్రం ఈ ఆహారసమస్య తీరదని మనవిచేస్తున్నాము. ఇక గ్రెయిన్స్ లెవి విషయం వుంది. నిర్బంద ధాన్యసేకరణ విధానంగురించి ప్రభుత్వం ప్రకటించిన ప్రకటన ఒకసారి చూస్తే ఎక్కడగింజలు ఎక్కువగా పండాయో అక్కడ—ఆ మూడు జిల్లాలలో మాత్రం మిల్లర్స్ ద్వాతా గ్రెయిన్స్ సేకరిస్తారని, మిగిలిన చోట్ల ఫుడ్ కార్పొరేషన్, ద్వారానోగవర్నమెంటు ఏజెన్సీలద్వారానో సేకరిస్తారని తెలుస్తోంది. ఎక్కడ మిల్లర్స్ ప్రొక్యూర్‌మెంట్ వుంటుందో అక్కడరైతుకు

గిట్టుబాటు ధర దొరకదు. వారికి మాత్రం గవర్నమెంటు రేటు దొరుకుతుంది. నిన్న మొన్న కాబినెట్ నిర్ణయం మొత్తం దేశవ్యాపితంగా మెల్లర్స్‌ద్వారా లెవి వసూలుచేస్తే బాగుంటుందనే అభిప్రాయానికి వచ్చినట్లు పత్రికలలో వార్త చూసాను. అదిచాలా ఆశ్చర్యంగా వుంది. మంచినీరు లేనిప్రాంతాలు కర్నూలు జిల్లాలో చాలావున్నాయి. ఆలూరు తాలూకా, పత్తికొండ తాలూకాలతో మంచినీరు లేని పరిస్థితివుంది. అదిలాబాద్, అనంతపురంజిల్లాలే కాక కర్నూలు జిల్లాలో 3, 4 తాలూకాలు పూర్తిగా ఎఫెక్ట్ అయివుంటే ఆలూరు పేరు లేదుకాని ఆదోని పేరువుంది. ఆదోనిపేరు ఎలావచ్చిందో నాకు ఆశ్చర్యంగా వుంది. ఆఖరుకు ఒకవిషయము చెప్పిముగిస్తాను. ఈ నాడుప్రభుత్వం చేస్తున్న అన్ని అధికారవికేంద్రీకరణ ప్రయత్నాలు అధిక ఆహారోత్పత్తి చేయటానికి ఉపయోగపడటం లేదు కాని అధికార ఉత్పత్తి బ్రహ్మాండంగా జరుగుతోందని మనవిచేస్తూ ప్రభుత్వం ఈ పరిస్థితిమీద శీఘ్రంగా ఆలోచించాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

Mr. Chairman.—The house now Stands adjourned to meet again at 8-30 a m to-morrow.

The House then adjourned till Half past Eight of the Clock on Saturday, the 4th December, 1965.